సమావేశము - VII
వాల్యూము - I
నెం. 8

వెల : రూ. 60-00
25 మార్చి, 2021
గురువారం,
(శక సం. 1942,
ఫాల్గుణ శు. - 12)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

			పేజీ. నెం.
1.	ప్రశ్నోత్తరాలు	...	1
2.	వాయిదా ప్రతిపాదన	...	18
3.	ప్రభుత్వ బిల్లులు :	...	18
	(అ) 2021, తెలంగాణ జీతాలు, పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు (2021 సం.పు. ఎల్.ఎ.బిల్లు నెం.2)		
	(ఆ) 2021, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు (2021 సం.పు. ఎల్.ఎ. బిల్లు నెం. 1)		
4.	2021-2022 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)	...	21
	(1) 2021-2022 సంవత్సరానికి గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై మూడవ చివరి రోజు చర్చ, ఓటింగు.		
	(a) గవర్నరు మరియు మంత్రి మండలి, సాధారణ పరిపాలన మరియు ఎన్నికలు		
	(b) ఇరిగేషన్ శాఖ		
	(c) కార్మిక మరియు ఉపాధి కల్పన, కర్మాగారాలు మరియు నైపుణ్యాభివృద్ధి శాఖ		
	(d) పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి మరియు ఆర్.డబ్ల్యూ.ఎస్.శాఖ		
	(e) రాష్ట్ర శాసనమండలి, రోడ్లు మరియు భవనములు		
	(f) ఇంధన శాఖ		
	(g) న్యాయ శాఖ		
	(h) ఆర్థిక శాఖ		
5.	2021-2022 సంవత్సరానికి వ్యయపు అనుబంధ అంచనాల సమర్పణ	...	113

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శి	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
ఉప కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి
		శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీ ఎమ్. రఘుమా రెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
		శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఏడవ సమావేశము – ఎనిమిదవ రోజు)

గురువారము, మార్చి 25, 2021

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్:– అందరికి నమస్కారం. ప్రతిరోజు మాదిరిగానే మీ అందరికి విజ్ఞప్తి. కోవిడ్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక గంటలో క్వశ్చన్ అవర్ ముగించే విధంగా దయచేసి సహకరించవలసిందిగా గౌరవ సభ్యులకు మరియు గౌరవ మంత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను. Now question hour.

ప్రశ్న నెం.575(25)

సర్వశ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి, దానం నాగేందర్, డాక్టర్ ఆనంద్ మెతుకు, ఎమ్మెల్యేలు:– గౌరవనీయులైన వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) పేదలకు ఉచిత వైద్య పరీక్ష సౌకర్యాన్ని సమకూర్చడానికి ప్రభుత్వ ఆసుపత్రులలో డయాగ్నోస్టిక్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఇప్పటి వరకు ఏర్పాటు చేసిన అట్టి కేంద్రాల సంఖ్య ఎంత;

(ఇ) సదరు కేంద్రాలలో సౌకర్యాలను లభ్యంగా ఉంచారా;

(ఈ) పై కేంద్రాలను జిల్లా ఆసుపత్రులలో ఎప్పటిలోగా ఏర్పాటు చేయడమవుతుంది; ఆ వివరాలేమిటి?

వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్):– (అ) అవునండీ.

(ఆ) ప్రభుత్వ ఆసుపత్రులు ఇప్పటికే ప్రమాణాల ప్రకారంగా డయాగ్నోస్టిక్ సౌకర్యాలను కలిగి ఉన్నాయి. దీనికి అదనంగా జిల్లా ఆసుపత్రులలో హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో ప్రభుత్వం డయాగ్నోస్టిక్ సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నది. హైదరాబాదు మరియు సిద్ధిపేట జిల్లాలలో ఇప్పటికే రెండు డయాగ్నోస్టిక్ హబ్‌లను ఏర్పాటు చేయడమయినది.

(ఇ) ఈ ల్యాబ్‌లలో 60 రకాల పరీక్షలను లభ్యంగా ఉంచడమయింది.

(ఈ) ఇప్పటికే ఏర్పాటు చేసిన రెండు డయాగ్నోస్టిక్ కేంద్రాలకు అదనంగా 2021, ఏప్రిల్ నాటికి జిల్లా ఆసుపత్రులలో మరో 18 డయాగ్నోస్టిక్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలను రూపొందించడమయింది.

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి :– ధన్యవాదాలు అధ్యక్షా. గౌరవ మంత్రిగారు 18 జిల్లా ఆసుపత్రులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 33 కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి, జిల్లా కేంద్రాలలో వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడానికి భవనాలను కట్టడం జరిగింది. నా భూపాలపల్లి నియోజకవర్గంలో ఇప్పటి వరకు

ఆసుపత్రిని ప్రారంభించలేదు. మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరేది ఏమిటంటే, ఆ ఆసుపత్రిని ఎప్పటిలోగా ప్రారంభిస్తారు? ప్రారంభించిన తర్వాత అందులో డయాగ్నోస్టిక్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారా, లేదా? చెప్పవలసిందిగా కోరుతున్నాను.

ఈరోజు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వైద్యపరంగా ప్రజలు ఆరోగ్యంగా ఉండటం కోసం ప్రభుత్వం డబ్బులు ఖర్చు పెడుతోంది. కాని ఇంకా కొన్ని చర్యలు చేపడితే బాగుంటుంది. ప్రతి గ్రామంలో బిపి, షుగర్ వ్యాధులు ఉన్న వారికి ప్రభుత్వం 104 సర్వీసు ద్వారా ఉచితంగా మందులు ఇస్తోంది. కాని మేము గ్రామాలకు వెళ్లినప్పుడు చూస్తున్నాం. రాత్రిపూట కొందరికి అనుకోకుండా బిపి ఎక్కువ అయిపోయి బ్రెయిన్ డ్యామెజ్ అయిందని, పెరాలసిస్ వచ్చిందని చెబుతున్నారు. కాబట్టి 104 సర్వీసు ద్వారా బిపి, షుగర్, టిబి అలాగే ఈరోజు కొత్తగా వచ్చిన కరోన వంటి పరీక్షలను చేయడానికి సిబ్బందిని పంపి, వారికి షుగర్ ఎంత స్థాయిలో ఉంది, బిపి ఎలా ఉంది, వారికి ఇచ్చే డోస్ సరిపోతుందా లేకపోతే ఇంకా ఏదైనా మాడిఫికేషన్ చేయాలా అనే విధంగా చర్యలు చేపట్టినట్లయితే బాగుంటుంది. ఎందుకంటే ఈరోజు ప్రైమరీ హెల్త్ సెంటర్లలో గాని, ఏరియా ఆసుపత్రులలో గాని ప్రభుత్వం పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించాలని చెబుతున్నారు. కాని అక్కడక్షేత్ర స్థాయిలో చూసినప్పుడు, పరీక్షలు చేసే సిబ్బంది సరిపోను లేకపోవడం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి వీలైనంత తొందరగా అందులో ఖాళీలను పూర్తి చేయాలి.

ఉదాహరణకు చిట్యాల ఉంది. అది ఒక రిమోట్ ఏరియా. అక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన టెస్టులు లేక ఏవైనా ఇబ్బందులు వచ్చినప్పుడు పరకాలకో, వరంగల్‌కో పోవలసిన పరిస్థితి ఉంటుంది. ప్రైమరీ హెల్త్ సెంటర్లలో చాలా వరకు డాక్టర్లు లేరు. ఉన్న డాక్టర్లు కూడా without notice చెప్పా చేయకుండా విధులకు గైర్హాజరవుతున్నారు. అందువల్ల అక్కడ ఉండే ప్రజలకు, రోగులకు ఇబ్బంది కలుగుతున్నది. ఈరోజు తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు అనే కార్యక్రమం ద్వారా కంటి సమస్యలు ఉన్న వారికి పరీక్షలు చేయడం జరుగుతున్నది. ఈనాడు 50 సంవత్సరాలు దాటిన ప్రతి వ్యక్తికి బిపి, షుగర్ వంటి వ్యాధులు వస్తున్నాయి. కాబట్టి పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన వారికి బిపి, షుగర్ ఉన్నట్లు తెలియదు. అనుకోకుండా అటువంటి వ్యాధులు వచ్చి ఆసుపత్రిలో చూపించుకున్నప్పుడే వీటి గురించి తెలుస్తుంది. ఈ షుగర్ వ్యాధి రావడం వల్ల కిడ్నీలు బాగా డ్యామెజ్ అయి, కళ్ల మీద కూడా ప్రభావం చూపుతోంది. ఈ షుగర్ మహమ్మారిని అదుపు చేయాలంటే ప్రభుత్వం అందరికి వైద్య పరీక్షలు చేసి షుగర్, బిపి వంటి వ్యాధులు ఉన్నాయో, లేదో చెబితే వారి ఆరోగ్యాన్ని కాపాడిన వారమవుతాం. ఈరోజు జిల్లా ఆసుపత్రుల విషయంలో అనేక సందర్భాలలో గౌరవ మంత్రి గారిని కోరడం కూడా జరిగింది. నా నియోజకవర్గంలో ఆ ఆసుపత్రిని ఎప్పుడు ప్రారంభిస్తారు? అదేవిధంగా లేనటువంటి చోట ప్రైమరీ హెల్త్ సెంటర్లు, డాక్టర్లు మరియు ఇతర సిబ్బందిని ఎప్పటిలోగా నియమిస్తారు? తెలియజేయవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా. మెతుకు ఆనంద్:- ధన్యవాదాలు అధ్యక్షా. ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. అట్లాగే prevention is better than cure అంటారు. రోగం వచ్చిన తర్వాత ట్రీట్‌మెంట్ కోసం ఇబ్బంది పడే కంటే రోగం రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిదనే మాట చెబుతుంటారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంతకుముందు తోటి సభ్యుడు చెప్పినట్లు కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం డయాగ్నోస్టిక్ కేంద్రాలను ఏర్పాటు చేసి, చాలా మంచి సర్వీసు చేస్తున్నది. పేదవారికి ఎవరికైనా ఆరోగ్య సమస్యలు వస్తే ఆర్థికంగా వారు ఎంత ఇబ్బంది పడతారో నేను ఒక డాక్టరుగా చాలా దగ్గరి నుండి చూశాను. కాబట్టి ఈ డయాగ్నోస్టిక్ కేంద్రాలను ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వచ్చినందుకు నేను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇది మంచి ఆలోచన. ఏదైనా రోగాన్ని తొందరగా గుర్తించినట్లయితే ట్రీట్‌మెంట్ చాలా సులభంగా చేయవచ్చు. క్యాన్సర్ రోగాన్ని తొందరగా గుర్తు పట్టినట్లయితే

వారు దాదాపు నార్మల్ లైఫ్ జీవించేటట్లు అవకాశం ఉంటుంది. ప్రభుత్వం మంచి ఆలోచన చేస్తున్నది.

గత ప్రభుత్వాల హయంలో ఎలా ఉండేది అధ్యక్షా? వర్షాకాలం వస్తే టైఫాయిడ్, మలేరియా, డయోరియా వంటి జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి ఉండేది. సాధారణంగా టైఫాయిడ్ జ్వరం కలుషిత నీటిని తాగడం వలన వస్తుంది. ఈరోజు ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా మంచి నీళ్లు ఇవ్వడం వలన టైఫాయిడ్ చాలా వరకు తగ్గిపోయింది. నిజంగా టైఫాయిడ్‌ను తగ్గించిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలియజేసుకుంటున్నాను.

10.10 ఉ. మలేరియా దోమలతో వస్తుంది. ఇంతకు ముందు ఏ పల్లెలో చూసినా, ఏ పట్టణంలో చూసినా అవి మురికి కుంటలతో ఉండేవి. ఇప్పుడు పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలు వచ్చిన తర్వాత అవన్నీ కూడా తొలగించబడ్డాయి కాబట్టి ఈ మలేరియా సమస్య చాలా వరకు తగ్గింది. టిఆర్ఎస్ గవర్నమెంటు వచ్చిన తర్వాత టైఫాయిడ్, మలేరియా, డయోరియా వంటి వ్యాధులను తగ్గించుకుంటూ వస్తూ చాలా రకాలుగా వైద్య సేవలు అందిస్తోంది. కెసిఆర్ కిట్ వచ్చిన తర్వాత గవర్నమెంటు ఆసుపత్రుల్లో ప్రసవాలు ఎలా పెరిగాయో ఈ డయాగ్నోస్టిక్ సెంటర్లు కూడా అలాగే ఉపయోగపడతాయి. గవర్నమెంటు హాస్పిటల్స్‌లో ఈ డయాగ్నోస్టిక్ సెంటర్లను పెడుతున్నారు కాబట్టి ఎప్పటిలోగా అవి అందుబాటులోకి వస్తాయి? ఒక్కొక్క యూనిట్ కాస్ట్ ఎంత? 33 జిల్లాలలో ఏర్పాటు చేస్తున్నారా? పిహెచ్‌సిలలో శాంపిల్స్ కలెక్ట్ చేసుకొని వాటిని డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌లోని డయాగ్నోస్టిక్ సెంటర్లకు వెహికిల్స్‌లో పంపిస్తామని చెబుతున్నారు, ఆ వెహికిల్స్‌ను ప్రభుత్వమే ప్రొవైడ్ చేస్తుందా లేక లోకల్‌గానే ఏర్పాటు చేసుకోవాలా? తెలియజేయాలని కోరుతున్నాను. ఈ డయాగ్నోస్టిక్ సెంటర్లకు సంబంధించిన స్టాఫ్‌ను ప్రత్యేకంగా నియమిస్తారా? ఎందుకంటే అక్కడక్కడ ల్యాబ్ టెక్నీషియన్స్ లేక ఇబ్బంది ఉంది కాబట్టి, మనం ఇంత ఖర్చు పెట్టి డయాగ్నోస్టిక్ సెంటర్లను పెడుతున్నపుడు కొత్త స్టాఫ్‌ను ఏమైనా రిక్రూట్ చేస్తారా? ఈ మధ్య కాలంలో మహిళలకు సంబంధించి బ్రెస్ట్ కేన్సర్, గర్భసంచి కేన్సర్ చాలా కామన్ అయిపోయాయి. బ్రెస్ట్ కేన్సర్ నిర్ధారణకు మమ్మోగ్రామ్, గర్భసంచి కేన్సర్ నిర్ధారణకు పాప్ స్మియర్ టెస్టులుంటాయి. ఈ టెస్టులు ఖర్చుతో కూడుకున్నవి కాదు కాబట్టి వీలుంటే వీటిని కూడా ఆ డయాగ్నోస్టిక్ సెంటర్ టెస్టుల్లో చేరిస్తే బాగుంటుంది.

వికారాబాదు నియోజకవర్గంలో రెండు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఆరు ప్రైమరీ హెల్త్ సెంటర్లున్నాయి, స్టాఫ్ లేక ఇబ్బందిగా ఉంది. త్వరలో రిక్రూట్ చేస్తామని మంత్రిగారు చెబుతున్నారు. వీలైనంత త్వరగా సిబ్బందిని నియమించాలని కోరుతున్నాను. మా వికారాబాదు నియోజకవర్గం, అనంతగిరిలో ఆయుష్ హాస్పిటల్‌ను ఏర్పాటు చేస్తామని గత సంవత్సరమే ఆయుష్ కమిషనర్ గారు వచ్చి చూశారు. గత సెషన్‌లో కూడా మంత్రిగారిని అడిగాను. దానికి రూ.2కోట్లు మంజూరు అయ్యాయని చెప్పారు. కరోనా వచ్చిన తర్వాత కొంత ఆలస్యం అయినట్లు కనబడుతోంది. అది ఏమైందో చెప్పాలని కోరుతున్నాను. వికారాబాదు జిల్లా అయింది కాబట్టి అక్కడ ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ పెడితే బాగుంటుందని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్:- అధ్యక్షా, ఈ స్కీము పేరు తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్స్. అనేక రంగాలలో మాకు భారత ప్రభుత్వం చేత ప్రశంసలు అందాయి. అలాగే భారత ప్రభుత్వం చేత ప్రశంసలు పొందినటువంటి స్కీము ఇది. గ్రామీణ ప్రాంతాలలో, పట్టణాలలో, బస్తీలలో నివసించే పేదలు చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు పట్టించుకోకపోవడం వల్ల అవి క్రానిక్ డిసీజెస్‌గా మారిపోతున్నాయి. ఆ రోగాలను నయం చేసుకోవడం కోసం లక్షలాది రూపాయలను ఖర్చు పెట్టాల్సి వస్తోంది. డాక్టర్ ఆనంద్ గారు చెప్పినట్లుగా, ఎర్లీ డెటెక్షన్ జరిగితే రోగం నయం కావడానికి ఆస్కారం ఉంటుంది, ప్రివెంట్ చేయవచ్చు. దాన్ని దృష్టిలో పెట్టుకొని 60 రకాల టెస్టులకు శ్రీకారం చుట్టాం. నారాయణగూడ బ్లడ్‌బ్యాంకు ఆవరణలో రూ.12 కోట్లతో అధునాతనమైన

ల్యాబ్‌ను ఏర్పాటు చేశాం. మైక్రో బయాలజిస్టులు, పేథాలజిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లను నియమించాం. హైదరాబాదు నగరంలోని బస్తీ దవాఖానాలు కావచ్చు, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ కావచ్చు, మొత్తం 325 సెంటర్ల నుండి ప్రతి నిత్యం శాంపిల్స్‌ను సేకరించి ఇక్కడ టెస్టు చేసి రిపోర్టు ఇవ్వడం జరుగుతోంది. తొమ్మిది జోన్లను ఏర్పాటు చేశాము. పది, పదిహేను కిలోమీటర్ల రేడియస్‌లో ఒక కలెక్షన్ సెంటరుండి, అక్కడి నుంచి వాటిని బార్ కోడ్‌తో నారాయణగూడకు చేరుస్తారు. అక్కడి నుంచి శాంపిల్స్ స్పెషల్‌గా కాంట్రాక్ట్ చేసుకున్న మోహికిల్స్‌లో నారాయణగూడకు చేరుతాయి. అక్కడ ఈ టెస్టులన్నీ చేయబడి నేరుగా పేషంటుకు, నేరుగా ఆ ఆ సెంటర్‌కి ఆన్‌లైనులో రిపోర్టు పంపించే స్కీము ఇది. ఇందులో పేషంటుకు ఒక్కరూపాయి కూడా ఖర్చయ్యేది లేదు. సిబిపి, బ్లడ్ షుగర్ లాంటి ముఖ్యమైన 60 టెస్టులు చేస్తారు. రోజుకు ఐదు వేల శ్యాంపిల్స్ ఇక్కడ టెస్టు చేస్తున్నాం. గంటకు రెండు వేల టెస్టులు చేసే సామర్థ్యం ఈ ల్యాబ్‌కి ఉంది. ఈ ఫలితాలను చూసిన తర్వాత గ్రామీణ ప్రాంతాలలో కూడా వీటిని విస్తరించబోతున్నాం. ఒక 19 సెంటర్లు గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్నాం. బ్రహ్మాండమైన మోడ్రన్ ల్యాబ్, దానికి సరిపడ సిబ్బంది, ఒక మంచి బిల్డింగు నిర్మిస్తున్నాం. ఒక్కొక్క సెంటరుకు రూ.1.25 కోట్ల నుంచి రూ.1.5 కోట్ల విలువ చేసే మెడికల్ ఎక్విప్‌మెంటు ఇస్తున్నాం. సిద్ధిపేట, కరీంనగర్, కొత్తగూడెం, ఆదిలాబాదు, ఆసిఫాబాదు, ఖమ్మం, సంగారెడ్డి, నిజామాబాదు, నిర్మల్, మహబూబ్‌నగర్, జగిత్యాల, వికారాబాదు, మెదక్, జనగాం, గద్వాల్, మహబూబాబాద్, మునుగోడు, సిరిసిల్ల, నల్గొండ – ఈ 19 కేంద్రాలలో ఇప్పటికే సిద్ధిపేటలో గౌరవ మంత్రివర్యులు హరీష్‌రావు గారు స్టార్ట్ చేశారు. మిగతా చోట్ల కూడా ఏప్రిల్‌లో ప్రారంభిస్తాం. అక్కడ ఉండే పిహెచ్‌సిల నుంచి శాంపిల్స్ ఇప్పుడు చెప్పిన ఆ కేంద్రాలకు వస్తాయి, 24 గంటల్లో పేషంట్లకు, సంబంధిత పిహెచ్‌సిలకు రిపోర్టులు చేరుతాయని తెలియజేస్తున్నాను. కేవలం పేథాలజీ మాత్రమే కాకుండా రేడియోలజీకి చెందిన ఎక్స్‌రే, ఇసిజి, అల్ట్రాసౌండ్ వంటి టెస్టులకు ఐదు వందుల నుంచి పదిహేను వందల వరకు పేదలకు ఖర్చు అవుతుంది కాబట్టి, ఈ టెస్టులను కూడా వారికోసం గొప్పగా ఏర్పాటు చేయాలని ఈ మధ్య కాలంలో నేనే ఎనిమిది చోట్ల ఓపెన్ చేశాను. జంగంమెట్, అంబర్‌పేట్, మలక్‌పేట్, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి, నిజాంపేట్, రాజేంద్రనగర్, సరూర్‌నగర్, హయత్‌నగర్, మణికొండ, దమ్మాయిపేట, పటాన్‌చెరు... 12 కొత్త సెంటర్లలో, ఇప్పటికే స్టార్ట్ చేయబడిన శ్రీనగర్, బార్కాస్, పానీపురా, జంగంమెట్, అంబర్‌పేట్, లాలాపేట్, పురాణాపూల్, సీతాఫల్‌మండి వంటి 25 సెంటర్లలో ఒక్కొక్క సెంటరులో రూ.50 లక్షలకు పైబడిన విలువగల ఎక్విప్‌మెంటుతో స్టార్ట్ చేశాము. రాబోయే కాలంలో ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా, ఒక్క రూపాయి కూడా ప్రైవేటులో ఖర్చు పెట్టకుండా ఈ సౌకర్యాలు అందించడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఈ మధ్య కాలంలో కేన్సర్లు పెరుగుతున్నాయి. మరీ ముఖ్యంగా బ్రెస్ట్ కేన్సర్స్, సర్వైకల్ కేన్సర్స్ బాగా పెరుగుతున్నాయి కాబట్టి వ్యాధి నిర్ధారణ కోసం మమ్మోగ్రామ్, పాప్ స్మియర్ టెస్టుల సౌకర్యం కూడా కల్పిస్తున్నాం. రాబోయే కాలంలో పేద ప్రజలకు తప్పకుండా పేథలాజికల్ ల్యాబ్, రేడియాలజీ ల్యాబ్‌లను పూర్తి స్థాయిలో అన్ని జిల్లాలో ఏర్పాటు చేసి వాటిని అనుసంధానం చేసుకొని ముందుకు పోతాం. ఈ టెస్టులకు సంబంధించి ఢిల్లీలోని ఎయిమ్స్, వెల్లూరులోని సిఎంసి హాస్పిటల్స్‌ను నోడల్ హాస్పిటల్స్‌గా పెట్టుకున్నాం. క్వాలిటీ విషయంలో ఎప్పటికప్పుడు చెక్ చేసి అవసరమైన సూచనలు, సలహాలు వాళ్లు ఇచ్చే ఆస్కారం ఉంది. గౌరవ సభ్యులు గండ్రా వెంకటరమణారెడ్డి గారిది నా ప్రక్క నియోజకవర్గం. అక్కడ ఉన్న వంద పడకల ఆసుపత్రికి స్టాఫ్ లేని విషయం వాస్తవం. త్వరలో చిట్యాల, భూపాలపల్లి హాస్పిటల్స్‌కు సిబ్బందిని ఏర్పాటు చేస్తాం. నిన్న కూడా చెప్పాను, 54 హాస్పిటల్స్ అప్‌గ్రేడ్ చేయబడి వాటికి స్టాఫ్ లేకపోవడం వల్ల ఇప్పటి వరకు అవి ఓపెన్ కాలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ఈ 54 ఆసుపత్రులకు స్టాఫ్ నియమించుకొని పూర్తి స్థాయిలో ప్రజలకు అంకితం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మెతుకు ఆనంద్ గారు మాట్లాడుతూ,

వికారాబాదులో డయాగ్నోస్టిక్ సెంటర్ కావాలని అడిగారు. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఇప్పటికే అనేకసార్లు చెప్పి ఉన్నారు కాబట్టి, గౌరవ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి గారు కూడా పర్‌ష్యూ చేస్తున్నారు కాబట్టి, త్వరలోనే దాన్ని కూడా పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం.562(26)

సర్వశ్రీ ఆశన్నగారి జీవన్‌రెడ్డి, బాలకిషన్ రసమయి, రమావత్ రవీంద్రకుమార్, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) దేశంలో తెలంగాణ రాష్ట్రం మాత్రమే రైతులకు రైతు వేదికలను నిర్మిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఇప్పటి వరకు నిర్మించిన రైతు వేదికల సంఖ్య ఎంత;

(ఇ) సదరు వేదికల నిర్మాణానికి ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత;

(ఈ) రైతు వేదికలలో చేపట్టే వ్యవసాయ కార్యకలాపాల వివరాలేమిటి?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి):-

(అ) అవునండీ.

(ఆ) 2596.

(ఇ) రైతు వేదికల నిర్మాణం కోసం రూ.572.22 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమవుతున్నది.

(ఈ) వ్యవసాయం, అనుబంధ శాఖల ద్వారా ఆధునిక వ్యవసాయ సమాచారంపై అవగాహన ప్రచారాలు కల్పించడానికి గాను వ్యవసాయం, అనుబంధ శాఖలు రైతు వేదికలను నైపుణ్య శిక్షణ కేంద్రాలుగా వినియోగిస్తాయి.

10.20 ఉ. **శ్రీ రసమయి బాలకిషన్**:- అధ్యక్షా, రైతు రాజ్యమే రామరాజ్యంగా మన గౌరవ ముఖ్యమంత్రి గారు భావిస్తారు కాబట్టే భారతదేశమే గర్వపడే విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రైతు వేదికలు నిర్మించింది మన తెలంగాణ ప్రభుత్వమన్నది మనందరికీ తెలుసు. మనం దేవుళ్లకు దేవాలయాలు నిర్మించిన సందర్భాలను చాలా చూశాం. కానీ ఒక రైతును దేవునిగా భావించుకొని ఆధునిక దేవాలయాలుగా రైతు వేదికలను నిర్మించడమనేది తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సాధ్యమైనందుకు మేం చాలా సంతోషపడుతున్నాం, గర్వపడుతున్నాం. ఇంత బృహత్తరమైన లక్ష్యంతో నిర్మించిన ఈ రైతు వేదికలను ఇప్పటివరకు మనం ఎన్ని నిర్మించగలిగాం, ఎన్ని అందుబాటులోకి తీసుకురాగలిగాం? అలాగే గతంలో సమైక్యాంధ్రగా ఉన్నప్పుడు చాలా సందర్భాలలో విన్నదాని ప్రకారం తెలంగాణలో వ్యవసాయం దండగ అని అవహేళన చేసే మాటలు గత పాలకుల నోట విన్నటువంటి సందర్భాన్ని కూడా గుర్తు చేసుకోవాల్సిన అవసరమున్నది. అలాంటి పరిస్థితి నుంచి వ్యవసాయం దండగ కాదు, తెలంగాణలో వ్యవసాయమంటే ఒక పండగలాగ చెయ్యాలనే గౌరవ ముఖ్యమంత్రి గారి కోరికకు అనుకూలంగా వ్యవసాయాధికారులను కూడా పెద్దఎత్తున ఇప్పటికే నియమించుకున్నాం. దీంట్లో అప్పుడప్పుడే కొత్తగా చదువుకొని ఉద్యోగంలోకి వచ్చినటువంటి మహిళా అధికారులు చాలా ఎక్కువగా ఉన్నారు. మనం ఈ రైతు వేదికలను ప్రభుత్వ స్థలాలలో గానీ లేదంటే దాతలు ఇచ్చినటువంటి స్థలాలలో గానీ నిర్మించాలనే ఒక లక్ష్యంతో నిర్మించినందున కొన్ని చోట్ల ప్రభుత్వ స్థలాలు గ్రామాలకు దూరంగా ఉన్నాయి. దూరంగా ఉండటంతో మహిళా అధికారులు కొంత ఇబ్బందిపడే అవకాశమున్నందున దానితోబాటుగా కొన్ని మౌలికమైన సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయాలనేది కూడా గుర్తించాలని కోరుతున్నాను. "మిషన్ భగీరథ" ద్వారా తాగునీరు అందించగలిగాం కానీ దానికి విద్యుత్తు సరఫరా అవసరం, విద్యుత్తు సరఫరాతోబాటుగా కింది తరగతి సిబ్బంది కూడా అవసరముంటుంది. ఎందుకంటే ఆ వేదికలను ఊడ్చడానికి, మెయింటెయిన్ చేయడానికి కొంత మంది సిబ్బంది అవసరమున్నందున ఈ రైతు వేదికలలో అలాంటి సిబ్బందిని నియమించే అవకాశాలేమైనా ఉన్నాయా అనేది తెలియజేయాలని కోరుతున్నాను.

అంతే కాకుండా రైతు వేదికలలో వ్యవసాయానికి సంబంధించి శిక్షణా తరగతులతోబాటుగా సాయంత్రమైతే కొంత ఖాళీగా ఉంటుంది కాబట్టి గ్రామాలలో చిన్న చిన్న మధ్య తరగతి కుటుంబాలుంటాయి, వారు చిన్న చిన్న ఫంక్షన్‌లు నిర్వహించుకోవడం కోసం వారికి కొంత నామినల్ చార్జెస్ ఫిక్స్ చేసి ఇచ్చినట్లైతే రైతు వేదికల మెయింటెనెన్స్‌కు సహాయకంగా ఉంటుంది గనుక అలాంటి ఆలోచన ప్రభుత్వమేమైనా చేస్తున్నదా అనేది తెలుపాలని కోరుతున్నాను. ఇప్పటివరకు రైతు వేదికలు వంద శాతం పూర్తి చేశామని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే నా నియోజకవర్గంలో 27 రైతు వేదికలను ఇప్పటికే పూర్తిచేసి కొన్నింటిని అందుబాటులోకి కూడా తీసుకురావడం జరిగింది. వాటికోసం మొత్తం ఎంత ఖర్చు చేయడం జరిగింది? ఇప్పటివరకు కొన్ని బిల్లులు పెండింగు ఉన్నట్లుగా మావాళ్లు కూడా చెబుతున్నారు. పెండింగులో ఉన్న బిల్లులను కూడా ఎప్పటివరకు చెల్లిస్తారో చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఇంత అద్భుతంగా ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో రైతులను అభివృద్ధి పర్చాలని అనుకునే గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసుకొని కోటి ఎకరాలకు సాగునీరు అందించాలనే మన స్వప్నం నిజమవుతున్న ఈ సందర్భంలో ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా, రైతు వేదికల ద్వారా వారికి ఎలాంటి శిక్షణనిచ్చి అభివృద్ధిలోకి తీసుకొస్తారనేది తెలియజేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి:- అధ్యక్షా, వ్యవసాయ రంగంలో రైతు వేదికల నిర్మాణం అనేది ఒక అద్భుతమైన ఘట్టం. రైతాంగాన్ని సంఘటితపర్చి ఒక వేదికమీదకు తీసుకొచ్చి వాళ్లు ఒక దగ్గర సమావేశమై చర్చించుకొని వ్యవసాయం పట్ల అవగాహన పెంచుకోవడానికి, శిక్షణను పొందడానికి సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని ఒకరికొకరు అందిపుచ్చుకోవడం కోసం వాళ్లకంటూ ఒక శాశ్వతమైన వేదిక నిర్మాణం కావాలనే ఆలోచనతో ప్రప్రథమంగా భారతదేశంలో ఆ మాటకొస్తే బహుశా నా అవగాహన మేరకు ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడా ఈ రకమైన ప్రయోగం రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని చేయలేదు. వాళ్ల శ్రేయస్సుతోబాటు ఆధునిక పద్ధతులలో ఈ వ్యవసాయం ముందుకు సాగాలంటే రైతులను సంఘటితపర్చడంతోబాటు వాళ్లను కార్యోన్ముఖులను చేసి ముందుకు నడిపే దానికి శ్రీకారం చుట్టింది ఒక్క తెలంగాణ రాష్ట్రంలోని కేసీఆర్ గారి నాయకత్వంలోనే సాధ్యమైంది. గతంలోనే తెలంగాణలోని మొత్తం సాగుకు యోగ్యమైన వ్యవసాయ భూమి మొత్తాన్ని 5వేల ఎకరాలను ఒక క్లస్టర్‌గా చేస్తూ ఆ 5వేల ఎకరాలకు ఒక వ్యవసాయ నిస్తరణ అధికారిని ఏర్పాటుచేసుకొని చాలా కాన్‌సంట్రేటెడ్‌గా దృష్టిసారించి ప్రతి ఇంచు, ప్రతి అంగుళం మీద ప్రభుత్వానికి పట్టు రావాలి, వ్యవసాయానికి సంబంధించిన అన్ని అంశాల గురించి ప్రభుత్వానికిస్పష్టత ఉండాలి తద్వారా రైతాంగాన్ని ముందుకు నడపడానికిసాధ్యమవుతుందని భావించి ఈ క్లస్టర్ల ప్రయోగం, క్లస్టర్లకు అనుగుణంగా అధికారుల నియామకం దాని తదనంతరం గౌరవ ముఖ్యమంత్రి గారు రైతుబంధు సమితులను ఏర్పాటు చేసిన ప్రయోగం గురించి రాష్ట్ర రైతాంగానికి, గౌరవ సభ్యులందరికీ ఇప్పటికే తెలుసు.

రైతుల కోసం ఏర్పాటుచేసిన ఈ రైతు వేదిక అనే కాన్సెప్ట్ దీని వెనకాల ఉండే తాత్విక చింతన ఏదైతే ఉన్నదో ఇది చాలా గంభీరమైనది, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చేసినటువంటిది. రైతులు ఒక నిర్ణయాత్మక శక్తిగా తమకు తాము రూపాంతరం చెందడంలో ఈ వేదికలు ఉపయోగపడాలని చాలా సుదూర లక్ష్యాలతో, ఒక దార్శనిక దృష్టితో గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ రైతు వేదికలను రూపొందించారు. రాష్ట్రం మొత్తంలో 2 వేలా 601 రైతు వేదికలకు మనం శ్రీకారం చుట్టాం. 2 వేలా 601 నిర్మాణాలు చేపడితే ఒక అయిదు వేదికలు తప్ప మిగతావన్నీ కేవలం ఆరు మాసాల కాలంలో ఒక్కొక్కవేదికకు రూ.12లక్షలు వ్యవసాయ శాఖ నుంచి రూ.10 లక్షలు NREGS నుంచి టైఅప్ చేసి పూర్తి చేశాము. ఎక్కడైతే NREGS పెట్టలేని మునిసిపల్ ప్రాంతాలున్నాయో ఆ పోర్షన్ వరకు రాష్ట్రప్రభుత్వం కలెక్టర్ల CBS నుంచి గానీ, స్థానిక ఎమ్మెల్యేల సహకారం తీసుకొని

గానీ వాటిని పూర్తి చేయడం జరిగింది. వీటితోబాటు మొత్తం రాష్ట్రంలో 22 రైతు వేదికల నిర్మాణాలకు సంబంధించి గౌరవ మంత్రివర్యులు కేటీఆర్ గారు వారి యొక్క నానమ్మ, తాతయ్యల పేరుమీద ఆరు రైతు వేదికలను రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏర్పాటుచేసి చాలా అద్భుతంగా ప్రభుత్వమిచ్చిన డిజైన్‌కంటే ఇంకా దాని వైశాల్యాన్ని పెంచి చాలా అద్భుతమైన రూపంలో వారు నిర్మాణం చేయించినందుకు ఈ సభా సాక్షిగా నేను వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా వారి శ్రీమతి శైలిమ గారు కూడా రామాయణ్‌పేటలో ఒక రైతు వేదికను నిర్మాణం చేయించారు. గంగుల కమలాకర్ గారు రెండు రైతు వేదికలను సొంతగా ఏర్పాటు చేయించారు. అదే విధంగా మంత్రివర్యులు శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి గారు వారి స్వర్గీయ తండ్రిగారు, తమరి అనుంగ సోదరులు, నాకు అత్యంత ఆత్మీయులు కీర్తి శేషులు సురేందర్‌రెడ్డి గారి పేరు మీద వేములలో ఒక రైతు వేదికను ఏర్పాటు చేశారు. ఈ విధంగా మొత్తం 22 రైతు వేదికలు అందులో ఉడతాభక్తిగా వ్యవసాయ శాఖ మంత్రిగా నేను ఉన్నందున విదేశాలలో స్థిరపడిన మా అమ్మాయిలిద్దరూ చెరొక రైతు వేదికను ఒకటి వనపర్తిలో మరొకటి మా సొంత గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విధంగా 22 రైతు వేదికలను డోనార్ స్కీం కింద నిర్మాణం చేసి మిగతా అవసరమైన డబ్బు మొత్తం రూ.572 కోట్ల 22 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం ఇటు వ్యవసాయ శాఖ నుంచి NREGS నుంచి టైఅప్ చేసి నిర్మాణం చేయించడం జరిగింది. నిర్మాణం పూర్తి కాకుండా మిగిలిన 5 రైతు వేదికలకు సంబంధించి కేవలం ఆ స్థలాల గురించి కొంత మంది కోర్టులకు వెళ్లిన కారణంగా వాటికి ప్రత్యామ్నాయ స్థలాల కోసం ఆలస్యమైంది. ఆ అయిదు రైతు వేదికలను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేస్తాము.

ఈ రైతు వేదికల యొక్క ఉద్దేశం ప్రధానంగా రైతులను సంఘటితపర్చడం, రెండవది వాళ్లను కార్యోన్ముఖులను చేయడంతోబాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, వైజ్ఞానిక విషయాలను, వ్యవసాయ అనుబంధమైన విషయాలను వాళ్ల అనుభవంలోకి తీసుకరావడం, వాళ్లకు ఆ సమాచారాన్ని ఇవ్వడం, వివిధ శాఖల ద్వారా వ్యవసాయానికి అనుబంధంగా ఉండే అంశాల మీద గానీ, బ్యాంకులు లేదంటే ప్రభుత్వం నుంచి సబ్సిడీలు పొందే విషయంలో గానీ సమగ్రమైన సమాచారాన్ని, అవగాహనను రైతాంగానికి కల్పించడం కోసం అంటే భూసార పరీక్షల విషయం కావచ్చు, వేసే పంటల విషయం కావచ్చు, పంటల మార్పిడి విషయం కావచ్చు, నూతన వంగడాలు కావచ్చు దేశంలోని పలు రాష్ట్రాలలో విదేశాలలో వస్తున్న మార్పులు కావచ్చు వీటికి సంబంధించి రైతుల యొక్క విజయగాథలు కావచ్చు మొత్తం సమగ్ర సమాచారం రైతాంగానికి సంబంధించింది వారి చేరువలో పెట్టి వారిని అత్యంత వైజ్ఞానికమైన, అత్యంత విజ్ఞానమైన రైతాంగంగా తీర్చిదిద్దాలనేది ప్రభుత్వ సంకల్పం.

10.30 ఉ. అధ్యక్షా, వీటిని కేవలం ఆరు మాసాల్లోపల గౌరవ ముఖ్యమంత్రి గారి స్వీయ పర్యవేక్షణలో ఈ వేదికల్ని పూర్తి చేశాం. వారంలో రెండు రోజులు శిక్షణా కార్యక్రమాలు జరుగుతున్నాయి. అవి ప్రతి మంగళవారం మరియు శుక్రవారం నడుస్తున్నాయి. రాబోయే రోజుల్లో సెలవు దినాల్లో మినహా మిగతా అన్ని రోజుల్లో ఇక్కడ శిక్షణా శిబిరాలు నిర్వహించబడుతుంది. ప్రభుత్వానికి సంబంధించి, ప్రభుత్వ విధానాలకు సంబంధించి అవి మహిళా సంఘాలు కావచ్చు, మహిళా రైతులు కావచ్చు, సహకార రైతులు కావచ్చు, సంప్రదాయ రైతులు కావచ్చు, ఆధునిక పద్ధతులను అవలంభించే రైతులు కావచ్చు, ఏ రకమైన పంటలు పండించే రైతులైనా సరే ఉద్యాన పంటలు గానీ, వ్యవసాయ పంటలు గానీ, నూతన ప్రయోగాలు చేసేవారు గానీ, యాంత్రికీకరణ చేసేవారు గానీ, అన్ని సవుస్థవైన విషయాలను అనుభవజ్ఞులైనటువంటి అధికారులతోపాటు శాస్త్రవేత్తల ద్వారా ఈ రైతు వేదికల్లో రైతంగానికి శిక్షణనిచ్చేటువంటి ఉద్దేశ్యంతో వీటిని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.

గౌరవ సభ్యులు రసమయి బాలకిషన్ గారు రెండు విలువైన ప్రశ్నలు వేశారు. రైతు వేదికలు, వాటి మెయింటనెన్స్ వాటర్ బిల్లు, విద్యుత్తు బిల్లు మరియు క్లినింగ్ లాంటి వాటి

కొరకు ప్రభుత్వం ఏమైనా చేస్తుందా? అని అడిగారు. రెగ్యులర్ క్లీనింగ్ అనేటువంటిది గతంలో లాగా ఇప్పుడు లేదు అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశం మేరకు ఒక గ్రామ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ కార్యాలయాలు ఏవైనా సరే అది బడి గానీ, గుడి గానీ, అంగన్‌వాడీ గానీ, పిహెచ్‌సి గానీ, రైతు వేదిక కానివ్వండీ వేటివైనా మొత్తం పారిశుద్ధ్యం బాధ్యత ఆ గ్రామ పంచాయితీదే ఉంటుంది. మంచినీళ్లకు సంబంధించి, విద్యుత్ బిల్లులకు సంబంధించి, అందులో అవసరమయ్యేటువంటి ఇతరత్రా రెగ్యులర్ మెయింటనెన్స్‌కు సంబంధించి ఒక్కొక్క రైతు వేదికకు నెలకు రూ.8,000/- చొప్పున మెయింటనెన్స్ కొరకు బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టుకున్నాం. ఇతరత్రా ఏవైనా ప్రత్యేకమైన అవసరాలు వచ్చినప్పుడు దానిని ఏ రకంగా మీట్ కావాలో వ్యవసాయ శాఖ ఆలోచించుకుంటుంది.

దీంతోపాటు ఇంకో విషయం వారు అడిగినారు. పగటిపూట శిక్షణ శిబిరాలు నడుస్తాయి. కొన్ని ప్రత్యేకమైన అవసరాల్లో సాయంత్రాలు, రాత్రిపూట కూడా జరుపుకునేటువంటి అవసరం వస్తుంది. కానీ, ఖాళీ సమయాల్లో రైతు వేదిక ఖాళీ ఉండి, తాళం వేసుకున్నప్పుడు పగలు కాకుండా రాత్రి వేళల్లో ఆ గ్రామంలో ఉండేటువంటి ప్రజానీకం యొక్క అవసరాల కోసం దీనిని వాడుకునేటువంటి వెసులుబాటు కల్పిస్తారా? కల్పిస్తే దాని మెయింటనెన్స్ నిధులు కూడా సమకూరుతాయి కదా అనే సూచన చేశారు. ఇది విలువైన సూచనగానే పరిగణిస్తాం. దీనిని మేము తప్పకుండా పరిశీలిస్తాం. దానిపైన తీసుకున్న నిర్ణయాన్ని కూడా రాబోయే రోజుల్లో ప్రకటిస్తానని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

అదేవిధంగా మనకు ఉండేటువంటి ఈ మొత్తం రైతు వేదికల ద్వారా బహుళ ప్రయోజనాలు మనం ఆశిస్తున్నాం. వ్యవసాయ రాష్ట్రంగా పురోగమిస్తున్న మన రాష్ట్రం రైతుల ఆలోచనా ధృక్పథంలో మార్పు తీసురావాలనేటువంటిది మన ప్రథమ కర్తవ్యం. ఏదో, ఒక దారిలో వెళ్లడానికి రైతులు సన్నద్ధంగా ఉన్నారు. కానీ, ఏ దారిలో వెళ్లాలి. ఏ దారిలో వెళితే వారు సరైన గమ్యం చేరుకుంటారు. లాభదాయకమైన పంటలు ఏవి ఉంటాయి. మార్కెట్‌లో వారి పంటల్ని అమ్ముకోదగిన పరిస్థితులు ఎప్పుడు ఉంటాయి. సరిగ్గా ఈ అంశాలపైననే రాష్ట్ర రైతాంగానికి అవగాహన అవసరం. సరైన దారి చూపించేటువంటి పని ఇప్పుడే జరగాలి. ఎందుకంటే, వ్యవసాయం స్థిరపడేటువంటి నిర్ణయాలు ప్రభుత్వం తీసుకున్నది. ఇప్పటికే అమలు చేస్తున్నది. సరిగ్గా ఇది కరెక్ట్ జంక్చర్ అధ్యక్షా. సరైనటువంటి సందర్భం ఇది. ఈ టైం నుండే మన రాష్ట్ర రైతాంగం మీద ఫోకస్ పెట్టి మొత్తం రాష్ట్రంలో మనకున్న సమగ్రమైన వనరులను దృష్టిలో పెట్టుకొని ప్రపంచ మార్కెట్, భారతదేశ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకొని పంటలు పండించేటువంటి విధంగా రైతాంగాన్ని ముందుకు నడిపించాలి. అప్పుడే రైతులు వారి పంటలు ఎవరు కొనాలి? ప్రభుత్వం కొనాలి, లేదంటే ఇంకెవరో కొనాలనే డిమాండ్ చేసేటువంటి పరిస్థితి రాదు. ఆన్ డిమాండ్ పంటలు పండించేటువంటి పరిస్థితి వస్తుంది. ఆ దిశగా నడిపించడం కోసమే ఈ రైతు వేదికలు ఒక గొప్ప ప్రాతిపదికగా ఉంటాయని ఆశిస్తున్నాం. తప్పకుండా ఈ ఆశ నెరవేరుతుందని ఆశిస్తూ, ధన్యవాదాలు.

ప్రశ్న నెం.581(27)

శ్రీమతి డి. అనసూయ, సర్వశ్రీ పోడెం వీరయ్య, భట్టి విక్రమార్కమల్లు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మెచ్చ నాగేశ్వరరావు, ఎంఎల్ఏలు:- గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని 24 జిల్లాలలో సుమారు రెండు లక్షల మంది గిరిజన రైతులు పోడు సాగులో ఉన్న విషయం వాస్తవమేనా ;

(ఆ) సదరు రైతులు వాటికి పట్టాను జారీ చేయమని విజ్ఞాపనలను సమర్పించిన విషయం కూడా వాస్తవమేనా ;

(ఇ) పోడు భూములకు పట్టాలను జారీ చేయడం జరుగుతుందని 2014 మరియు 2018లో ప్రభుత్వం ప్రకటించిన విషయం వాస్తవమేనా ;

(ఈ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి;

(ఉ) పోడు భూముల వ్యవహారాలపై ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసిందా ; అయితే, ఆ వివరాలేమిటి?

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి సత్యవతి రాథోడ్):- (అ) ఆర్ఓఎఫ్ఆర్ చట్టం క్రింద 2008 నుండి 3,03,970 ఎకరాలకు వర్తింప చేస్తూ అర్హులైన హక్కుదారులకు 94,774 ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను ఇవ్వడమయింది.

(ఆ) 2005లో ఆర్ఓఎఫ్ఆర్ చట్టాన్ని చేసినప్పటి నుండి 6,31,850 ఎకరాలకు సంబంధించి 1,84,730 క్లెయింలు అందాయి. అందులో క్షేత్రస్థాయి విచారణను నిర్వహించి, అర్హులైన వ్యక్తులకు పట్టాలను జారీ చేయడమయింది.

2018 నుండి ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల కోసం 27,990 క్లెయింలు (98,745 ఎకరాలు) చేయడమైనది. అందులో 2,401(4,248 ఎకరాలు) క్లెయిములు అర్హతగలవిగా గుర్తించడమయింది. మరియు 9,976 క్లెయిములను (40,780 ఎకరాలు) డిఎల్సి ద్వారా అర్హత లేనివిగా గుర్తించడమైనది. 15,558 క్లెయిములు (53,565 ఎకరాలు) డిఎల్సిల సమక్షంలో ఇప్పటికీ పెండింగులో ఉన్నాయి.

(ఇ) అవునండీ.

(ఈ) 2018 నుండి ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల కోసం 27,990 క్లెయింలు (98,745 ఎకరాలు) చేయడమైనది. అందులో 2,401(4,248 ఎకరాలు) క్లెయింలు అర్హతగలవిగా గుర్తించడమైనది. మరియు 9,976 క్లెయింలను (40,780 ఎకరాలు) డిఎల్సి ద్వారా అర్హత లేనివిగా గుర్తించడమైనది. 15,558 క్లెయింలు (53,565 ఎకరాలు) డిఎల్సిల సమక్షంలో ఇప్పటికీ పెండింగులో ఉన్నాయి.

(ఉ) లేదండీ.

శ్రీమతి డి. అనసూయ:- ధన్యవాదాలు అధ్యక్షా, ఇందాక గిరిజన శాఖ మంత్రివర్యులు చెప్పినట్లుగా దాదాపు ఈ ఏడు సంవత్సరాల కాలంలో ఎక్కడా కూడా ఒక్క గిరిజనుడికి కూడా 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం భూములు గానీ, పట్టాలు గానీ ఇచ్చినటువంటి దాఖలాలు లేవు. ఈ ఏడు సంవత్సరాల కాలంలో గౌరవ ముఖ్యమంత్రి గారు 2014 మరియు 2018 ఎన్నికల్లో గానీ, తరువాత అసెంబ్లీ సమావేశాల్లో గానీ ఈ సమస్యమీద మాట్లాడినంత మరే సమస్య మీద మాట్లాడినట్లు నాకైతే తెలియదు. కానీ, ఇన్నిసార్లు మనం ఈ సమస్యపై చర్చిస్తున్నాం. కాబట్టి, ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

ముఖ్యంగా ఈ పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని గౌరవ ముఖ్యమంత్రి గారు ఏదైతే చెబుతున్నారో, ఆ హామీ ఎప్పటిలోగా పరిష్కరిస్తారో వివరంగా తెలియజేయాలని కోరుతున్నాను. అటవీ మరియు రెవెన్యూ భూములకు సంబంధించిన సమస్యలు కూడా ఎదురవుతున్నాయి. ఒకదిక్కు రెవెన్యూ శాఖ వారు పట్టాలిస్తే, మరోపక్క అటవీ శాఖ వారు ఇది మా శాఖకు సంబంధించిందిన భూమి అని అంటున్నారు. మన రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు ఇచ్చిన పట్టా భూముల్లో పంటను వేసుకొంటే, వేసిన పంటను అటవీ శాఖ వారు విధ్వంసం చేస్తున్నారు. దాదాపుగా 50 సంవత్సరాల నుండి దున్నుకుంటున్న భూముల్లోకి ఈమధ్య కాలంలో వరదలు వచ్చి ఇసుక మేటలు పెడితే, ఇసుక మేటలు తీసుకొని మీ యొక్క నష్టాన్ని పూడ్చుకోమని జిల్లా కలెక్టర్ గారు కూడా ఆదేశించడం జరిగింది. 50 సంవత్సరాల నుండి అటవీ శాఖ వారు కళ్లు మూసుకొని, ఇప్పుడు వచ్చి ఆ భూములు మావి అని లాక్కుంటున్న పరిస్థితి నిన్నటికి నిన్న ఏటూరు మండల హెడ్క్వార్టర్లో చూడడం జరిగింది.

అదేవిధంగా గోవిందరావుపేట మండలం, చల్వాయి గ్రామంలో ఐదవ బెటాలియన్ కోసమని రెవెన్యూ శాఖ వారు ఒక్కరూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వకుండా పేద గిరిజన భూములను లాక్కుంటున్న పరిస్థితి చూస్తున్నాం.

అటవీ మరియు రెవెన్యూ శాఖ వారిద్దరు కలిసి జాయింట్ సర్వే ఎప్పటిలోగా నిర్వహిస్తారో తెలియజేయాలని కోరుతున్నాను. గిరిజనుల మీద పెడుతున్న పి.డి. యాక్ట్ కేసులు గానీ, వారిని జైళ్లల్లో పెడుతున్నటువంటి పరిస్థితులు గానీ, గ్రామాల చుట్టూ కందకాలు తవ్వి పంటలను విధ్వంసం

చేస్తున్నారు. కాబట్టి, వెంటనే వాటికి ఒక పరిష్కారం చూపించాలని కోరుతున్నాను. అదేవిధంగా అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్రాలు ఇస్తున్నటువంటి పనులను కూడా చేసుకోనివ్వకుండా అటవీ శాఖ వారు అడ్డుకుంటున్నారు. అదేవిధంగా త్రీఫేస్ విద్యుత్తు విషయంపై గానీ, గిరి వికాస్ బోర్లు గానీ, రవాణా సౌకార్యాలు గానీ కల్పించాలని సాక్షాత్తు గిరిజన శాఖ మాత్యులు ఐటిడిఎలపై రెవ్యూ చేయడానికి మా ప్రాంతాలకు వచ్చినప్పుడు వారికి కూడా ఈ పరిస్థితులు విన్నవించడం జరిగింది. కాబట్టి, వెంటనే ఈ పోడు భూముల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను. అదేవిధంగా ఈమధ్యనే ఒక స్టేట్‌మెంట్ కూడా వచ్చింది.

10.40 ఉ. ప్రపంచంలోనే అత్యంత వెనుకబడిన జాతులు చెంచులు. మూడు రోజుల నుండి నల్లమల్ల అడవుల్లో మంటలు ఎగిసిపడుతున్నాయి. ముగ్గురు చెంచు బిడ్డలు చనిపోయినట్లుగా సమాచారం ఉంది. యురేనియం తవ్వకాల కోసం ఇక్కడ జరుగుతున్న కుట్రలో భాగంగానే మంటలు పెట్టారా? ఈ అంశం గురించి పూర్తి విచారణ చేపట్టాలని కోరుకుంటున్నాను. ఈ పోడు భూముల సమస్యకు తక్షణమే పరిష్కార మార్గం చూపించండి. అప్పటి దాకా ట్రెంచులు కొట్టకుండా, కనీసం భూములను లాక్కోకుండా, పంటలను విధ్వంసం చేయకుండా అటవీ శాఖ అధికారులకు గైడ్‌లైన్స్ ఇవ్వండని కూడా ఈ సందర్భంగా నేను కోరుకుంటున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ఈ పోడు భూముల సమస్య రాష్ట్రంలో చాలా తీవ్రంగా ఉంది. ఆ భూమి మీద ఆధారపడిన గిరిజనులందరికి కూడా పట్టాలు ఇచ్చి, వారు ఆత్మగౌరవంతో బతకడం కోసం ఫారెస్ట్ రైట్స్ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. మన రాష్ట్రం తెచ్చుకుంది కూడా ఆత్మగౌరవం కోసమే. దళిత, గిరిజనులకి, భూమి లేనటువంటి వారికి మూడు ఎకరాల భూ పంపిణీ చేస్తామని హామీ ఇచ్చినటువంటి ఈ ప్రభుత్వం ఆ హామీని ఎట్లాగూ నెరవేర్చడం లేదు. కనీసం ఈ చట్టం ద్వారా వారికి హక్కుగా సంక్రమించిన ఈ భూమిపైన పట్టాలు ఇచ్చి, వాళ్లు గౌరవంగా బతకడం కోసం చేయాల్సిన ప్రయత్నం మనం చేయాలి. దురదృష్టం ఏమిటంటే ఈ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి కూడా ఈ ప్రభుత్వం ఆ పని చేయకపోగా గతంలో పట్టాలు ఇచ్చినటువంటి భూములను లాక్కుంటున్నది. అట్లాగే పట్టాలు పొందడానికి అర్హత కలిగిన భూములను కూడా వెనక్కు లాక్కుంటున్నది. ఇలా లాక్కోవడం వలన చాలా తీవ్రమైన మానసిక వేదనకు గురై, చాలామంది చనిపోయిన సంఘటనలు ఈ రాష్ట్రంలో జరుగుతున్నాయి. దీనికి సంబంధించి సభలో చాలాసార్లు చర్చకు వచ్చింది. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా అన్ని శాఖల అధికారులతో కలిసి నేను అక్కడికి వచ్చి, కుర్చీ వేసుకుని కూర్చుని పరిష్కారం చేస్తానని చెప్పారు. ఇంతవరకు అది పరిష్కారం కావడం లేదు.

ఎప్పటిలోగా ఈ సమస్యకి పరిష్కారం చూపిస్తారని తమరి ద్వారా నేను ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు చెప్పిన విధంగా అన్ని శాఖల అధికారులతో అక్కడికి వచ్చి, కూర్చుని సమస్య పరిష్కారం చేస్తారా, లేదా? ఈ విధంగా గిరిజనులను ఇబ్బంది పెడుతున్న అటవీ శాఖ అధికారులను కంట్రోల్ చేస్తూ, ఆ లోగా అక్కడ ట్రెంచ్‌లు కొట్టకుండా, వాళ్ల భూములను వెనక్కు లాక్కోకుండా, వాళ్లు పండించే పంటలు వాళ్ల క్రిందే ఉండేటట్లుగా ఎన్ని రోజుల్లో చేస్తారు?

మరొక ప్రధానమైన సమస్య. మనందరం కూడా ఆలోచించాల్సింది. నల్లమల్ల అడవిలో మంటలు చెలరేగితే నలుగురు చెంచులు చనిపోయారని చెబుతున్నారు. ఇది చాలా బాధాకరం. అసలు చెంచు జాతే అంతరించిపోతున్నది. ఇలా జరిగినప్పుడు గతంలో ఐటిడిఎ వాళ్లు చెంచులను తీసుకువచ్చి, కార్పొరేట్ వైద్యం చేయించేవారు. మరి మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు కూడా పెద్ద ఎత్తున వచ్చిన తరువాత ఇంకా పెద్ద ఎత్తున వారికి సేవలు అందించాల్సింది పోయి, ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో చేర్పిస్తే, నలుగురు చెంచులు చనిపోయినందుకు చాలా బాధాకరంగా ఉంది. దీనిపైన సీరియస్‌గా దృష్టి సారించమని గిరిజన శాఖా మంత్రిగారిని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను.

పోడు భూములకు సంబంధించి వెంటనే కటాఫ్ డేట్ పెట్టి, ఆ డేట్‌లోపల మేము పరిష్కారం చేస్తాము, అప్పటివరకు వారి జోలికి ఎవరూ పోరు అని ప్రభుత్వం ఏదైనా సమాధానం చెబితే కొంచెం ధైర్యంగా బతుకుతామని చెబుతున్నాము.

శ్రీ గువ్వల బాలరాజు:– ధన్యవాదాలుఅధ్యక్షా. మొన్న ఈ చెంచులు చనిపోయిన సందర్భంలో ఉస్మానియా ఆసుపత్రికి నేను కూడా వెళ్లడం జరిగింది. నా నియోజకవర్గానికి చెందిన చెంచు సోదరులు వాళ్లు. విపరీతమైన మంటలు వచ్చిన కారణంగా అరవై, డెబ్భై శాతానికి పైగా కాలిపోవడం వలన, వాళ్లను మేము కాపాడుకోలేకపోయాము. ఇది నిజంగా మాకు బాధాకరంగానే ఉంది. ఆ కుటుంబాన్ని తగు విధంగా ఆదుకోవడానికిమేము ఇప్పటికే ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. సంబంధిత శాఖ అధికారులకు కూడా మేము చెప్పడం జరిగింది. వారికి ఉండే హక్కులను కాపాడుతామని అధికారులు స్పష్టమైన హామీని ఇవ్వడం జరిగింది. అయితే కొన్ని పత్రికలు ఎప్పుడూ రెచ్చగొట్టే విధంగా వార్తలు ప్రచురించిన కారణంగా మా చెంచు సోదరుల ఆత్మస్థైర్యం దెబ్బతింటున్నది. ఎక్కడా కూడా పునరావాస పథకంలో చెంచులను తరలించే ప్రయత్నం ఆ నియోజకవర్గం శాసనసభ్యునిగా నేనుగాని, జిల్లా కలెక్టర్‌గాని ఎప్పుడూ చేయలేదు. ఇంకా కొంతమంది స్వచ్ఛందంగా వచ్చి, మేము వెళతామని చెప్పినా కూడా, ఒకటికి పది సార్లు ఆలోచన చేసి, నిర్ణయం తీసుకోండి. మిమ్మల్ని ఎవరో రెచ్చగొట్టినట్లున్నారు. కావాలని మిమ్మల్ని తరలించే ప్రయత్నం చేసినా, మేము 24 గంటలు మీకు అందుబాటులో ఉంటాం, మాకు చెప్పండని వారికి అండగా నిలవడం జరిగింది. చెంచులకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నాము. ఆ చెంచుపెంటల్లో ఎంతో కఠినమైన అటవీ చట్టాలు అమలులో ఉన్నప్పటికీ, మిషన్ భగీరథ స్కీం ద్వారా వారికి తాగునీటి సౌకర్యం కల్పించాము. అదే విధంగా అక్కడుండే వారిని మేము అనునిత్యం కలుస్తూ, బౌరాపూర్ అనే చెంచుపెంట ఉంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత బౌరమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాన్ని గత నాలుగైదు సంవత్సరాలుగా ఘనంగా జరుపుతున్నాము. దానికి చెంచులంతా ప్రభుత్వాన్ని ప్రశంసిస్తున్నారు. కారణం ఏమిటంటే మా జాతిని విస్మరించినటువంటి సందర్భంలో, మా జాతిని అక్కున చేర్చుకుంటున్న ప్రభుత్వం ఇదని వాళ్లు ముఖ్యమంత్రిగారికి, మాకు పలు సందర్భాల్లో ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

ఇది ఎందుకు చెబుతున్నానంటేవాళ్లకి కనెక్టివిటీ పెరగాలి, వాళ్లతో సంబంధాలు మెరుగు పడాలి అనే ఆలోచనతో నల్లమల్లలో వెలిసిన ఆ బౌరమ్మ తల్లి కళ్యాణాన్ని జరుపుతూ, మేము పదేపదే అక్కడికి వెళ్లడం జరుగుతున్నది. అక్కడున్న సమస్యలు కూడా క్రమంగా పరిష్కారమవుతున్నాయి.

అయితే, ముఖ్యంగా వారితో పాటు నేను కోరేది ఏమిటంటే ఈ పోడు భూముల విషయంలో లాంగిట్యూడ్, లాటిట్యూడ్‌ను నిర్ణయించి, ఈ సమస్యను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. త్వరలోనే నా నియోజకవర్గంలో ఆ కార్యక్రమానికి అవసరమైతే రూపకల్పన చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు కొంత స్పష్టత ఇచ్చినట్లయితే మా వాళ్ల ఆందోళన కుదుటపడుతుంది. భూములపై వారికి పూర్తి స్థాయి హక్కులను కల్పించడం కోసం గత ప్రభుత్వాలు ఎప్పుడూ ప్రయత్నం చేయలేదు. కాని భూ రికార్డుల ప్రక్షాళన సందర్భంలో మైదాన ప్రాంతంలో ఉండే రైతాంగానికి భూమిపై హక్కులను కల్పించి, ఇబ్బందులను తొలగించి, ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం వారికి గొప్ప అండగా నిలబడిన విషయాన్ని చెంచు సోదరులు గుర్తుచేసుకుంటున్నారు. ఇదే పద్ధతిలో పోడు భూములుగాని, ఎండోమెంటు భూములతో పాటు, కొంత అటవీ భూములు కూడా నా నియోజకవర్గ పరిధిలో ఉన్నాయి. అటువంటి భూములకు హక్కులు కల్పించి, శాశ్వతమైన పరిష్కారం చూపాలని ముఖ్యమంత్రిగారిని నేను కోరుతున్నాను. అది ముఖ్యమంత్రిగారితోనే సాధ్యమవుతుంది.

అయితే, బాధాకరమైన విషయం ఏమిటంటే నా నియోజకవర్గంలో అటవీ ప్రాంతంలో టైగర్ రిజర్వ్ ఫారెస్టు

ఉంది. అది largest Tiger Reserve Forest in Asia అని కూడా అంటుంటారు. దీని గురించి పూర్తి స్థాయిలో సమాచారం నా దగ్గర లేదు. కాని అక్కడ రసూల్ చెరువు అని ఒకటి ఉంటుంది. అది గొలుసుకట్టు చెరువులకి సంబంధించినది. ఆ రసూల్ చెరువుకి గండి పడిన సందర్భంలో, గతంలో 13, 14 సంవత్సరాలు ఆ నాటి ప్రభుత్వాలు పట్టించుకోలేదు. అక్కడ ఏడు, ఎనిమిది వందల ఎకరాలకు సాగునీరు అందవలసిన అవకాశం ఉన్నా, దానికి కట్టవేయడానికి ఎవరూ పూనుకోలేదు. రైతాంగం అంతా మమ్మల్ని డిమాండ్ చేస్తే, మేము వెళ్లడం జరిగింది. అటవీ శాఖ అధికారులు మమ్మల్ని కూడా అడ్డుకునే ప్రయత్నం చేశారు. అప్పుడు కొంత వాగ్వాదం జరిగిన మాట వాస్తవం. అయితే, అటువంటి సందర్భాల్లో రైతాంగం పక్షాన నిలబడాల్సిన పక్షాలు, ఇతర పార్టీలు నా పైన ముప్పేట దాడి చేయడం జరిగింది. అక్కడున్న అధికారులతో కొట్లాడవలసిన అవసరం ఏముంది అంటే, పోరాడితే పోయేది ఏముంది, బానిస సంకెళ్లు తప్ప అనే నినాదం తెలిసినటువంటి మేము మా రైతాంగానికిగాని, మా చెంచుసోదరులకు గాని, మా బంజారా రైతులకు గాని ఇబ్బందులు జరిగితే మాత్రం తప్పకుండా మా స్పిరిట్‌ను ప్రదర్శిస్తాము అధ్యక్షా. ఆ సందర్భంలో విమర్శకులు కావాలని మా పైన, మా ప్రభుత్వం పైన దాడికి పూనుకున్నప్పుడు, ప్రతిపక్షాలు మాకు, ప్రభుత్వానికి అండగా నిలబడాల్సింది పోయి, మమ్మల్ని ఇబ్బంది పెట్టి, మా పైన కేసులు పెట్టాలని డిమాండ్ చేసినటువంటి వాళ్లు ఈరోజు ప్రశ్నోత్తరాల సమయంలో లంబాచౌడా భాషణాలు ఇస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో అది శ్రేయస్కరం కాదు.

నిజంగా వారికి చెంచుల పట్లగాని, గిరిజనుల పట్ల గాని కన్‌సర్న్ ఉన్నట్లయితే మేము అటువంటి విషయాల్లో పోరాటం చేసినప్పుడు మాకు భుజానికి భుజం ఆనించేటట్లు మాట్లాడాలి తప్ప, ఈ అసెంబ్లీ వేదికగా మాట్లాడుతూ ప్రభుత్వాన్ని, మా చెంచు సోదరులను డీమోరలైజ్ చేసే విధంగా మాట్లాడ్డం అనేది బాధాకరంగా ఉంది. మా వాళ్లకు కావలసిన హక్కులను కల్పించే విషయంలో ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. ఆ హామీని నెరవేర్చవలసిందిగా తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

10.50 ఉ. **శ్రీమతి సత్యవతి రాథోడ్ :-** అధ్యక్షా, గౌరవ సభ్యులు భట్టి విక్రమార్కగారు, డి. అనసూయగారు, గువ్వల బాలరాజు గారు మాట్లాడారు. పోడు భూముల సమస్యను నేనే స్వయంగా వచ్చి పరిష్కరిసానని గౌరవ ముఖ్యమంత్రిగారే చెప్పారు. ఒక సభలో ముఖ్యమంత్రిగారితో సహా మేమంతా ఉన్నప్పుడు మహబూబాబాదు ప్రాంతంలో ట్రైబల్స్ కొడుతున్నారు. 50 సంవత్సరాలుగా పోడు చేసుకుంటున్న వాళ్లను కూడా ఇబ్బంది పెడుతున్నారని మేమంతా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళినప్పుడు అక్కడి నుండే పి.సి.సి.ఎఫ్ అధికారి ప్రధాన కార్యదర్శిగారికి ఫోన్ చేసి, పోడు భూముల జోలికి పోకండి. యధాస్థితిని కొనసాగించే విధంగా ఉత్తర్వులు ఇవ్వండని చెప్పారు. ఆ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, కొంత మంది అటవీ అధికారులు అతి ఉత్సాహంతో కావాలనే ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. స్వయంగా ముఖ్యమంత్రిగారే శాసనసభా ముఖంగా చెప్పారు. కాబట్టి, శాసనసభా సమావేశాలు ముగిసిన తరువాత పరిష్కరిస్తారు. 15వేల 558 అప్లికేషన్లు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. మిగతావి అడవులు కావని రిజెక్ట్ చేశారు. ఆరోజు సరైన నిర్ణయాలు జరగక, గ్రామ సభలు ఏర్పాటు చేసి గుర్తించక మేము పోడు చేసుకుంటున్నప్పటికీ, మా క్లెములు తీసుకోలేదని కొంతమంది వస్తున్నారు. మంత్రివర్గ సభ్యులను, అధికారులను తీసుకుని ముఖ్యమంత్రిగారు అక్కడికి వస్తానని చెప్పారు. తప్పకుండా ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.

ధరణి పోర్టల్‌లో మా పేర్లు నమోదు కాకపోతే, ఏమైపోతామో అనే ఆందోళన ప్రజల్లో ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన రైతుబంధు పథకం ద్వారా 94వేల 774 మంది గిరిజనులకు సంబంధించి 3 వేల 970 ఎకరాలకు రైతుబంధు ఇస్తున్నాము. అప్పటి నుండి మా గిరిజనులు అందరికీ ఆశ పుట్టి, మాకు కూడా ప్రభుత్వం

అందించే సహాయం అందుతుంది. మా భూములను గుర్తిస్తేనే రైతుబంధు, రైతు బీమా పథకం ద్వారా డబ్బులు వస్తాయని అందరూ పెద్ద ఎత్తున ఆందోళన చెందుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకుని త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తారని నేను భావిస్తున్నాను. అడవులు అంతరించిపోతున్న సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారు హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అడవులను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో సాగు చేయని వారి భూములను వెనక్కి తీసుకుని అందులో హరితహారం చేయడం ద్వారా కొంత ఆందోళన జరుగుతుంది. వారి ఆందోళనకు సమాధానంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఫీల్డు మీదకు వచ్చి సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు. కాబట్టి, మన సమస్యకు పరిష్కారం లభిస్తుందని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

గౌరవ శాసనసభ్యురాలు డి. అనసూయ గారు మాట్లాడుతూ, పోడు భూముల సమస్య అడవి ప్రాంతాల్లో వచ్చిన అభివృద్ధిని అటవీ అధికారులు అడ్డుకుంటున్నారని చెప్తున్నారు. ఇది వాస్తవం. మేము అనేక సార్లు మాట్లాడుకున్నప్పుడు అటవీ అధికారుల నుండి ఏదైనా ఇబ్బంది ఉంటే, పరిష్కరించడానికి ఒక లైజనింగ్ ఆఫీసర్ ద్వారా ఎప్పటికప్పుడు ఆయా సమస్యలను పరిష్కరించాలని అనుకున్నాము. ఇంకా అటవీ ప్రాంతాల్లో ఉండే గూడాలు, చెంచు పెంటలకు త్రీ ఫేజ్ విద్యుత్తు లేదు. త్రీ ఫేజ్ విద్యుత్తుకు సంబంధించి అటవీ అధికారులు అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రిగారికి చెప్పినప్పుడు, ఈ సమస్య నుండి పరిష్కారం కావాలని చెప్పి ఈ బడ్జెట్‌లో డబ్బులు కేటాయించమని మాకు చెప్పి రూ.220 కోట్లు కేటాయించారు. 2021-22 సంవత్సరంలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ ద్వారా గిరిజనులకు అనేక సంవత్సరాలుగా గిరిజనులు ఎదుర్కొంటున్న గిరివికాసం మరియు త్రీ ఫేజ్ విద్యుత్తు సమస్యలు శాశ్వతంగా తొలగిపోతాయని నేను తెలియజేస్తున్నాను.

సీనియర్ నాయకులు, మల్లు భట్టి విక్రమార్కగారు చెప్పిన అంశానికి సంబంధించి, నాగర్‌కర్నూలు జిల్లాలో, నల్లమల అడవుల్లో చెంచు బిడ్డలు కొంత మంది వాళ్ల సొంత పనులకు ఫారెస్ట్ ప్రొడక్ట్స్ తీసుకోడానికి వెళ్లినప్పుడు అక్కడ మంటలు అంటుకున్నాయి. వాళ్లు పది మంది ఉన్నారు. కొంత తక్కువగా కాలిన వాళ్లకు అక్కడ స్థానిక ఆసుపత్రిలో చికిత్సను అందించాము. మిగతా వారందరినీ ఉస్మానియా ఆసుపత్రికి తీసుకొచ్చాము. వాళ్లకు ఎక్కువగా కాలిపోయిందని చెప్పి యశోద ఆసుపత్రికి సంబంధించిన డాక్టర్లను కూడా ఉస్మానియా ఆసుపత్రికి పంపించాము. కానీ, దురదృష్టం. అందులో ముగ్గురు వ్యక్తులు చనిపోయారు. ఆ సంఘటన జరిగినప్పటి నుండి మా అధికారులందరూ వాళ్ల కుటుంబాలకు ధైర్యాన్ని అందించి, వాళ్లకు తోడుగా ఉన్నారు. చనిపోయిన కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా కూడా ఇచ్చాము. ఆసుపత్రిలో వైద్యం తీసుకున్న వారందరికీ రూ.50 వేలు ఇవ్వడం జరిగింది.

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎక్కడా ఇబ్బంది లేకుండా 2,401 క్లెములకు సంబంధించి 4,248 ఎకరాలకు కొత్తగా పట్టాలు ఇచ్చి వాళ్లకు కూడా రైతుబంధు పథకాన్ని అందించడం జరిగింది. నేను కూడా గిరిజనులు ఎక్కువగా ఉండే తండా నుండి వచ్చాను. మాకు ప్రతిరోజూ ఇటువంటి సమస్యలు వస్తున్నాయి. కాబట్టి, కొద్ది రోజుల్లోనే గౌరవ ముఖ్యమంత్రిగారి చొరవతో ఈ సమస్య శాస్వతంగా పరిష్కారం కాబోతుందని తెలియజేస్తున్నాను.

ప్రశ్న సంఖ్య 556(28)

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ప్రస్తుత నర్సంపేట నియోజకవర్గం, ఖానాపూర్ మండలం, అశోక్‌నగర్‌లోని మిరప పరిశోధన కేంద్రాల వ్యవస్థాపన ఏ దశలో ఉంది;

(ఆ) సదరు వ్యవస్థాపన కోసం భూసేకరణను పూర్తి చేయడమయిందా;

(ఇ) ఎప్పటిలోగా పనిని పూర్తి చేయడమవుతుంది, ఆ వివరాలేమిటి?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి):-(అ) వరంగల్ (రూరల్) జిల్లా కలెక్టర్ ద్వారా భూమి బదిలీ ప్రక్రియలో ఉంది.

(ఆ) లేదండీ.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి:- అధ్యక్షా, తమరు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నర్సంపేట ప్రాంతంలో సపాటా రకం చిల్లీ రైతులు ఎక్కువగా ఉన్నారు. కొత్తగా రాష్ట్రం ఏర్పడిన సందర్భంగా నర్సంపేటలో పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయించిన విషయం తమరికి తెలుసు. అప్పటి నుండి ల్యాండ్ ఫైనల్ కాకపోవడం వలన పరిశోధనా కేంద్రం ఏర్పాటుకు జాప్యం జరుగుతున్నది. గౌరవ వ్యవసాయశాఖా మంత్రిగారికి నా విజ్ఞప్తి ఏమంటే, ఫారెస్ట్, రెవెన్యూకి సంబంధించిన జాయింట్ సర్వే పూర్తి కాకపోవడం వలన దాదాపు మూడు సంవత్సరాల నుండి పనులు ప్రారంభించలేకపోయాము. రాష్ట్ర మిర్చి రైతుల అవసరాల రీత్యా, ఇది నర్సంపేట ప్రాంతానికే సేవలందించే కేంద్రం కాదు. స్టేట్ ఫార్మర్స్ ఇష్టూస్‌లో ప్రత్యామ్నాయ భూమిని చూపించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. నల్లబెల్లి, తుగ్గొండి, నెక్కొండ మండలాల్లో భూమి సిద్ధంగా ఉంది. అవేలబిలిటీకి సంబంధించిన రిక్వస్ట్‌ను ఇప్పటికే యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గారికి, వైస్ ఛైర్మన్ గారికి సమర్పించడం జరిగింది. వెనువెంటనే భూసేకరణ చేసి మిర్చి పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

దీనికి అనుబంధ ప్రశ్న ఏమంటే, కృషివిజ్ఞాన కేంద్రాలు ఎంత అవసరమో మీ అందరికీ తెలుసు. కొత్త జిల్లాల ఏర్పాటు తరువాత కృషివిజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ఇప్పటికే జాప్యం జరుగుతున్నది. ముఖ్యంగా వరంగల్ రూరల్‌కి సంబంధించి నర్సంపేట ప్రాంతంలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన అన్ని రకాల రిపోర్టులను ఇప్పటికే పంపించడం జరిగింది. వరంగల్ జిల్లాలోని మహబూబాబాదులో మాత్రమే కృషివిజ్ఞాన కేంద్రం పని చేస్తున్నది. వారు హెచ్ఓడిగా ఉండి ఇటీవలి కాలంలో నర్సంపేట ప్రాంతాన్ని స్టడీ చేయడం జరిగింది. దానికి సంబంధించి ప్రభుత్వ భూమి కూడా అందుబాటులో ఉంది. కృషివిజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా మిర్చి పరిశోధనా కేంద్రంలో అంతర్భాగంగా ఏర్పాటు చేసుకునే వెసులుబాటు మనకు ఉంది. కాబట్టి, భూమి వృధా కాకుండా వెసులుబాటును రాష్ట్ర రైతుల అవసరాల కోసం వెంటనే పరిగణనలోకి తీసుకుని తక్షణమే పనులు ప్రారంభించాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

11.00 ఉ. **శ్రీ సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి :-** అధ్యక్షా, వ్యవసాయ పంటల అభివృద్ధి కోసం నిరంతరం పరిశోధనలు కొనసాగవలసిందే. అందులో భాగంగానే రాష్ట్రంలో ఇది వరకే తమరి నియోజకవర్గంలో రుద్రూరులో పరిశోధన కేంద్రం ఉంది. మక్కలకు కరీంనగర్‌లో పరిశోధన కేంద్రం ఉన్నది. కందులకు తాండూరు ప్రాంతంలో పరిశోధన కేంద్రానికి సంబంధించిన పరిశీలన ప్రభుత్వం దృష్టిలో ఉంది. గతంలో వనపర్తిలో వేరుశనగ పరిశోధనా కేంద్రానికి ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. గౌరవ ముఖ్యమంత్రిగారు అదిలాబాద్ ప్రాంతంలో పత్తి పరిశోధన కేంద్రం ఏర్పాటు కావాలని ఆశిస్తున్నారు. అదే రీతిలో మిర్చి నర్సంపేట ప్రాంతం, ఖమ్మం ప్రాంతాలలో అత్యధికంగా వస్తుంది. ప్రత్యేకించి నర్సంపేట ప్రాంతంలో వచ్చే మిర్చికి అంతర్జాతీయ డిమాండ్ ఉన్నది. ఎక్స్‌పోర్ట్ అవుతున్న దానిని దృష్టిలో పెట్టుకుని అక్కడ పరిశోధన కేంద్రం రావాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతాంగం ఆశిస్తున్నారు. అయితే, వ్యవసాయ శాఖకు, ఉద్యానవన విశ్వవిద్యాలయానికి దానికి తగ్గట్టుగానే భూమి ముందు బదిలీ అయితే, విశ్వవిద్యాలయ తరఫున అక్కడ రీసర్చ్ సెంటర్ ఏర్పాటు అవుతుంది. బదిలీ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. ఒకసారి బదిలీ అయితే తదుపరి చర్యల మీద ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. తప్పకుండా ప్రభుత్వం సానుకూలంగా ఉన్నది.

ప్రశ్న నెం.643(29)

శ్రీ రేగా కాంతారావు, ఎమ్మెల్యే:- గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) మిషన్ భగీరథ క్రింద రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు త్రాగునీటిని సరఫరా చేస్తున్న విషయం వాస్తవమేనా; అయితే, ఈ పథకం క్రింద లబ్ధి పొందిన గ్రామాల సంఖ్య ఎంత;

(ఆ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను ఈ పథకంలో వర్తింపు చేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) చత్తీస్‌ఘడ్ నుంచి వలస వచ్చిన ఆదివాసి శివారు గ్రామాల (గూడెంలు) కు మిషన్ భగీరథ నీటిని అందించే ప్రతిపాదన ఏదైనా ఉందా; అయితే, మండలం వారీ వివరాలేమిటి?

గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు) :- (అ) అవునండీ. రాష్ట్రంలో 24,543 జనావాసాలకు నీటిని సరఫరా చేయడమవుతున్నది.

(ఆ) అవునండీ. మిషన్ భగీరథ పథకం క్రింద వర్తింపు చేయడమయింది.

(ఇ) అవునండీ. ఛత్తీస్‌ఘడ్ నుండి వలస వచ్చిన వారితోపాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 74 ఆదివాసి శివారు గ్రామాలు ఉన్నాయి. మిషన్ భగీరథ క్రింద ఈ క్రింది జనావాసాలన్నింటికి నీటిని అందించడమవుతున్నది.

వరుస సంఖ్య	మండలం	ఆదివాసి శివారు గ్రామాల మొత్తం సంఖ్య
1.	అశ్వారావుపేట	8
2.	ములకాలపల్లి	10
3.	చర్ల	16
4.	దుమ్ముగూడెం	5
5.	లక్ష్మీదేవిపల్లి	3
6.	పాల్వంచ	4
7.	అశ్వాపురం	8
8.	భూర్గంపాడు	7
9.	కరకగూడెం	5
10.	పినపాక	5
11.	దమ్మపేట	3
	మొత్తం :	74

శ్రీ దుర్గం చిన్నయ్య :- అధ్యక్షా, మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి ఉచితంగా త్రాగునీటిని ఇవ్వాలన్న గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రిగారు చేసిన ప్రయత్నం ఫలించింది. బెల్లంపల్లి నియోజకవర్గంలో అశ్వాబాద్, కొమరంభీం జిల్లా నుంచి బెల్లంపల్లికి మిషన్ భగీరథ నీళ్లు ఇస్తున్న సందర్భంలో 65 కిలోమీటర్లు ఉన్నది. గతంలో అధికారులకు చెప్పడం జరిగింది. పక్కనే ఉన్న గోదావరి నది 20కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. గత 60,70 సంవత్సరాల నుంచి మా ప్రాంతం అంతా సింగరేణి ప్రాంతం. గతంలో సింగరేణి యాజమాన్యం గోదావరి నుంచి త్రాగు నీరు ఇచ్చేవారు. ఇప్పుడు అనుకోని పరిస్థితులలో కొన్ని అంతరాయాలు కలగడం జరిగింది. నేషనల్ హైవే పనులు చేస్తున్నందు వల్ల పైపులైను మొత్తం చెదిరిపోయింది. ప్రస్తుతానికి బెల్లంపల్లి పట్టణంలోని ప్రతి గ్రామంలో త్రాగునీటికి చాలా కష్టం అవుతున్నది. ప్రత్యామ్నాయంగా ఎండాకాలంలో ఇబ్బందవుతున్నందున దయచేసి బోర్లు, మోటర్లతో నీళ్లు ఇచ్చే కార్యక్రమం ఏమైనా చేస్తారా? త్రాగునీటికోసం కొంత నిధులు వెచ్చించి దయచేసి ఈ విషయాన్ని పరిశీలన చేయాలని కోరుతున్నాను. గతంలో ఆర్‌డబ్ల్యూఎస్ స్కీమ్‌లో కొన్ని బోర్లు ఉన్నాయి. వాటన్నింటిని తీసివేయమని అధికారులు చెబుతున్నారు. దయచేసి ప్రత్యామ్నాయంగా ఇప్పుడు ఈ ఎండాకాలం వరకు వాటిని వాడుకున్నట్లయితే,అప్పటి వరకు నేషనల్ హైవే రోడ్డు కూడా పూర్తయిపోతుంది. దయచేసి ఆ విషయంలో ఆలోచన చేయాలి. మంచిర్యాల నుంచి బెల్లంపల్లికి గతంలో ఆర్‌డబ్ల్యూఎస్ స్కీమ్ ఉండేది. దయచేసి దానిని రన్ చేసి ఆ నీళ్లను త్వరగా ఇప్పించే విధంగా చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- అధ్యక్షా, వాస్తవంగా ఈ ప్రశ్నకు సంబంధించి బెల్లంపల్లి శాసనసభ్యులుగారు మాట్లాడలేదు. ప్రశ్న అడగాల్సిన ఎమ్మెల్యేగారు సభలో లేరు. గోదావరి నీళ్లు అన్నీ ఆవాస గ్రామాలకు ఇవ్వడం జరుగుతున్నది. నేషనల్ హైవే ద్వారా పైపులైన్లు ఇబ్బందవుతుందని దుర్గం చిన్నయ్యగారు చెప్పారు. వాటిని

భవన నిర్మాణ కార్మికులు అంటే ఒక ఆర్గనైజ్డ్ సెక్టార్. వాళ్లు చాల కీలకమైన భూమిక పోషించేటటువంటి వాళ్లు. భవన నిర్మాణ కార్మికులు లేకుండా మనం నిర్మాణ రంగాన్ని ఊహించలేము. హైదరాబాద్‌నయితే అసలు ఊహించే పరిస్థితే ఉండదు. అందులో మన రాష్ట్రం వాళ్లు, ఇతర రాష్ట్రాల వాళ్లు ఉన్నారు. చాలా మంది ఇక్కడికి వస్తే తప్పకుండా ఏదో ఒక ఉపాధి దొరుకుతుందనే ఆశతో వస్తుంటారు. అలాగే వరంగల్ లాంటి నగరం, ఇతర పట్టణాలు, మున్సిపల్ కార్పొరేషన్లు, ముఖ్యంగా మా నర్సంపేట మున్సిపాలిటీలో చాలామంది కార్మికులు వివిధ రంగాల్లో పనిచేస్తుంటారు. వారందరికి కార్డులు పంపిణీ చేయడం, కార్మిక చట్ట ప్రకారం వారికి ఉండే హక్కులను అమలు చేసే విషయంలో కూడా ప్రభుత్వం మరొక సారి దృష్టిపెట్టాలని తమరి ద్వారా నేను తెలియజేస్తున్నాను. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికుల గురించి మన తెలంగాణలో కార్మిక శాఖ ద్వారా అమలు చేస్తున్నారు. అందులో మహిళా కూలీలకు సంబంధించి వారికి ఇద్దరు ఆడపిల్లలు జన్మించి ఉంటే, అటువంటి ఆడపిల్లలకు వివాహ కానుకగా, ప్రభుత్వం ఇచ్చే కళ్యాణ లక్ష్మి పథకానికి అదనంగా, లేబర్ కార్డు ఉన్న కుటుంబంలో ఇద్దరు ఆడపిల్లలు పుట్టి ఉన్నట్లయితే వారి వివాహం కొరకు మరొక పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేసే పథకాన్ని నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. అదే కాకుండా వారికి ప్రసూతి సందర్భంగా ఒక్కొక్కరికి ఇరవై వేల రూపాయల పై చిలుకు ఆర్థిక సహాయాన్ని కల్పిస్తున్నదంటే, ఈ ప్రభుత్వం యొక్క గొప్ప మనసుకి నేను కార్మిక శాఖ నిర్వాహకులకి నేను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా లేబర్ కార్డు ఉండి ఉంటే, భవన నిర్మాణ రంగంలో అనుకోని రీతిలో ప్రమాదాలకు గురయినట్లయితే ఆరు లక్షల రూపాయల వరకు వారికి ఆర్థిక సహాయాన్ని అందించే గొప్ప పాలన ఈరోజు మన తెలంగాణ ప్రాంతంలో చూస్తున్నాము. వారిలో సహజ మరణం పొందినవారికి కూడా లక్ష రూపాయల

ఆర్థిక సహాయం అందచేస్తున్న విషయాన్ని తెలుసుకుని నేను చాలా సంతోషపడుతున్నాను.

12.40 మ. మా నియోజకవర్గంలో చాలా మందికి ఈ ప్రయోజనాలు అందాయి. ఇటీవలి కాలంలో చెక్కుల పంపిణి కూడా నేనే చేసినందుకు గర్వపడుతున్నాను. అంతేకాకుండా, పూర్తి అంగవైకల్యం కలిగిన వారికి రూ.20 వేల ఆర్థిక సహాయం, పాక్షికంగా అంగవైకల్యం కలిగిన వారికి రూ.10వేల ఆర్థిక సహాయం వంటి పథకాలు అమలు పరుస్తున్నాము. ముఖ్యంగా బీడీ కార్మికులకు మరియు ఇతర కార్మికులకు సంబంధించిన సదుపాయాలు,హక్కులు అమలు చేయడాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. మీ ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లాల్సిన ప్రధాన అంశాలను నేను చెప్తాను. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలోని, పల్లెల్లో ఉపాధి కల్పన కోసం స్కిల్ డెవలప్‌మెంటు ప్రోగ్రామ్ మీద ప్రధానంగా దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. హైదరాబాదు నగరానికి వచ్చి, ఉపాధి దొరికిన వారు ఏదో ఒక రంగంలో ఉపాధి పొంది సెటిల్ అయ్యే అవకాశాలు ఉండొచ్చు. కానీ, గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువత ఇంకా ఎదురు చూస్తున్నారు.

పల్లెల్లోని వారికి ఏ పనిపై అవగాహన ఉందో, ఆ పనిలో మరింత అవగాహన పెంపొందించడానికి ప్రతి నియోజకవర్గంలో లేబర్ అండ్ ఎంప్లాయ్‌మెంటు విభాగం ద్వారా స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్లను విరివిగా ఏర్పాటు చేసి బ్యాచ్‌ల వారీగా వారికి ప్రోత్సాహకాలను అందించాలని కోరుతున్నాను. వాళ్లంతా చిన్నా చితకా దళిత, గిరిజన, బలహీన వర్గాల కుటుంబాల నుండి వస్తారు. స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్లకు ట్రెయినింగ్‌కి రమ్మంటే కూడా కొంత మంది రారు. ఎందుకంటే ఆరోజు పని చేస్తేనే బతికే కుటుంబాలు ఉంటాయి. ముఖ్యమంత్రిగారు ఛైర్మన్‌గా, ఆర్ అండ్ బి మంత్రిగారు వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న నాక్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్) సంస్థ ద్వారా నాక్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్లు మన రాష్ట్రంలో విరివిగా కొనసాగుతున్నాయి. నర్సంపేట మండలంలో కూడా స్కిల్ డెవలప్‌మెంటు సెంటరును గౌరవ ముఖ్యమంత్రిగారు ఏర్పాటు చేశారు. వారికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అయితే, భవన నిర్మాణ రంగంలో పని చేసిన కొన్ని వృత్తులకు సంబంధించిన ట్రెయినింగ్ సెంటర్లు అద్భుతంగా కొనసాగుతున్నాయి. రోజుకు రూ.300 స్టైఫండ్ ఇచ్చి, భోజన వసతి కల్పించి నివాసం లేని వారికి నివాసం కల్పించి ఆయా వృత్తుల్లో శిక్షణను ఇప్పించి, వారిని ప్రయోజకులుగా చేసి, వారికి బ్యాంకు సహకారాన్ని అందించే విధంగా వారికి సర్టిఫికేటు ఇచ్చి, బ్యాంకులతో సమన్వయం చేసి, బ్యాంకులు లోన్లు ఇచ్చే విధంగా చేసి వాళ్లను సెటిల్ చేసే విధంగా నాక్ చేస్తున్నది. లేబర్ అండ్ డెవలప్‌మెంటు వారు స్కిల్ డెవలప్‌మెంటుపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా చాలా మంది సెటిల్ అయ్యే అవకాశం ఉంది. మనమే మూడు, నాలుగు కోర్సులు ప్రవేశ పెట్టి, వారికి శిక్షణ ఇవ్వడం కాకుండా నిరుద్యోగ యువత ఏ పనిపై ఆధారపడాలని అనుకుంటారో, వారికే ఆప్షన్లు ఇవ్వాలని నేను కోరుతున్నాను.

హైదరాబాదు నగరంలో నివసించే ప్రజలు కొన్ని పనులపై ఆధారపడే ఆలోచన చేస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించేవారు కొన్ని పనులు నేర్చుకోడానికి ఉత్సాహం చూపించే అవకాశాలు ఉన్నాయి. అందరూ ఒకే పని చేసే అవకాశాలు లేవు. సమాజంలోని ఏ ఏ రంగాల్లో ఖాళీలు ఉన్నాయి, ఎటువంటి సంస్థల్లో ఖాళీలు ఉన్నాయి, ఆయా సంస్థల్లో ఎలాంటి స్కిల్స్ ఉన్న వారు అవసరం అనే విషయాలపై ఒక అంచనా వేసుకుని, ఏ ఏ ప్రాంతాల్లో ఎటువంటి పనులపై ఆసక్తి చూపిస్తున్నారో ఆ ప్రాధాన్యతా క్రమంలో వారికి ఆప్షన్లు ఇవ్వాలని సూచిస్తున్నాను. నేషనల్ కెరీర్ సర్వీసు పథకం అందుబాటులో ఉన్నట్టుగా ప్రభుత్వం చెబుతున్నది. నిరుద్యోగులు ప్రత్యేక పోర్టల్‌లో వివరాలను పొందుపరచుకోవడం ద్వారా మల్టీ నేషనల్ కంపెనీల్లో, ఐతే, హైదరాబాదు నగరంలో లేదా దేశంలో ఉండే కంపెనీల్లో నిరుద్యోగుల అర్హత మరియు ప్రావీణ్యం బట్టి, అన్ని సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశం ఇస్తారని చెప్పారు. ఈ పోర్టల్‌ను లేబర్ అండ్ ఎంప్లాయ్‌మెంటు డిపార్టుమెంటు వారు విరివిగా ప్రచారంలోకి తీసుకురావాలి.

మాడల్ కెరీర్ సెంటర్లు చాలా ఉన్నాయి. ఈ పథకంలో భాగంగా మాడల్ కెరీర్ సెంటర్లు నడపడానికి కేంద్ర ప్రభుత్వం

వారు వంద శాతం నిధులు ఇస్తారని ఇటీవలి జీఓలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఈ రాష్ట్రంలో మోడల్ కెరీర్ సెంటర్లు ఎక్కడెక్కడ నడుస్తున్నాయి, ఇప్పటి వరకు ఎంత మంది మాడల్ కెరీర్ సెంటర్లను ఉపయోగంలోకి తీసుకొచ్చారు? అప్రెంటస్‌షిప్ గురించి శాసనసభ్యుని వద్దకు వచ్చి అడ్మిషన్ ఇప్పించాలని చాలా మంది నిరుద్యోగ యువత ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఐటిఐ, పాలిటెక్నిక్‌లో టెక్నికల్ కోర్సులు చేసి, ప్రైమరీ లెవెల్లో ఇతర టెక్నికల్ ఎడ్యుకేషన్ పూర్తి చేసి అప్రెంటిస్‌షిప్‌కి సంబంధించిన సీట్లు దొరకక ఆర్టీసీ, సింగరేణి, లేబర్ డిపార్ట్‌మెంటు నిర్వహించే కొన్ని అవకాశాలను సద్వినియోగపరచుకుంటున్న సందర్భంలో విపరీతమైన పోటీ ఉంది. కాబట్టి, అప్రెంటిస్‌షిప్ సంఖ్యను పెంచడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. జీవనాధారానికి సంబంధించి లైవ్‌లీహుడ్ ఇంక్యుబేటర్స్ పథకం అనేది కేంద్రప్రభుత్వ పథకమని చెప్పారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ యాక్టివిటీలు ఎక్కడా కనపడడంలేదు. ఈ విషయంపై గౌరవ మంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను.

మా నర్సంపేట ప్రాంతంలో ఐటిఐకు డిమాండ్ బాగా ఉంది. ఐటిఐ విషయంలో అనేక ప్రొటెస్టులు జరుగుతున్నాయి. వరంగల్ నగరం తరువాత నర్సంపేట ప్రాంతంలో ఐటిఐ రావాలని పోరాడడం జరుగుతున్నది. నూతనంగా ఏర్పాటు చేయబడిన ఐటిఐ కళాశాలల్లో నర్సంపేట మండలానికి కూడా ఐటిఐ ఏర్పాటు చేసే అవకాశం కల్పించండి. అక్కడ ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంది. ఫ్రీ ఆఫ్ కాస్ట్‌తో భూమిని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. ఈ రాష్ట్రంలో నాలుగు అతి పెద్ద ఇఎస్ఐ ఆసుపత్రులు పని చేస్తున్నాయి. ఇటీవలి కాలంలో డిస్పెన్సరీలు, డయాగ్నిటిక్ సెంటర్లు, పాలీ క్లినిక్స్ ఉన్నాయి. నర్సంపేట ప్రాంతంలో పాలీ క్లినిక్‌ని నేనే ఇటీవలి కాలంలో ప్రారంభించాను. పాలీ క్లినిక్స్‌లో లేబర్ కార్డు నంబరును పరిగణనలోకి తీసుకుని గుర్తింపు ఉన్న లేబర్ ఉన్న చోట్ల పాలీ క్లినిక్స్‌ని అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. నర్సంపేటలో ఇఎస్ఐ ఆసుపత్రికి సంబంధించిన డిమాండ్ ఉంది. లేబర్ ఎన్‌రోల్‌మెంటు సంఖ్య కూడా చాలా ఎక్కువగా ఉంది. దానిని దృష్టిలో పెట్టుకుని నర్సంపేటలో ఇఎస్ఐ ఆసుపత్రికి అవకాశం కల్పించాలని, అందుకు కావాల్సిన స్థలాన్ని కూడా అందుబాటులోకి తీసుకువస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి):- అధ్యక్షా, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంటుకు సంబంధించి పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణాల ద్వారా గ్రామాల రూపు రేఖల్ని మార్చే విధంగా చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న మంచి కార్యక్రమాల్లో భాగస్వాములైన సర్పంచులను అభినందిస్తున్నాను. ముఖ్యమంత్రిగారి సంకల్పంతో పల్లెల్లో డెంగ్యూ మరియు విషజ్వరాలు తగ్గాయి. పంచాయతీ రాజ్ శాఖ తీసుకున్న గ్రామాల పారిశుద్ధ్యం, గ్రామాలను పరిపుష్టం చేసే విధంగా చేపట్టిన కార్యక్రమాల వలన అది సాధ్యం కావడం జరిగింది.

12.50 మ. సర్పంచులు ఇందులో భాగస్వాములై పనులు చేపట్టడం జరిగింది. వాళ్లను ఆర్థిక ఇబ్బందులకు గురి కాకుండా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. తక్షణమే పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు కానీ, ఇజిఎస్‌లో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణానికి గ్రామపంచాయతీ సర్పంచులకు చెల్లించాల్సిన బకాయిలు తక్షణమే చెల్లించాలని కోరుతున్నాను. నిధులు లేక ఇబ్బందిపడుతున్న జిల్లా ప్రజాపరిషత్తులకు, మండల ప్రజా పరిషత్తులకు ఉత్తేజం వచ్చే విధంగా ముఖ్యమంత్రిగారు గొప్ప నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందుకు వినమ్రపూర్వకంగా మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కొన్ని చిన్న జిల్లా ప్రజాపరిషత్తులు ఉన్నాయి కొన్ని పెద్ద జిల్లా ప్రజాపరిషత్తులు ఉన్నందున, ఉదాహరణకు మా ఖమ్మం జిల్లాలో రెండు జిల్లా ప్రజాపరిషత్తులు ఉన్నందున, జనాభాకు అనుగుణంగా మండలాలను పునర్విభజన చేసుకోలేదు. జనాభా ప్రకారం జిల్లా ప్రజాపరిషత్తులకు నిధులు ఇవ్వాలి.

గ్రామాలలో కొంత మంది పెద్దలు, దాతలు, ఇంకుడు గుంటల నిర్మాణం చేపట్టడం ద్వారా గ్రామాల స్వరూపం మారిపోయింది. మహాత్మగాంధీగారు కన్న కలలను నిజం చేసే విధంగా ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు ఇంకా ముందుకు తీసుకువెళ్లాలి. సర్పంచులను ప్రోత్సహించి నిధులు ఇచ్చి బాధ్యతలు ఏ రకంగా అప్పజెప్పుతున్నాము, అదే విధంగా వారికి ఇవ్వాల్సిన బకాయిలను చెల్లించే విధంగా చూడాలి. పంచాయతీరాజ్ శాఖ చాలా పెద్దది, కేవలం ఆర్ అండ్ బి శాఖతోనే కాకుండా పంచాయతీరాజ్ శాఖలో ఉన్న గ్రామీణ ప్రాంతంలో ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి వెళ్లే లింకు రోడ్లు ఉన్నాయి. రైతాంగం వ్యవసాయ ఉత్పత్తులు తీసుకొని రావాలంటే కొన్ని రోడ్ల పనులు పూర్తి కాకపోవడం వల్ల ఇబ్బంది అవుతున్నది. ముఖ్యమంత్రిగారితో మాట్లాడి మార్కెటింగ్ శాఖను అనుసంధానం చేయాలి. గతంలో మార్కెట్ల ద్వారా వచ్చే నిధులను రైతాంగ ఉత్పత్తులను తరలించే రోడ్ల నిర్మాణం కోసం వాడుకునేవారు. కాబట్టి పంచాయతీ రాజ్ శాఖ మార్కెటింగ్ శాఖను అనుసంధానం చేసుకుని గ్రామాలకు, గ్రామాలకు మధ్య రైతాంగం పంట ఉత్పత్తులను సరఫరా చేసుకునే రోడ్లను బాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. పిఎమ్‌జిఎస్‌వై రోడ్లను నాబార్డ్ సహకారంతో ఇంకా అవసరమైన మేరకు రోడ్లను మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాము. గత సంవత్సరం కురిసిన వరదలకు కొన్ని బ్రిడ్జ్‌లు కొట్టుకుపోయాయి. మా నియోజకవర్గంలో వేంసూర్ మండలంలోని రామన్నపాలెం, కల్లూరు మండలంలోని తూర్పులోకవరంలోని బ్రిడ్జ్‌లు డామేజ్ అవ్వడం వల్ల ప్రజలు నడవడానికి ఇబ్బంది అవుతున్నది. వాటి కోసం ప్రత్యేకమైన నిధులు తీసుకువచ్చి ఆ పనులు పూర్తి చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా మంచి నీళ్లను ఇవ్వడం జరుగుతున్నది. ఇది చాలా మంది పథకం. గ్రామాలలో ఉన్న చిన్నచిన్న ఇంటర్నల్ లైన్స్‌ను పూర్తి చేయాల్సిన అవసరం ఉన్నది. గత 24 సంవత్సరాలుగా సిపిడబ్ల్యూ స్కీమ్‌లో పని చేస్తున్న కార్మికులను ప్రైవేటు ఏజన్సీలకు ఇవ్వడం ద్వారా అందులో పని చేస్తున్న కొంతమందిని విస్మరించడం జరిగింది. 24 సంవత్సరాలుగా పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించే విధంగా దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

ముఖ్యమంత్రి గారు అనుకున్న విధంగానే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేయడం జరిగింది. ఖమ్మం జిల్లా రైతాంగానికి కూడా ఎంతో మేలు చేసే విధంగా 10లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు సీతమ్మసాగర్ ప్రాజెక్టును రూపకల్పన చేసి చిరకాల బీడు భూములకు నీళ్లు అందించే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. అందుకు జిల్లా ప్రజలందరి తరఫున ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గతంలో ఇరిగేషన్ శాఖ మంత్రిగా హరీష్ రావు గారు ఉన్నప్పుడు వరల్డ్ బ్యాంకు నిధులతో నాగార్జున సాగర్ ఎడమ కాలువ మోడ్రనైజేషన్ ప్రాజెక్టు రావడం జరిగింది. అది ఖమ్మం జిల్లా భాగానికి వచ్చినప్పుడు సత్తుపల్లి నియోజకవర్గంలో మోడ్రనైజేషన్ కాలేదు. అప్పుడు రాష్ట్రప్రభుత్వ నిధుల ద్వారా తప్పనిసరిగా పూర్తి చేస్తామని హరీష్‌రావుగారు హామీ ఇచ్చారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారి తరఫున వారే సమాధానం చెబుతారు కాబట్టి ఖమ్మం జిల్లాలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ మోడ్రనైజేషన్‌కి సంబంధించి సత్తు పల్లి వరకు ఆంధ్ర బార్డర్‌లో ఉన్న ఒక జోన్ పైన మాడ్రనైజేషన్ అయింది, రెండు మూడు జోన్ల క్రింద పూర్తి కాలేదు, వాటిని పూర్తి చేసినట్లయితే నీటి వృధా తగ్గడానికి అవకాశం ఉంటుంది. సీతమ్మసాగర్ కింద బేతుపల్లి కెనాల్‌కు మొట్టమొదట తెలంగాణ వచ్చిన తర్వాత నీళ్లు అందించే గొప్ప కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఆ విషయం హరీష్‌రావుగారికి కూడా తెలుసు. బేతుపల్లి చెరువు మోడ్రనైజేషన్ మరియు 56చెరువుల లింకు ద్వారా నీళ్లు ఇచ్చే గొప్ప కార్యక్రమం. ఖమ్మం జిల్లాలో మొట్టమొదటిసారిగా అటవీ ప్రాంతంలో పూర్తిగా నిండే చెరువును మోడ్రనైజేషన్ ప్రాజెక్టు క్రింద సీతారామ ప్రాజెక్టు ఆయకట్టులో చేర్చవలసినదిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

లంకాసాగర్ అనే మధ్యతరహా ప్రాజెక్టు దానితోపాటు మెండికుంట, లోతువాగు, కల్లూరు పెద్దచెరువు వంటివి

సీతారామ ప్రాజెక్టు క్రింద ఉన్న వాటిని పూర్తి చేసే విధంగా చూడాలి. మిషన్ కాకతీయ క్రింద కొన్ని చెరువులు మిగిలిపోయాయి, గతంలో కొన్ని చెరువులు కోర్టు వివాదాలతో ఆగిపోయాయి. వాటికి క్లియరెన్స్ కూడా వచ్చింది. ఉదాహరణకు కల్లూరు మండలంలోని సంగారెడ్డి చెరువు ఉన్నది. ఇలాంటి పెద్ద చెరువులు చాలా ఉన్నాయి. ఈ విషయం మంత్రిగారి దృష్టిలో ఉన్నందున మిగిలిపోయిన చెరువులను పూర్తి చేసే విధంగా చూడాలి. ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో భూగర్భజలాలను ఒడిసి పట్టేందుకు చేపట్టిన గొప్ప కార్యక్రమంలో భాగంగా మిగిలిపోయిన చెక్‌డ్యామ్‌ల గురించి నేను గతంలో తమరికి రెప్రజెంటేషన్‌ను ఇరిగేషన్ శాఖకు పంపించమని ఇవ్వడం జరిగింది. గత సంవత్సరం కరోనా కారణంగా మా నియోజకర్గంలో పూర్తి కాలేదు, వాటిని కూడా పూర్తి చేసే విధంగా చూడాల్సిన అవసరం ఉన్నది. కల్లూరులో జలవనరుల శాఖ నూతన బిల్డింగ్ రేకుల షెడ్ కింద ఉన్నది. కొత్తగా ఇరిగేషన్ సర్కిల్ మా నియోజకవర్గానికి ఇవ్వడం జరిగింది. నూతన భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను. రాష్ట్రంలో 24 గంటల నిరంతర విద్యుత్తును ఇవ్వడం జరిగింది. ట్రాన్స్‌ఫారమ్‌లు కాలిపోయినా ఒకేరోజులో ఏర్పాటు చేసే గొప్ప కార్యక్రమానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పల్లె,పట్టణ ప్రగతి ద్వారా విద్యుత్తుశాఖ చేసిన గొప్ప కృషి వల్ల గ్రామాలలో మిడిల్ ఫోల్స్, ఇండ్ల మధ్య వైర్లు లేకుండా మంచిగా ఉన్నది. ఎక్స్‌టెన్షన్ పోల్స్ కొన్ని రావాల్సి ఉన్నది. ఇండ్లపైన ఉన్న కరెంటు తీగలకు సంబంధించిన పనులు కొన్ని మిగిలిపోయాయి రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి తీసివేస్తే బాగుంటుంది. చిన్న,చిన్న సమస్యలను తీర్చాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. కొత్తగా వచ్చిన సబ్‌స్టేషన్స్‌లో ఉద్యోగులను నియమించలేదు. దాని మీద పాలసీని ప్రకటించకపోవడం వల్ల ఒక్కొక్క సబ్‌స్టేషన్ ఒక్కరిద్దరు మాత్రమే పని చేస్తున్నందున ఈ విషయాన్ని ఆలోచించాలని కోరుతున్నాను.

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి కల్పిస్తున్న గొప్ప సంస్థ సింగరేణి. సత్తుపల్లి ఏరియా గురించి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. సింగరేణి ఎంటైర్ ప్రాంతంలో పట్టణాలకు 80కిలోమీటర్ల దూరంలో సింగరేణి సంస్థలు ఉంటాయి. దురదృష్టమేమంటే, సత్తుపల్లికి ఆనుకుని 500మీటర్ల దూరంలో సింగరేణి మూడు గనులు ఉండడం వల్ల బ్లాస్టింగ్స్ వచ్చి గత వారం రోజులుగా పెద్ద ఎత్తున అక్కడ నివసించే ఎస్సీ, ఎస్టీ నిర్వాసితులు ఇబ్బందిపడుతున్నారు. వాళ్లకు 1985 సంవత్సరంలో ఇచ్చిన ఇళ్లు కావున బ్లాస్టింగ్ తీవ్రతకు అవన్నీ కూలిపోతున్నాయి. సత్తుపల్లి మండలం రేచర్ల, జలగం వెంగళరావు నగర్, ఎన్‌టిఆర్ నగర్, క్రిష్టారం వంటి ప్రాంతాలు బ్లాస్టింగ్స్ వల్ల తీవ్రమైన ప్రమాదం వచ్చి ఇండ్లు కూలిపోయే పరిస్థితి ఉన్నది. ఎంటైర్ సింగరేణిలో అత్యధికంగా బొగ్గు ఉత్పత్తి అవుతున్న కేంద్రం సత్తుపల్లి. ముఖ్యమంత్రిగారు స్వయంగా సింగరేణి సిఎమ్‌డి గారికి ఫోను చేసి బ్లాస్టింగ్స్ వల్ల కూలిపోతున్న ఇండ్ల మీద ఒక విధాన నిర్ణయం తీసుకోమని చెప్పారు. గత మూడు రోజులుగా తీవ్రమైన ఆందోళనలో వాళ్లు ఉంటున్నారు. బొగ్గు లారీలను కూడా అడ్డుకునే పరిస్థితి వస్తుంది. దయచేసి మంత్రిగారు ముఖ్యమంత్రిగారు ఆదేశించిన మేరకు తక్షణమే ఈ విషయంపై చర్య తీసుకోవాలి. సింగరేణిలో సత్తుపల్లి ఎక్కువగా బొగ్గు ఉత్పత్తి అవుతున్న కేంద్రం కాబట్టి అక్కడ జిఎమ్ ఆఫీసు ఇవ్వాలని గతంలో సింగరేణి ప్రాంత ఎమ్ఎల్ఏల సమావేశంలో కూడా నిర్ణయం తీసుకోవడం జరిగింది. దాని ప్రకారం ఇవ్వాలని, దాని మీద కూడా గౌరవ విద్యుత్తు శాఖ మంత్రిగారు తగు నిర్ణయం తీసుకోవలసినదిగా కోరుతున్నాను.

1.00 మ. ఆర్ అండ్ బికి సంబంధించి ఎమ్మెల్యేలకు క్యాంప్ కార్యాలయాలు దేశంలో ఎక్కడా లేని విధంగా మనకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యాలయాలు చాలా గొప్పగా పని చేస్తున్నాయి. అందువల్ల ప్రజలకు మనం అందుబాటులో ఉంటున్నాం. కాకపోతే వీటికి సంబంధించి విద్యుత్తు బిల్లులు మరియు ఇతర చిన్న చిన్న సమస్యలు ఉన్నాయి. ఆర్‌అండ్‌బి శాఖ మంత్రి గారు ఇంత మంచి కార్యక్రమం చేసి మిగిలిపోయిన ఈ చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కరిస్తే బాగుంటుంది.

ఈరోజు రాష్ట్ర రహదారులు చాలా బ్రహ్మాండంగా ఉన్నాయి. కాని సత్తుపల్లి నుంచి ఖమ్మం వెళ్లే జాతీయ రహదారి పరిస్థితి ఎలా ఉందంటే 5 సంవత్సరాల పిలగాడు నిలబడితే కనపడని విధంగా గుంతలు ఉన్నాయి. మనం ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా నేషనల్ హైవే అథారిటీ అధికారులు దానికి నిధులు మంజూరు చేయకపోవడం వలన ఆ బదనామంతా మనమీద పడుతున్నది. నిధులు మంజూరైనా కూడా టెండర్‌లో నిర్లక్ష్యం చేయడం వలన సత్తుపల్లి నుండి ఖమ్మం వెళ్లే రోడ్డు చాలా తీవ్రమైన పరిస్థితులో ఉంది. దయచేసి ఆర్‌అండ్‌బి శాఖ మాత్యులు ఈ విషయంలో తగు శ్రద్ధ తీసుకుని, నేషనల్ హైవే అథారిటీ అధికారులను పిలిపించి, నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం చేపట్టే విధంగా చూడాలని మీ ద్వారా కోరుతూ, నాకు ఈ అవకాశమిచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. అంజయ్య (షాద్‌నగర్) :- అధ్యక్షా, ఈ పద్దులపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి ధన్యవాదాలు తెలుపుతూ, మన భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత స్థానికంగా గ్రామాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో 1952 సంవత్సరంలో శ్రీ క్రిష్ణమాచారి సిఫారసుల మేరకు కమ్యూనిటి డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ప్రారంభమైంది. తరువాత స్థానిక స్వపరిపాలన ఏ విధంగా జరగాలనే ఉద్దేశంతో 1957 సంవత్సరంలో బల్వంతరాయ్ మెహతా కమిటీని ఏర్పాటు చేసిన తరువాత వారు నివేదిక ఇచ్చిన అనంతరం జాతీయ అభివృద్ధి మండలిని ఆమోదించడం జరిగింది. 1959 సంవత్సరంలో మన భారతదేశంలోని రాజస్థాన్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఈ పథకం ప్రారంభించబడింది. అప్పటి మన భారతదేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గారు మా షాద్‌నగర్‌లోనే ప్రారంభోత్సవం చేశారు. 1964 సంవత్సరం నుండి మూడు అంచెల విధానం మొదలై పరోక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోవడం జరుగుతుంది. 1981 సంవత్సరంలో సర్పంచ్ ఎన్నికలు జరిగాయి. 1987 సంవత్సరంలో అశోక్ మెహతా కమిటీ సిఫారసుల ప్రకారం ఎన్టీ రామారావు గారు మూడు అంచెలుగా సర్పంచులకు, మండల, జిల్లా పరిషత్తు ఛైర్మన్లకు కూడా డైరెక్ట్ ఎలక్షన్స్ జరిపించారు. 1994 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం మధ్యన ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ విధంగా పరిపాలన విధానంలో ఎన్ని మార్పులు తీసుకువచ్చినా గ్రామాలు ఎలాంటి అభివృద్ధి చెందలేదు. మౌలిక వసతులు కల్పించలేక పోయామనే ఉద్దేశంతో మన గౌరవ ముఖ్యమంత్రి గారు పల్లె ప్రగతి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఆయనకు అటువంటి ఆలోచనలు ఎలా వస్తాయో అసలు అర్థం కాదు. ఈ కార్యక్రమం వల్ల గ్రామాలు అభివృద్ధి చెందడం చూసి, ప్రతిపక్ష పార్టీల నాయకులు కూడా మెచ్చుకున్నారు. వారు కూడా ముఖ్యమంత్రి గారికి ఇటువంటి ఆలోచనలు ఎలా వస్తాయని అనుకుంటున్నారు.

ఈనాడు తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు రూ.308 కోట్ల నిధులు విడుదల చేస్తూ, పల్లె ప్రగతి అనే కార్యక్రమాన్ని చేపట్టి, అందులో నాలుగు కమిటీలు వేయడం జరిగింది. అవి వర్క్స్ కమిటీ, పారిశుద్ధ్య కమిటీ, వీధి దీపాల కమిటీ, మొక్కలను సంరక్షించడానికి కమిటీలు వేసి అందులో ప్రజలను భాగస్వాములను చేయడం జరిగింది. గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉన్న వారు ఎవరైతే ఉన్నారో, వారిని ఒక్కొక్క కమిటీలో 15 నుంచి 30 మందిని సభ్యులుగా చేయడం జరిగింది. అనుభవం ఉన్న రిటైర్ ఉద్యోగిని, గ్రామాలు అభివృద్ధి కావాలనుకునే ఒక డోనర్‌ని, అలాగే మహిళా సంఘాల నుంచి ఒకరిని గ్రామ పంచాయతీకి కోఆప్షన్ మెంబర్లుగా నియమించడం జరిగింది.

ప్రతి గ్రామానికి పారిశుద్ధ్య విషయంలో ట్రాక్టర్ ఇచ్చి, ఆ గ్రామంలో ఉన్న కాలువలను, రోడ్ల మీద గుంతలను పూడ్చడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నాం. వర్షాకాలంలో ఏదైనా ఒక గ్రామానికి వెళితే అక్కడ రోడ్ల మీద గుంతలు పడి, రోడ్ల మీదకి కాలువలు పారడం, ఊరద, కంప చెట్లు ఉండే పరిస్థితి ఉండేది. ఈ విధంగా వర్షాకాలంలో ఒక ఊరికి పోవాలంటే భయపడేది. ఈరోజు ప్రభుత్వం ఆ

గ్రామాలలో ఉన్న కాలువలను శుభ్రం చేయడం, రోడ్ల మీద గుంతలను పూడ్చడం, పాడుపడ్డ ఇళ్లను కూల్చేసి శుభ్రం చేసే విధంగా చర్యలు చేపడుతున్నది. అంతకుముందు పాడుపడ్డ ఇళ్లలో చెట్లు మొలిచి పాములు, తేళ్లు తిరుగుతుండేవి. అటువంటి పరిస్థితి నుండి ఈనాడు పరిశుభ్రంగా ఉండే గ్రామాలుగా రూపుదిద్దుకున్నాయి.

అదే విధంగా హరితహారం కార్యక్రమం ఎవరి ఊహలకు అందలేదు. ఆనాడు ఏ ఊరికి వెళ్లినా చెట్లు ఉండేవి కావు. నా చిన్నతనంలో ఎక్కువగా చెట్లు ఉండేవి. మధ్యలో చెట్లను అన్నింటిని నరికివేశారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నర్సరీని ఏర్పాటు చేయడం జరిగింది. ఇటువంటి కార్యక్రమం భారతదేశంలో ఎక్కడా లేదు. పండ్ల చెట్లు ఏ ప్రదేశంలో పెడితే బాగుంటుంది, ఎక్కడ చెట్లు పెడితే నీడ వస్తుంది అనే విధంగా నర్సరీలను పెంచుకొని మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. రెండు సంవత్సరాలైతే గ్రామాలలో పచ్చదనం వెల్లివిరుస్తుంది. ఈరోజు పట్టణాలలో ఉండే ప్రజలు కూడా గ్రామాలకు వెళ్లి ఉండాలనే ఆలోచన వచ్చే విధంగా గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి.

ఇంతకుముందు గ్రామాలలో సరైన స్థలం లేక వారి ఇండ్ల పక్కనే చెత్త వేసుకోవడం వలన ఇంట్లోకి ఆ వాసన వచ్చేది. ఈరోజు ప్రభుత్వమే ఒక స్థలం చూపించి అక్కడ డంపింగ్ యార్డ్‌లను ఏర్పాటు చేసింది. దాదాపు ఒక్కొక్క డంపింగ్ యార్డ్‌కు రూ.2.30 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. స్మశాన వాటికల కోసం వైకుంఠధామాలు కట్టాలనే ఆలోచన ఎవరికైనా వచ్చిందా అధ్యక్షా? గతంలో చాలా తక్కువగా వ్యవసాయం చేసేది కాబట్టి ఎవరి భూములలో పాతిపెట్టుకున్నా ఎవరూ ఏమి అనకపోయేది. కాని ఈ మధ్యన సమాధులు ఉన్న భూములనే చెడగొట్టి వ్యవసాయం చేసుకుంటున్నారు. అంతేకాకుండా భూములను కూడా అమ్ముకుంటున్నారు. చాలా గ్రామాలలో ఇటువంటి పరిస్థితి ఉంది. ఈ మధ్యన షాద్‌నగర్‌లోని చటాన్‌పల్లిలో ఒక వృద్ధురాలు చనిపోతే అక్కడ ఎవరూ పాతిపెట్టనీయలేదు. అర్ధరాత్రి ఎవరూ లేని సమయం చూసి ఆ శవాన్ని ట్రాక్టర్ మీద తీసుకెళ్లి ఎక్కడో రోడ్డు పక్కన పాతిపెట్టి రావడం జరిగింది. అటువంటి పరిస్థితి నుండి గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతి గ్రామ పంచాయతీకి రూ.12.50 లక్షల చొప్పున స్మశానవాటికలు ఏర్పాటు చేయడం జరిగింది. అది మంచి ఆలోచన.

అదే విధంగా ప్రకృతి వనాల కోసం స్థలం ఏర్పాటు చేయడం వల్ల ఈరోజు ప్రకృతి వనాలు కనిపిస్తున్నాయి. అవి ఊరికి ఎంత సంతోషదాయకమో మీరు ఆలోచించాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు పరిపాలన సౌలభ్యం కొరకు 33 జిల్లాలుగా ఏర్పాటు చేశారు. కొత్త మండలాలు, గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేశారు. అలాగే ఎస్టీలు మా తండాలు, మా రాజ్యం కావాలని కోరుకున్నారు. వారి కోసం కూడా 1865 గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేశారు. ఆరోజు ఎస్టీలు గ్రామ పంచాయతీలుగా చేయాలని ఎన్ని ఉద్యమాలు చేసినా ఎవరూ పట్టించుకోలేదు. ఒకసారి సర్పంచ్ అయితే ప్రతి టర్మ్ రిజర్వేషన్ మారేది. ఈ రిజర్వేషన్ మారడం వల్ల ఒకసారి సర్పంచ్ అయిన వారు మరోసారి సర్పంచ్ అయ్యే అవకాశం ఉండదనుకొని నిర్లక్ష్యంతో పనులు చేయకపోయేది. రెండు టర్మ్‌ల వరకు ఒకే రిజర్వేషన్ ఉండాలని ముఖ్యమంత్రి గారు ఈ నిర్ణయం తీసుకున్నారు. రెండు టర్మ్‌ల వరకు ఒకే రిజర్వేషన్ ఉండటం వల్ల సర్పంచులు ఉత్సాహంతో ముందుకు వచ్చి పని చేస్తున్నారు.

1.10 మ. అదే విధంగా పంచాయతీరాజ్ వ్యవస్థలో ఒక అభ్యర్థి ఎంపిడిఓగా రిక్రూట్ అయితే రిటైర్ అయ్యేంత వరకు అదే పదవిలో కొనసాగేవారు. గతంలో రెవెన్యూ వ్యవస్థలోని సీనియర్ అసిస్టెంట్ కానీ, సూపరింటెండెంట్ కానీ పనుల మీద ఎంపిడిఓ దగ్గరకు వెళ్లేది. అదే సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండ్‌లు కలెక్టర్ పి.ఏలు, జాయింట్ కలెక్టర్లు అయిన సందర్భాలున్నాయి. వాళ్ల దగ్గరకు ఈ ఎంపిడిఓలు అధికారిక పనుల మీద వెళ్లవలసి వచ్చేది. కానీ గౌరవ ముఖ్యమంత్రి గారు ఎక్కువ మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు చేసినందుకు పంచాయతీరాజ్ వ్యవస్థలో చాలా మందికి ప్రమోషన్స్ వచ్చి చాలా సంతోషపడుతున్నారు. గ్రామాలు

ఎంత బాగుపడితే రాష్ట్రం అంత బాగుపడుతుంది, దేశం అంత బాగుపడుతుంది. గ్రామ పంచాయతీలకు అత్యధిక నిధులిచ్చి, ప్రోత్సహిస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తున్నందుకు సంతోషం. సర్పంచులు కూడా కష్టపడుతున్నారు, వాళ్లకు కూడా గుర్తింపు వస్తోంది. గ్రామాలలో పరిస్థితులు మెరుగవుతున్నాయి. డంపుయార్డులు, శ్మశానవాటికిలకు సంబంధించిన బిల్లులు ఇచ్చే ప్రయత్నం చేయాలని గౌరవ పంచాయతీరాజ్ మంత్రి గారిని కోరుతున్నాను.

కుగ్రామాలు కొత్తగా గ్రామ పంచాయతీలయ్యాయి. అక్కడ ఉండే ముసలి వాళ్లు ఐదారు కిలోమీటర్ల దూరంలో ఉండే పాత గ్రామ పంచాయతీలకు వెళ్లి పెన్షన్లు తెచ్చుకోవాలంటే ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఏ గ్రామ పింఛన్లు ఆ గ్రామ పంచాయతీలోనే ఇచ్చేలా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు అవసరమైన బిల్డింగులను ఎన్ఆర్ఇజిఎస్ క్రింద ఇస్తే బాగుంటుందని గౌరవ పంచాయతీరాజ్ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

గౌరవ ఆర్ అండ్ బి మినిస్టర్ గారు మొన్న ఎలక్షన్స్ సందర్భంగా షాద్‌నగర్‌కి వచ్చారు. మా రోడ్ల విషయం వారికి ఎరుకే, నేను వారికి ఎక్కువ చెప్పనవసరం లేదు. వాళ్లు చేస్తారనే నమ్మకం ఉంది, చేయాలని కోరుతున్నాను. ఇక విద్యుత్తు విషయం చెప్పనవసరం లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు 24 గంటలు కరెంటు ఇస్తున్నారు. ఇదెంతో గర్వపడే విషయం. 24 గంటల పాటు రైతులకు ఉచితంగా ఇస్తూ, మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోకుండా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నారు. అయితే ఈ సందర్భంగా నేను కోరేదేమంటే, కరెంటు తీగలు తెగిపోయినపుడు వాటిని సరిజేయడానికి పోల్స్ ఎక్కి యువకులు మృత్యువాత పడుతున్నారు కాబట్టి వెంటనే వాటికి ఎ.వి. స్విచ్చులు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మాదగ్గర పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయి, కాబట్టి ఐటిఐ వంటి సాంకేతిక విద్యా సంస్థలను ఏర్పాటు చేయాలని కార్మిక శాఖామంత్రిగారిని కోరుతున్నాను. ఐటిఐ జె.పి.దర్గా నుంచి షాద్ నగర్‌కి వచ్చేలా చూడాలని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి అజ్మీరా రేఖ (ఖానాపూర్):- అధ్యక్షా, తమరి అనుమతితో నేను ఈరోజు మా లంబాడ భాషలో మాట్లాడుతాను. నాకు కొంచెం ఎక్కువ సమయం ఇవ్వాలని కోరుతున్నాను.

(At this juncture, with the permission of the Chair, the Hon'ble Member spoke in Lambada language for some time)

కచ్చితంగా ఈరోజు నేను చెప్పేదేమంటే, మాకు నిజంగా గాంధీ గారు ఎక్కడ ఉన్నారో తెలియదు, ఆయన ఎలా ఉంటారో మాకు తెలియదు. కానీ మా గ్రామంలో కెసిఆర్ గారి రూపంలో గాంధీని చూస్తున్నాం. గతంలో అధికారులను తండాలకు వెళ్లమంటే ముఖం తిప్పుకునేవారు. అక్కడున్న సమస్యలను ఎవ్వరూ పట్టించుకోలేదు. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, అరవై ఏళ్ల నుంచి కాని మా అమ్మగూడను గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు గ్రామ పంచాయతీ చేశారు. తండాలకు, గూడేలకున్న సమస్యలేమిటి, వారికి ఏమి కావాలో తెలుసుకొని, సంబంధిత పంచాయతీ సెక్రటరీలు, అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తున్నారు. గూడేలు/తండాలు గ్రామ పంచాయతీలు అయిన తర్వాత జనరల్ గ్రామ పంచాయతీలైతే ఎలాగున్నాయో అవి కూడా అలాగే ఉన్నాయి. గతంలో మా దగ్గర ఒక మనిషి చనిపోతే ఎక్కడో అడవిలోకి తీసుకెళ్లి దహనం చేసేది. స్నానానికి నీళ్లు లేక గోదావరి నదికి వెళ్లేది. అలాంటి పరిస్థితి నుంచి ఈరోజు గ్రామ పంచాయతీలు అయిన తర్వాత, అక్కడ వైకుంఠధామాలు ఏర్పాటు చేయడం జరిగింది, 'పల్లె ప్రగతి' కార్యక్రమంలో పల్లె వనాలు ఏర్పాటు చేయడం, రైతు వేదికలను నిర్మించడం జరిగింది.

(The Hon'ble Speaker encouraged the Hon'ble Member to continue her speech in Lambada language. Accordingly, Hon'ble Member spoke in the said language for some more time.)

సార్, నేను మాట్లాడేది మీకు బాగానే అర్థమవుతుంది కానీ అందరికీ అర్థం కావాలి. కాబట్టి ఒక్కనిమిషం తెలుగులో చెబుతాను.

నేను ఇక్కడే ఎస్.ఆర్. నగర్ ప్రాంతంలోని బాపూనగర్‌లో పుట్టాను. అక్కచెల్లెల్లు, అన్నదమ్ములు అందరమూ కలిసి మేము ఐదుగురం. మా అమ్మ వాళ్లుండే ఏరియా గౌరవ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ గారి నియోజకవర్గం క్రిందకు వస్తుంది. మా చిన్నపుడు ఆల్విన్ కాలనీ ఉండేది, ఇప్పుడు ఆల్విన్ కంపెనీ బంద్ అయింది. అప్పుడు బిందెలు లేవు. మా తండాకి బోరింగ్ లేదు, నీళ్లు లేవు. కుండలు నెత్తిమీద పెట్టుకొని చాలా దూరం వెళ్లి నీళ్లు తెచ్చుకునేవాళ్లము. మా అన్న హాస్టల్‌లో ఉండేది. మేము నలుగురం స్కూల్ నుంచి రాగానే మాకు ఒక డ్యూటీ ఉండేది. మా అమ్మ చెప్పేదేమంటే, నీళ్లు తీసుకొస్తేనే మీకు భోజనం పెడతాను అనేది. ఇప్పుడు ఆ పరిస్థితి తలచుకుంటే నాకు ఏడుపు వస్తుంది. అంత దూరం వెళ్లి నీళ్లు తీసుకొచ్చేది. ఈరోజు మీరు హుడా కాంప్లెక్స్ అంటున్నారు, ఆరోజుల్లో అక్కడ అల్లంబాయి తోట ఉండేది. ఒక్క కుండ నీళ్ల కోసం 9 గంటలకు పోతే తిరిగి వచ్చేసరికి 12 గంటలయ్యేది. అలాంటి పరిస్థితి నుంచి మీదయ వల్ల, గౌరవ ముఖ్యమంత్రి గారి దయ వల్ల, మా ప్రజల నేడు ఈ స్థితికి చేరుకొని మీముందు నిల్చొని మా సమస్యల గురించి మాట్లాడే అవకాశం ఇచ్చారు. నిజంగా మీకందరికీ రుణపడి ఉంటాను. ఎందుకంటే మేము ఆ సమస్యల నుంచి బయటపడ్డాం, మా గిరిజనులలో చాలా మంది ప్రభుత్వ అధికారులుగా ఎదిగారు.

(Again, Hon'ble Member spoke in Lambada language)

మా బాల్యంలో మా తండాలకు అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ గారు వచ్చారు. మేమంతా మా సంప్రదాయ దుస్తులు ధరించి అందంగా కనిపిస్తూ నెత్తిమీద కుండలు పెట్టుకొని ఆమె ముందుకు వెళ్లేది. మా నీళ్ల సమస్యలు తీరుస్తారని ఆశించే వాళ్లం. కానీ ఆ సమస్యను తీర్చకుండా కేవలం ఫోటోలు మాత్రం దిగిపోయేది. ఆ సమస్యలన్నీ అలాగే ఉండేవి. రేణుకా చౌదరి మేడమ్ వచ్చారు, గీత మేడమ్ వచ్చారు. వీళ్లందరూ వచ్చారు కానీ ఎవ్వరూ మా సమస్యలను తీర్చలేదు.

1.20 మ. ఈరోజు నిజంగా ఆ గ్రామాల పరిస్థితి తలుచుకుంటే దుఃఖం వస్తున్నది. ఎందుకంటే అవన్నీ అనుభవించి ఈ స్థాయిలోకి వచ్చాను. ఈ సభలో కూర్చున్న మెజారిటీ సభ్యులు ప్రభుత్వ హాస్టళ్లలో చదువుకొని ఈ స్థాయికి ఎదిగారు. సాయంత్రం చదువుకుందామంటే కరెంటు ఉండేది కాదు. ఎక్కడైతే గల్లీలో లైటు ఉంటుందో అక్కడికి ఒక టీచరు వచ్చి అందరినీ కూర్చోబెట్టి అక్కడ చదివించేవారు. అలాంటి పరిస్థితి నుంచి ఇప్పుడు మా తండాలు, మా గ్రామాలు మా గూడేలు మేం రాజ్యం చేసుకునేటట్లు మా గౌరవ ముఖ్యమంత్రి గారు మమ్మల్ని ఆ స్థాయిలోకి తీసుకొచ్చారు. మాకు కొన్ని రోడ్ల సమస్యలు ఉన్నాయి. ప్రత్యేకంగా నా నియోజకవర్గంలో కొన్ని సమస్యలున్నాయి. కొన్ని చోట్ల బ్రిడ్జీలు మంజూరు చేసి మొన్న మొన్ననే.....

(గౌరవ కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి డి.అనసూయ నుంచి అంతరాయం)

నీకేం కష్టమవుతున్నది? బాధలు మేం పడినాము. నువ్వు ఒక్కదానివే కాదు మేం కూడా బాధలు పడినాము. నువ్వొక్కదానివే గిరిజన బిడ్డవు కాదు. మేం కూడా గిరిజన బిడ్డలమే. నీకు తెలుసా మా బాపూనగర్ తండా గురించి? నీకు తెలుసా నా ఇంద్రవెల్లి గురించి? నీకు తెలుసా నా ఉట్నూరు గురించి? నువ్వు మాట్లాడకు. నీకు అవకాశం ఇచ్చినప్పుడు నువ్వు మాట్లాడుకో. కొంత పరిస్థితులు మెరుగుపడినప్పటికీ ఇంకా కొన్ని కష్టాలు కూడా ఉన్నాయని చెబుతున్నాను. నేను చెప్పేది నీకు అర్థం కావడం లేదు. మా ఓట్లు తీసుకున్నావు కానీ నేను చెబుతున్నది నీకు అర్థం కావడం లేదు.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (మునుగోడు):- అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రోజు మాట్లాడాల్సిన సబ్జెక్టులు చాలా ఉన్నాయి. ఎక్కువ సమయం తీసుకోను.

ఎందుకంటే నాకు తెలిసినంతవరకు అన్ని సబ్జెక్టులపైన మాట్లాడే సమయం ఉండదు కాబట్టి నేను కూడా తక్కువ సమయంలోనే వీలైనంత వరకు క్లుప్తంగా మీ దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తాను.

మొట్ట మొదటగా లేబర్ అండ్ ఎంప్లాయ్‌మెంటుకు సంబంధించి ముఖ్యంగా ఉమ్మడి రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలలోని కార్మికులకు, నిరుద్యోగులకు, నిరుపేదలకు అన్యాయం జరిగిందనేది మనందరికీ తెలుసు. తెలంగాణ ఉద్యమం నడిచిందే నిరుద్యోగ యువకులతో నడిచింది. ఆరోజు ఉద్యమంలో మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారి వెంట పద్నాలుగు సంవత్సరాలబాటు రోడ్లమీద వారితోబాటు ఉన్నది కూడా నిరుద్యోగులే. అదే విధంగా తెలంగాణలోని కార్మికులు, పేద ప్రజలతోబాటు ప్రతిఒక్కరూ ఆలోచించిందేమంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే వారి బ్రతుకులు బాగుపడటంతోబాటు వారి కుటుంబాలలో సంతోషాలు విరబిల్లుతాయనే ఆశలు పెట్టుకున్నారు. ఆరోజు ఉద్యమ సందర్భంలో గాని లేదంటే ఎన్నికల సందర్భంలో గానీ ఆ విధంగానే చెప్పడం జరిగింది. రాష్ట్రం ఏర్పడితే ఇంటికొక ఉద్యోగం వస్తుంది, మన వనరులు మనకు వస్తాయి, మన నిధులు మనకు వస్తాయి, పేద కుటుంబాలన్నీ మారిపోతాయని చెప్పడం జరిగింది. ఈరోజు నిరుద్యోగులు నిరుత్సాహపడుతున్నారంటే నిజంగా అది వాళ్ల తప్పు కాదు, తప్పు లేదు. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మన పిల్లలకు వంద శాతం ఉద్యోగాలు వస్తాయని మనమే చెప్పాము. అది వాళ్లకు మైండ్‌లో ఫిక్స్ అయిపోయింది. మరి రాష్ట్రం ఏర్పడిన ఏడు సంవత్సరాల తరువాత ఎంత మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు వచ్చాయి? ఎన్ని కుటుంబాలు బాగు పడ్డాయి? ఈ తెలంగాణ రాష్ట్రంలో నిజంగా న్యాయం ఎవరికి జరుగుతున్నదనేది ఒకసారి మన ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి.

అందరికీ ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వలేమని ముఖ్యమంత్రి గారు సభా సాక్షిగా చెప్పారు. దానికి నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఎందుకంటే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగమివ్వడమనేది సాధ్యమయ్యే పని కాదు. కానీ మనం మాట్లాడిన మాటలతో నిరుద్యోగులలో ఆశ రేకెత్తించిన మాట వాస్తవం. రాష్ట్రం ఏర్పాటై ఏడు సంవత్సరాలైనా ఉద్యోగాలు రాక నిరుద్యోగులు అప్‌సెట్ అయ్యారు. నిరుద్యోగులకు మేలు జరుగుతుందని భావిస్తే ప్రభుత్వంలోని పెద్దలు ఇప్పుడు ఇలా మాట్లాడుతున్నారేంటని నిరాశలో వాళ్లు ఉన్నారు. అటువంటప్పుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు సంవత్సరాలైనా సరే ఇప్పటికైనా వాళ్లకు పారదర్శకంగా ప్రభుత్వం నుంచి ఇన్ని నియామకాలు చేయగల్గుతుంది అనేది చెప్పి చేయగలిగినవి ఇప్పటికే చేసేసి మిగతా వాళ్లు వాళ్ల కాళ్లమీద వాళ్లు స్వయంగా నిలబడేటట్లుగా ప్రైవేటు కంపెనీలలో వాళ్లను అకామడేట్ చేసి వారికి ప్రభుత్వం ఉపాధి కల్పించే బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉన్నది. ఎందుకంటే తెలంగాణ ఉద్యమంలో వెయ్యి మంది నిరుద్యోగ యువకులు ఆత్మబలిదానాలు చేసుకున్నారు.

మిస్టర్ స్పీకర్:- రాజ్‌గోపాల్‌రెడ్డి గారూ, మీకు ఇచ్చిన సమయాన్ని సద్వినియోగపర్చుకోండి.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ):- అధ్యక్షా, గౌరవ సభ్యులు పద్దుమీద ఎంతసేపు మాట్లాడినా మాకేం అభ్యంతరం లేదు లేదంటే నిరుద్యోగం మీద మాట్లాడినా మాకెలాంటి అభ్యంతరం లేదు. కానీ దయచేసి పొలిటికల్ స్పీచ్ మాదిరిగా మాట్లాడటం మాత్రం పద్ధతి కాదు, అది కరెక్టు కాదు. దయచేసి వారిని వాస్తవాలు చెప్పమనండి. మేం కూడా రిప్లై ఇచ్చేటప్పుడు అంతకంటే మంచిగా వాస్తవాలు చెబుతాం. కానీ పొలిటికల్ స్పీచ్‌కు మాత్రం వెళ్లొద్దనండి. సబ్జెక్టుకు కన్ఫైన్ కావాలని గౌరవ సభ్యుడికి సూచించాల్సిందిగా తమరిద్వారా మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులకు నా రిక్వెస్టు కూడా ఏమిటంటే మీకిచ్చినటువంటి సమయంలో మీరు ఎలా మాట్లాడుతారో మాట్లాడుకోండి. కానీ ఒకటే సబ్జెక్టు మీద గంట సమయం మాట్లాడుతా, 12 సబ్జెక్టులున్నాయి కాబట్టి 12 గంటల సమయం కావాలంటే అది కుదరుదండీ. There is a specific time. శ్రీధర్‌బాబు గారు, భట్టిగారు, జాఫర్

హుస్సేన్ గారు వారికిచ్చిన సమయంలోనే మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యులకైతే 5 నిమిషాల సమయాన్నే ఇస్తున్నాను. కాబట్టి మీకు ఇచ్చిన సమయాన్ని మీరు సద్వినియోగపర్చుకోండి.

1.30 మ. **శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**:- అధ్యక్షా, నాకు ప్రజల సమస్యలు చెప్పాలనే ఉద్దేశ్యం తప్ప, ప్రభుత్వాన్ని విమర్శించాలనే ఉద్దేశం ఎంతమాత్రం లేదు. ఎవరినో దిగజార్చాలని, ప్రభుత్వాన్ని విమర్శించాలనే ఉద్దేశం లేదు. ప్రతిపక్ష సభ్యుడిగా ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్ :- మీకు కేటాయించిన సమయంలోనే మాట్లాడండి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, మాకు మాట్లాడటానికి కొంత సమయం ఇవ్వాలని నిన్న మీతోటి మాట్లాడటం జరిగింది. సమయం ఇవ్వండి సార్, మేము మాట్లాడకపోతే ఎవరు మాట్లాడుతారు? సంవత్సరం తరువాత శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేశారు, ఒక్క నిమిషం మాట్లాడకపోతే ఎలా సార్.

మిస్టర్ స్పీకర్:- మీరు మొన్న మాట్లాడినప్పుడు సమయం ఇవ్వమన్నారు ఇస్తానని చెప్పాను. కానీ, గంటల తరబడి ఇవ్వలేను కదా! మీ ఫ్లోర్ లీడర్ గారు మొన్న అడిగారు, వారికి మొన్న, నిన్న కూడా సమయం ఇచ్చాను. కానీ గంటల తరబడి ఇవ్వలేను కదా!

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, రైతు కూలీలను గానీ, కార్మికులను గానీ, నిరుద్యోగులను గానీ కాపాడుకొని ప్రభుత్వం వారి భవిష్యత్తుకు ఒకహామీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. మనం అనుకున్నట్లుగా వారెవరూ సంతోషంగా లేరు. ఏదో ఒక దారి చూపించి ప్రభుత్వమే వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. వేతన చట్టాలు మార్చి, కార్మికులకు మెరుగైన వేతనాలు కల్పించాలని కోరుతున్నాను. ఈరోజు నిత్యావసర వస్తువుల ధరలు చూసుకుంటే మాత్రం చాలా పెరిగిపోయాయి. వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచాలంటే తప్పకుండా ప్రభుత్వం వారి రెస్క్యూలోకి వచ్చి పేద ప్రజలకు, కార్మికులకు, నిరుద్యోగులకు దారి చూపించి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉందని తెలియజేస్తున్నాను. నేను ఇక్కడ పెద్దగా ఉపన్యాసం ఇవ్వదలచుకోలేదు. కానీ, ఉద్యమం నడిచింది వారితో కాబట్టి, వారిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మా మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలంలో దాదాపు 100 ఫార్మా ఇండస్ట్రీస్ ఉన్నాయి. వాటివల్ల మా ప్రాంతమంతా ఎయిర్ పొల్యూషన్, అక్కడి భూమి అంతా కూడా వాటర్ పొల్యూషన్ అవుతుంది. నేను ఎం.పి.గా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పనిచేశాను. వందలసార్లు ఈ పరిశ్రమల మేనేజ్‌మెంట్స్‌కి లేఖలు వ్రాసి ఫోన్‌లో మాట్లాడాను. ఏ ఒక్క పరిశ్రమలో కూడా 10 శాతం మంది లోకల్ ప్రజలు పని చేయడం లేదు.

మిస్టర్ స్పీకర్ :- ఈరోజు పరిశ్రమల అంశం లేదు.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- సార్, ఈ అంశం పరిశ్రమలది కాదు సార్. నేను మాట్లాడుతున్నది యువతకు ఎంప్లాయ్‌మెంట్ కావాలని, ఎంప్లాయ్‌మెంట్ అంశాన్ని మాట్లాడుతున్నాను. ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ చేయనప్పుడు నేను శాసనసభ్యుడిగా ఉండి లాభం లేదు. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతున్నాను. దీనిపై ప్రభుత్వం ఒక చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఒక చట్టం తీసుకువచ్చి స్థానిక పరిశ్రమల్లో నిరుద్యోగులకు 50 శాతం ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని తెలియజేస్తున్నాను. ఇది చాలా ముఖ్యమైన అంశం. దయచేసి మీరు నన్ను అపార్థం చేసుకోవద్దు. ఆవేశంతో కాదు సార్, ఆలోచనతో బాధతో మాట్లాడుతున్నాను. ఎందుకంటే, నా నియోజకవర్గంలోని నిరుద్యోగులంతా ఉద్యోగాలు ఇప్పించాలని ప్రతిరోజు నా ఇంటికి వస్తుంటారు. కాబట్టి, నేను ఏమంటున్నానంటే పరిశ్రమల్లో స్థానిక యువకులకు 50 శాతం ఉద్యోగాలు కల్పించేవిధంగా ప్రభుత్వం ఒక చట్టం తీసుకురావాలని కోరుతున్నాను.

పంచాయతీరాజ్ శాఖ వ్యవస్థ గ్రామాల్లో అంతా అస్తవ్యస్తంగా ఉంది. వైకుంఠధామం నిర్మించాలని, ప్రకృతి వనం చేయాలని, నర్సరీ చేయమని, డంప్‌యార్డ్స్ చేయమని నిధులివ్వకుండానే గ్రామాల్లోని సర్పంచ్‌లను రక, రకాలుగా ప్రెజర్ పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కావాలంటే తమరు కూడా ఫీడ్‌బ్యాక్ తీసుకోండి. ఈ పార్టీ, ఆ పార్టీ అని కాకుండా చాలామంది సర్పంచ్‌ల పరిస్థితి పేరుకే సర్పంచ్ గానీ, పెత్తనం మాత్రం సర్కార్‌దే సార్. ఉన్నతాధికారులతో పంచాయతీ సెక్రెటరీ గారిమీద ప్రెజర్. చెట్లు పెట్టమంటారు, ఈ పని చేయమంటారు, ఆ పని చేయమంటారు. నిధులు విడుదల చేయమంటే, నిధులు విడుదల చేయరు. యావరేజ్‌గా తీసుకుంటే, తెలంగాణ మొత్తంమీద కొంతమంది సర్పంచ్‌లు రూ.10 లక్షల నుండి రూ.30 లక్షల వరకు అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకున్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క సర్పంచ్ కూడా సంతోషంగా లేడు. వారిమీద ఉన్న ప్రెజర్‌తో నాకు తెలిసి రంగారెడ్డి జిల్లా కాశిగూడ గ్రామానికి సంబంధించిన సర్పంచ్, షేక్ అజారుద్దిన్ అప్పులు చేసి ఆత్మహత్య చేసుకున్నాడు.

అలాగే, సంగారెడ్డి జిల్లా, ఆంథోల్ మండలంలో జగన్నాథ్ అనే పంచాయతీ సెక్రెటరీ ప్రభుత్వ ప్రెజర్ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. వారు చిరుద్యోగులు సార్, ప్రభుత్వం నిధులు విడుదల చేసి పనులు చేయించుకోవాలి. అధికారులతో నోటీసులిప్పించి, మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం, టర్మినేట్ చేస్తాం అని వారిని ఇబ్బంది పెడితే వారు ఎక్కడికి వెళ్తార్ సార్? గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకువచ్చిన ప్రకృతి వనం, వైకుంఠధామాలు, డంప్‌యార్డ్ లాంటి కార్యక్రమాలు బ్రహ్మాండమైన కార్యక్రమాలు. పల్లెల్లో రూపురేఖలు మార్చాలంటే, ఒక పద్ధతి ప్రకారం పల్లె వాతావరణాన్ని మార్చాలంటే ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ కార్యక్రమాలు చాలా బ్రహ్మాండమైనవి. అంతవరకు సమస్య ఏమీ లేదు. కాని పని చేయించేది ఎవరు? నిధులు ఎక్కడి నుండి వస్తాయి. నిధులు విడుదల చేసి పల్లెల్లో పని చేయించండని కోరుతున్నాను. సర్పంచ్‌లను టార్గెట్ చేసి, అన్ని జాయింట్ సిగ్నిచర్స్ చేసి చాలా తీవ్రమైన ఒత్తిడిలో తెలంగాణ రాష్ట్రంలోని సర్పంచ్‌లు పని చేయిస్తున్నారు. నా నియోజకవర్గంలోని సర్పంచ్‌లు పడే బాధ నాకు చెబుతుంటే చాలా బాధ అనిపిస్తుంది సార్. ఫలానా తేదీకల్లా పూర్తి చేయమని మాకు ఒకటే నోటీసులు ఇస్తున్నారు, ఫోన్లు వస్తున్నాయని ఎస్సీ/ఎస్టీ సర్పంచ్‌లు నాకు చెబుతున్నారు. కానీ, ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా, వారు నిధులు ఎక్కడినుండి సమకూర్చుకుంటారు సార్? దయా హృదయంతోనో, మానవతా ధృక్పథంతోనో సర్పంచ్‌ల గురించి ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. అదే సర్పంచ్‌కి ఏదైనా పింఛను ఇప్పించే అధికారం ఉందా అంటే, అది కూడా లేదు. సర్పంచ్ పదవీ బాధ్యతలు చేపట్టి సంవత్సరంన్నర అయినప్పటికీ ఒక కొత్త పింఛను ఇప్పించారా అంటే, లేదు సార్. ఒక రేషన్ కార్డు ఇప్పించే అధికారం ఉందా అంటే, లేదు సారు. ఇలా ఆయనకు ఈ అధికారాలేమీ లేవు సార్. ఇక ఆయన ఎందుకు సర్పంచ్ పదవీలో ఉండాలి సార్. 57సంవత్సరాల వారికే పింఛను ఇస్తామని చెప్పింది ప్రభుత్వం. కానీ, ఈరోజు వరకు ఇవ్వలేకపోయింది. కరోనా వచ్చింది, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. ఇవన్నీ తెలిసిన అంశాలే. కానీ, సర్పంచ్‌లను ఒత్తిడి చేసి పనులు చేయమని అనడం మాత్రం మంచి పద్ధతి కాదు. ఇప్పటికైనా ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

తండాలను గ్రామ పంచాయతీలుగా చేశారు. గ్రామ పంచాయతీలుగా చేసుకున్నంత మాత్రాన గ్రామాలన్ని అభివృద్ధి అయిపోయాయని మనకు మనం అనుకుంటే లాభం లేదు. 150 గ్రామ పంచాయతీలున్న మునుగోడు నియోజకవర్గంలో 55 గ్రామ పంచాయతీల్లో, గ్రామ పంచాయతీ భవనాలు లేవు. ఎక్కడ కూర్చోవాలి సార్? రైతు వేదికలు నిర్మిస్తున్నామని అంటున్నారు. కానీ, మొదలు గ్రామ పంచాయతీలు నిర్మించాలని కోరుతున్నాను. రాష్ట్రమొత్తంగా ఉన్నటువంటి 12,000 గ్రామ పంచాయతీల్లో ఎన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీలు లేవో ప్రభుత్వం లెక్కతెప్పించుకొని గ్రామ పంచాయతీలు లేనిచోట్ల గ్రామ పంచాయతీల భవనాలు నిర్మించి అందులో రైతు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని

కోరుతున్నాను. గ్రామ పంచాయతీ భవనాలే లేకుండా రైతు వేదిక భవనాలు నిర్మించడం ఎందుకని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అదే గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాలు ఉంటే అందులో అన్ని రకాల సమావేశాలు ఏర్పాటు చేసుకోవచ్చు.

ఈమధ్యనే నేను గొల్లగూడెం అనే గ్రామాన్ని సందర్శించినప్పుడు నేను అక్కడ చూస్తే, అక్కడి పాఠశాలలోనే పాఠశాల, గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ కేంద్రాలు నడుస్తున్నాయి. ముఖ్యంగా గ్రామాల్లో మౌలిక వసతులు ఏవైతే కల్పించాలో అవి కల్పించాలని కోరుతున్నాను. మనం గ్రామ పంచాయతీలు చేసుకున్నాం, మున్సిపాలిటీలు చేసుకున్నామని సంతోషపడాల్సిన అవసరం లేదు. గ్రామాలకి కావాల్సిన మౌలిక వసతులు కల్పించినప్పుడు అందరికీ లాభం జరుగుతుంది. గ్రామాల్లో ఒక్క పంచాయతీ రోడ్లకి కూడా రెన్యువల్ లేదు. పంచాయతీ రాజ్ మంత్రివర్యుల ఇంటికి వెళ్లి మంచి రోడ్లు కావాలి, రెన్యువల్ కావాలని చెప్పి వచ్చాను. ఎగ్జిస్టింగ్ రోడ్స్ రెన్యువల్ చేసుకోలేనటువంటి పరిస్థితి ఉంది. మునుగోడు నియోజకవర్గం హైదరాబాద్‌కు ఆనుకుని దూరంలో ఉంది. వేల కోట్ల రూపాయలు కొన్ని నియోజకవర్గాలకు వెళ్లిపోతున్నాయి గానీ, మేము శాసనసభ్యులం అయినప్పటికీ నా నియోజకవర్గానికి కోటి, రెండు కోట్లు, ఐదు కోట్లు, పది కోట్లైనా దిక్కులేదు. గతంలో హౌజ్‌లో మాట్లాడాను, జీరో అవర్‌లో మాట్లాడినప్పటికీ నా నియోజకవర్గంలో ఒక్క పని కూడా ప్రభుత్వం చేపట్టలేదు. గట్టుపల్లి మండలంలో పనులు చేయాలని చెప్పి గౌరవ ముఖ్యమంత్రి గారిని, మంత్రి వర్యులను అందరినీ అడిగాను. కానీ, పనులు చేయలేదు. అంటే మేము ప్రతిపక్షంలో ఉండడమే మా పాపమా? మేము చేసుకున్న పాపం ఏమిటి? మమ్మల్ని గెలిపించుకున్న మా నియోజకవర్గం ప్రజల పాపమా? నాకైతే అర్థం అవడం లేదు. నేను అన్యాయంగా ఏమి అడగడం లేదు కదా, న్యాయంగానే అడుగుతున్నాను.

అంటే, ప్రభుత్వం అందరిదే కదా, గౌరవ ముఖ్యమంత్రి గారు అందరికీ ముఖ్యమంత్రే కదా. వారి ఒక్కరికే కాదు కదా, మాకు కూడా ముఖ్యమంత్రి గారే కదా. అటువంటప్పుడు మా ప్రాంతాల్లో కూడా ప్రభుత్వం పనులు చేయాల్సిన అవసరం ఉందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్న సమయంలో ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎ. పథకం 14 సంవత్సరాల పాటు ఫీల్డ్ అసిస్టెంట్స్ ద్వారా బ్రహ్మాండంగా విజయవంతం అయింది. కానీ, ఇప్పుడు వారిని తీసివేశారు. అందులో దాదాపు 7,500 మంది బిసిలు, ఎస్సీలు, ఎస్టీలు ఉన్నారు. వారందరు రోడ్డు పాలు అయ్యారు. వయస్సు రీత్యా వారికి వేరే ఉద్యోగాలు కూడా వచ్చేటట్లు లేవు. వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉందని తెలియజేస్తున్నాను.

1.40 మ. అదే విధంగా ఆర్ అండ్ బి శాఖ గురించి కొంచెం మాట్లాడాలనుకుంటున్నాను. మంత్రిగారు ఆవేశంగా మాట్లాడవద్దని నాతో చెప్పారు. ఆవేశంగా మాట్లాడవద్దని అంటారు. సంవత్సరం క్రితం మనం అసెంబ్లీ పెట్టుకున్నాం. మళ్లీ సంవత్సరం తరువాత ఇక్కడ మాట్లాడుకుంటున్నాము. ఈ మధ్య కాలంలో ప్రజలు కరోనాతోపాటు మరెన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. మేము ఎవరిని కలవాలి, ఎవరికి రిప్రజంటేషన్ ఇవ్వాలి, మా నియోజకవర్గ సమస్యల గురించి ఎవరికి చెప్పుకోవాలి? అసెంబ్లీలో మాట్లాడాలా, వద్దా?

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, వారిని ఆవేశంతో మాట్లాడవద్దని మాత్రమే చెప్పాను. వారికో మంచి సలహా ఇచ్చాను. అసెంబ్లీలో ఆవేశంతో మాట్లాడకు, ఆలోచనతో మాట్లాడు రాజగోపాలన్నా, అందరూ మంచిగా వింటారు, మాకు కూడా ఏమన్నా తెలవాల్సి ఉంటే తెలుస్తుంది అని అన్నాను. అంతే తప్ప, ఆవేశపడితే సబ్జెక్టు మిస్ అయితారు, లైన్ మిస్సవుతారు, ఏదేదో మాట్లాడతావు, ఎందుకన్నా వద్దు, మంచిగా, కూల్‌గా మాట్లాడు అన్నా. అంతే కదా అన్నా నేను అన్నది?

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, ఆయన చెప్పింది వాస్తవం సార్. ఆయన ఆలోచనతోటి మాట్లాడమన్నాడు. నేను ఏమన్నానంటే నా ఆవేశాన్ని మీరు

అపార్థం చేసుకోకండి, నేను మాట్లాడేది ఆవేదనతోటి. ఒక ప్రజల మనిషిగా మాట్లాడుతున్నా తప్ప, ఒక రాజకీయ నాయకుడిలాగా ప్రసంగం చేయదలచుకోలేదు. ఆలోచించి నేను ప్రసంగం చేయదలచుకోలేదు. ఒక ఆవేదనతో, నా మనసులోంచి వచ్చిన మాటలు ఇవి. ఆర్ అండ్ బి శాఖకు సంబంధించి పనులు అన్నీ ఆగిపోయి, స్టాండ్‌స్టిల్‌గా ఉన్నాయి. ఉదాహరణకు చండూరు పట్టణంలో, మునుగోడు నియోజక వర్గంలో, డ్రెయిన్స్‌గాని, రోడ్లు గాని చేయమంటే కాంట్రాక్టర్లు నిరాకరిస్తున్నారు. మా బిల్లులు ఎప్పుడొస్తాయో తెలియదు కనుక, పనులు చెయ్యమంటున్నారు. పెండింగ్ బిల్స్ కొరకు తిరిగి, తిరిగి పనులు ఆపేశారు. మీరేమో బ్లాక్ లిస్ట్ చెయ్యమని చెబుతున్నారు. ఒకర్నో, ఇద్దరినో బ్లాక్‌లిస్ట్ చెయ్యొచ్చు. వందల మందిని, వేల మందిని ఏం బ్లాక్‌లిస్ట్ చేస్తాం సార్? డబ్బులు ఇవ్వందే వాళ్లు ఎలా పనిచేస్తారు సార్? కాంట్రాక్టర్లు పనులు చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. కొత్త టెండర్ల సంగతి దేవుడెరుగు. ఎగ్జిస్టింగ్ టెండర్లు ఎక్కడికక్కడ ఆగిపోయి ఉన్నాయి. ఇరవై లక్షలు, యాభై లక్షలు, కోటి రూపాయల చిన్నచిన్న టెండర్లు బిల్లులు రాక, చండూరు, మునుగోడు ప్రాంతాల్లో ఆర్ అండ్ బి రోడ్లు నిర్వహణకి నోచుకోవడం లేదు. ఇలాగైతే ఎట్లా సార్? ప్రభుత్వం అసలు పేమెంటు ఇవ్వకుండా, నమ్మకం పోయినప్పుడు ఎట్లా పనిచేస్తాం సార్? అభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది? తమరు కూడా ఒకసారి ఆలోచన చెయ్యండి.

సార్, ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్టు. రాష్ట్ర ప్రభుత్వం మంచి పేరు తెచ్చుకోవాలని మేము కూడా కోరుకుంటాము. కొన్ని పనులు బ్రహ్మాండంగా చేశారు. కాని ఎగ్జిస్టింగ్ పనుల్లో పేమెంట్లు లేవు, క్లారిటీ లేదు. ఎప్పుడిస్తారో చెప్పడం లేదు. బడ్జెట్‌లోనేమో పద్దులు అన్నీ గ్రాంటవుతాయి. అందులో పెట్టినవన్నీ ఖర్చు పెట్టడం లేదు. బడ్జెట్‌లో లేనివన్నీ అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుని, ఇష్టం వచ్చినట్లు ఖర్చుపెడుతున్నారు. అటువంటప్పుడు పద్దులెందుకు, సమావేశాలెందుకు, ఈ బిల్లులెందుకు? అవసరం లేదు. బడ్జెట్‌లో అలకేషన్ చేసిన డబ్బులు కూడా ఏ పనికి కేటాయించారో వాటి కొరకు ఖర్చుపెట్టకుండా, మధ్యంతరంగా ఏ పనులు బడితే అవి చేసి, వాటికి పేమెంట్లు ఇస్తున్నారు. అటువంటప్పుడు ఈ సమావేశాలు, గ్రాంట్స్, డిమాండ్స్ ఎందుకు? ఇది నిజం అధ్యక్షా. నిరూపిస్తా. ఇది ఆవేదనతో చెబుతున్నా.

MR. SPEAKER:- I am sorry. I don't allow this type of speech.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:- సార్ ఇప్పుడు వారికి బడ్జెట్‌లో పెట్టిన మొత్తాలు ఖర్చు కావడం లేదు అని తెలిసి ఉంటే చెప్పమనండి, సభ దృష్టికి తీసుకురమ్మనండి. దానికేం అభ్యంతరం లేదు. కాని ఈ సమావేశాలెందుకు, అంతా వేస్టు అని అనడం మాత్రం భావ్యం కాదు. దయచేసి వారు మాట్లాడిన మాటల్ని రికార్డుల నుండి తొలగించాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము.

(శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నుండి అంతరాయం)

MR. SPEAKER:- I am not allowing. సభనే అవసరం లేదనప్పుడు ఇక్కడ మాట్లాడ్డం ఎందుకండి? ఐయామ్ సారీ. సభను మీరు అగౌరవపరచే విధంగా మాట్లాడుతుంటే, నేను అనుమతించలేను. సమావేశాలు ఎందుకు అన్న తరువాత, ఎలా మాట్లాడతారు? ఈ పవిత్ర సభను పట్టుకుని ఆ విధంగా మాట్లాడతారా అండీ? మీరు మాట్లాడదలచుకుంటే మాట్లాడండి. కాని సభలే అవసరం లేదు అంటే, ఇటీజ్ నాట్ కరెక్ట్.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, నేను చెప్పింది కరెక్టో కాదో మంత్రిగారే వెళ్లి చూడమనండి. సమయం ఇవ్వడం లేదు కాబట్టి నేను ఇంతకంటే ఎక్కువ చెప్పలేను. దయచేసి మీరు అర్థం చేసుకోండి. గ్రౌండ్ రియాలిటీ రిపోర్టు తెప్పించుకోండి.

ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయానికివస్తే ప్రాజెక్టులకి వ్యతిరేకం ఎవరూ కాదు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టాలని ముఖ్యమంత్రిగారి కల. అది సాకారం కావాలని, కోటి ఎకరాల మాగాణి రావాలని అందరూ కోరుకుంటున్నారు.

ముఖ్యమంత్రి గారు కూడా చాలా మంచి ఆలోచనతో ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకోవడం సంతోషకరం. కాని ఇదే తెలంగాణ రాష్ట్రంలో, మా మునుగోడు నియోజక వర్గంలో, డిండీ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద శివన్నగూడెం రిజర్వాయర్ పనులు జరుగుతున్నాయి. ఆ ముంపు గ్రామాల ప్రజలు తమ భూములను త్యాగం చేస్తున్నారు. వాళ్లు ప్రాజెక్టులకి వ్యతిరేకం కాదు. తమ భూములన్నీ ఇచ్చేశారు. వారికి డబ్బు కూడా వచ్చేసింది. ఎప్పుడో ఐదేళ్ల క్రిందట వారు కన్సెంట్ ఇస్తే, సంతకం పెడుతున్నారు. ఇప్పటి ధర ఎకరానికి ముప్పై లక్షలు. కాని వారికి వచ్చేది ఎకరానికి ఐదు లక్షలు మాత్రమే. ఐదెకరాలున్న రైతుకి ఇరవై ఐదు లక్షలు వస్తే, బయటకు వెళ్లి భూమిని కొనుక్కుందామంటే ఒక్క ఎకరం కూడా రావడం లేదు. అయినా వాళ్లందరూ భూములు ఇచ్చేశారు. ఆ గ్రామాల ప్రజలు నర్సిరెడ్డి గూడెం, వెంకపల్లి తండా, లక్ష్మణాపురం అనే గ్రామాల్లో ప్రజలు పోలీసు దిగ్బంధంలో మూడు నెలల నుండి జీవిస్తున్నారు. ఒక ఎమ్మెల్యేగా నేను వెళితే, నన్ను కూడా పోనివ్వడం లేదు. ఒక్క ఊరి చుట్టూ 300 మంది పోలీసులా అధ్యక్షా? ఆర్ అండ్ ఆర్ కంప్లీట్ చెయ్యలేదు. భూములు తీసేసుకున్నారు. ఎక్కడికి పోయి ఉండాలి వాళ్లు? ఆర్ అండ్ ఆర్ ఎంతిస్తారో తెలియదు, ఎక్కడికి పోవాలో తెలియదు. ఏం పని చేయాలో తెలవదు. కాని 300 మంది పోలీసులను పెట్టి ప్రాజెక్టుని కడుతున్నారు. అసలు డిండి లిఫ్ట్ ఇరిగేషన్‌కి సోర్స్ ఆఫ్ వాటర్ ఎక్కడినుండి రావాలి అనేదే డిసైడ్ కాలేదు. ఆరు సంవత్సరాల్లో 20 శాతం పనులు కూడా కాలేదు. అంతమంది పోలీసులను పెట్టి, బలవంతంగా, బెదిరింపులతో ఆ రిజర్వాయర్ పూర్తి కావాలంటే ఇంకా ఆరు సంవత్సరాలు పడుతుంది. ఆ గ్రామ ప్రజలను రాత్రింబవళ్లు బయటకు రానివ్వకుండా చేస్తున్నారు. నేను స్వయంగా ఆ నాలుగు గ్రామాలకు వెళ్లినప్పుడు మొత్తం మహిళలు ఏడుస్తున్నారు అధ్యక్షా. ఇదేం తెలంగాణా సార్, ఎవరి కోసం వచ్చింది? పోలీసుల నిర్భందంలో ఉంటున్నాము. మమ్మల్ని ఇంట్లోంచి బయటకు రానివ్వడం లేదని మా లక్ష్మణాపురం మహిళలందరూ ఏడుస్తున్నారు. రాత్రి 12 గంటలకు యాభై మంది మహిళలు డిసిఎం వ్యాన్ వేసుకుని మా ఇంటి ముందుకొచ్చి కూర్చున్నారు. ఈ విషయాన్ని జగదీశ్వర్ రెడ్డిగారికి ఫోన్ చేసి చెప్పాను. ముఖ్యమంత్రిగారికి చెప్పండి, ఇది కరెక్టు పద్ధతి కాదు, ప్రాజెక్టుకి మేము వ్యతిరేకం కాదు. పోలీసులను పెట్టి, వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా, పోలీసుల కాపలాతో పనులు చేయించడం ఏమిటి? ఈ విషయం గురించి తమరు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతున్నాను.

లక్షల కోట్ల రూపాయలు పెట్టి ప్రాజెక్టులు కడుతున్నారు. అవి పారదర్శకంగా ఉంటున్నాయా? ఏ విధంగా పనులు జరుగుతున్నాయి? నాకు తెలుసు. తెలంగాణ ప్రజలందరూ కూడా ఆలోచించాలి. అధ్యక్షా, ఈ విధంగా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. మైనర్ ఇరిగేషన్ గురించి మాట్లాడాలంటే మిషన్ కాకతీయ బ్రహ్మాండంగా జరిగింది. అది చాలా పెద్ద ప్రోగ్రాం. మిషన్ భగీరథలాగానే మిషన్ కాకతీయ కూడా చాలా బాగా జరిగింది. కాని ఇంప్లిమెంటేషన్ విషయానికి వచ్చేసరికి లొసుగులు. కొందరేమో మేనేజ్ చేసి తప్పుడు బిల్లులు పెట్టి, డబ్బులు తీసుకుంటున్నారు. పనులు జరగలేదు. కొందరేమో పనులు చేసిన వాళ్లకు సంవత్సరాల తరబడి డబ్బులు రావడం లేదు. మంత్రిగారి దృష్టికి నేను తీసుకువచ్చేది ఏమిటంటే చాలా అవకతవకలు జరిగినాయి. మిషన్ కాకతీయ అనేది చాలా మంచి ఆలోచన. అందులో ఏ మాత్రం అనుమానం లేదు. కానీ వాస్తవంగా చూస్తే పరిస్థితి వేరే రకంగా ఉంది. ఇప్పటికైనా ఒడిదుడుకులను ప్రభుత్వం సరిచేయవలసిన అవసరం ఉందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

మా చందూరు మండలంలోనైతే వెలమకన్ను ఫీడర్ చానల్ గురించి ఏ.యి. డి.యి.లతో మాట్లాడుతుంటే కూడా పనులు కావడం లేదు. చాలా చిన్న ఫీడర్ చానల్ అది. ఇరవై ఉళ్ల వరకు లాభం చేకూరుతుంది. చాలా చిన్న పని అది. కోట్ల రూపాయలు ఖర్చుపెడతారు. ఎందుకో ఈ చిన్న చిన్న మైనర్ ఇరిగేషన్ పనులు కావడం లేదో అర్థం కావడం లేదు. కాళేశ్వరం అద్భుతం అని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు.

చాలా సంతోషం. గోదావరి జలాలను తీసుకువచ్చారు. కాని మ నల్గొండ జిల్లా ప్రజలు ఏం పాపం చేశారు? శ్రీశైలం సొరంగ మార్గం ద్వారా ఆ ప్రాజెక్టు పూర్తి చేస్తే ఐదు లక్షల ఎకరాలకు నీరు అందుతుంది. ఉదయ సముద్రం ప్రాజెక్టు 2014 నాటికే 95 శాతం పనులు పూర్తయినాయి.

1.50 మ. మిగిలిన 5 శాతం పనులు పూర్తి చేస్తే మునుగోడు నియోజకవర్గంలోని 50వేల ఎకరాలకు, నకిరేకల్ నియోజకవర్గంలోని 50 వేల ఎకరాలు మొత్తం కలిపి లక్ష ఎకరాలకు సాగునీరు అందేది. మిగిలిపోయిన 5 శాతం పనులు పూర్తి చేయవద్దని ముఖ్యమంత్రిగారికి ఉన్నదో ఏమో నాకు తెలియదు. ఎందుకో ముఖ్యమంత్రిగారికి ఎవరు చెప్తున్నారో గానీ, లక్షకోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసిన వ్యక్తి ఈ పనులను చేపట్టడంలేదు. ముఖ్యమంత్రిగారు తలచుకుంటే, సొరంగం పనులు చేయని ఒక కాంట్రాక్టరును తొలగించి కొత్త కాంట్రాక్టరును నియమించి పనులు చేయించారు. రూ.2 వేల కోట్లు ఖర్చు పెడితే మా నల్గొండ జిల్లాలోని 5లక్షల ఎకరాలకు సాగునీరు అంది మొత్తం పంటలు సస్యశ్యామలం అయ్యేవి. మరి ఎందుకు చేయడంలేదు. ఈ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదు. ఎప్పుడు చూసినా మనం కాళేశ్వరం గురించి మాట్లాడతాము. కొత్త కొత్త ప్రాజెక్టులెన్నో మొదలు పెడుతున్నాము. ఇప్పటికే చేపట్టిన ప్రాజెక్టుల మీద ప్రభుత్వం ఎందుకు శ్రద్ధ చూపించడంలేదు? తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత నీళ్లు ఉండి కూడా నల్గొండ జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

సంగమేశ్వర్ దగ్గర ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కడుతున్న ప్రాజెక్టు అంశం ప్రభుత్వం దృష్టిలో ఉంది. ఒకవేళ ఆ ప్రాజెక్టును ఆపకపోతే, తద్వారా శ్రీశైలం నాగార్జునసాగర్ డ్యాములకు నీళ్లు రాకపోతే దక్షిణ తెలంగాణ మొత్తం ఎడారిగా మారుతుంది. ఈ అంశం ప్రభుత్వానికి తెలిసీ నిద్రపోతున్నదా లేక నిద్రపోతున్నట్లు నటిస్తుందా, ఇంకేం జరుగుతుందో తెలియడంలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లచే పనులు కూడా జరుగుతున్నాయి. ఆ ప్రాజెక్టును ఆపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు మంచి మిత్రులు. వారిని పిలిచి మాట్లాడారు, శాలువా కప్పారు, కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభానికి కూడా వారు వచ్చారు. మన ముఖ్యమంత్రిగారు కూడా వెళ్లి వచ్చారు. కానీ, దక్షిణ తెలంగాణ ప్రాంత ప్రజలకు శాపమైన ఆ ప్రాజెక్టు పనులు చేపడితే మన పరిస్థితి ఏమిటి? ముందే మా నల్గొండ, దేవరకొండ ప్రాంతాలు ఫ్లోరైడ్ ప్రాంతాలు. ఇటువంటి ప్రాంతంలో అటువంటి ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తే మాత్రం పరిస్థితులు భయంకరంగా ఉంటాయి. ఈ అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించి, శాసనసభ ద్వారా సమాధానం చెప్పాలని, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఒక్క చుక్క నీరు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి పోనివ్వమని, నల్గొండ ప్రాంత ప్రజలకు అన్యాయం జరగనివ్వకుండా చూసే బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉందని ముఖ్యమంత్రిగారు హామీ ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్. సైది రెడ్డి (హుజూర్‌నగర్):- అధ్యక్షా, మంచి రోడ్లు, భవనాలు మన ప్రగతికి చిహ్నాలుగా భావిస్తాము. అభివృద్ధి చెందిన దేశాలు, అభివృద్ధి చెందిన రాష్ట్రాలు అంటే, ముందుగా కనపడేవి రోడ్లు, భవనాలే. 2014 సంవత్సరం తరువాత కేసీఆర్ గారి నాయకత్వంలో రాష్ట్రం సిద్ధించిన తరువాత రోడ్ల అభివృద్ధికి తీసుకున్న చర్యలను తెలియజేయాలని కోరుతున్నాను. మావద్ద నుట్టపల్లి దగ్గర ఆంధ్ర, తెలంగాణకు మధ్యలో ఒక వారధి పనులు జరుగుతున్నాయి. అది 2014 సంవత్సరం తరువాతనే మంజూరు చేసి, నిధులు కూడా ఇచ్చారు. ఆఖరు సమయంలో అటవీ శాఖ ద్వారా పనులు ఆగిపోతే, మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లాము. తొమ్మిది రోజుల్లోనే అప్రోచ్ రోడ్డుకి డబ్బులు మంజూరు చేసి రోడ్డు పనులు త్వరగా పూర్తి అయినందున ఆ వారధిని కూడా ప్రారంభించుకున్నాము. అందుకు మంత్రిగారికి సభా ముఖంగా ధన్యవాదాలు తెలియజేయాలి.

మా వద్ద సిమెంటు ఫ్యాక్టరీలు, ధాన్యం పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయి. అక్కడ ఒక స్కిల్ సెంటర్‌ను ఏర్పాటు చేయమంటే, వారం రోజుల్లోనే ఎన్ఏసి ద్వారా స్కిల్ సెంటర్‌ను ప్రారంభించుకున్నాము. సిమెంటు ఫ్యాక్టరీలు, ధాన్యం పరిశ్రమలకు సంబంధించిన ఉద్యోగాల కల్పన కోసం నాక్ ద్వారా కొత్త కోర్సులను ప్రవేశ పెట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను. పరిపాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసుకున్నాము. కొత్త జిల్లా కేంద్రాల్లో సమీకృత కలెక్టరేట్ల నిర్మాణాలు చేపట్టాము. జిల్లా పోలీసు ఆఫీసుల నిర్మాణాలు చేపట్టాము. వాటి స్థితిగతులను సభకు తెలియజేయాలి. ఎమ్మెల్యేల గౌరవాన్ని పెంపొందించే విధంగా ఈ దేశంలో ఎక్కడా లేని విధంగా ఎమ్మెల్యేకి క్యాంపు ఆఫీసును ఏర్పాటు చేస్తున్న ఘనత మన ముఖ్యమంత్రిగారికి చెందుతుంది. ఎమ్మెల్యేల క్యాంపు ఆఫీసుల నిర్మాణం ఎంత వరకు పూర్తి అయ్యింది. భవన నిర్మాణాలు పూర్తి అవుతున్న సందర్భంలో ఒక అటెండరును గానీ, వాచ్‌మేన్‌ను గానీ, ఔట్‌సోర్స్ ద్వారా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

తెలంగాణ పోరాటంలో అమరుల స్మారకార్థం హుస్సేన్‌సాగర్ నడిబొడ్డున నిర్మిస్తున్న అమర వీరుల స్మారక చిహ్నం యొక్క వివరాలు తెలపాలని కోరుతున్నాను. మా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మేళ చెరువు నుండి చింతలపాలెం వరకు మెయిన్‌రోడ్డు మధ్యలో చిన్న రైల్వే అండర్‌పాస్ నిర్మాణ దశలో ఉంది. చాలా సంవత్సరాలు అయ్యింది. ప్రస్తుతానికి 700 మీటర్ల రోడ్డు పాలంలోనుండి వేశాము. మీ అందరికీ తెలుసు, మేళ చెరువు తిరణాళ్లు అంటేనే రాష్ట్ర వ్యాప్తంగా చెప్పుకోదగ్గ తిరణాళ్లు. ప్రతి సంవత్సరం జరిగే ఈ ఉత్సవాలకు ప్రతిరోజూ 2లక్షల నుండి 3లక్షల మంది భక్తులు వస్తారు. అటువంటి చోట అండర్‌పాస్ లేకపోవడం వలన ప్రతి సంవత్సరం బ్రతిమలాడుకుని గుంతలు పూడ్చుకోవడం జరుగుతున్నది. అండర్‌పాస్ నిర్మాణం ప్రక్రియ ఎంతవరకు వచ్చిందో తెలియజేయాలని కోరుతున్నాను.

నేను కెనడాలో ఉండి వచ్చాను. మా వద్ద ఆర్‌సిఎమ్‌పికి పోలీసు కమాండ్ కంట్రోల్ ఉండేది. అంటే, ఒక అభివృద్ధి చెందిన దేశంలో పోలీసు కమాండ్ కంట్రోల్ ఉంది. హైదరాబాదు మెట్రో నగరంలో పోలీసు కమాండ్ కంట్రోల్ ఎంత అవసరమంటే, ఇన్ని ప్రాజెక్టులు, ఇన్ని ఇన్వెస్ట్‌మెంట్లు వస్తున్నాయంటే, దానికి కారణం హైదరాబాదు సేఫ్ సిటీ అని. పోలీసు కమాండ్ కంట్రోల్ అనేని డబ్బులకు భారంగా అనుకుంటాము. దాని నిర్మాణం ఎంత వరకు వచ్చింది, ఎప్పటిలోగా పూర్తి చేసుకుంటాము? కోదాడ నుండి జడ్చర్ల వరకు కోదాడ, హుజూర్‌నగర్, మిర్యాలగూడ మీదుగా హైవే రోడ్డు నిర్మాణం జరుగుతున్నది. అయితే, హుజూర్‌నగర్‌లో పాట్టి శ్రీరాములు సెంటర్ నుండి మట్టపల్లి వారిధి వరకు హుజూర్ నియోజకవర్గం బోర్డర్లో ఉండడం, మా వద్ద రైస్ మిల్లులు, సిమ్మెంట్ ఫ్యాక్టరీలు చాలా ఎక్కువగా ఉండడం వలన బ్రిడ్జి నిర్మాణం వలన హైదరాబాదు నగరం నుండి విజయవాడ వరకు ఎంత ట్రాఫిక్ ఉందో, హుజూర్‌నగర్ నుండి మట్టపల్లికి కూడా అంత ట్రాఫిక్ పెరిగింది. వరదల వలన ఆ రోడ్డు బాగాలేదు. దానిని డబుల్ లేన్ నుండి ఫోర్ లేన్లకి 23కిలో మీటర్ల మేర చేస్తే ఆంధ్రకి తెలంగాణకి రోడ్డు డిస్టెన్స్ తగ్గుతుంది. దానికోసం ప్రణాళికలు చెప్పాలని కోరుతున్నాను. నేరేడుచర్ల నుండి దామరచర్ల, వయా జానపాడు దర్గా రోడ్డు ఒకటి ఉంటుంది. జానపాడు దర్గా అంటే అందరికీ తెలుసు. ఈ రాష్ట్రంలోని ప్రాముఖ్యత కలిగిన దర్గాల్లో జానపాడు సైదులు దర్గా ఒకటి. నా పేరు కూడా సైదులు. 30 నుండి 40 వేల ఓట్లు సైదులుగారి పేరు మీద ఉంటాయి.

జానపాడు దర్గాకు వెళ్లే రోడ్డు సిమ్మెంటు ఫ్యాక్టరీలకు గానీ, రైస్ మిల్లులకు గానీ, మట్టపల్లి వారిధి, దామరచర్ల వారధి రెండూ చాలా బాగుంటాయి. ఆ రోడ్డు మరమ్మతులు పనులు చేపట్టాలని కోరుతున్నాను. ఇఎస్ఐ ఆసుపత్రిని మావద్ద ఏర్పాటు చేస్తున్నామని మాకు లెటర్ కూడా పంపారు. అది ఏ స్థాయిలో ఉంది అనే విషయాన్ని మంత్రి మల్లారెడ్డి గారిని కోరుతున్నాను. దానికి కావాల్సిన 5 ఎకరాల భూమిని ప్రభుత్వం తరపున మంజూరు చేసి పంపించాము. సెజ్ ద్వారా

ప్రతి శాసనసభ నియోజకవర్గానికి కార్మిక భవనానికి రూ.3 కోట్లు మంజూరు చేయాలని కోరుతున్నాను. కార్మిక భవనాలు ఉంటే, ఫంక్షన్లు చేసుకోడానికి గానీ, కార్మికుల సంక్షేమం కోసం గానీ, స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్లు నడుపుకోడానికి గానీ అవకాశం ఉంటుంది. ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్‌లో దాదాపు 16 డిపార్ట్‌మెంట్లలో స్కిల్ డెవలప్‌మెంటు కింద ఫండింగ్ ఉంది. ఇది రూరల్ డెవలప్‌మెంటుకు గానీ, మైనారిటీ వెల్ఫేర్‌కి గానీ, లేబర్ డిపార్ట్‌మెంటు - ఈ విధంగా 16 డిపార్ట్‌మెంట్లలో స్కిల్ డెవలప్‌మెంటు కోర్సులు ఉన్నాయి. వాటన్నింటినీ ఒకే గొడుగు కిందికి తీసుకుని వచ్చి తెలంగాణ స్కిల్ మిషన్ ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఇంతకు ముందు పొలాలకు వెళ్లాలంటే లింక్ రోడ్లు ఉండేవి. మార్కెట్ కమిటీల నిధుల నుండి లింక్ రోడ్లు వేసుకునేవాళ్లం. ఈ మధ్య మార్కెట్ కమిటీల వద్ద నిధులు లేకపోవడం వలన లింక్ రోడ్ల నిర్మాణాల మీద దృష్టి సారించాలి. చాలా పొలాల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న కారణంగా లింక్ రోడ్ల నిర్మాణానికి డబ్బులు పెట్టాలని పంచాయతీరాజ్ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

2.00 మ. **SRI AHMED BIN ABDULLAH BALALA (MALAKPET)**:- Speaker Sir, I take the opportunity to speak on the Demands for the Grants for Energy Department.

اسپیکر صاحب!.....آپ کا شکریہ آپ نے مجھے وقت دیا۔

The installed power capacity at the time of formation of State of Telangana was 7778 MWs.

جبکہ آج یہ بڑھ کر 16,245 میگاواٹس ہوچکی ہے، یہ حکومت کی کارکردگی بتاتی ہے کہ۔۔۔

The then transmission capacity was 13000 MWs., whereas now it reached to 37000 MW. Then per capita power consumption was 1110 Units whereas it has increased now to 2701 Units. Telangana per capita consumption...

ہمارے پورے ملک کی فی کس آمدنی ہے اور برقی کی فی کس کھپت ہے، وہ صرف 1,208 یونٹس ہے اور آج ہمارا پر کیاپٹا یونٹ 2,071 ہے تو یہ کافی ستائش کی بات ہے کہ اِتنی الیکٹریسٹی پیدا ہوئی ہے۔

Maximum demand units 13468 MWs. Due to 24 hours power supply there is a record increase in the area under cultivation.

متحدہ ریاست آندھراپردیش میں زیادہ سے زیادہ 13,162 میگاواٹس ہوتا تھا، اور آج ہماری عظیم ترین طلب 13,468 میگاواٹس ہے۔

(HON'BLE PANEL SPEAKER SRI HANMANTH SHINDE IN THE CHAIR)

پاور اِتنا زیادہ پیدا کرنے اِتنی زیادہ برقی دینے کی وجہ سے آج زرعی شعبے کی پیداوار میں اضافہ ہوا ہے، اُس کا پورا سہرا شعبہ برقی اور حکومت کے سر جاتا ہے۔

اِسپیکر صاحب!..... ساتھ ہی ساتھ پاور پر حکومت نے جو کام کیا ہے وہ قابل ستائش ہے لیکن میں آپ کے ذریعہ حکومت کی علم میں یہ بات لانا چاہوں گا کہ گزشتہ 2014ء میں جس وقت تلنگانہ بنایا گیا اُس کے

جائے۔ سابق میں کوئی دن ایسا نہیں تھا کہ جہاں کوئی ٹرانسفارمر جل نہیں جاتا، ہر دن کہیں نہ کہیں ٹرانسفارمر جلتا ہے اور جب بھی کوئی ٹرانسفارمر جل جاتا ہے تو 8 سے 9 گھنٹے' 10 گھنٹے' 12 گھنٹے برقی کے بغیر نکل جاتے ہیں' جب تک دوسرا ٹرانسفارمر لا کر لگایا جائے اور پاور ری اسٹور کیا جائے۔ گلشن اِقبال کالونی میں ہی تین روز پہلے ٹرانسفارمر جل گیا تھا، لوگوں کو پورا دن بغیر لائٹ کے گزارنا پڑا۔ تو میرا آپ سے یہی کہنا ہے کہ مینٹیننس کے کاموں کے نام پر ہم کو بہت زیادہ تکلیف ہورہی ہے۔ اُس کی وجہ سے لوو لیٹج کا مسئلہ بھی پیدا ہورہا ہے اور اوورلوڈ ٹرانسفارمرس ہونے کی وجہ سے فیوز چلا جاتا ہے اور فیوز اُڑنے کے باوجود ڈپارٹمنٹ کو کوئی پتہ نہیں چلتا' اگرچہ عوام یہ سمجھتی ہے کہ بھئی! کچھ کام ہورہا ہے، لائٹ آجائے گی، آجائے گی!! آدھے گھنٹہ میں آجائے گی' ایک گھنٹہ میں آجائے گی؛ جب عوام بیزار ہوکر شکایت کرنے جاتے ہیں تو ایف ایس سی میں کوئی ورکر موجود نہیں ہوتا۔ ورکر موجود ہوتا ہے تو اُن کو اطلاع نہیں ہوتی' جب شکایت کی جاتی ہے تو اُس کے ایک گھنٹے 2 گھنٹے کے بعد آکر کام کیا جاتا ہے، تو اِس طریقہ سے عوام کو ہراسانی ہورہی ہے۔ میں آپ کے ذریعہ حکومت کے سامنے یہ بات لانے کی وجہ یہ ہے کہ حکومت برقی کے تعلق سے سنجیدہ ہے کہ جس کی وجہ سے مطلوبہ برقی پیدا ہورہی ہے' اِس کے باوجود بھی سب کو صرف دیکھ بھال کے نام پر مشکلات جھیلنا پڑ رہا ہے اور میں ساتھ ہی ساتھ آپ کے سامنے یہ بھی لانا چاہوں گا کہ اوورلوڈ ہونے کی وجہ سے ہمارے پاس جو ٹرانسفارمرس جو شٹ ڈاؤن ہوتے جارہے ہیں ہم نے اس پر بھی کئی مرتبہ نمائندگی کی ہے' پُرانے شہر کے اندر تنگ گلیاں ہیں، وہاں تقریباً جگہ بعد پُرانے شہر اور ساؤتھ سرکل میں کوئی ڈیویژن سب ڈیویژن کے کسی سیکشن کا کہیں پر اِضافہ نہیں کیا گیا، جس کی وجہ 2 سال کی مدت میں دیکھ بھال کا کام نہیں کیا گیا۔ الیکٹریسٹی ڈپارٹمنٹ کو ہم جب بھی نمائندگی کرتے ہیں تو وہ صرف بجٹ کا مسئلہ بتاتے ہیں۔ اے بی کیبلس کی عدم موجودگی، اے بی کیبلس موجود نہیں ہیں۔ 11 کے بی اے کے کیبل موجود نہیں ہیں، 70 اِسکوائر ایم ایم کے کیبل موجود نہیں ہیں۔ ٹرانسفارمرس آئے دن ٹرپ (ناکارہ) ہوتے جارہے ہیں۔ مینٹیننس کیلئے سب سے زیادہ مسئلہ لائٹ کا ہے، الیکٹریسٹی کا کوئی مسئلہ نہیں ہے، ڈپارٹمنٹ کی طرف سے دیکھ بھال کے کام پر جو تکلیف ہورہی ہے' عوام کو 3، 3، 4، 4 گھنٹے مشکلات کا سامنا کرنا پڑ رہا ہے، حالانکہ کوئی پاور کٹ نہیں ہے؛ صرف مینٹیننس کی وجہ سے برقی منقطع ہورہی ہے۔ کہا جارہا ہے کہ یکھ بھال ساز و سامان نہیں ہے!؟۔ ضرورت اِس بات کی ہے کہ مینٹیننس کیلئے بجٹ الاٹ کیا جائے، اُن کو دیکھ بھال کیلئے پابند کیا جائے، وہاں پر آفس میں وہ لوگوں کو ہی نہیں معلوم کہ کیبل جل گیا، ٹرانسفارمر کے جل جانے کے ایک گھنٹہ بعد وہ آکر اس کو دیکھتے ہیں۔ اُس کے بعد ٹرانسفارمر کی تبدیلی کیلئے الگ ٹائم لگاتے ہیں۔ اگر کوئی کیبل جل گیا تو آکر دیکھتے ہیں کہ یہ کیبل جل گیا، پھر اُس کے بعد کہا جاتا ہے کہ کیبل نہیں ہے، کیبل کیلئے مزید ایک دو گھنٹے لگا دیتے ہیں۔ وہاں کیبل ڈالنے کے بجائے اس کو تھوڑے سے ٹکڑے کے ذریعہ جوڑ رہے ہیں، اس سے ہر تھوڑے دن کے عرصہ میں مسائل جھیلنا پڑ رہا ہے۔ تو میری آپ سے گزارش ہے کہ آپ یہ کہئے! خاص طور پر الیکٹریسٹی ڈپارٹمنٹ کو' ساؤتھ سرکل کے دیکھ بھال کیلئے بجٹ الاٹ کیا

علاقوں میں ملک پیٹ سب اسٹیشن سے برقی سربراہ ہوتی ہے۔ ہم نے ایک نئے سب اسٹیشن کا دبیر پورہ کے ٹی بی ہاسپٹل میں قیام کی تجویز دی تھی، محکمہ صحت سے زمین بھی الاٹ کی گئی، وہاں پر وہ سب اسٹیشن اگر لگایا جائے گا تو ملک پیٹ کے سب اسٹیشن پر بوجھ کم ہوگا اور عوام کو اس سے راحت ملے گی اور یاقوت پورہ اور دبیر پورہ کی عوام کو آئے دن کرنٹ کا جو مسئلہ جھیلنا پڑ رہا تھا اس کا ازالہ ہو جائے گا، تو وہ فائیل چیف منسٹر صاحب کے پاس ہے، تو میں آپ کے ذریعہ یہ گزارش کروں گا کہ اس فائیل کی جلد سے جلد یکسوئی کی جائے۔

کاروان میں، محبوب کالونی میں 33/11 کے وی اے اسٹیشن کیلئے نمائندگی کی گئی، وہاں بھی برقی کے اوورلوڈ کا مسئلہ ہے۔ اُس سب اسٹیشن کا کام بھی جلد ہی شروع کیا جائے۔

گولکنڈہ موتی دروازہ کے پاس بھی سب اسٹیشن کی ضرورت ہے۔ تو وہاں پر بھی سب اسٹیشن کیلئے ؛ ہم تمام ڈپارٹمنٹس کو پھر کر، کوشش کر کے، نمائندگی کر کے زمین الاٹ کرا رہے ہیں، زمینات کی نشاندہی کر رہے ہیں، سب اسٹیشن کیلئے، پہلے تو الیکٹریسٹی ڈپارٹمنٹ کہا کرتا تھا کہ زمین نہیں ہے، زمین نہیں ہے!؟ آج حکومت بھی زمین دینے کو تیار ہے۔ ہر ایک محکمہ کو ایسی سخت ہدایت دی گئی ہے جہاں کہیں بھی سب اسٹیشن کیلئے زمین کی ضرورت ہے، وہ الیکٹریسٹی ڈپارٹمنٹ کو دیں، ایسا کیا بھی جا رہا ہے لیکن وہ لوگ کام میں تاخیر کر رہے ہیں۔ میں آپ کے ذریعہ حکومت سے یہ گزارش کروں گا کہ وہ تمام سب اسٹیشنوں کیلئے جلد

پر 100 کے وی اے ٹرانسفارمرس کو لگایا گیا۔ اگر ہم کہتے ہیں کہ ٹرانسفارمر پر اوورلوڈ ہو گیا ہے اور ہر تھوڑے دن کو یہ جلتا ہے! تو وہ کہتے ہیں کہ ایک اور 100 کے وی اے کا لگائیں گے!! جگہ بتائیے؟!۔ بھئی! یہاں پر جگہ نہیں ہے، اِسی کو اَپ گریٹ کریئے، 315 کے وی اے کا لگائیے، اگر 315 کا اوورلوڈ ہو رہا ہے تو 500 کے وی اے میں کریئے، تو اَپ گریڈیشن کا کام نہیں کیا جا رہا ہے، تو میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہوں گا کہ جہاں جہاں پر بھی جو بھی ٹرانسفارمرس اوورلوڈ کا شکار ہیں اور آئے دن ٹرپ ہو رہے ہیں اور بلاسٹ ہو رہے ہیں؛ تو میں حکومت سے یہ مطالبہ کرتا ہوں کہ ہمارے اِن ساؤتھ سرکل کے تمام علاقوں میں جو بھی ٹرانسفارمرس پر اوورلوڈ ہیں اُن کی گنجائش 315/500 کے وی اے کے حساب سے اضافہ کیا جائے۔ پُرانے شہر میں تنگ گلیاں ہونے کی وجہ سے یہ مسائل پیدا ہو رہے ہیں۔

اِس کے ساتھ ہی ساتھ میں آپ سے یہ بھی کہوں گا کہ حالیہ سیلاب کے دوران جو بارش ہوئی تھی، زمین گیلی ہونے کی وجہ سے کھمبے اپنی جگہ سے ہل چکے ہیں، کھمبے ہلنے کی وجہ سے برقی تار نیچے آ گئے، تو یہ تمام چھوٹی چھوٹی چیزیں آپ کے سامنے بتانے کی وجہ یہ ہے کہ دیکھ بھال کا فقدان ہے۔ اس کا کام برابر نہیں ہو رہا ہے۔ ساؤتھ سرکل کیلئے برابر بجٹ نہیں دیا جا رہا ہے۔ آج ساؤتھ سرکل کو بجٹ دینے کی ضرورت ہے۔ آج تقریباً علاقہ میں برقی خلل ٹرانسفارمرس کے اوورلوڈ کی وجہ سے عوام پریشان ہیں۔ آج سب اسٹیشنس کی ضرورت ہے۔ میں آپ کو ایک چھوٹی سی بات بتاتا چلوں کہ دبیر پورہ میں بی بی کا الاؤ اور دوسرے

ڈیویژن کا قیام عمل میں لایا جائے۔ میں ہاؤز میں اور حکومت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ چارمینار ڈیویژن جو ہے' اُس میں چارمینار، یاقوت پورہ، بہادر پورہ اور چندرائن گٹہ حلقہ جات اسمبلی بھی آتے ہیں اور راجندر نگر اسمبلی حلقہ کا تھوڑا سا حلقہ بھی آتا ہے! تو آپ سمجھئے! کہ اِتنے حلقہ جات اسمبلی میں ایک ایک سب ڈیویژن کے اندر اور ایک ایک سیکشن میں 40، 40، 50، 50 ہزار کنکشنس ہیں اور جب کبھی ڈپارٹمنٹ کی طرف سے بھی اعلیٰ عہدیداروں سے نمائندگی کی گئی؛ تو ڈائرکٹر صاحب کا کہنا یہ ہے کہ آپ کے علاقے میں بہت زیادہ نقصانات ہیں، اِسی لئے وہ کام نہیں کررہے ہیں!؛ یہ جانبداری کو ختم کرنے کی ضرورت ہے۔ میں یہ کہنا چاہتا ہوں کہ وہ ایسا کیوں سوچتے ہیں کہ وہاں پر نقصانات زیادہ ہیں' ایسا کیوں نہیں سوچتے کہ ڈیویژن کو تقسیم کرنے کے بعد کام بھی تقسیم ہوگا اس سے نقصانات بھی کم ہوں گے۔

آفیسرس، پازیٹیو انداز میں کیوں نہیں سوچتے !!۔ میری آپ سے یہی گزارش ہے اور ہم حکومت کے ذریعہ یہی چاہتے ہیں کہ چارمینار ڈیویژن میں ضروری ہے کہ وہاں ایک علیحدہ ڈیویژن بنایا جائے؛ تاکہ اِتنے حلقہ جات کیلئے اتنے زیادہ کنکشنس ہونے کی وجہ سے یہ جو تکلیف ہورہی ہے اُس کی یکسوئی کی جاسکے۔

چیف منسٹر صاحب نے اِس پر وعدہ کیا تھا کہ لاک ڈاؤن میں اور اس کے بعد جو الیکٹرک بلز تین تین چار چار مہینوں کے جو لوگوں کے پاس آرہے ہیں' تو اُس سے عوام کو تکلیف ہورہی ہے' تو چیف منسٹر سے جلد کام شروع کروائیں تاکہ عوام کو راحت ملے۔

بنڈلہ گوڑہ میں سب اسٹیشن کا کام شروع ہوا؛ لیکن بنڈلہ گوڑہ میں سب اسٹیشن کا کام چالو نہیں کیا گیا۔ اوور ہیڈ، 11 کے وی اے کے لائنوں زیر زمین بچھانے کیلئے ہم نے کئی بار نمائندگی کی ہے۔ مگر اس پر ابھی تک کوئی عمل آوری نہیں ہوئی۔ چیف منسٹر صاحب نے جب کل جماعتی اجلاس منعقد کیا تھا۔ اس وقت سی ایم ڈی صاحب نے واضح ہدایت دی کہ جہاں کہیں بھی' چاہئے لوگوں کے گھروں کے پاس سے یا قریب سے یا پھر اوپر سے لائین جارہی ہے' اُس کو زیر زمین کیا جائے اس کیلئے پیسے بھی دیئے گئے لیکن آج محکمہ برقی کی جانب سے کوئی ٹھوس خدم نہیں اٹھایا گیا۔ ساؤتھ سرکل کیلئے بھی ان پیسوں کا صرفہ نہیں کیا جارہا ہے۔ آج ضرورت اِس بات کی ہے کہ پٹلہ بُرج کا سب اسٹیشن جو 132/220 کے وی اے کا ہے اس کی تکمیل سے بہادُر پورہ اسمبلی حلقہ اور چارمینار اسمبلی حلقہ میں عوام کو راحت مل سکتی ہے' لیکن چند ایک فنی اور بعض لوگوں کی شخصی مداخلت و اعتراض کی وجہ سے کام رُکا ہوا ہے۔ اگر وہ کام مکمل ہوجائے گا تو تقریباً یہ پورے علاقے کو برقی مہیا ہوگی جن سے عوام کو بھی راحت ملے گی۔ ملک پیٹ میں بھی 220 کے وی اے سب اسٹیشن کا کام؛ میں حکومت کا شکریہ ادا کرتا ہوں کہ اسدالدین اویسی صاحب کی نمائندگی پر وہاں پر کام ہوچکا ہے۔ کام مکمل ہوگیا ہے اور 2، 3 ہفتے میں اِنشاءاللہ اُس کا افتتاح بھی ہوگا۔

تلنگانہ کی تشکیل کے بعد چارمینار ڈیویژن میں ہم نے بارہا نمائندگی کی ہے کہ چارمینار ڈیویژن کو تقسیم کرکے ایک اور فلک نماء

2.10 మ.

శ్రీ ఎం. రఘునందన్ రావు (దుబ్బాక):-

ధన్యవాదాలు అధ్యక్షా. గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి పరిపాలన సౌలభ్యం కోసం కొత్త మండలాలు, చిన్న మండలాలు, రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు అని కొత్తగా 33 జిల్లాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గత 3, 4 సంవత్సరాలుగా ఏర్పాటైన కొత్త మండల కార్యాలయాలు ఈరోజు వరకు అద్దె భవనాలలో అరకొర వసతులతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. తమరి ద్వారా పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారికి చేసే విజ్ఞప్తి ఏమిటంటే, కొత్తగా ఏర్పాటైన మండల కేంద్రాలలో మండల కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ల అద్దె భవనాలు ఎక్కడా సరిగా ఏర్పాటు కాకపోవడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. ఏ పరిపాలనా సౌలభ్యం కోసమైతే మనం కొత్తగా మండలాలను ఏర్పాటు చేశామని చెబుతున్నామో, ఆ మండల కేంద్రాలలో గత మూడు సంవత్సరాలుగా ఎక్కడా కూడా పనులు జరిగినట్లు కనబడటం లేదు. కొత్త జిల్లా కేంద్రాలలో కొంతవరకు కొత్త కలెక్టర్ కార్యాలయాలు, కొత్త కమీషనర్ కార్యాలయాలు, ఎస్పీ కార్యాలయాలు ఏర్పాటు చేసే ప్రయత్నాలు కనబడుతున్నాయి. అదే రీతిలో కొత్త మండలాల్లో నూతన భవనాలు మంజూరు చేసేందుకు ఈ సంవత్సరం బడ్జెట్‌లో భారీగానే డబ్బులు వచ్చాయి. కాబట్టి సంబంధిత మంత్రి గారు ఆ దిశగా ఆలోచించి నూతనంగా ఏర్పాటైన అన్ని మండలాలకు మండల కార్యాలయాలు, ఎమ్మార్వో కార్యాలయం, పోలీస్ స్టేషన్‌తోపాటు అన్ని మండల పరిషత్తు కార్యాలయాల్లో మినిమం ఫెసిలిటీస్‌తో ఏర్పాటు చేయవలసిందిగా తమరిద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

గౌరవనీయులు చంద్రశేఖరరావు గారు రెండవసారి ముఖ్యమంత్రిగా 2018 డిసెంబరు నెలలో ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి అనేక మండలాల్లో ఒంటరి మహిళలు, వికలాంగులు, ఆసరా పెన్షన్లు తీసుకునే వారు గత రెండు సంవత్సరాలుగా మండల పరిషత్తు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. వెబ్‌సైట్ ఓపెన్ అవడం లేదని లేదా అప్‌లోడ్ కావడం లేదని, డిఆర్‌డిఓ కార్యాలయంలో ఆగి ఉన్నాయని,

صاحب نے کہا تھا کہ ہم ضرور اِس کا کوئی حل نکالیں گے! اُنہیں جو تکلیف ہورہی ہے اُنہیں راحت دلانے کیلئے ہم ضرور کچھ نہ کچھ ڈھونڈ نکالیں گے۔ تو میں ضرور پھر ایک بار اِس موقع کا فائدہ اُٹھاتے ہوئے میں چیف منسٹر صاحب اور حکومت سے یہ گزارش کروں گا کہ جو عوام کو لاک ڈاؤن کے ایام میں تین تین چار چار مہینے کے بلز ایک ساتھ آئے ہیں' اُس میں کسی قسم کی کچھ راحت دی جائے' کیونکہ عوام پر جو مالی بوجھ پڑا ہے اُس سے اُن کو راحت ملے۔

اور میں آپ کے ذریعہ یہی کہوں گا کہ ماہِ رمضان بھی آرہا ہے۔ میں کے. ٹی. آر صاحب سے یہ گزارش کروں گا کہ رمضان کا مہینہ آنے والے ہے اس سے پہلے ایک دن پیر یا منگل کے روز ہمارے اِنرجی منسٹر صاحب کے ساتھ یا کے. ٹی. آر صاحب کے ساتھ الیکٹریسٹی ڈپارٹمنٹ کے لوگوں کی ایک ہمارے ایم ایل ایز کے ساتھ میٹنگ رکھئے؛ تا کہ منگل یا چہارشنبہ کے دن یا پیر' منگل کے روز کبھی بھی آپ رکھئے اسمبلی سیشن کے بعد ہولی اور جاگنے کی رات بھی ہے وہ ختم ہوجاتی ہے' تو اُس کے بعد میٹنگ رکھئے' ہمارے کیا کیا مسائل ہیں اس کا جائزلیں، ساتھ ہی ساتھ برقی کٹوتی پر آپ واضح طور پر جواب دیجئے! حکومت نے برقی کے معاملے میں فارمرس کو اور ہر سیکٹر کو خوش کیا ہے۔ ساؤتھ سرکل کو بھی خوش کردیجئے، مینٹیننس کیلئے' کچھ بجٹ دے کر وہاں کی جو بھی تکالیف ہیں اُس کی یکسوئی کیلئے ہدایات دیں، میری آپ سے گزارش ہے کہ وہاں میٹنگ کیلئے ہدایت دیں! تا کہ ہم' ہمارے پُرانے شہر کے ایم ایل ایز جاکر نمائندگی کرکے ہمارے جو جو بھی مسائل ہیں اُس کی یکسوئی کرائی جائے۔ شکریہ

రాష్ట్రం నుంచి ఇంకా క్లియరెన్స్ రాలేదని చెబుతున్నారు. సదరన్ క్యాంపుల దగ్గరకి వెళ్లి అంగవైకల్యం సర్టిఫికెట్ తెచ్చుకున్నా కూడా కొత్త పెన్షన్లు రాక ఇబ్బంది పడుతున్నారు.

మొన్న మా జిల్లాలో ఉప ఎన్నికలు జరిగిన సందర్భంగా సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో కొంత వరకు ఆ వెబ్‌సైట్ ఓపెన్ అయినట్లు కనబడింది. కొంతవరకు మా జిల్లాకు న్యాయం జరిగింది. సంక్షేమం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తన మొదటి ప్రాధాన్యమని చెబుతోంది కాబట్టి వితంతువులకు, ఒంటరి మహిళలకు లేదా వికలాంగులకు రెండు వేల నుంచి, మూడు వేల రూపాయల పైచిలుకు వచ్చే పించన్లకు సంబంధించి ఎట్లాంటి బార్ పెట్టకుండా 24x7 రోజులలో ఎవరూ ఎటువంటి అప్లికేషన్ తీసుకువచ్చినా వాటిని అప్‌లోడ్ చేస్తూ ప్రతి నెలా క్లియరెన్స్ ఇచ్చే విధంగా సంబంధిత అధికారులను ఆదేశించవలసిందిగా మీద్వారా సంబంధిత మంత్రి గారికి సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే గతంలో బడ్జెట్ కేటాయింపులు లేవు. ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్న స్థితి నుంచి ఈ సంవత్సరం రూ.2.30 కోట్ల పైచిలుకు బడ్జెట్‌ను ప్రతిపాదించడం జరిగింది. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలకు కూడా బాగానే డబ్బులు వచ్చినట్లు బడ్జెట్ ప్రతిపాదిత అంచనాల్లో కనబడుతోంది. కాబట్టి కొంత లిబరల్‌గా 6 నెలలకో లేదా సంవత్సరానికో ఒకసారి అప్‌లోడ్ చేయడమే కాకుండా ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు పెన్షన్లు ఇస్తూ వెళితే రాష్ట్ర ప్రభుత్వం మీద అదనపు భారం పడకుండా ఉంటుంది. కాబట్టి పెన్షన్ మరియు సంక్షేమ కార్యక్రమాలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడవలసిందిగా తమరి ద్వారా సంబంధిత మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మా జిల్లాకు సంబంధించి గతంలో ఇరిగేషన్ శాఖ మంత్రిగా పనిచేసి, ప్రస్తుతం ఆర్థిక శాఖ మంత్రిగా చేస్తున్నటువంటి గౌరవనీయులు హరీష్‌రావుగారు మా దుబ్బాక నియోజకవర్గ పరిధిలో 2016 సంవత్సరంలో పోతిరెడ్డిపేట ఫీడర్ అనే ఛానల్‌కి సుమారు రూ.3.09 కోట్లతో శంఖుస్థాపన చేసి, ఆ రోజు పనులను ప్రారంభించడం జరిగింది. ఆ రోజు వారు నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నారు. ఫీడర్ ఛానల్‌కి సంబంధించి అక్కడ చేసే నిర్మాణాల విషయంలో మొత్తం భూమిని రైతుల నుంచి సేకరించి సుమారు 5 సంవత్సరాలవుతుంది. రెండు శాఖల పట్ల మంత్రి హరీష్‌రావు గారికి అనుభవం ఉంది. సంక్షేమం, నీటిపారుదల ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రాధాన్యతలని గౌరవ ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. రైతులు అక్కడ భూమిని ఇచ్చి ఉన్నారు. భూసేకరణ ప్రక్రియ కూడా పూర్తయింది. కాబట్టి పోతిరెడ్డిపేట ఫీడర్ ఛానల్‌కి సంబంధించి ఏదైతే అంచనాలను పెంచే విధంగా ప్రతిపాదనలు గౌరవ మంత్రి గారి ముందు ఉన్నాయో వాటిని వెంటనే మంజూరు చేసినట్లయితే బాగుంటుంది. ఎందుకంటే మీరు వేసిన శిలాఫలకం 2016 నుంచి 2021 సంవత్సరం వరకు పూర్తి కాకుండా కనబడితే అది మీకు కూడా శోభనివ్వదు. కాబట్టి నిధులను తొందరగా మంజూరు చేయాలని మీద్వారా సంబంధిత మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

2.20 మ. మల్లన్నసాగర్ గురించి ఎన్నిసార్లు అడిగినా సమంజసం కాదని అనుకొని నేను ఇక మంత్రిగారికే వదలేస్తున్నాను. ఎందుకంటే గతంలో వారు ఇరిగేషన్ మంత్రిగా చేశారు, ప్రస్తుతం ఆర్థిక మంత్రిగా మా జిల్లా నుంచే ఉన్నారు. మల్లన్నసాగర్‌లో ఉన్న ఇబ్బందులను తొలగించి, మా జిల్లా మంత్రి గారు జోక్యం చేసుకొని తొందరగా క్లియరెన్స్ ఇచ్చి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి భూ నిర్వాసితులకు నష్టం రాకుండా చూడాలని కోరుతున్నాను. వారి ప్రాంతంలో ఏవిధంగానైతే భూనిర్వాసితులను ఆదుకొని వారి కష్టాలలో భాగస్వాములయ్యారో అదే విధంగా దుబ్బాక నియోజకవర్గంలో మల్లన్నసాగర్ భూనిర్వాసితుల పక్షాన గౌరవ ఆర్థికశాఖామాత్యులు నిలబడి, తొగుట ప్రాంతంలో ముంపుకు గురవుతున్న రైతన్నలను ఆదుకోవాలని సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

రోడ్లు, భవనాలకు సంబంధించి మా నియోజకవర్గంలో కొన్ని ఇబ్బందికర పరిస్థితులున్నాయి. మా జిల్లాకు చెందిన

ఆర్థికశాఖామాత్యులకు నా నియోజకవర్గం పరిస్థితి పూర్తిగా తెలుసు. గతంలో కొన్ని గ్రామాలు సిద్ధిపేట శాసనసభ నియోజకవర్గం పరిధిలో ఉండేవి. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఆయా గ్రామాలకు ప్రాతినిధ్యం వహించారు. తర్వాత హరీష్ రావు గారు సిద్ధిపేట ఎమ్మెల్యేగా ఉన్నపుడు దుబ్బాక మండలంలో ఉన్నటువంటి చెల్లాపూర్, రాజక్కపేట గ్రామపంచాయతీలు గతంలో సిద్ధిపేట శాసనసభ నియోజకవర్గ పరిధిలో ఉండేవి. మాకు వెస్ట్ సైడ్ గౌరవ ఐటి శాఖామంత్రి కెటిఆర్ గారు ఉంటారు. దుబ్బాక నుంచి వారి మండల కేంద్రం ముస్తాబాద్‌కు వెళ్లే దారిలో చెల్లాపూర్, రాజక్కపేట వరకు సింగిల్ రోడ్డు కనబడుతోంది. దాన్ని డబుల్ రోడ్డు చేయమని గత ఏడు సంవత్సరాల నుంచి మేము అడుగుతున్నాం. దుబ్బాక నియోజకవర్గంలో అది సింగిల్ రోడ్డుగా కనబడుతుంది. గౌరవ ఐటి మంత్రిగారికి చెందిన ముస్తాబాదు నుంచి మోహినికుంట నుంచి మా దుబ్బాక వచ్చే రహదారి డబుల్ రోడ్డుగా కనబడుతోంది. అది కొంత ఇబ్బందికరంగా ఉంది, చూడగానే క్లియర్ డిస్క్రిమినేషన్‌లా కనబడుతోంది. It is not even seven kilometers. కాబట్టి ముస్తాబాదు నుంచి దుబ్బాక మండల కేంద్రానికి వయా చెల్లాపూర్, రాజక్కపేట వచ్చే రోడ్డును సిరిసిల్ల నుంచి ప్రాతినిధ్యం వహించే మంత్రిగారు ఏవిధంగానైతే డబ్బుల్ రోడ్డు వేసుకున్నారో దాన్ని ఇంకొక ఏడు కిలోమీటర్లు ఎక్స్‌టెండ్ చేసి దుబ్బాక మండల కేంద్రానికి కలిపినట్లయితే సిద్ధిపేట, సిరిసిల్ల జిల్లాలను కలిపే ఒక ఇంటర్ రోడ్డుగా ప్రజలకు ఉపయోగపడుతుంది. కాబట్టి దీనిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత ఇద్దరు మంత్రులకు సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

సిద్ధిపేట, మెదక్ జిల్లాల మధ్య దౌల్తాబాద్ మండల కేంద్రం, చేగుంట మండల కేంద్రం వరకు సుమారు 12 తండాలు, 7 గ్రామ పంచాయతీలను కలుపుతూ 15 కిలోమీటర్ల దూరం వెళ్లే ప్రస్తుత రోడ్డు సింగిల్ రోడ్డుగా ఉంది. అక్కడ గిరిజన సోదరులు ఎక్కువగా ఉంటారు, ట్రాన్స్‌పోర్టేషన్‌కి వాళ్లకి ఇబ్బంది అవుతోంది. రెండు మండల కేంద్రాలను, రెండు జిల్లాలను కలుపుతున్న ఈ రోడ్డుకు త్వరగా నిధులు మంజూరు చేసి డబుల్ లేన్ రోడ్డుగా నిర్మించాలని గౌరవ రోడ్లు, భవనాల శాఖామంత్రికి, అలాగే మా జిల్లాకు చెందిన ఆర్థిక మంత్రిగారికి సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మేడ్చల్, తూప్రాన్ నుంచి నిజామాబాదు వైపు వెళ్లే నేషనల్ హైవే నెం.44 మా నియోజకవర్గ పరిధిలో ఉండే వడియారం – చేగుంట గ్రామాల మధ్యలో వెళ్తుంది. దాన్ని నూతనంగా నిర్మించిన సందర్భంగా వడియారం – చేగుంట గ్రామాలను ప్రక్కకి జరిపి ఆ రెండు గ్రామాల బయట నుంచి బైపాస్ రోడ్డు నిర్మించి తీసుకెళ్లారు. అయితే వడియారం గ్రామం నుంచి చేగుంట మీదుగా మళ్లీ తిరిగి నేషనల్ హైవే నెం.44 లో కలిసే పాత రోడ్డు ఈరోజు వరకు కనీస మరమ్మత్తులకు నోచుకోక పూర్తిగా ఇబ్బందులకు గురవుతున్నాం. అది గతంలోనే డబుల్ లేన్ రోడ్డు, దాన్ని ఫోర్ లేన్ రోడ్డుగా మార్చాలని గౌరవ రోడ్లు, భవనాల శాఖామంత్రిగారికి సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

నా నియోజకవర్గంలోనే కాదు, బహుశా రాష్ట్రంలో పలు నియోజకవర్గాలలో ఈ సమస్య ఉంటుందని నేను అనుకుంటున్నాను. చేగుంట మండలంలో 8 గ్రామాలకు చెందిన రైతులు గత మూడు, నాలుగు దశాబ్దాలుగా అక్కడ ఉన్నటువంటి రిజర్వ్ ఫారెస్టు భూములను సాగు చేసుకుంటున్నారు. కానీ ఇటీవల కాలంలో అది రిజర్వ్ ఫారెస్టు అంటూ ట్రెంచులు కొడుతూ రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారు. ధరణి వచ్చిన తర్వాత గతంలో ఉన్న పాసుపుస్తకాలను రద్దు చేసి కొత్త పుస్తకాలను ఇవ్వడానికి ఇప్పుడున్న రెవెన్యూ యంత్రాంగం నిరాకరిస్తోంది. ఈ విషయానికి సంబంధించి మేము జిల్లా కలెక్టర్, రాష్ట్రస్థాయిలో సంబంధిత ఫారెస్టు ఉన్నతాధికారులను కలిసి విజ్ఞాపన పత్రాలు అందించినపుడు వారి నుంచి ఒక ప్రపోజల్ వచ్చింది. ఆ మండలంలో సుమారుగా 780 ఎకరాల ఫారెస్టు భూములను రైతులు గత మూడు, నాలుగు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నారు. అధికారుల నుండి వచ్చిన ప్రపోజల్ ఏమంటే – ఆ మండలంలో కానీ, లేదా మెదక్ జిల్లా పరిధిలో

కానీ ఇతర ప్రభుత్వ భూములను ఎకరానికి రెండు ఎకరాల చొప్పున ఇచ్చినట్లయితే మాకు అభ్యంతరం ఉండదని అన్నారు. మీరు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రతిపాదనలు పంపితే పరిశీలిస్తామన్నారు. ఆ 8 గ్రామాల రైతులు పాసుపుస్తకాలు లేక, రైతు బంధు రాక, రైతు బీమా రాక ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి వారిని ఆ ఇబ్బందుల నుంచి బంధముక్తులను చేయాలని గౌరవ ఆర్థిక శాఖామంత్రి గారికి, మినిస్టర్ ఫర్ ఫారెస్ట్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇటీవల పారిశ్రామికీకరణ బాగా పెరుగుతూ వస్తోంది. నేను ప్రాతినిధ్యం వహిస్తున్న దుబ్బాక నియోజకవర్గంలో చేగుంట, నార్సింగి మండలాలలో 60 నుంచి 62 ప్రైవేటు పరిశ్రమలు గత నాలుగైదు సంవత్సరాల నుంచి తమ కార్యకలాపాలు మొదలుపెట్టాయి. బాధాకరమైన విషయం ఏమంటే, ఏ కంపెనీ కూడా బయట బోర్డు పెట్టదు. వాళ్లు చేసే ఉత్పత్తి పేరు తెలియదు. ఐఎస్ఐ-9001 స్టాండర్డ్‌లో ఉందా, ఐఎస్ఓ స్టాండర్డ్‌లో ఉందా, అసలు కంపెనీ ఏమిటి? కనీసం ఆ కంపెనీకి సంబంధించిన నేమ్ ప్లేట్ ఉండదు అక్కడ. ఇంకా బాధాకరమైన విషయం ఏమంటే, మెజారిటీ కంపెనీలలో పని చేసే కార్మికులు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వాళ్లే. వాళ్లను తీసుకొచ్చి ఎలాంటి ఇపిఎఫ్, ఇఎస్ఐ సబ్‌స్క్రిప్షన్ మొత్తాలు చెల్లించకుండా, కంపెనీ ఆవరణలోనే చిన్న చిన్న పెడ్లు వేసి ఒక్కొక్క దాంట్లో పది, పన్నెండు మంది కార్మికులను ఉంచి వారి చేత పన్నెండు నుంచి 24 గంటల పాటు చాకిరీ చేయించుకుంటున్నారు. ఈ కార్మికులంతా వేరే రాష్ట్రాలకు చెందిన వాళ్లు కాబట్టి స్థానికుల జోక్యం లేకుండా, కేసులు క్లోజ్ చేయించే ప్రయత్నం చేస్తున్నారు. తమరి ద్వారా గౌరవ కార్మిక శాఖామంత్రి గారిని కోరుతున్నాను, ఆ పరిశ్రమలన్నింటికీ కూడా బయట నేమ్ బోర్డులు పెట్టించేలా చర్యలు తీసుకోవాలి. కంపెనీలలో పని చేస్తున్న కార్మికులందరికీ చట్టపరంగా ఇఎస్ఐ, ఇపిఎఫ్ కట్టని సంబంధిత కంపెనీ యాజమాన్యాల మీద లేబర్ యాక్టు క్రింద కేసులు నమోదు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవ ఐటి శాఖామంత్రిగారు నిన్న సభలో మాట్లాడినపుడు చెప్పారు. స్థానికులకు ఏ కంపెనీలైతే 70 శాతం కంటె ఎక్కువ ఉద్యోగాలు ఇస్తాయో అటువంటి కంపెనీలకు రాష్ట్రప్రభుత్వం ఇన్సెంటివ్స్ ఇస్తుందని చెప్పారు. మా పాత మెదక్ జిల్లాను తీసుకుంటే, స్థానికులకు ఉద్యోగాలు ఒక కలగానీ మిగిలిపోయింది. ఆ దిశగా ఒక కొత్త చట్టాన్ని చేయడానికి అవకాశం ఉంటే ప్రయత్నం చేయాలని పరిశ్రమల శాఖామంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

రాష్ట్రం తెచ్చుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాల కోసం. ఆసియా ఖండంలోనే మా మెదక్ జిల్లా ఒక పెద్ద పారిశ్రామికవాడ. పటాన్‌చెరు, రామచంద్రాపురం, బొల్లారం, జిన్నారం నుంచి చేగుంట వరకు పరిశ్రమల స్థాపన పెరిగిపోయింది. కానీ బాధాకరమైన విషయమేమంటే ఈ జిల్లాలో స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకడం లేదు. కనీసం నాలుగో తరగతి ఉద్యోగాలు కూడా ఇవ్వడం లేదు. చాలా కంపెనీలలో కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదు. కార్మికులకు సంబంధించిన ఇపిఎఫ్, ఇఎస్ఐ మొత్తాలను చెల్లించడం లేదు. కంపెనీ యాజమాన్యాలు కార్మిక చట్టాలను అమలు చేయడం లేదు. గౌరవ కార్మిక శాఖా మంత్రిగారు ఒకసారి మా మెదక్ జిల్లాలో పర్యటించి, ఆ పరిశ్రమలన్నింటినీ తనిఖీ చేసి, కార్మిక చట్టాల ఉల్లంఘనకు పాల్పడుతున్న కంపెనీలు ఏవైతే ఉన్నాయో వాటి మీద చట్టపరంగా చర్యలు తీసుకునే దిశగా సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరుతున్నాను.

కార్మికుల సంక్షేమానికి సంబంధించి నాకంటె ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు కొన్ని సూచనలు చేశారు. అసంఘటిత రంగంలో పని చేస్తున్న భవన కార్మికులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలను యాజమాన్యాలు అమలు చేయడం లేదు. ఏ కాంట్రాక్టరైతే భవన నిర్మాణం కోసం కార్మికులను తెలంగాణేతర ప్రాంతాల నుంచి తీసుకొస్తున్నాడో వాళ్లందరినీ ఎన్‌రోల్ చేయడానికి చర్యలు తీసుకోవాలి. భవన నిర్మాణ సంక్షేమ నిధి కూడా ఉంది. ఎక్కడైనా పని చేస్తున్నపుడు క్రింద పడి జరగరాని

సంఘటన జరిగితే ఆ కార్మికుని కుటుంబానికి ఆ భవన సంక్షేమ నిధి నుంచి నిధులు ఇచ్చే ఆస్కారం ఉంది. కాబట్టి ఆ దిశగా కార్మికశాఖామంత్రి గారు దయచేసి ఒకసారి మా మెదక్ జిల్లా పర్యటనకు రావలసిందిగా కోరుతున్నాను.

చివరగా ఒక విషయం మనవి చేయదలుచుకున్నాను. సుమారుగా 60 నుంచి 62 కంపెనీలు ప్రస్తుతం ఉత్పత్తి బాటలో ఉన్నాయి. ఒక ఇఎస్ఐ ఆసుపత్రిని చేగుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని గౌరవ కార్మిక శాఖామంత్రి గారిని కోరుతున్నాను. కార్మికులు చాలీచాలని జీతాలతో జీవితం గడుపుతున్నపుడు, ఏదైనా ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి ఇబ్బంది లేకుండా ఇఎస్ఐ ఆసుపత్రి సౌకర్యాలు కల్పిస్తూ, కఠినంగా దాన్ని అమలు చేసే దిశగా సంబంధిత యాజమాన్యాలకు గౌరవ కార్మిక శాఖామంత్రి గారు ఆదేశాలు ఇవ్వాలని మీద్వారా కోరుతున్నాను. తూప్రాన్, చేగుంట మధ్యలో కంపెనీలు ఎక్కువగా ఉన్నాయి. మీకు ఎక్కడ సౌలభ్యంగా ఉందనుకుంటే అక్కడ కార్మిక సంక్షేమ నిధి నుంచి ఖర్చు పెట్టి తూప్రాన్, చేగుంట మధ్యలో కార్మికులు/వారి పిల్లల కోసం పాఠశాలను ఏర్పాటు చేయాలని, అదే విధంగా కార్మికుల కోసం ఒక ఫంక్షన్ హాల్‌ను కార్మిక సంక్షేమ నిధి నుంచి మంజూరు చేయాలని కోరుతున్నాను. మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

2.30 మ. **శ్రీ ఎన్.దివాకర్ రావు(మంచిర్యాల):-** గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని నీళ్లు, నిధులు, నియామకాలను సమృద్ధిగా సాధించాలని ఉద్యమాన్ని చేపట్టి తెలంగాణను సాధించి తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా, మలి విడత ముఖ్యమంత్రి అయిన సందర్భంలో తెలంగాణలో కోటి ఎకరాలకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి గారికి తెలంగాణ రాష్ట్ర రైతాంగం తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈసారి బడ్జెట్‌లో వ్యవసాయానికి దాదాపు 16 వేల కోట్ల రూపాయల పైచిలుకు పెట్టుబడి పెట్టి తన పట్టుదలకు నిదర్శనంగా నిలిచారు.

గత ప్రభుత్వాల 20 సంవత్సరాల క్రితం చరిత్ర గురించి ఆలోచించినట్లైతే ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో 10 వేల కోట్ల రూపాయలను సాగునీటి రంగానికి ఖర్చు చేసింది. అదే మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పది సంవత్సరాల కాలంలో 55వేల కోట్ల రూపాయలను సాగునీటి రంగానికి ఖర్చు చేసింది. కానీ మనసుంటే మార్గముంటుంది, పట్టుదల ఉంటే ఏదైనా చేయగల్గుతారనే ఒక ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు గడచిన ఆరున్నర సంవత్సరాల కాలంలోపలే సాగునీటి రంగానికి ఒక లక్షా 55వేల కోట్ల రూపాయల పైబడి ఖర్చు చేశారంటే భారతంలో ఏ రాష్ట్రం కూడా ఈ సాగు, తాగునీటి రంగానికి ఇంత పెద్దఎత్తున ఖర్చు చేయలేదు. దీనిని బట్టి చూస్తే గౌరవ ముఖ్యమంత్రి గారికి సాగునీటి రంగం విషయంలో ఎంత శ్రద్ధ ఉన్నదనేది అర్థమవుతున్నది.

2014-15లో మన తెలంగాణ రాష్ట్రంలో వరిధాన్యం కొనుగోలు 20 లక్షల టన్నులైతే అది 2019-20నాటికి 64 లక్షల టన్నుల ధాన్యాన్ని మనం కొనుగోలు చేశామంటే ఈ ఘనత మన ప్రభుత్వం చేపట్టిన చెరువుల పూడికతీతలు, ప్రాజెక్టుల మీద పెట్టిన పెట్టుబడి వంటి వాటిమీద ముఖ్యమంత్రి గారు దృష్టి సారించడం వల్లనే ఇంత పెద్దఎత్తున పంట దిగుబడిని సాధించడానికి వీలైంది.

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కొన్ని విషయాలను చెప్పాల్సిన బాధ్యత నాపైన ఉన్నది. గౌరవ ముఖ్యమంత్రి గారు తాను ముఖ్యమంత్రి అయిన సందర్భంలో నిరంతర కృషిచేసి ఎక్కడ నీరు ఉన్నది, దానిని ఎలా వాడుకోవచ్చు అనే దాని గురించి రాత్రింబవళ్లు కష్టపడిన సందర్భంలో నేను కూడా ఒకటి, రెండు సందర్భాలలో మన ముఖ్యమంత్రి గారి ఆఫీసులో కూర్చున్న సందర్భంలో ఒకనాడు అయితే రాత్రి 12 గంటలు దాటింది. ఆరోజు నాకు మొత్తం మ్యాప్ చూపించి మొత్తం తెలంగాణ ప్రాంతం మీద మంచి అవగాహన ఉండి రాష్ట్రంలో ఎక్కడైతే నీటి సదుపాయం ఉన్నదో

అక్కడే అంటే మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేయించారు. ఈ ప్రాజెక్టును మొదలుపెట్టి అనతికాలంలోనే అది ప్రపంచ దేశాలకు కనువిప్పుగా భారతదేశ ప్రజలు మెచ్చుకునే దిశగా మూడు సంవత్సరాల కాలంలోనే సదరు ప్రాజెక్టును పూర్తి చేశారంటే వారి పట్టుదలకు ఇది నిదర్శనంగా నిలిచింది. బహుశా దేశంలో ఏ ముఖ్యమంత్రి గారు కూడా ఏదైనా ప్రాజెక్టును కడితే ప్రాజెక్టు దగ్గరికి వెళ్లిన సందర్భాలు లేవు. కేవలం ఫౌండేషన్‌కో లేదంటే ఓపెనింగ్‌కో వెళ్లేవారు. కానీ మన గౌరవ ముఖ్యమంత్రి గారు కాళేశ్వరం ప్రాజెక్టును సుమారు పదిసార్లు సందర్శించడం జరిగింది. ఎందుకంటే ముఖ్యమంత్రి గారు సందర్శనకు వచ్చినప్పుడు నేను కూడా ఎక్కువసార్లు అక్కడికి వెళ్లడం జరిగింది. ముఖ్యమంత్రి గారు ప్రాజెక్టు సందర్శనకు వెళ్లడమే కాకుండా గంటల తరబడి అక్కడ పనిచేస్తున్న ప్రతి ఒక్కరితో మాట్లాడి ఈ ప్రాజెక్టు నిర్మాణం త్వరగా పూర్తి కావాలనే ఆలోచనతో ముందుకు వెళ్లడమే కాకుండా ఆనాటి నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు గారికి ఎప్పటికప్పుడు ఆ ప్రాజెక్టు నిర్మాణం త్వరగా పూర్తి చేయించాలని చెప్పేవారు, వారికొక్కరికే కాదు సంబంధిత అధికారులను కూడా అప్రమత్తం చేస్తూ ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేస్తే ప్రపంచ దేశాలకే కనువిప్పు కావడమే కాకుండా దేశ ప్రజలందరూ మెచ్చుకునే విధంగా ఉండాలని చెప్పడమే కాకుండా మేం అక్కడికి వెళ్లిన సందర్భంలో కాంట్రాక్టర్లతో మాట్లాడి ఏ రకంగా పనులు చేస్తున్నారు, ఎన్ని క్యూబెక్కుల సిమెంటు చేస్తున్నారు, ఎన్ని క్యూబెక్కుల మట్టి తీస్తున్నారనే సమాచారాన్ని తన టేబుల్ మీద పెట్టుకొని ప్రతిరోజూ దానిమీద దృష్టిసారించి ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల దాదాపు 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే బృహత్తరమైన కార్యక్రమాన్ని మనం చూస్తున్నాము.

ఈ ప్రాజెక్టుకు దాదాపు 62 వేల కోట్ల రూపాయలు ఖర్చు అయితే అందులో కన్‌స్ట్రక్షన్ పరంగా దాదాపు 50 వేల కోట్ల రూపాయలు ఖర్చయింది. ఈ విషయాన్ని నేను ఎందుకు చెబుతున్నానంటే మూడు సంవత్సరాల కాలంలోపలే 50 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఇంత పెద్ద ప్రాజెక్టును పూర్తి చేయడం జరిగింది.

నేను గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 2005లో ఎల్లంపల్లి ప్రాజెక్టును మొదలు పెడితే అది పదిహేనవ సంవత్సరానికి పూర్తయింది. అందులో మిగిలిపోయిన పనులను కూడా టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారి చొరవతో ప్రత్యేకమైన దృష్టిసారించి 2015లో ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించిన బ్యాక్ వాటర్‌తో నా నియోజకవర్గానికి సంబంధించిన గూడెం లిఫ్టును గౌరవ ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా దానిని పూర్తి చేసుకున్నాము. ఈ ఎల్లంపల్లి కన్‌స్ట్రక్షన్ కాస్టు ఎంతంటే రూ.500 కోట్లు. మేడిగడ్డ ప్రాజెక్టును దాదాపు 50 వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసి మూడు సంవత్సరాలలో పూర్తిచేస్తే ఎల్లంపల్లి ప్రాజెక్టుకు రూ.500 కోట్లను ఖర్చుచేసి పదిహేను సంవత్సరాల కాలంలో పూర్తిచేయడమంటే ఆనాటి ప్రభుత్వాలకు ఈనాటి ప్రభుత్వానికి, ఆనాటి ముఖ్యమంత్రి గారికి ఈనాటి ముఖ్యమంత్రి గారికి ఎంత శ్రద్ధ ఉన్నదనేది అర్థమవుతున్నది. కాళేశ్వరం ప్రాజెక్టును రీడిజైన్ చేశారని చాలామంది సభ్యులు బయట మాట్లాడుతున్నారు. 2004-05లో ఆనాటి ప్రభుత్వం తుమ్మిడిహెట్ దగ్గర ఫౌండేషన్ వేయడం జరిగింది. అక్కడ నీటి లభ్యత తక్కువ ఉండటమే కాకుండా ఆనాడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారు 148 మీటర్లకంటే ఎక్కువ ఎత్తు కట్టడానికి వీల్లేదని 2013లో ఆనాడున్న ముఖ్యమంత్రి గారికి స్వయంగా లేఖ రాశారు. ఒకవేళ కడితే మా ప్రాంతంలో ఒక్క ఎకరం భూమి ముంపుకు గురైనా ఇది సాధ్యం కాదని అంటే ప్రాజెక్టును అప్పటి ప్రభుత్వం మొదలు పెట్టకుండా కేవలం కాలువలు తవ్వుకుంటూ వెళ్లింది. ఇలాంటి పరిస్థితి నుంచి ఇప్పుడు వారు మా ప్రభుత్వాన్ని రీడిజైన్ చేశారని విమర్శిస్తున్నారు. ఆనాడు 99 టిఎంసిలు ఉన్నప్పటికీ ఎగువన కడితే దాదాపు 54 టిఎంసిలకే ఆనాడు మన కాలువ డిజైన్ చేస్తే అక్కడ కేవలం 40 టిఎంసిల సామర్థ్యం ఉంటే, మేడిగడ్డ దగ్గర దాదాపు 387 టిఎంసిల నీటి సామర్థ్యం ఉన్నందున తెలంగాణ ప్రాంతానికి ఇంత ఉపయోగపడుతున్నది.

ఇంత పెద్ద ప్రాజెక్టును కట్టిన తరువాత సాధారణంగా భారత ప్రభుత్వం ఏం ఆలోచిస్తుందంటే ఏదైనా రాష్ట్రంలో పెద్ద ప్రాజెక్టును కడితే దానికి జాతీయ హోదాను కల్పిస్తారు. కాబట్టి మన కాళేశ్వరం ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా కల్పించాలని మన గౌరవ ముఖ్యమంత్రి గారు పలుమార్లు గౌరవ ప్రధానమంత్రి గారికి విన్నవించినప్పటికీ గౌరవ ప్రధానమంత్రి గారు మిగతా రాష్ట్రాలలోని ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించి డబ్బులిచ్చి మన తెలంగాణ ప్రాంతంలోని కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కేంద్రం జాతీయ హోదా ఇవ్వలేదు, కనీసం పట్టుమని పది పైసలు కూడా ఇవ్వలేదు. ఒకవేళ కాళేశ్వరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తిస్తే దాదాపు రూ.50 వేల కోట్లు కేంద్రం నుంచి మన రాష్ట్రానికి వస్తాయి, ఈ యాభై వేల కోట్ల రూపాయలను వివిధ రంగాలకు ఖర్చు పెడితే ఎలాంటి కరోనానైనా లెక్కచేయకుండా బ్రహ్మాండంగా తెలంగాణ ప్రాంతమంతా అభివృద్ధి దిశగా వెళ్లేది. కాబట్టి భారత ప్రధానమంత్రి గారికి మన తెలంగాణ రాష్ట్రం మీద, మన ముఖ్యమంత్రిపైన ప్రేమ ఉన్నదా లేదా అనేది అర్థం కావడం లేదు. మా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం మంచిచేస్తే మేం వాళ్లకు సహకరిస్తాం.

2.40 మ. | మంచి చేయకపోతే మేము వ్యతిరేకిస్తాం అనే పరిస్థితిలో ఉండి, కేంద్ర ప్రభుత్వం మనకు సహకరించడంలేదంటే ఒకసారి మనం అర్థం చేసుకోవచ్చు. రైతు భరోసా యాత్రలో భాగంగా మొన్న భట్టి విక్రమార్కగారు మా ప్రాంతానికి రావడం జరిగింది. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎవరైనా ఎక్కడైనా తిరగవచ్చు, ఏదైనా చెప్పవచ్చు. కానీ, వారు మాట్లాడిన ఆ మాటలకి కొంచెం బాధకలిగింది. ఫిబ్రవరి 11న వారు మాట్లాడుతూ, ఎల్లంపల్లికి ఎగువ నుండి నీరు వస్తుంది అన్నారు. మరి ఫిబ్రవరిలో వర్షాలు పడుతున్నాయా? లేదా శ్రీరాంసాగర్ నుండి నీళ్లు వస్తున్నాయా? కడెం నుండి వస్తున్నాయా? ఎక్కడినుండి ఎల్లంపల్లికి నీరు వస్తుందో ఒకసారి ఆలోచించి ఉంటే బాగుండేదేమో అని అనుకున్నాను. ఎల్లంపల్లికి వచ్చే నీరు మేడిగడ్డ నుండి వస్తున్నాయనే విషయం వారు ప్రస్తావించకుండా, ప్రభుత్వం చేస్తున్న మంచి పనిని కూడా చెప్పలేదని, వారు మాట్లాడిన మాటలను తెల్లవారి వచ్చిన వార్తాపత్రికల్లో చూసి నేను ఆవేదనకు గురి అయ్యాను.

సాధారణంగా నేను అన్ని విషయాల్లో జోక్యం చేసుకొను. కానీ, విధిలేని పరిస్థితుల్లో వారి మాటలను ఖండించడానికి నేను మళ్లీ ప్రెస్‌మీట్ పెట్టడం జరిగింది. నేను పెట్టిన ప్రెస్‌మీట్ కేవలం జిల్లా వరకే పరిమితం అవుతుంది. కానీ, రాష్ట్ర నాయకుడైన గౌరవ భట్టి విక్రమార్క గారు ప్రెస్‌మీట్ పెడితే అది రాష్ట్రవ్యాప్తంగా వార్త అవుతుంది. వాస్తవాలు ఈ సభలో మాట్లాడితే రాష్ట్ర వ్యాప్తంగా తెలుస్తుంది కాబట్టి, వాటి విషయాలు ఇప్పుడు కొద్దిగా ప్రస్తావిస్తాను. 2019-20కిగాను మేడిగడ్డ నుండి ఎల్లంపల్లికి 53.694 టిఎంసిల నీరు వస్తే, 2020-21కి గానూ 48.67 టిఎంసిల నీరు వచ్చిందనే విషయం వారు, ప్రజలు గమనించాలని కోరుతున్నాను.

నా నియోజకవర్గం పూర్తిగా వొర్రెలు, వాగులు, వంకలు, ఉన్నటువంటి ప్రాంతం. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రి గారు చనాకా-కొరాటా ప్రాజెక్టు నిర్మాణానికై రూ.51,000 కోట్లు మంజూరు చేయడం జరిగింది. త్వరలోనే అది కూడా పూర్తయ్యే అవకాశం ఉందని తెలియజేస్తున్నాను. అలాగే ఖానాపూర్‌కి సంబంధించిన సదర్‌మట్ బ్యారేజీ ద్వారా 12,000 ఎకరాలకు నీరందించేందుకు తోడ్పడిన గౌరవ ముఖ్యమంత్రి గారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే 3 టిఎంసిల డెడ్ స్టోరేజీతో, 8టిఎంసిల సామర్థ్యం గల కడెం ప్రాజెక్ట్ దాదాపు 69వేల ఎకరాలకి నీరందిస్తోంది. కానీ, అందులో మూడు టిఎంసిల డెడ్ స్టోరేజీని దృష్టిలో పెట్టుకొని రూ.800 కోట్లతో 5 టిఎంసిల సామర్థ్యంతో కుప్టీ అనే ప్రాజెక్టును నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగింది. ఒకవేళ అది త్వరగా పూర్తయితే దానినుండి దాదాపు మూడు టిఎంసిల నీరు కడెం ప్రాజెక్టుకు తీసుకోవచ్చు. ఎందుకంటే కడెం ప్రాజెక్టు క్రింద ఎక్కువ ఆయకట్టు సాగవుతుంది. కాబట్టి, కుప్టీ ప్రాజెక్టును త్వరగా నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా గౌరవ సభ్యురాలు శ్రీమతి రేఖా నాయక్ మరియు నా నియోజకవర్గాలకు సంబంధించిన సదర్‌మట్ ప్రాజెక్టును రూ.6 కోట్లు గానీ, రూ.7కోట్లు గానీ ఖర్చు చేసి పూర్తి చేస్తే గనుక అందులో నుండి దాదాపు 5, 6 మాసాలు 350 క్యూసెక్కుల నీరు కడెం ప్రాజెక్టుకు తీసుకోవచ్చని తెలియజేస్తున్నాను. ఈ విషయం ఎందుకు చెబుతున్నానంటే, గతంలో కడెం ప్రాజెక్టులో నీరు నింపడానికై సరస్వతీ కెనాల్ తవ్వడం జరిగింది. అందులో నుండి 1400 క్యూసెక్కుల నీరు వదిలినప్పటికీ, చివరికి కడెం ప్రాజెక్టు చేరే వరకు కేవలం 150 నుండి 200 క్యూసెక్కుల నీరు మాత్రమే వస్తుంది. కాబట్టి, సదర్‌మట్ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేస్తే రైతంగానికి ఎంతో మేలు జరుగుతుందని తెలియజేస్తున్నాను. అలాగే నా నియోజకవర్గం పరిధిలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు కింద 7,000 ఎకరాలు, 9 గ్రామాలు, 9,000 ఇళ్లు కోల్పోవడం జరిగింది. ఎల్లంపల్లి ప్రాజెక్టు కింద గూడెం ప్రాజెక్టు తీసుకువచ్చినప్పటికీ టెయిల్ ఎండ్ ప్రాంతమైన దాదాపు 10,000 ఎకరాలకు నీరందడం లేదు. కాబట్టి, గూడెం లిఫ్టు ప్రాజెక్టు కింద మరో లిఫ్టు ఏర్పాటు చేయాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను.

మేడిగడ్డ నుండి ధర్మపురి వరకు దాదాపు 115 కిలోమీటర్ల మేర కాళేశ్వరం ప్రాజెక్టు నుండి వస్తున్న గోదావరి నీరు నిండుకుండలా ఉంటుంది. ఈ 115 కిలోమీటర్ల మేర మధ్యలో ప్రాజెక్టుల కింద కొంతమంది రైతాంగం భూములు, బావులు కోల్పోవడం జరిగింది. కోల్పోగా మిగిలినటువంటి భూములకు అధికారులు విద్యుత్తు కనెక్షన్స్ ఇవ్వడం లేదని తెలిసింది. కాబట్టి, దయచేసి ఆయా రైతంగానికి విద్యుత్తు కనెక్షన్స్ అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

2008లో ఏర్పాటు చేసిన గూడెం లిఫ్టు ఇరిగేషన్‌లో జిఆర్‌బి పైప్‌లు వేయడం వల్ల, అప్పుడప్పుడు అవి లీకేజీకి గురవుతున్నాయి. సదరు గుత్తేదారుపైననే 15 సంవత్సరాల లిఫ్టు మెయింటనెన్స్ అగ్రిమెంట్ ఉంది. దీనికింద దాదాపు 25 ఎకరాల ఆయకట్టు ఉంది. కాబట్టి, ఆ జిఆర్‌బి పైప్స్ మార్చి వాటి స్థానంలో డిఐ పైపులు గానీ, మరో మంచి పైపులు గానీ వేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మేడిగడ్డ నుండి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీరు వస్తున్న సందర్భంలో మధ్యలో ఉన్నటువంటి మంచిర్యాల నియోజకవర్గం ప్రజలు ఆ నీటిని చూసి ఆశ్చర్యానికి గురి అయ్యారు. 115 కిలోమీటర్ల కింది నుండి పైకి నీరు ఎత్తిపోస్తుంటే ప్రజలు ఆశ్చర్యానికి లోనవుతున్నారు. గతంలో ఒకసారి గౌరవ ముఖ్యమంత్రి గారి వద్ద వారితో నేను సమావేశంలో పాల్గొన్నప్పుడు వారు నన్ను నీ నియోజకవర్గంలో నీటిపారుదల ఎలా ఉందని అడగడం జరిగింది. ధర్మపురి, రాయపట్నం బ్రిడ్జి వద్ద ఎల్లంపల్లి నీరు నిండుకుండలా పారుతూ రెండు పంటలకి పుష్కలంగా నీరందుతుందని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా రామగుండం మరియు చెన్నూరు నియోజకవర్గాల్లో కూడా నిండుకుండలా నీరుందని తెలియజేయడం జరిగింది.

అలాగే, గతంలో ప్రాణహిత ప్రాజెక్టు నుండి బెల్లంపల్లి, ఆసిఫాబాద్ ప్రాంతాల్లోని 56,000 ఎకరాలకి నీటిని కేటాయించడం జరిగింది. కానీ, ప్రాణహిత ప్రాజెక్టు చేపట్టలేదు. కాబట్టి, మేడిగడ్డనుండిగానీ, ప్రాణహిత ప్రాజెక్టు నుండి గానీ బెల్లంపల్లి, ఆసిఫాబాద్, మంచిర్యాల తదితర ప్రాంతాల రైతాంగానికి నీరందించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. శ్రీ దుర్గం చిన్నయ్య గారి నియోజకవర్గం కింద కాశిపేట మండలం పరిధిలో గతంలో 12 ప్రాజెక్టులు నిర్మించడం జరిగింది. కానీ, వాటికి తగిన కాలువల నిర్మాణం చేపట్టలేదు. వాటికింద కాలువల నిర్మాణం చేపడితే దాదాపు 13,000 ఎకరాల ఆయకట్టుకు నీరందించినట్లు అవుతుంది. కాబట్టి, దయచేసి ఈ ప్రభుత్వం కాలువల నిర్మాణానికై నిధులు కేటాయించాలని కోరుతున్నాను. తద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలియజేస్తున్నాను. అదేవిధంగా తెలంగాణ రైతాంగం కొరకు గౌరవ ముఖ్యమంత్రి గారు రాత్రింబగళ్లు ఆలోచించి ఒక ఇంజనీరులాగా కృషిచేస్తున్నారు. కనుక గౌరవ ముఖ్యమంత్రి

గారు నిండు, నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ముక్కోటి దేవతలను కోరుకొంటూ మాట్లాడేందుకు అవకాశం కల్పించిన మీకు నా హృదయపూర్వక నమస్కారాలు.

2.50 మ. | **శ్రీ పి. రోహిత్ రెడ్డి (తాండూర్):-** అధ్యక్షా, అత్యంత ప్రాధాన్యమున్న సాగునీటి రంగం పై మాట్లాడే అవకాశం నాకు ఇచ్చినందుకు తమకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. అలాగే సభా నాయకుడు గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదాలు. At present, saving our planet, lifting people out of the poverty line, advancing economic growth are major fights. We must connect the dots between the climate changes, water scarcity and energy storages. Further, global health, food security and women empowerment are also key subjects. Mr. Ban Ki Moon, the former Secretary General of the United Nations once quoted that "Solution to one problem must be solution to all problems".

నీరే మానవ మనుగడకు ప్రాణాధారం. అన్ని నాగరికతలు నీటి లభ్యత ఉన్న చోటినుండే పుట్టాయి. విలసిల్లాయి. తాగునీరు, సాగునీరు పుష్కలంగా లేని చోట పేదరికం, దుర్భిక్షం తాండవ మాడుతాయి. తెలంగాణ అనాదిగా నీళ్ల విషయంలో దోపిడికి గురైంది. స్వరాష్ట్ర ఆకాంక్షలో నీళ్లు ఒక ప్రధానమైన అంశంగా మారింది. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో రాష్ట్రం సిద్దించిన తరువాత తెలంగాణలో నెలకొన్న వ్యవసాయ సంక్షోభాన్ని, కరువులను, వలసలను నివారించడానికి సాగునీటి సౌకర్యం కల్పించడం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. అసెంబ్లీ నియోజకవర్గాల్లో అన్ని సోర్సుల ద్వారా కనీసం ఒక లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తూ, మొత్తం రాష్ట్రంలో కోటి ఇరవై ఐదు లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు మహా సంకల్పాన్ని పెట్టుకున్నారు. అందుకొరకు వారు నిరంతరం శ్రమిస్తున్నారు. దాని ఫలితాలను మనం ఇప్పుడు చూస్తున్నాము. ఈ లక్ష్య సాధనలో భాగంగా తెలంగాణలో ప్రారంభించి, వదిలేసిన 23 భారీ ప్రాజెక్టులను, 13 మధ్య తరహా ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇచ్చింది. ప్రాజెక్టుల నిర్మాణానికి అడ్డంకిగా నిలిచిన అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించింది. ప్రతిపక్షాలు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నా, ఎన్ని నిందారోపణలు చేస్తున్నా, వీరులు, ధీరులు ద్విగుణీకృతోత్సాహులై ముందుకు సాగుతారు భర్తృహరి చెబుతూ, ఆరంభింపరు నీచ మానవులు అని చెప్పిన శ్లోకం ప్రకారం, ఏ పని మెదలు పెట్టినా, ఎన్ని ఆటంకాలు, అడ్డంకులు ఎదురైనా వెరువక, తుది వరకు లక్ష్యం కొరకు శ్రమించిన కార్యసాధకులు మన ముఖ్యమంత్రి గౌరవ కేసీఆర్‌గారు. కోటి ఎకరాల సాగు లక్ష్యంగా వారు చేపట్టిన ఈ జల సంకల్పం రాష్ట్రంలోని అనేక సాగునీటి ప్రాజెక్టులకి ప్రాణం పోసింది. కాళేశ్వరం వంటి ప్రాజెక్టు ఈరోజు దేశానికే మార్గ నిర్దేశం చేస్తున్నది.

అధ్యక్షా, ఏడేళ్ల క్రిందట వరకు పల్లేరులు మొలిచిన బీడు భూములు నేడు పచ్చని పంట పొలాలుగా మారాయి. అంతేకాదు, దేశంలోనే అత్యధికంగా పంటలు సాగుచేసే రాష్ట్రంగా ప్రతి ఏటా తెలంగాణ తన రికార్డుని తనే తిరగరాసుకుంటున్నది. దేశంలో ఈ ఘనత దక్కిన రాష్ట్రం మరొకటి లేదు అని తెలియజేసుకుంటున్నాను. అంతేకాదు, చరిత్ర ఎరుగని మహాద్భుతం కాళేశ్వరం ప్రాజెక్టు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఇంజనీర్లకే పెద్ద ఇంజనీర్‌గా మారడం మనం చూశాం.

ఆయన స్వయంగా డిజైన్ చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు ఒక అద్భుతం. సాగునీటి పారుదల గురించి చట్టసభలో ఒక ఇంజనీర్‌గా, ఒక టెక్నోక్రాట్‌గా పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిన ముఖ్యమంత్రి ఈ దేశంలోనే కాదు, ప్రపంచంలో మరెక్కడా ఉండరు అనే విషయాన్ని నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. తెలంగాణ నైసర్గిక, భౌగోళిక స్వరూపాలపై అనితర సాధ్యమైన అవగాహన మాత్రమే కాదు, ప్రజల ఆకాంక్షల గురించి మనసు పెట్టి ఆలోచించడం అనేది మన ముఖ్యమంత్రిగారికి మాత్రమే సాధ్యమయిందని

తెలియజేసుకుంటున్నాను. మహామహా ఇంజనీర్లకే దిమ్మ తిరిగే అద్భుతం కాళేశ్వరం. ఆ శివుడు జటాజూటం నుండి ఎగిసి ఎగిసి భూమిని చేరిన గంగకు ఎంత సార్థకతో, దానిని సుసాధ్యం చేసిన ఘనత మన ముఖ్యమంత్రి గారికి కూడా అంతే సార్థకత. పరమేశా గంగ విడుము, పార్వతి చాలున్ అని శ్రీనాథ కవిసార్వభౌముడు ఆనాడు శివుణ్ణి వేడుకున్నాడు రాయలసీమకు నీళ్లు కావాలని. నేటి ఈ తెలంగాణ సార్వభౌముడు దాన్ని సుసాధ్యం చేశారు. అంతటి మహనీయునిపై, ఈ సబ్జెక్టుపై, ఈ నిండు సభలో మాట్లాడే అవకాశం నాకు రావడం పూర్వ జన్మ సుకృతం అని భావిస్తున్నాను. తెలంగాణ ఏర్పాటుకు ముందు సాగునీటి కొరకు రైతులు, తాగునీటి కొరకు ప్రజలు తండ్లాడేవారు. తలాపునే మనకు గోదారి పారుతున్నా, వందల టిఎంసిల జలాలు సముద్రం పాలవుతున్నా, సమైక్య పాలకుల కుట్రలో తెలంగాణలో ప్రాజెక్టులు లేక ఆ జలాలను గాని, గోదావరి నీటిలో మన వాటానుగాని సద్వినియోగం చేసుకోలేక పోయాము.

ఈ క్రమంలో మన గోదావరి నీళ్లను మనం వాడుకునేందుకు గౌరవ ముఖ్యమంత్రిగారు దృఢ సంకల్పంతో రూపకల్పన చేసిందే మన ఈ కాళేశ్వరం ప్రాజెక్టు. కాకతీయ రాజులు వెయ్యేళ్ల క్రితం తవ్వించిన గొలుసుకట్టు చెరువులు తెలంగాణలో వ్యవసాయం సుభిక్షంగా సాగడానికి దోహదపడ్డాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టిగా ఉండేది. గ్రామాలు కూడా స్వయం పోషకాలుగా ఉండేవి. కాని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ పాలకుల హయాంలో చెరువులు కుట్రపూరితంగా నిర్లక్ష్యానికి గురైనాయి. చెరువులన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి. తెలంగాణలో వ్యవసాయం బాగా దెబ్బతిన్నది. మళ్లీ చెరువులకు పూర్వ కళ వస్తే తప్ప గ్రామాలు బాగుపడవని గ్రహించి, మిషన్ కాకతీయ పథకానికి రూపకల్పన చేసి, గౌరవ ముఖ్యమంత్రిగారు నాలుగు దశల్లో 26,690 చెరువులకి పూర్వ వైభవాన్ని కల్పించారు. భారీ సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ పథకమే కాకుండా ఎక్కడికక్కడ రైతుల అవసరాల మేరకు, నీటి లభ్యత మేరకు చెక్ డ్యాంల నిర్మాణానికి ప్రాముఖ్యతను, నిధులను ఇస్తున్నందుకు కేసీఆర్ గారికి నా మనఃపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నీటి పారుదల ప్రాజెక్టులు, చెరువుల పునరుద్ధరణ, చెక్ డ్యాంలు, కొత్త ప్రాజెక్టుల నిర్మాణం కారణంగా ప్రాజెక్టులో సంవత్సరం మొత్తం నీరు సమృద్ధిగా ఉండడంతో, భూగర్భ జలాలు కూడా పెరుగుతున్నాయి.

నేడు తెలంగాణ ముఖచిత్రం ఎలా ఉందంటే ఆగిన వలసలు, సొంత పాలాల్లో మళ్లీ నాగలి పడుతున్న రైతన్నలు, అద్భుతాన్ని ఆవిష్కరిస్తున్న తెలంగాణ సాగునీటి రంగం, జల సిరులు కురిపిస్తున్న రీ-డిజైనింగ్ ప్రాజెక్టులు, కనీవిని ఎరగని రీతిలో సాగునీటి రంగం పరుగులు, దేశానికి మార్గదర్శనం చేస్తున్న పనితీరు, అబ్బురపడిన జల సంఘం, నీతి ఆయోగ్, ఏ ఏటికి ఆ ఏడు పెరుగుతున్న ఆయకట్టు రూపకల్పన. పల్లమెరుగు నీటిని ఒడిసి పట్టి, పైనున్న బీడు భూములకు మళ్లిస్తున్న గౌరవ ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో సాగునీటి విధానం ఆయన దార్శనికత వల్లనే నేడు దేశంలో సాగునీటి రంగంలో తెలంగాణ మేటిగా నిలబడింది. ఈ ఘనత మన మాన్య ముఖ్యమంత్రి కెసీఆర్‌గారిదే అని ఈ సభకు తెలియజేస్తున్నాను.

మా వికారాబాద్ జిల్లా తెలంగాణలోనే అత్యంత వెనుకబడిన జిల్లా. దశాబ్దాల కాలంగా పాలకుల వైఫల్యం కారణంగా సాగునీరు అందని ప్రాంతంలో, నేను ప్రాతినిధ్యం వహిస్తున్న తాండూరు నియోజకవర్గం కూడా ఉంది. కోట్‌పల్లి రిజర్వాయరు మా తాండూరు ప్రాంతంలో 1970వ సంవత్సరంలో 1.5 టిఎంసిల సామర్థ్యంతో 9261 హెక్టార్ల ఆయకట్టుని సాగులోకి తెచ్చే ఉద్దేశంతో కూర్పు చేసిన ఈ ప్రాజెక్టు నేడు అధ్వాన్నమైన స్థితిలో ఉంది. గత ప్రభుత్వాలు నిధులు కేటాయించకపోవడంతో మా వికారాబాద్ జిల్లాలో ఉన్న ఏకైక మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు నేడు దురవస్థలో ఉంది. తాండూరు ఎమ్మెల్యేగా నేను ఎన్నుకోబడిన తరువాత మోడర్నైజేషన్ అండ్ అప్‌గ్రెడేషన్ ఆఫ్ కోట్‌పల్లి ప్రాజెక్టు పేరున డిపిఆర్ తయారుచేయించి రూ.103 కోట్ల కేటాయింపుతో ఈ ప్రాజెక్టుని పూర్తి చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని

కోరడం జరిగింది. అంతేకాదు అధ్యక్షా, తాండూరు నియోజకవర్గంలో జుంటుపల్లి ప్రాజెక్టు 2082 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో కూర్చబడింది. నిర్దేశిత లక్ష్యాన్ని ప్రస్తుత ప్రాజెక్టుకి పెంచవలసిన అవసరం ఉంది. అటవీ భూములు ఉండడము, బడ్జెట్ లేకపోవడం కారణంగా ఈ ప్రాజెక్టు ముందుకి సాగడం లేదు. తాండూరు రైతాంగానికి మేలు చేకూర్చే మరొక ప్రాజెక్టు శివసాగర్ ప్రాజెక్టు. వెయ్యి ఎకరాల ఆయకట్టు కలిగిన ఈ ప్రాజెక్టు కేవలం రూ.8 కోట్లు కేటాయిస్తే పూర్తవుతుంది. కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ మూడు ప్రాజెక్టులను పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

హైదరాబాద్‌కి కూతవేటు దూరంలో ఉన్న మేము ధనవంతులము అని అందరూ అనుకుంటారు. కాని ఎలాంటి అభివృద్ధికి నోచుకోని మండలాలు, గ్రామాలు ఎన్నో మా వికారాబాద్ జిల్లాలో ఉన్నాయి. ముఖ్యంగా మా తాండూరు నియోజకవర్గంలో ఉన్నాయి. మామీద ప్రత్యేకమైన దయ చూపించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. తాండూరులో మెడికల్ కాలేజి, పాలిటెక్నిక్ కాలేజి సత్వరమే మంజూరు చేయవలసిన అవసరం ఉంది. బషీరాబాద్ మండలంలో జూనియర్ కాలేజి ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. సరైన వసతి లేక, విద్యకు దూరమవుతున్న నా నియోజకవర్గ ప్రజల బాధను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మహబూబ్‌నగర్ నుండి కర్నాటక చించోలికి రోడ్డు మార్గం అత్యవసరం. ఇది ప్రజా రవాణాకు, వాణిజ్య రవాణాకు తోడ్పడుతుంది. తద్వారా మా నియోజకవర్గ అభివృద్ధి కూడా జరుగుతుందని తమకు తెలియజేసుకుంటున్నాను.

మా వికారాబాద్ ప్రజలు అత్యంత శాంతి కాముకులు. హిందూ-ముస్లింలు భాయి, భాయి లెక్క ఉంటారు. ఎంత పేదరికం తాండవిస్తున్నా, మొహాలపై చిరునవ్వు చిందుతూనే ఉంటుంది. నన్ను చూస్తే ఈ సభకు ఆ విషయం తెలుస్తుంది ఇదెంత నిజమో.

బాధలు, కష్టాలు ఎన్ని ఎదురైనా, మనిషి ఎప్పుడూ చిరునవ్వుని కోల్పోరాదు అంటారు ప్రముఖ ఉర్దూ కవి కైఫి అజ్మి. మా వికారాబాద్ జిల్లా ప్రజలు సరిగ్గా ఆ కవి చెప్పినట్లుగానే ఉంటారు. మొన్ననే వచ్చిన ఇంటర్నేషనల్ రిపోర్టులో సంతోషకరమైన దేశాల్లో భారత్ స్థానం 149. పాకిస్థాన్, బంగ్లాదేశ్ కూడా మన కంటే మెరుగైన స్థానంలో ఉన్నాయి. కాని నాకు పూర్తిగా నమ్మకం ఉంది. విశ్వాసం ఉంది. మన గౌరవ ముఖ్యమంత్రిగారి పాలనలో రాబోయే రోజుల్లో ప్రజలు సుఖ సంతోషాలతో విలసిల్లుతారని నాకు పూర్తి విశ్వాసం ఉంది. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చెప్పినట్లు సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు. అలాంటి దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్న గౌరవ ముఖ్యమంత్రి గారికి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నేడు కాళేశ్వం ప్రాజెక్టుని చూసినట్లయితే అదొక మహత్తరమైన దేవాలయం అది. చేనుకు నీరు, మనసుకి స్వస్థత చేకూర్చే దివ్య సన్నిధానం అది. ఉద్యమకారుడిగా ఉన్నప్పటినుంచి గౌరవ కేసీఆర్‌గారి ఆత్మతో అనుబంధం ఉన్న సబ్జెక్టు సాగునీరు. ఆయన అత్యాధునిక చింతనను కూడా కలబోసి, మనకు ఆవిష్కరిస్తున్నారు. ఇంతటి ఘనత సాధిస్తున్న, గొప్ప చరిత్రను లిఖిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి కెసీఆర్ గారికి శతధా, సహస్రధా నమస్కారాలతో, ఈ సాగునీటి రంగం పై ఉపన్యసించే అవకాశం కల్పించినందుకు మీకు, ఈ సభకు హృదయపూర్వక కృతజ్ఞతలతో ముగిస్తున్నాను. జైహింద్, జై తెలంగాణ, జై కేసీఆర్.

3.00 ప.ము. **శ్రీ డి. శ్రీధర్‌బాబు (మంథని):-** అధ్యక్షా, ఇరిగేషన్ డిపార్ట్‌మెంటు నిర్వహిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టుకి సంబంధించిన విషయం శాసనసభ్యులందరికీ, రాష్ట్ర ప్రజానీకానికీ తెలుసు. మా నియోజకవర్గంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాల తరువాత అనేక మంది ఉపాధి, భూములు, ఇళ్లు కోల్పోయి ఇబ్బంది పడుతున్న తరుణంలో మా ప్రాంతానికి న్యాయం జరగాలని చెప్పి రెండు మూడు మార్లు ముఖ్యమంత్రి గారు మా

ప్రాంతానికి వచ్చినప్పుడు మా ప్రాంతానికి సంబంధించిన రైతాంగ సోదరులకు లిఫ్టులను ఏర్పాటు చేయాలని వారికి దరఖాస్తు చేశాము, విజ్ఞాపనలు కూడా చేసుకున్నాము. దురదృష్టం మరియు చాలా బాధాకరమైన విషయం ఏమంటే, ఈనాడు బడ్జెట్‌లో చూస్తే, 22 కొత్త లిఫ్టులు ఉన్నప్పటికీ, దామరకుంట వద్ద లిఫ్టు ఏర్పాటు చేయాలని, సిరిపురం వద్ద లిఫ్టును ఏర్పాటు చేసి అసలే నీళ్లు రాని రైతు సోదరులకు నీళ్లు అందించే కార్యక్రమం చేపట్టాలని గత రెండు సంవత్సరాల్లో అనేక మారు చెప్తున్నప్పటికీ పక్కన పెట్టడం జరిగింది. నేను మా ప్రాంత రైతాంగ సోదరుల తరపున మరొక్కసారి మంత్రిగారిని కోరుతున్నాను. ఈరోజు కట్ మోషన్‌కి సంబంధించిన అంశాన్ని దృష్టిలో పెట్టుకుని తిరిగి లిఫ్టులను మంజూరు చేసే కార్యక్రమం చేపట్టాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

గోదావరి పరీవాహక ప్రాంతాల్లో, గోదావరి నీళ్లు రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నామని చెప్తున్న ప్రభుత్వానికి సంబంధించి పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించిన రైతు సోదరులకు డి-83, డి-86కి సంబంధించిన ఎస్సారెస్పీ టేలెండ్ ప్రాంతాలకు ఏ విధంగా నీళ్లు రాక ఇబ్బంది పడుతున్నారో, అప్పుడు ప్రతిపాక నర్సింగాపూర్ రిజర్వాయర్‌కి సంబంధించి లిఫ్టు ఏర్పాటు చేయాలని సర్వే చేసినప్పటికీ ఇప్పటికీ ఇంకొక అడుగు ముందుకు వేయలేదు. వెంటనే ఈ లిఫ్టును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రామగుండం నియోజకవర్గానికి సంబంధించి బ్రాహ్మణపల్లిలో రూ.75కోట్లతో లిఫ్టు మంజూరు చేశారు, ఆ పనులు నత్త నడకన జరుగుతున్నాయి. అక్కడే శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ఉంది. ఆ రైతు సోదరులకు నీరందించే కార్యక్రమం చేపట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఈ రోజు మా నీరు, మా భూములు, మా ప్రజలకు సంబంధించిన కుల వృత్తులన్నీ నాశనం అయిపోయాయి. అక్కడ ఉన్న ఇసుకను కూడా పూర్తి స్థాయిలో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న నేపథ్యంలో ఒక్క చుక్క నీరు కూడా మా ప్రాంతానికి రావడంలేదంటే, మా రైతు సోదరులకు ఎంత బాధ ఉంటుందనే విషయాన్ని ఆలోచన చేయాలి. గౌరవ ఆర్థిక మంత్రివర్యులు గత సంవత్సరం ఇదే బడ్జెట్ సెషన్‌కి సంబంధించి చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మొదలు పెట్టి, దాదాపు 60 నుండి 70 శాతం పనులు పూర్తి అయిపోయిన తరువాత 2014 సంవత్సరం నుండి ఇప్పటి వరకు మిగిలిపోయిన 30శాతం పనులు కూడా ఎందుకు చేయడంలేదని అడిగితే వారు ఒక రివ్యూ ఏర్పాటు చేయడం జరిగింది. ఆనాడు ఉన్న అధికారులు అక్టోబరు మాసం వరకు పనులు పూర్తి చేస్తామని చెప్పి ఇప్పటి వరకు పూర్తి చేయకపోవడం వలన మారు మూల ప్రాంతాలైన మహాదేవ్‌పూర్, మహా ముత్తారం, కాటారం, పలివెలకి సంబంధించిన మలహార్ మండలాల రైతు సోదరులు అనేక సంవత్సరాలుగా వేచి చూస్తున్న లిఫ్టును పూర్తి చేసి అతి తొందరలో నీళ్లు అందించే కార్యక్రమాన్ని చేపట్టాలని కోరుతున్నాను.

అన్నారం బ్యారేజీ పక్కన ఉన్న పెద్ద చెరువుకు నీరు అందక అనేక సంవత్సరాల నుండి ఇబ్బందులు పడుతున్న సందర్భంగా అక్కడ ఒక చిన్న లిఫ్టును ఏర్పాటు చేసి దాదాపు వెయ్యి ఎకరాల వరకు పెద్ద చెరువుకు నీళ్లు అందించే కార్యక్రమాన్ని చేయవలసిన అవసరం ఉంది. ఈ విషయంలో ఇంతకు ముందు కూడా మేము రిప్రజెంట్ చేయడమయింది. అన్నారం ప్రాజెక్టులో భాగంగా రేడియల్ గేటు నిర్మాణం జరిగింది. మంథని మండలంలోని ఆరెంద గ్రామంలో దాదాపు 116 ఎకరాల పట్టా భూమిని భూసేకరణ చేయడం జరిగింది. దానికి సంబంధించి 3 సంవత్సరాల నుండి నష్ట పరిహారం ఇవ్వలేదు. జనరల్ అవార్డు పేరిట ఆనాడు రూ.11 లక్షలు ఇస్తామని చెప్పి ఈనాడు రూ. 6 లక్షలు ఇస్తామని అంటున్నారు. అన్నారం గ్రామ రైతు సోదరులకు కూడా అదే విధంగా చేస్తున్నారు. ఈ 3 సంవత్సరాల పాటు రైతులు పంటలు వేసుకోకుండా క్రాప్ హాలీడే కింద నష్ట పరిహారం ఇస్తామని అన్నారు. దానిని కూడా పక్కన పెట్టడం జరిగింది. ఇదే విషయంలో ఎస్సారెస్పీ కెనాల్‌కి సంబంధించి మంథిని మండలంలోని అనేక గ్రామాల్లో మైదిపల్లి నుండి మొదలు

పెట్టి 12 గ్రామాల్లో ప్రతి ఊరు కింద ఉన్న రైతు సోదరులకు మొన్నీమధ్య కాలంలో రెవెన్యూ సర్వే ప్రకారం ఆన్ లైన్ సర్వే నుండి తొలగించి వేరే సర్వే నంబరు ఇవ్వడం జరిగింది. వాటిని సరైన రీతిలో సర్వే చేయించి రైతు సోదరులకు ఇబ్బంది లేకుండా చేయాలి.

ఓపెన్ క్యాస్ట్‌కి సంబంధించి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు, అంతకు పూర్వం కూడా ఓపెన్ క్యాస్ట్ వద్దు అని మీరు స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈరోజు ఓపెన్ క్యాస్ట్ పరంగా జరుగుతున్న కోల్ మైన్ ఎక్స్‌టెన్షన్స్ విషయంలో సమాధానం చెప్పకపోవడం, రామగుండం మొట్ట మొదటి పవర్ ప్లాంటు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బి-పవర్ ప్లాంటు 62.5 వాట్లతో ఉన్న రామగుండం పవర్ ప్లాంటుని పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. కానీ, అది సబ్ క్రిటికల్ అని చెప్పి ఈ రోజు మీరు దానిని బంద్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. భద్రాద్రి ప్లాంటును కూడా సబ్ క్రిటికల్ అని చెప్పి కొత్తగా ప్లాంటు నిర్మాణం చేస్తున్నప్పుడు రామగుండంలో 62.5 మెగావాట్ల పవర్ ప్లాంటును కూడా ఆధునికీకరణ చేసి అక్కడ పవర్ ప్లాంటును 500 మెగావాట్ల పవర్ ప్లాంటును ఏర్పాటు చేసి అక్కడ ఉన్న ఉద్యోగస్తులకు సంబంధించి గాని, మా ప్రాంతానికి సంబంధించి గాని మొట్టమొదటి పవర్‌ప్లాంటును ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. సింగరేణి కాలరీస్‌కి సంబంధించి అక్కపల్లి, రచ్చపల్లి, లాక్నాపూర్, రామాయపల్లి, సింగరేటిపల్లి, చందనాపూర్, పెద్దంపేట, మంథంపల్లికి సంబంధించిన లాంగ్ పెండింగ్ ఆర్ అండ్ ఆర్ సమస్యలు ఉన్నాయి. ఆర్ అండ్ ఆర్ విషయంలో ఈనాటి వరకు స్పష్టత రావడంలేదు. 18 సంవత్సరాలు నిండిన వారికి ఆర్ అండ్ ఆర్ ఇస్తామని చెప్పి 2012 సంవత్సరంలో కట్ ఆఫ్ డేట్ పెట్టారు. కానీ, 2014 సంవత్సరంలో అవార్డు పాస్ అయ్యింది. ప్రభుత్వం మీ చేతిలో ఉన్నందున, పనులు చేయడానికి మీకు సులువుగా ఉంటుంది. కాబట్టి, పది మందికి ఉపయోగపడే కార్యక్రమం మీ పేరు మీదనే జరుగుతుంది. 2020 లేక 2021 సంవత్సరాన్ని కట్ ఆఫ్ డేట్‌గా తీసుకుని 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులకు మేలు చేయాలని కోరుతున్నాను.

సింగరేణి కాలరీస్‌కి సంబంధించి మా నియోజకవర్గంలోని రామాయపల్లి రాజాపూర్‌లో 707 ఎకరాల భూమి సింగరేణి సంస్థకు అవసరం ఉందని భూసేకరణ చేసి చాలా రోజుల క్రితం అవార్డు పాస్ కావడం జరిగింది. 2016 సంవత్సరంలో అవార్డు పాస్ అయినప్పటికీ, 5 సంవత్సరాల నుండి సింగరేణి పనులు మొదలు పెట్టడం లేదు. అనేక ప్రభుత్వ పథకాలకు సంబంధించి రైతు సోదరులకు ఏ రకమైన లాభం జరగడంలేదు. రైతుబంధు రావడంలేదు, రుణాలు రావడంలేదు, ఆయా గ్రామాలను అభివృద్ధి చేయడంలేదు. రైతు సోదరులు పిల్లల పెళ్లిళ్లు చేయడానికి గాని, పిల్లల చదువుల సందర్భంలో గాని పొలాలను అమ్ముకోలేని పరిస్థితిలో ఉన్నారు. రిజిస్ట్రేషన్లు కావడం లేదు.

3.10 మ. అవార్డు పాస్ అయి 5 సంవత్సరాలైన కారణంగా టెక్నికల్‌గా, లీగల్‌గా ఈ అవార్డు వాలిడ్ కాదు. కాబట్టి, వెంటనే ఈ విషయంలో ఒక నిర్ణయం తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఆర్ అండ్ బి మంత్రిగారికి ఒక విషయం చెబుతాను. పెద్దపల్లి నుంచి కాటారం రోడ్డు సుమారు పది మీటర్ల రోడ్డు ఉండేది. సీనరేజ్ నిధుల క్రింద గత సంవత్సరం పది మీటర్ల రోడ్డును 7 మీటర్లు చేశారు. అందులో 12 కిలోమీటర్ల ఇంకా జరగడం లేదు. డబుల్ రోడ్‌ను ఏర్పాటు చేయాలి ఎందుకంటే ఇసుక లారీలు తిరుగుతున్నాయి, ఇరిగేషన్ ప్రాజెక్టులు జరుగుతున్న సందర్భంలో దీన్ని డబుల్ రోడ్‌గా ఏర్పాటు చేయాలి. మంథని రామగుండం రోడ్డులు ఎప్పుడూ బిజీగా ఉండే రోడ్‌లో చాలా డ్యామేజెస్‌లు ఉన్నాయి. కాబట్టి అక్కడ ఫోర్‌లైన్ రోడ్డును ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ దాసరి మనోహర్‌రెడ్డి (పెద్దపల్లి):- అధ్యక్షా, పద్దులపైన మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు. విద్యుత్తు శక్తి నిత్య జీవితంలో అత్యంత ముఖ్యమైనది. విద్యుత్తు లేకుంటే

ఏ అభివృద్ధిని ఊహించలేము. విద్యుత్తు లేకపోతే ఏ పరిశ్రమ నడవదు, ఏ పనులు జరగవు, ఆర్థిక కార్యకలాపాలు ఉండవు. అదే విధంగా రైతులు ఎటువంటి వ్యవసాయ పనులు చేసుకునే పరిస్థితి ఉండదు. తెలంగాణ రాష్ట్రం రాకముందు విద్యుత్తు విషయంలో ప్రజలు ఎన్ని అవస్తలు పడ్డారో మనమందరం కళ్లారా చూశాము. గతంలో ఉన్న పాలసీ ప్రకారం కేవలం నాలుగు గంటలు మాత్రమే విద్యుత్తు ఇస్తామని రెండు గంటలు మాత్రమే ఇచ్చే వారు, పూర్తిగా నాలుగు గంటలు ఇస్తే పరిస్థితి ఉండేది కాదు. ఆ నాలుగు గంటలు వచ్చే విద్యుత్తు కూడా నాణ్యమైనది కానందున ఎన్నోసార్లు మోటార్లు, ట్రాన్స్‌ఫారమ్‌లు, స్టార్టర్లు కాలిపోయి ప్రతి నిత్యం రైతులు పొలం దగ్గర కంటే వాటిని రిపేర్ చేసే షాపుల దగ్గరే ఎక్కువగా ఉండేవారు. అటువంటి పరిస్థితి నుంచి తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 24 గంటల విద్యుత్తును అందిస్తున్న విషయం అందరికి తెలిసిందే. దీనంతటికి కారణం గౌరవ ముఖ్యమంత్రిగారే. గత పాలకులు తెలంగాణ వస్తే ఈ రాష్ట్రం చీకటి అవుతుందని చెప్పారు. కానీ, ఈ రాష్ట్రానికి వెలుగునిచ్చిన మహానుభావుడు గౌరవ ముఖ్యమంత్రిగారు. రాష్ట్రం ఏర్పడిన వెంటనే అప్పుడున్న పరిస్థితిని సరిదిద్దడానికి విద్యుత్తును ఇవ్వాలని ఛాలెంజ్‌గా తీసుకుని ముఖ్యమంత్రిగారు పట్టుదలతో రాష్ట్ర ప్రజలకు వేలు చేయాలనే ఉద్దేశంతో విద్యుత్త రంగాన్ని పునరుద్ధరించడం జరిగింది. ముందుగా తెలంగాణలో ఉన్న లోటుపాట్లు ఏమిటి తెలుసుకుని సవరించడం జరిగింది. విద్యుత్తు ఎక్కడైతే ఉత్పత్తి జరుగుతుందో ఆ ఉత్పత్తి కేంద్రాల నుంచి ఎక్కడ ఏమి జరుగుతుంది, పంపిణీ వ్యవస్థ ఏ విధంగా ఉన్నది అనే విషయాలన్నింటిని పరిశీలించి వారు ఒక స్వల్పకాలికమైన ఆలోచనతో ముందుకుతీసుకుని ఉన్న పంపిణీ వ్యవస్థను సరిచేయడం జరిగింది. ఆ తర్వాత మధ్యకాలికమైన ఆలోచనతో ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ విద్యుత్తును కొనడం జరిగింది.

చత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుంచి వెయ్యి మెగావాట్ల విద్యుత్తును కొనుగోలు చేసి ప్రత్యేకమైన లైను ఏర్పాటు చేసి మన రాష్ట్రానికి తీసుకొని రావడం జరిగింది. ఇంకా ఎక్కువ విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి ఏమి చేయాలని ఆలోచన చేసి వివిధ ప్రాజెక్టులను పూర్తి చేయడం జరిగింది. గతంలో ఉన్న విద్యుత్తుత్పాదన కేంద్రాలతోపాటు, నిర్మాణంలో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయడానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం జరిగింది. గతంలో రాష్ట్రంలో 7778 మెగా వాట్ల స్థాపిత విద్యుత్తు మాత్రమే ఉండేది. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని ఆరున్నర సంవత్సరాల కాలంలో సుమారు 16745 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తిని ఏర్పాటు చేయడం జరిగింది. ఎంత శ్రమపడితే ఈ విధంగా విద్యుత్తును ఉత్పత్తి చేయగలుగుతున్నారో ఒకసారి ఆలోచించాలి. భారతదేశ తలసరి విద్యుత్తు వినియోగం 1208 యూనిట్లు ఉంటే, రాష్ట్ర తలసరి వినియోగం 2070 యూనిట్లుగా ఉన్నది. విద్యుత్తు వినియోగంలో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉన్నది. ఎంత ఎక్కువగా విద్యుత్తు వినియోగం జరిగితే అంత ఎక్కువగా పరిశ్రమలు, వ్యవసాయం, ఇతర వ్యాపార వర్గాలు, ఇవన్నీ ముందజలో ఉంటాయి. విద్యుత్తు లేకుంటే మనం ఏ అభివృద్ధిని ఊహించలేము.

సమైక్య రాష్ట్రంలో ఉన్న విద్యుత్తు డిమాండ్ కంటే ఎక్కువ విద్యుత్తును రీచ్ అయ్యేందుకు సుమారు 13452 మెగావాట్లకు ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా అధిగమించడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఇప్పుడున్న 16745 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి మాత్రమే కాదు, రాబోయే రోజుల్లో 28వేల మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయాలన్న ఆలోచనతో ప్రణాళిక వేసుకోవడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారి దార్శనికత, ఆలోచన,పట్టుదల ఏ విధంగా ఉన్నదో అర్థమవుతుంది. విద్యుత్తు ఆర్థిక రంగానికి ప్రాణవాయువులాంటిది. గతంలో రైతులు పడిన ఇబ్బందిని ముఖ్యమంత్రి గారు చూసి తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కేవలం ఆరు నెలలు కాలంలోనే రైతులకు 24 గంటల విద్యుత్తును ఇవ్వడం జరిగింది. ఇది చాలా గొప్ప విషయం. భారతదేశ చరిత్రలోనే ఏ రాష్ట్రం కూడా రైతులకు ఉచితంగా 24 గంటలు విద్యుత్తును ఇచ్చిన పరిస్థితి లేదు. తెలంగాణ రాష్ట్రంలోని గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో రైతులకు 24 గంటల విద్యుత్తును ఇవ్వడం జరుగుతుంది.

అదే విధంగా పేదలకు సబ్సిడీ రూపంలో విద్యుత్తును అందించడం జరుగుతున్నది. ఎస్సీ, ఎస్టీ ప్రజలకు వంద యూనిట్ల విద్యుత్తును ఉచితంగా ఇవ్వడం జరుగుతున్నది. ఇతర వెనుకబడిన వర్గాలు నాయి బ్రాహ్మణులు, రజకోదరులు వంటి వారికి ఉచితంగా విద్యుత్తును ఇవ్వడం జరుగుతున్నది. ఉత్పత్తి అయిన విద్యుత్తును కేవలం పరిశ్రమలకు మాత్రమే కాదు పేద ప్రజలకు సబ్సిడీ రూపంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారి సారధ్యంలో అందిస్తున్న విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకురావడం జరుగుతుంది.

3.20 మ. ఈ రోజు మనం చూసినట్లయితే, ఇంత గొప్పగా ఈ కార్యక్రమం జరగడానికి ఒకటే కారణం కనిపిస్తున్నది. ఉత్పత్తి, పంపిణీ, నిర్వహణ. నిర్వహణ అనేది చాలా గొప్ప విషయం. నైపుణ్యం, సాంకేతిక జ్ఞానం కలిగిన వారికే నిర్వహణ భారాన్ని అప్పగించడంతో ఇదంతా సాధ్యమవుతున్నది. విద్యుత్తు విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ప్రశంసించడం కూడా జరిగింది.

(బెల్)

అధ్యక్షా, రెండు నిమిషాలు. కేంద్ర ప్రభుత్వం Energy Efficiency Indexలో మన రాష్ట్రానికి అగ్రస్థానం ఇవ్వడం జరిగింది. నిజంగా తెలంగాణ విద్యుత్తు రంగ చరిత్ర ఒక స్ఫూర్తి దాయకమైనటువంటిది. మొత్తం దేశమే అబ్బురపడే స్థితిలో మనం ఉన్నాం. ఇవ్వాళ ఇంత గొప్పగా ఉన్న విద్యుత్తు రంగంలో ఒక రెండు, మూడు సూచనలు చేయదలచుకున్నాను. దయచేసి గౌరవ మంత్రిగారు దీనిని గమనించాలని కోరుతున్నాను. గ్రామాలలో చాలా మంది రైతులు అక్కడక్కడ ఎప్పుడో పెట్టిన మోటార్లు, స్టార్టర్లు, సర్వీసు వైర్ insulation పోయి ఇబ్బంది పడిన పరిస్థితి ఉన్నది. సబ్‌స్టేషన్ల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించినట్లయితే చాలా మేలు జరుగుతుంది. దానివల్ల రైతులు కరెంటు షాక్ తగిలి చనిపోయే పరిస్థితి ఉండదు. తప్పకుండా సబ్ స్టేషన్ మీటింగులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని కోరుతున్నాను.

గతంలో ఎప్పుడో మనం చిన్న రోడ్లు వేసుకున్నాం. ఈరోజు పెద్ద రోడ్లు వేసుకునే సమయంలో రోడ్ల పక్కన ఉన్న స్తంభాలను తీయవలసిన అవసరముంది. కాని చాలాసార్లు అక్కడ ఉన్నటువంటి శాఖ వారిని అడిగితే, ఇది మేము చేయలేము, ఆర్‌అండ్‌బి శాఖ వాళ్లు డబ్బులు కడితేనే చేస్తామని చెబుతున్నారు. ఆర్‌అండ్‌బి శాఖ అయినా విద్యుత్తు శాఖ అయినా రెండూ ప్రభుత్వ శాఖలే. రోడ్లను వెడల్పు చేసే కార్యక్రమాన్ని విద్యుత్తు శాఖ చేసినట్లయితే ఉపయోగకరంగా ఉంటుందనే విషయాన్ని మీద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. లైన్‌లు వేసేటప్పుడు రోడ్డు యొక్క చివరి హద్దులు పాటించకుండా కాంట్రాక్టర్‌కి అప్పగిస్తే రోడ్డు మీద పక్క పక్కనే వేసి పోవడం వలన మళ్లీ షిఫ్ట్ చేయడానికి నేలు, లక్షల రూపాయలు వెచ్చించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అది కూడా గౌరవ మంత్రిగారు గమనించాలని సూచిస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు హరితహారం కార్యక్రమంలో ప్రతి గ్రామానికి చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సంవత్సరం, రెండు సంవత్సరాలకు ఆ చెట్లను మనం కొట్టి వేస్తున్నాం. అప్పుడు రోడ్ల పక్కన 8 మీటర్ల పోల్స్ వేయడం జరిగింది. 11 మీటర్ల పోల్స్ వేసినట్లయితే కొంత వరకు ఆ చెట్లను నరకడానికి అవసరం ఉండదు. అందువల్ల మనకు ఇబ్బంది లేని పరిస్థితి ఉంటుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు మొన్ననే పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల సందర్భంగా విద్యుత్తు శాఖకు పనులు అప్పగించడం జరిగింది. వారు తిరిగి వాటిని కంటిన్యూ చేస్తే బాగుంటుంది. లూజ్ పోల్స్ గాని, తుప్పు పట్టిన పోల్స్ గాని, మిడిల్ పోల్స్ గాని వంగిన పోల్స్‌లను అన్నింటిని సరి చేయవలసిన అవసరముంది. అలాగే గ్రామాలలో third wire, పట్టణాలలో fifth wire ఏర్పాటు చేయవలసిన అవసరముంది. చాలా వరకు పనులు పూర్తి చేశారు. ఇంకా కొంత చేయవలసిన అవసరముంది. దానిని త్వరగా పూర్తి చేయవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

గతంలో బాగా గాలి, వానలు వచ్చినప్పుడు పోల్స్ విరిగిపోవడం వలన నాలుగైదు రోజుల వరకు పవర్ సప్లై ఉండేది కాదు. ముఖ్యంగా 140 కెజిఎఫ్‌తో తయారైన పోల్స్‌ని వేస్తున్నారు. కాని స్టాండర్డ్‌గా ఉన్న కొత్త పోల్స్‌ని వేసినట్లయితే గాలి, వానలకు త్వరగా వంగిపోయి, విరిగిపోయే పరిస్థితి ఉండదు. దానిని కూడా గమనించాలని నేను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. మా పెద్దపల్లికి సంబంధించి గౌరవ మంత్రిగారికి ఇదివరకే విజ్ఞాపన పత్రాన్ని ఇచ్చాను. మా ప్రాంతానికి 132/33 కెవి సబ్‌స్టేషన్ ఇవ్వాలని వారిని వేడుకున్నాం. దానిని తప్పకుండా మా ప్రాంతానికి ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే మా పెద్దపల్లి పట్టణంలో ఒక కాంట్రాక్టు సబ్‌స్టేషన్ కావాలి. ఎందుకంటే మా దగ్గర స్థలానికి ఇబ్బందిగా ఉంది. అక్కడ కాంట్రాక్టు సబ్‌స్టేషన్ ఇచ్చినట్లయితే పట్టణానికి మేలవుతుంది. అక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుంది.

ఇంకొక ముఖ్యమైన విషయం ఏమిటంటే, గ్రామాలలో జూనియర్ లైన్‌మెన్‌ల కొరత తీవ్రంగా ఉంది. లైన్‌మెన్ లేకపోవడం వల్ల రైతులే నేరుగా వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర ఫ్యూజులు వేసుకోవడం వలన కొన్ని సార్లు షార్ట్ సర్క్యూట్ అయి చనిపోతున్నారు. అటువంటి ప్రమాదాలు జరుగకుండా జూనియర్ లైన్‌మెన్‌లను గ్రామాల్లో పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసినట్లయితే రైతులకు సేవ చేసిన వారమవుతాము. దయచేసి దానిని గమనించాలని కోరుతున్నాను. ఆర్ అండ్ బి శాఖ మాత్యులకు ఒక విన్నపం ఏమిటింటే, ఇదివరకే వారికి విజ్ఞాపన పత్రాన్ని ఇవ్వడం జరిగింది. మా పెద్దపల్లి జిల్లా కేంద్రం అయిన సందర్భంగా మేము మండలాల నుండి పెద్దపల్లి పట్టణానికి రావడానికి డబుల్ లేన్ రోడ్లు కొన్ని చోట్ల లేవు. కాబట్టి డబుల్ లేన్ రోడ్లు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. అలాగే పెద్దపల్లి పట్టణానికి ఒక స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ని కూడా ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే పంచాయతీ శాఖ మంత్రిగారికి ఒక విన్నపం ఏమిటంటే, మా గ్రామాల మధ్యలో ఉండే ఇరుకు రోడ్ల విషయమై అంతకుముందు విజ్ఞాపన పత్రాన్ని ఇవ్వడం జరిగింది. వారు తప్పకుండా పరిశీలించి వాటికి అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- త్వరగా కంక్లూడ్ చేయండి మనోహర్‌రెడ్డిగారు.

శ్రీ దానరి మనోహర్‌రెడ్డి:- అలాగే దేవాదాయ మరియు న్యాయశాఖ మంత్రి గారికి కూడా ఒక చిన్న విన్నపం. ఈ మధ్యలోనే గౌరవ ముఖ్యమంత్రిగారు మాకు ఒక జిల్లా కోర్టును మంజూరు చేయడం జరిగింది. దానికి సంబధించి మా దగ్గర స్థలం లేదు. ఆ స్థలం గురించి మేము ఇదివరకే చెప్పడం జరిగింది. తప్పకుండా ఆ స్థలాన్ని మంజూరు చేయించే ఏర్పాటు చేయాలని వారిని కోరుతున్నాను. అలాగే మా దగ్గర ఓదేలు మల్లన్న దేవాలయం ఉంది. అది మా జిల్లాలోనే ఒక పెద్ద దేవాలయం. ఆ దేవాలయం అభివృద్ధి కొరకు ఇప్పటికే చాలాసార్లు విన్నవించడం జరిగింది. దాని విషయంలో వారు స్పందించి ఆ గుడి అభివృద్ధి కొరకు కృషి చేస్తారని నేను ఆశిస్తున్నాను.

గౌరవ ఆర్థిక శాఖ మాత్యులు ఇదివరకు నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు మా ప్రాంతం గురించి వారికి పూర్తి అవగాహన ఉంది. మా దగ్గర ఎస్ఆర్ఎస్పి డి-83, డి-86 కాలువల విషయం గురించి వారికి పూర్తి స్థాయిలో తెలుసు. 83, 86 కాలువలకు చివరి ప్రాంతాల రైతులు నీళ్లు రాకపోవడం వలన చాలా ఇబ్బంది పడుతున్నారు. ఎందుకంటే ఎస్ఆర్ఎస్పి నుంచి నీరు వదిలిపెట్టినా పైన బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల ప్రాంతాలకు సంబంధించిన ప్రజలు, రైతులు వాడుకోవడం జరుగుతోంది. మా దగ్గర కాలువ మొదలయ్యే 116-Regulator దగ్గర నీటికి ఇబ్బందిగా ఉంటుంది. అక్కడికి వచ్చే వరకు ఎంత నీరు రావాలో అంత నీరు రావడం లేదు. దానివల్ల మా క్రింది కాలువకు నీరు రావడం కష్టమవుతోంది. మా రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రతి రోజు అదే సమస్య ఉంటోంది. దయచేసి తప్పకుండా ఆ కాలువను ఆధునికీకరించి, దానిని పూర్తి స్థాయిలో క్రిందికి నీరు వచ్చే విధంగా చేసి, మా రైతులను కాపాడాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారికి మరియు గౌరవ

ముఖ్యమంత్రి గారికి నిజ్ఞప్తి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. మహేష్ రెడ్డి (పరిగి):- అధ్యక్షా, పద్దులపై మాట్లాడేందుకు అవకాశమిచ్చిన తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారు నీటిపారుదల మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టి వ్యవసాయాన్ని లాభసాటి చేయాలనే ఉద్దేశంతో ముందుకు వెళుతున్నారు. ఇరిగేషన్ మీద గత పాలకులు చేసిన దుస్థితి ఏదైతే ఉందో, ఆ పనులను ఈరోజు పునరుద్ధరించి, ప్రాజెక్టుల మీద పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు పెట్టడం జరుగుతున్నది. ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టును 3 సంవత్సరాలలోనే పూర్తి చేసి, ప్రపంచంలోనే ఇంత పెద్ద ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి గారికి దక్కుతుందని తెలియజేస్తున్నాను. ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా దాదాపు 45 లక్షల ఎకరాలకు నీరు అందించడం జరుగుతున్నది. ఇంకొక ప్రాజెక్టు అయిన పాలమూరు-రంగారెడ్డిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని అంతే వేగవంతంగా పూర్తి చేస్తానని గత వారం రోజుల నుంచి కూడా వారు సమీక్ష చేయడం, ఆ సమీక్షలో మా రెండు జిల్లాలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులను భాగస్వాములుగా చేయడం జరిగింది. దానిని పూర్తి చేసే నమ్మకం మాకు ఉంది కాబట్టి ప్రత్యేకంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి మేమందరం ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

పాలమూరు-రంగారెడ్డిలో ఉన్నటువంటి శ్రీశైలంలో 800 అడుగుల నుంచి నీటిని తోడి, నార్లాపూర్, వొట్టెం, ఏదుల, కరివెన, ఉద్దండాపూర్, లక్ష్మీదేవిపల్లి గ్రామాలకు ఇస్తున్నాం. ఈ పనులు దాదాపు 60 నుంచి 70 శాతం వరకు పూర్తి కావడం జరిగింది. ఈ ఉద్దండాపూర్ నుంచే పూర్వపు రంగారెడ్డి జిల్లా గాని వికారాబాద్‌కు సంబంధించి గాని నాలుగు నియోజకవర్గాలకు, అదేవిధంగా మహబూబ్‌నగర్‌లో ఇంకో రెండు నియోజకవర్గాలకు కూడా నీరు అందించే విధంగా ప్రతిపాదనలు కూడా తయారైనాయి. తప్పకుండా వాటిని ఒక సంవత్సరంలో పూర్తి చేస్తారనే నమ్మకం మాకు ఉంది. కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సాగు నీటిలో ఇంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.

గతంలో 2013-2014లో చూస్తే ఆయకట్టు క్రింద ఒక 60 ఎకరాలే సాగులోకి వస్తుండేది. ఈ సంవత్సరం 2 కోట్ల 20 లక్షల ఎకరాలకు సాగునీరు అందాయంటే అందుకు కారణం ఇవ్వాళ కట్టేటటువంటి ప్రాజెక్టులు. గతలో తవ్విన చెరువులను ఎవరూ కూడా గత పాలకులు పట్టించుకోలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు మిషన్ కాకతీయ ద్వారా ఫేస్-1, ఫేస్-2, ఫేస్-3 అని పెట్టి దాదాపు ఒక 26 వేల చెరువులను పునరుద్ధరించి, గత సంవత్సరంలో కురిసిన వర్షాలతో అన్ని చెరువులను నింపి, అన్ని ఎకరాలకు సాగు నీరందించడం జరిగింది. రెండు పంటలకు ఏదైతే సాగు చేశామో, అది మిషన్ కాకతీయ ద్వారా సాధ్యమైందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుని పూర్తి చేస్తామన్నారు. ఆ పనులు పూర్తి చేస్తారనే నమ్మకం మాకు ఉంది. అందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. జైహింద్. జై తెలంగాణ.

3.30 మ. **MR. SPEAKER:-** Third and last day discussion on Demands for Grants for 2021-2022 is over. I request the Ministers concerned to give reply one after the other to the discussion on voting for demands for grants. Now, I request the Minister for Energy to give reply to the Demands for Grants of Energy.

శ్రీ జి. జగదీష్‌రెడ్డి (సూర్యాపేట):- అధ్యక్షా, చర్చలో పాల్గొన్న మిత్రులు విద్యుచ్ఛక్తికి సంబంధించి కొని సందేహాలు లేవనెత్తారు. వాటిపై స్పష్టత ఇవ్వవలసిన బాధ్యత నా మీద ఉంది. గౌరవ సభ్యులు జాఫర్ హుస్సేన్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, సంద్ర వెంకట వీరయ్య, అంజయ్య యాదవ్, శ్రీమతి రేఖా నాయక్, రాజగోపాల్ రెడ్డి, సైదిరెడ్డి, అహ్మద్ బలాల,

రఘునందన్‌రావు, దివాకర్ రావు, రోహిత్ రెడ్డి, శ్రీధర్‌బాబు, మనోహర్‌రెడ్డి, మహేష్‌రెడ్డి గార్లు చర్చలో పాల్గొన్నారు, వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

చాలా మంది సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలు కామన్‌గా ఉన్నాయి. ప్రత్యేకించి మిత్రులు సుదర్శన్ రెడ్డి గారు మాట్లాడుతూ, యువతకు సింగరేణిలో అప్రెంటిష్‌షిప్ ఇవ్వాలని చెప్పారు. ఇప్పటికే ఇస్తున్నాం, ఐటిఐలో డిప్లొమా, ఒకేషనల్ కోర్సులు పూర్తి చేసిన వారికి అవకాశం కల్పిస్తున్నాం. ఉన్న ఉద్యోగాలలో 2.5 శాతం అప్రెంటిష్‌షిప్ ఇవ్వాలి, అంతకంటె ఎక్కువగానే ఇస్తున్నాం. అందులో ఎటువంటి ఇబ్బంది లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు సండ్ర వెంకటవీరయ్య ప్రస్తావించిన పవర్ లైన్లలో థర్డ్ వైర్ అంశాన్ని పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలలో పూర్తి చేశాం. మిగతా ప్రాంతాలలో ఆ సమస్య ఇంకా ఉంటే, మా దృష్టికి తీసుకొస్తే పూర్తి చేస్తాం, ఎక్కడా కూడా ఇబ్బంది లేదు. వంద శాతం తీసుకుంటాం. ఇళ్ల మీద నుంచి వెళ్లే వైర్లను మార్చే విషయం గురించి వారు అడిగారు. రాష్ట్రమంతటా అలా ఎన్ని ఉన్నాయి, ఎంత బడ్జెటు అవసరం ఉంటుందో మదింపు చేసుకొని రమ్మని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అది వచ్చిన తర్వాత తగు నిర్ణయం తీసుకుంటాం. గౌరవ సభ్యురాలు శ్రీమతి అజ్మీరా రేఖా గారు మాట్లాడుతూ, అటవీ ప్రాంతంలో, గిరిజన గ్రామాలలో త్రీ ఫేజ్ కరెంటు ఇవ్వాలని అడిగారు. ఆ విషయం గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి వచ్చినపుడు మాకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వారు ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. పనులు జరుగుతున్నాయి, త్వరలో వాటిని పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను.

సింగరేణి కాలరీస్‌లో బ్లాస్టింగ్‌కి సంబంధించిన అంశాన్ని గౌరవ సభ్యులు వెంకట వీరయ్య గారు అడిగారు. బ్లాస్టింగ్ వల్ల కొన్ని గ్రామాలలో ఇబ్బంది అవుతోందన్నారు. డిజిఎంఎస్ టెక్నికల్ నిబంధనల ప్రకారమే బ్లాస్టింగ్ జరుగుతుంది. వారి నిబంధనలకు లోబడే చేస్తాం. అయినప్పటికీ సమస్య ఉంటే తప్పకుండా అటెండ్ చేస్తాం. ఎక్కడైతే గ్రామాలలో సమస్య వస్తోందని చెబుతున్నారో, అక్కడ పరిశీలించి ఆ గ్రామాలలో ఇబ్బంది కలగకుండా ఆపుతాం, చర్యలు తీసుకుంటాం. వీలైనంత వరకు గ్రామాలకు దూరంగా బ్లాస్టింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. జాగ్రత్తలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు బలాల గారు మాట్లాడుతూ చాలా విషయాలు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇప్పటికే మేము ఆ పాతబస్తీ ప్రాంతంలోనే రూ.380 కోట్లు వెచ్చించి ట్రాన్స్‌మిషన్ లైన్స్, డిస్ట్రిబ్యూషన్ లైన్స్, ట్రాన్స్‌ఫార్మర్స్, సబ్‌స్టేషన్స్ మొత్తం కూడా పూర్తి చేశాం. ఇంకా కొత్తవి కూడా శాంక్షన్ ఇస్తున్నాం, ఇబ్బందేమీ లేదు. ఇప్పటికే 33/11 కెవి సబ్‌స్టేషన్స్ 14 ఇచ్చాం. 33 కెవికి సంబంధించి 164 కిలోమీటర్ల అండర్ గ్రౌండ్ కేబుల్స్ వేశాం. 23 కిలోమీటర్ల ఓవర్‌హెడ్ లైన్స్ వేశాం. 11 కెవికి సంబంధించి 112 కిలోమీటర్ల లైన్స్ వేశాం, అడిషనల్ ట్రాన్స్‌ఫార్మర్స్ కొత్తగా 2409 బిగించాం. అక్కడ 1552 కిలోమీటర్ల ఎల్‌టి లైన్స్ కొత్తగా ఇచ్చాం. కొత్తగా ఇంటర్మీడియరీ పోల్స్ కావచ్చు, పాత పోల్స్ తీసి కొత్తవి వేసినవి కావచ్చు, మొత్తం 3408 పోల్స్ వేశాం. కొత్త సబ్‌స్టేషన్స్ ఇచ్చాం . ఇన్ని ఇచ్చినప్పటికీ సమస్యలున్నాయని చెబుతున్నారు. రేపు సాయంత్రం సభ ముగియగానే వారిని నా ఛేంబర్‌కి ఆహ్వానిస్తున్నాను, అధికారులను పిలిపించి వారి ఎదుటే కూర్చొని సమస్యల మీద చర్చించడం జరుగుతుంది. కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణానికి అవసరమైన భూముల విషయంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి వారి సహకారం తీసుకొని ముందుకు పోవడానికి మేము సిద్ధంగా ఉన్నాం. రేపు సాయంత్రం సభ వాయిదా పడగానే అధికారుల సమక్షంలో ఈ విషయాల మీద సమీక్ష చేపడతామని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతూ, రామగుండంలో 62 మెగావాట్ల పాత విద్యుత్ కేంద్రం పోతోంది, కొత్తవి టేకప్ చేయాలని చెప్పారు. అక్కడ ఇప్పటికే 800 మెగావాట్ల చొప్పున రెండు పవర్ ప్లాంట్లు పూర్తి

కాబోతున్నాయి. ఇబ్బంది లేదు, అది ఎన్‌టిపిసి ద్వారా జరిగినా పూర్తిగా తెలంగాణకే తీసుకుంటున్నాం, ఇబ్బందేమీ లేదు. ఇంకా కూడా మనం తీసుకునే అవకాశం ఉంది. ఈ మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా , ప్రపంచ వ్యాప్తంగా థర్మల్ పవర్‌ను డిస్కరేజ్ చేయాలని, రెన్యూవబుల్ ఎనర్జీని పెంచాలని ఆలోచిస్తున్న విషయం వారికి కూడా తెలుసు. వారు సీనియర్ సభ్యులు, పాలసీలు వారికి కూడా తెలుసు. థర్మల్ పవర్ జనరేషన్‌లో కొత్తగా వచ్చిన టెక్నాలజీని తీసుకొని, ఏది మంచిదైతే అది చేస్తున్నాం. అక్కడ 62 మెగావాట్ల ప్లాంటు పోతోందన్నారు, అది పాతదే, వారికి కూడా తెలుసు. పాతవి తీసేయాలనే పాలసీ ఉంది. మనం కేంద్ర పాలసీ ప్రకారమే పోతున్నాం. అక్కడ ఇప్పటికే రెండు 800 మెగావాట్ల చొప్పున సామర్థ్యం గల పవర్ ప్లాంట్ల నిర్మాణం పూర్తి కావస్తోందని తెలియజేస్తున్నాను.

సింగరేణి కాలరీస్‌లో లక్ష్మీపల్లి, రచ్చపల్లి, చందనాపూర్ గ్రామాలకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కటాఫ్ డేట్ గురించి వారు అడిగారు. త్వరలోనే సింగరేణి ఎండి గారిని, కలెక్టర్ గారిని పిలిపించి ఆ గ్రామ ప్రజలకు అనుకూలమైన నిర్ణయం తీసుకొని, తప్పకుండా వారికి న్యాయం చేస్తామని తెలియజేస్తున్నాను. రాజాపూర్‌లోని 700 ఎకరాల భూమికి ఇప్పటికే అవార్డు ఇచ్చాం, దాని మీద కూడా అదే రోజు నిర్ణయం తీసుకొని తెలియజేస్తాం. ఉపరితల గనులు, అండర్‌గ్రౌండ్ గనుల గురించి వారికి తెలుసు. వీలైనంత వరకు ఖర్చు తగ్గించడానికి, ఆ బొగ్గు లభ్యతను బట్టి, ఎలా వీలైతే అలా చేసుకుంటూ ముందుకు పోతున్నారు. మనమే కొన్ని సొంత నిర్ణయాలు తీసుకోవడానికి వీలులేదు. కేంద్ర నిబంధనలు పాటించవలసిన అవసరం ఉంది. ఏదేమైనప్పటికీ, రాబోయే కాలంలో బొగ్గుకి కొంత డిమాండు తగ్గే అవకాశం కనబడుతోంది. బొగ్గు ఆధారిత విద్యుత్పత్తిని తగ్గించడానికి దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా పాలసీలు మారుతున్నాయి కాబట్టి దాంట్లో భాగంగానే మన స్థానిక అవసరాలను బట్టి, మన ప్రాంత ప్రజలకు లాభం అయ్యే పద్ధతిలో, మన రాష్ట్రానికి లాభం అయ్యేలా తగిన నిర్ణయం తీసుకుంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

3.40 మ. అదే విధంగా దివాకర్‌రావు గారు అగ్రికల్చర్ కన్‌స్ట్రక్షన్‌కు సంబంధించి గోదావరి నది వెంట ఇవ్వాల్సిందిగా కోరారు. దానికి సంబంధించి టెక్నికల్‌గా వచ్చే సమస్యలేంటి, పాలసీ పరంగా వచ్చే ఇబ్బందులేవనేది ఒకసారి చూసి ఆలోచించిన తరువాత దానిమీద నిర్ణయం తీసుకుంటాము. అదే విధంగా మొత్తంగా చూసినప్పుడు సభ్యులు మనోహర్‌రెడ్డి గారు, అంజయ్య గార్లు మూడు లైన్లు, అయిదు లైన్లకు సంబంధించి అడిగారు. అట్లాగే హెవీ స్విచ్చుల గురించి కూడా అడిగారు. ఎక్కడైనా అవసరానికి తగినట్లుగా అవసరమైన మేరకు ఏర్పాటు చేయడానికి ఎక్కడా ఇబ్బంది లేదు. చిన్న చిన్న వాటికి సంబంధించి నిధుల కొరత కూడా లేకుండా అన్నీ అందుబాటులో ఉన్నాయి. ఎక్కడైనా స్థానికంగా ఒక నిమిషం ఇబ్బంది అనిపిస్తే మీరు స్థానికంగా ఉండే డిఇలను గానీ ఏఈలను గానీ అడిగి తీసుకోవడానికి ఎలాంటి ఇబ్బంది లేదని తెలియజేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత విద్యుత్తు రంగంలో జరిగిన అభివృద్ధి గురించి మాట్లాడుకొని చర్చ ముగించుకుందాం. తెలంగాణ రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పరిస్థితి గురించి చెప్పాలంటే ఒకటే మాటలో చెప్పుకోవచ్చు. తెలంగాణ రాష్ట్ర తలసరి విద్యుత్తు వినియోగం 2 వేలా 71 యూనిట్లు. దేశ సగటు 1208 యూనిట్లు. అంటే దేశ సగటుకంటే దాదాపు 71 శాతం పైగా తెలంగాణలో తలసరి విద్యుత్తు వినియోగం జరుగుతున్నది. దీనిని బట్టి భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం విద్యుత్తు రంగంలో ఎంత ముందున్నదనేది అర్థమవుతున్నది. మన విద్యుత్తు సంస్థల సామర్థ్యం 16 వేలా 293 మెగావాట్లు. ఇది 2014నాడు 7వేలా 778 మెగావాట్లు ఉండేది. అదే విధంగా ఇవాల్టి వరకు పీక్ డిమాండ్ నమోదైంది 13,562 మెగావాట్లు. ఇది సమైక్య రాష్ట్రంలో ఆనాడున్న 23 జిల్లాలలో 13వేలా 104 మెగావాట్ల పీక్ డిమాండ్ అయితే ఇప్పుడు కేవలం ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే 13,562 మెగావాట్లకు చేరుకున్నాము. ఇంత

డిమాండు వచ్చినప్పటికి కూడా ఎక్కడా చిన్న ఇబ్బంది లేకుండా పూర్తిగా క్వాలిటీ పవర్‌ను నిరంతరాయంగా అందిస్తున్నాము. రాష్ట్రంలో ఇంత విద్యుత్తు వినియోగం పెరిగినా దానిని రీచ్ కాగలిగామంటే రాష్ట్రంలో గడచిన ఆరు సంవత్సరాల నుంచి మనం తీసుకున్న చర్యలలో భాగంగా సుమారు రూ.30 కోట్లు ఖర్చుచేసి 17 వేల మెగావాట్ల డిమాండు వచ్చినా సరఫరాకు, పంపిణీకి, ట్రాన్స్‌మిషన్‌కు, డిస్ట్రిబ్యూషన్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండటానికి కావలసిన ఏర్పాట్లన్నీ సంస్థలు చేశాయి. ఇది గడచిన ఆరు సంవత్సరాలలో మనం సాధించిన ఘన విజయం. దానికి గాను ఇప్పుడు మనం 355 సబ్‌స్టేషన్‌లు, 3,093 33/KV సబ్‌స్టేషన్‌లు, 7 లక్షలా 62 వేల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా మనం ఇంత గొప్పగా విద్యుత్తు సరఫరా చేయగలుగుతున్నాం. ఇంత తక్కువ కాలంలో ఇంత గొప్ప విజయం సాధించడమనేది అనితర సాధ్యం, ఇంకొకరితోనైతే అయ్యేది కాదు. కేవలం గౌరవ ముఖ్యమంత్రి గారి విజన్, వారికి విద్యుత్తు రంగంపైన ఉన్న పట్టు, దానిమీద ఉన్న అవగాహన వల్లనే ఇంత విజయాన్ని తీసుకొచ్చేందుకు కారణమైంది. రాష్ట్ర ఏర్పాటు తరువాత ముఖ్యమంత్రిగా వారు ప్రమాణ స్వీకారం చేసిన మొదటి నిమిషంలో తీసుకున్న నిర్ణయం విద్యుత్తు రంగాన్ని ఏం చేసి ఎలా ముందుకు తీసుకెళ్లాలనే ఆలోచనతో మొదటి సమీక్ష దానిమీద చేసి అనుభవజ్ఞులైన సిఎండిలను నియమించడం ద్వారా మొదలైన విద్యుత్తు విజయం కేవలం ఆరు నెలలలోపే ఉన్న విద్యుత్తును వినియోగించుకొని అన్ని రంగాల వినియోగదారులకు ఎటువంటి పవర్ కట్స్ లేకుండా విద్యుత్తుకు కావలసిన ఏర్పాట్లన్నీ చేయడం జరిగింది.

వ్యవసాయ రంగానికి కూడా చెప్పిన ప్రకారం చెప్పిన నిమిషాలతో సహా ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతాంగానికి, మిగతా అన్ని రంగాల వినియోగదారులకు 24 గంటల నిరంతరాయ విద్యుత్తును కేవలం ఆరు నెలల్లో అందించగలిగే గొప్ప విజయాన్ని సాధించడానికి మన ముఖ్యమంత్రిగారు డిపార్ట్‌మెంటుకిచ్చిన డైరెక్షన్, వారి విజన్, వారి ప్రణాళిక వల్లనే ఇంత గొప్ప విజయాన్ని తీసుకొచ్చింది. దీంట్లో ఇప్పటివరకు మనం తీసుకున్న చర్యలతో మొట్టమొదటగా ముఖ్యమంత్రిగారిచ్చిన డైరెక్షన్‌తోని విద్యుత్తు ఎట్లా సమంగా ఏయే రంగాలకు పంపిణీ చేయాలి, ఏ సమయం ప్రకారం పంపిణీ చేయాలి, ఎట్లా తీసుకోవాలి అనే దానికి ప్రభుత్వంపైన, సంస్థలపైన అదనపు భారం పడకుండా స్వల్పకాలిక ఒప్పందాలు కావచ్చు, ఎక్స్చేంజ్‌లో రోజుకు ఎన్ని గంటలు అవసరమంటే అన్ని గంటలు ఎన్ని నిమిషాలు అవసరమంటే అన్ని నిమిషాలు కొనే పద్ధతులలో ఏర్పాటు చేసుకోవడం కావచ్చు, అదే సందర్భంలో ట్రాన్స్‌మిషన్ మరియు డిస్ట్రిబ్యూషన్ నష్టాలను తగ్గించుకొని ఎక్కువ విద్యుత్తును వాడుకునే పద్ధతులలో తీసుకున్న చర్యలు, వాటన్నింటి ద్వారా ఇవ్వాల మంచి విజయాన్ని సాధించి భారతదేశంలోనే తెలంగాణ విద్యుత్తు సంస్థలు నెంబర్ వన్ సంస్థలుగా నిలబడ్డాయి.

ట్రాన్స్‌ఫార్మర్ల సంగతి మనకు తెలుసు. గతంలో ఒక ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్ అయితే అది రిపేర్ కావడానికి వారం నుంచి పది రోజుల సమయం పట్టేది. కానీ ఇప్పుడు ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిల్ అయితే పట్టణ ప్రాంతాలలో ఆరు గంటలలో, గ్రామీణ ప్రాంతాలలో 24 గంటలలోనే మరలా పునఃస్థాపన చేయడానికి కావలసిన ఏర్పాట్లన్నీ చేసిపెట్టాం. ఎక్కడ కూడా ఇంకా అంతకంటే తక్కువ సమయంలోనే చేస్తున్నాము. గతంలో ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్యూర్ 30 శాతముంటే ఇప్పుడు అది కేవలం 10 శాతానికి మాత్రమే పరిమితమైంది. అంటే గతంతో పోల్చితే 20 శాతాన్ని తగ్గించగలిగాం. దానితో ఖర్చు తగ్గించగలిగాం, సమయం ఆదా అవుతుంది. వినియోగదారులకు కూడా ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఒక ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్ అయితే పది గంటలు కావచ్చు, పదిహేను గంటలు కావచ్చు, ఇరవై నాలుగు గంటలు కావచ్చు అది ఆగిపోయిందంటే వినియోగదారుల ఇబ్బందులు మనకు తెలుసు. కానీ ఇప్పుడు అలాంటి బాధ నుంచి విముక్తి కాగలిగాము. అంతే కాకుండా 2.5శాతం ట్రాన్స్‌మిషన్ లాసెస్‌తో భారతదేశంలోనే అతి తక్కువ లాస్ ఉన్న రాష్ట్ర సంస్థలలో మన సంస్థ ఒకటిగా నిలబడిందనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు

తెలియజేస్తున్నాను. ఇదే సందర్భంలో దాదాపుగా దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్తును అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించింది. ఇది ఇప్పటికి కూడా కొనసాగుతున్నది. 2018 నుంచి ఇప్పటివరకు ఎక్కడా ఒక్కనిమిషం ఇబ్బంది లేకుండా 24 ఉచితంగా విద్యుత్తును అందిస్తున్న రాష్ట్రంగా తెలంగాణనే ఉంది తప్ప ఇంకొక రాష్ట్రం ఎక్కడా ముందుకు రాలేదు. దేశంలో ఏ రాష్ట్రం కూడా మనతో పోటీ పడే పరిస్థితి లేదు. ఇవన్నీ సాధించామంటే దీంట్లో ఉద్యోగులందరి సమిష్టి కృషి ఉంది. దాదాపుగా 23 వేల మంది అవుట్‌సోర్సింగు ఉద్యోగులను గౌరవ ముఖ్యమంత్రి గారు పర్మినెంట్ చేసి వాళ్ల జీవితాల్లో వెలుగులు నింపి వారికి ధైర్యాన్నిచ్చి వారందరూ మరింత కమిట్‌మెంటుతో పనిచేసే పద్ధతుల్లో ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం ఈ విజయానికి కారణమైంది.

ఇదే సందర్భంలో కొత్తగా 8 వేలా 500 మంది ఉద్యోగులను రిక్రూట్ చేసుకొని ఎక్కడా చిన్న ఇబ్బంది రాకుండా చిన్న లోపం లేకుండా తీసుకున్న నిర్ణయాలు ఇవ్వాల వారిని ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రిగారు తీసుకున్న అనేక చర్యలు అన్నీ కలిపి లైన్‌మెన్ స్థాయి నుంచి స్టేషన్ ఆపరేటర్ స్థాయి నుంచి సిఎండిల వరకు అందరూ కలిసి చేసిన కృషి, ముఖ్యమంత్రి గారి డైరెక్షన్‌లో ప్రభుత్వం యొక్క ఆలోచనలను అర్థం చేసుకొని అందరు చేసిన సమిష్టి కృషితో ఇంత గొప్ప విజయాన్ని సాధించిన రంగం విద్యుత్తు రంగం. అటువంటి విద్యుత్తు రంగంపైన సభ్యులు అడిగిన అన్ని సందేహాలకు సమాధానం ఇచ్చాం కాబట్టి వారు విధించిన కోతలను ఉపసంహరించుకొని ఈ పద్దును ఆమోదించాల్సిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

3.50 మ. **MR. SPEAKER:-** I request the Minister for Labour & Employment to give reply to the Demands for Grants relating to Labour & Employment.

శ్రీ సిహెచ్. మల్లారెడ్డి (మేడ్చల్):- అధ్యక్షా, అందరికీ నమస్కారం. మా పద్దులపైన గౌరవ శాసనసభ్యులు జాఫర్ హుస్సేన్ గారు, పెద్ది సుదర్శన్ రెడ్డి గారు, కె.రాజ్‌గోపాల్ రెడ్డి గారు, సైదిరెడ్డి గారు, రఘునందన్ రావు గారు, అంజయ్య గారు, అలాగే ఇతరత్రా మిత్రులు మాట్లాడుతూ, కొన్ని సలహాలు, సూచనలు ఇచ్చారు. జాఫర్ హుస్సేన్ గారు మాట్లాడుతూ, గ్యాస్ సిలిండర్స్ డెలివరీ చేసే బాయ్స్‌కి సరిగ్గా వేతనాలు చెల్లించడం లేదని అన్నారు. అలాంటివి ఏమైనా సంఘటనలు ఉంటే, వాటిని మా కార్మిక శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళితే కనీస వేతన చట్టం ప్రకారం వారికి వేతనాలు ఇప్పించడం జరుగుతుంది. భవన నిర్మాణ కార్మికులెవరైనా కూడా మీసేవ ద్వారా బోర్డ్‌కి దరఖాస్తు చేసుకొంటే వారికి వెంటనే గుర్తింపు కార్డు అందజేయబడుతుందని తెలియజేస్తున్నాను.

2018 నుండి ఎంప్లాయ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ పూర్తిగా ఆన్‌లైన్ పద్ధతిలో నడుస్తున్నందున, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్‌కు వెళ్లే పని లేకుండా ఎంప్లాయ్‌మెంట్ గానీ, రిజిస్ట్రేషన్స్ గానీ ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకొని కార్డు పొందవచ్చు. అలాగే, పెద్ది సుదర్శన్ రెడ్డిగారు మాట్లాడుతూ, మా శాఖ గురించి గొప్పగా వివరించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ఐటిఐ కళాశాలలున్నాయి. దానికితోడు నర్సంపేటలో ఒకకొత్త ఐటిఐ కళాశాల, ఒక ఈఎస్ఐ ఆసుపత్రి, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ కావాలని, మూడు కోట్ల రూపాయలతో ఒక కార్మిక భవనాన్ని నిర్మించాలని కోరారు. వీరితోపాటు మిగతా కొంతమంది సభ్యులు కార్మిక భవనాలు, ఐటిఐలు, ఈఎస్ఐ ఆసుపత్రులు కూడా కావాలని కోరారు. గత సంవత్సరం కరోనా కారణంగా వారి దరఖాస్తులు పరిశీలించబడలేదు. ఈ సంవత్సరం వారు పెట్టుకున్న దరఖాస్తులన్నింటినీ పరిశీలించి తప్పకుండా ఈ సంవత్సరం పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

అదే మాదిరిగా అంజయ్య గారు మాట్లాడుతూ, జహంగీర్ దర్గా ఫండ్స్‌తో పని చేస్తున్న ఐటిఐ మహబూబ్‌నగర్‌లో ఉంది. ఇప్పుడు జిల్లా మారింది కాబట్టి, దానిని వారి జిల్లాకు తరలించాలని కోరారు. దానిని

తప్పకుండా పరిశీలిస్తాం. గౌరవ సభ్యులు రఘునందన్ రావు గారు మాట్లాడుతూ, ఫ్యాక్టరీస్‌లో నేమ్‌బోర్డ్స్ సరిగ్గా లేవని, కనీస వేతనాలు లేవని, ఈఎస్ఐ పిఎఫ్‌లు అమలు చేయడం లేదని అన్నారు. అధ్యక్షా, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా థర్డ్ పార్టీ మరియు ఆన్‌లైన్ ఫిర్యాదులను బేస్ చేసుకొని తనిఖీలు చేయడం జరుగుతోంది. ఏవైనా ఫ్యాక్టరీలు చట్టాలు సరిగ్గా అమలుపరచనట్లయితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం. మా ప్రభుత్వం పారదర్శకంగా పని చేస్తుంది. కార్మిక శాఖలో గానీ, ఫ్యాక్టరీల శాఖలో గానీ ఎవైనా ఫిర్యాదులు ఉంటే అన్నీ కూడా ఆన్‌లైన్ పద్ధతిలోనే స్వీకరించబడుతోంది మరియు పరిష్కరించబడుతోంది. అదేమాదిరిగా సైదిరెడ్డి గారు కార్మిక భవనాన్ని మరియు ఈఎస్ఐ ఆసుపత్రి కావాలని అడిగారు. తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి వాటిని కూడా పరిశీస్తాం.

అధ్యక్షా, ముక్కోటి దేవతలు ఎలాగో, మన రాష్ట్రంలోని కార్మిక లోకం కూడా అలాగే. కార్మికుల ప్రతినిధిగా కొన్ని విషయాలు సభా దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను. కార్మికుడు అంటేనే శ్రమ జీవి. ఎండనక, వాననక, చలి అనక ఎన్ని కష్టాలు వచ్చినా ఎదురొడ్డి నిలుస్తాడు కార్మికుడు. కాళేశ్వరం గానీ, మిషన్ భగీరథ గానీ, రాష్ట్ర సచివాలయం గానీ వీటిని నిర్మించే ప్రతి రంగంలో కూడా కార్మిక లోకం కృషిఅమోఘం. వారి క్షేమమే మన ముఖ్యమంత్రి గారి లక్ష్యం. నా ఈ కార్మిక శాఖలో స్పెషల్ సిఎస్ అధికారితోపాటు, కార్మిక శాఖ కమీషనర్ గానీ, ఎంప్లాయ్‌మెంట్ డైరెక్టర్ గానీ, ఇన్స్యూరెన్స్, మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ గానీ, ఫ్యాక్టరీల డైరెక్టర్ గానీ, బాయిలర్ డైరెక్టర్లు ఉన్నారు. వివాదాలు, వాటి పరిష్కారం కోసం ఎనిమిది ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్స్, కార్మిక కోర్టులు కూడా పనిచేస్తున్నాయి.

ఇంతే కాకుండా కార్మిక సంక్షేమ మండలి భవనం మరియు ఇతర నిర్మాణ కార్మికులకు సంక్షేమ మండలి, అసంఘటిత సోషల్ సెక్యూరిటీ బోర్డులు కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తున్నాయి. కార్మికులే కాదు, ఇతర రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు, వారి వేతనాలు, భద్రత, సంక్షేమం, వారి పనిగంటలు, సెలవులు, బోనస్, గ్రాట్యుటి వంటి వాటి కోసం 26 చట్టాలను అమలు చేస్తున్నాము. అలాగే నిరుద్యోగ యువతకు నైపుణ్యత శిక్షణను ఇచ్చి ఉపాధి కల్పించడానికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. ఈఎస్ఐ ద్వారా 73 లక్షల మందికివైద్య సేవలు అందిస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో భాగంగా పరిశ్రమల విషయంలో మా శాఖ రెగ్యులర్ ఫిర్యాదులను తగ్గించాం. దానివల్ల వారి వ్యాపారానికి అనుకూల వాతావరణం ఏర్పాటు చేశాం. కార్మిక శాఖలోని కార్మికవిభాగం మొత్తం ఆన్‌లైన్ విధానం ద్వారానే నడుస్తోంది. కొత్త లైసెన్స్‌లు రెన్యువల్స్ గానీ, రిజిస్ట్రేషన్స్ గానీ అంతా పారదర్శకంగా నడుస్తోంది. ప్రతి సంవత్సరం రెన్యువల్ సర్టిఫికెట్స్ తీసుకునే అవసరాన్ని రద్దు చేశాం. ఫీజును కేవలం ఆన్‌లైన్‌లో చెల్లిస్తే సరిపోతుంది. దాంతో వ్యాపారం సులభతరంగా ఉంటుందని అలా చేయడం జరిగింది. దుకాణాల, సంస్థల చట్టం, కార్మికుల చట్టం, అంతర్ రాష్ట్ర వలస కార్మికుల చట్టం, భవనం మరియు ఇతర నిర్మాణాల చట్టం అందించే సేవలు పోర్టల్‌లో టిఎస్ ఐపాస్‌తో అనుసంధానం చేశాం. అలాగే జిహెచ్ఎంసి, పంచాయతీరాజ్, రవాణా శాఖలకు కూడా వెబ్ లింకేజ్ చేశాం. మన కార్మికులతో పాటు, ఇతర రాష్ట్రాల వలస కార్మికులను కడుపులో పెట్టుకొని చూసుకున్నది తెలంగాణ రాష్ట్రమే అధ్యక్షా. వలస వచ్చినవారిని కూడా మన రాష్ట్ర బిడ్డలుగానే చూసుకొంటూ వారంతా తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములే అని మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు ప్రకటించిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. కొవిడ్ మహమ్మారి విలయ తాండవం చేస్తున్న సమయంలో కూడా వారి ఆదేశాలతో మన రాష్ట్రంలో ఉన్న ఆరు లక్షల మంది వలస కార్మికులు పస్తులు ఉండవద్దని ఒక్కొక్కరికి ఐదు కేజీల బియ్యం లేదా పిండితోపాటు ఐదు వందల రూపాయల నగదు పంపిణీ చేయించిన ఘనత కూడా మన ముఖ్యమంత్రి గారిదే.

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వలస కార్మిక సోదరి, సోదరీమణుల విషయంలో బిల్డర్స్ ఉదారంగా మెలిగేవిధంగా చూశాం. మా శాఖ ద్వారా 8 లక్షల మంది భవన నిర్మాణ

కార్మికులకు లబ్ధి చేకూర్చాం. రూ.1500/- చొప్పున రెండు నెలలు వారి బ్యాంక్ ఖాతాలో జమచేయడం జరిగింది. అంతేకాకుండా పౌర సరఫరాల శాఖ ద్వారా వారికి 12 కిలోల బియ్యం ఇప్పించాం. కార్మికులు వారి స్వంత గ్రామాలకు వెళితే మళ్లీ తిరిగి రారేమోనని మన రియల్ ఎస్టేట్ యజమానులు భయపడ్డారు. కానీ, దేశంలో 29 రాష్ట్రాలుంటే, 15 రాష్ట్రాల నుండి మన రాష్ట్రానికి వలస కార్మికులుగా వచ్చి పనిచేస్తారు. మన హైదరాబాద్ అంత పెద్ద పట్టణం, అంత పెద్ద పనులు జరుగుతాయి. ఆయా రాష్ట్రాల కార్మికుల కుటుంబాలు కూడా ముఖ్యమని పెద్ద మనసుతో ఆలోచించి గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు 4లక్షల మంది వలస కార్మికులకు శ్రామిక రైళ్లు మరియు ఇతర రోడ్డు రవాణా ద్వారా వారి స్వంత గ్రామాలకు పంపించడం జరిగింది. ఇక్కడ రైలు ప్రయాణం ప్రారంభమైంది మొదలు వారి గ్రామాలకు చేరేవరకు మంచినీరు, భోజనం మరియు చేతిఖర్చులు సమకూర్చడం జరిగింది.

అట్లాగే, ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లి తెలంగాణకు తిరిగి వచ్చిన 77,500 మంది కార్మికులకు వివిధ పథకాల కింది ఉపాధి కల్పించడం జరిగింది. మన యువనేత తారక రామారావు గారి నేతృత్వంలో ఉన్న జిహెచ్ఎంసి ఏరియాలోని అన్ని అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా ప్రత్యేకంగా లాక్‌డౌన్ సమయంలో భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగింది. అన్నపూర్ణ క్యాంటిన్ భోజనం ఎంత రుచిగా, గొప్పగా ఉంటుందో అది విపక్ష నేతలకు బాగా తెలుసు. ఇప్పటి వరకు దాదాపు 10 లక్షల మంది భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులకు అంతేకాకుండా వారిపై ఆధారపడిన కుటుంబసభ్యులను ఆదుకోవడం జరిగింది. అధ్యక్షా, ఈ బోర్డులో సభ్యులు కావాలనుకునేవారు మీసేవ ద్వారా ఒకసారి రూ.110/-, రెన్యువల్ కొరకు రూ.60/-లు చెల్లిస్తే చాలు. వారి నియోజకవర్గంలోని కార్మికుల రిజిస్ట్రేషన్లపై దృష్టి సారించాలని మరొక్కసారి ఈ సభా వేదికగా ప్రజా ప్రతినిధులను కోరుతున్నాను.

4.00 సా. బాల కార్మికుల చట్టం మరియు వెట్టిచాకిరి నిర్మూలన చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తున్నాము. అసంఘటిత రంగ కార్మికుల కొరకు 28 మంది సభ్యులతో కొత్తగా బోర్డును ఏర్పాటుచేశాము. 12 లక్షల మందికి పైగా ఉన్న మన రాష్ట్ర ట్రాన్స్‌పోర్టు మరియు నాన్ ట్రాన్స్‌పోర్టు ఆటో డ్రైవర్లకు, హోం గార్డులకు, జర్నలిస్టు మిత్రులకు మరో సంవత్సరం పాటు ఐదు లక్షల రూపాయల యాక్సిడెంటల్ డెత్ ఇన్సూరెన్సు పథకాన్ని పొడిగించాము.

ఉపాధి కల్పన శాఖలో 16 నోడల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజిల ద్వారా నిరుద్యోగ యువతను రిజస్టర్ చేయడం జరిగింది. మోడల్ కెరీర్ సెంటర్లు, టాంకాం శిక్షణ విభాగం ద్వారా మానవ వనరుల అభివృద్ధి మరియు ఎల్‌డబ్ల్యుఇ క్రింద మన రాష్ట్రంలో గిరిజన మరియు వెనుకబడిన ప్రాంత నిరుద్యోగ యువతను ప్రోత్సహించడానికి కొత్తగూడెం మరియు వాజేడులో ప్రభుత్వం శిక్షణాభివృద్ధి కేంద్రాల ద్వారా వారికి శిక్షణను ఇస్తున్నాము. మల్లేపల్లిలోని ప్రభుత్వ ఐటిఐ మోడల్ ఐటిఐగా అభివృద్ధి చేస్తున్నాము. ఈ సందర్భంగా ఐటిఐలో ఇచ్చే శిక్షణకు అదనంగా కొత్తగా షార్ట్‌టర్మ్ కోర్సులను, ప్రస్తుత కాలానికి అనుగుణంగా ఫ్యాషన్ డిజైనింగ్‌గాని, బ్యూటిషియన్ కోర్సులుగాని, మొబైల్ రిపేరింగ్, సిసి టివిల ఇన్‌స్టలేషన్, ఆటోమొబైల్ బాడీ రిపేరింగ్, పెయింటింగ్, వ్యవసాయ పనిముట్లు, ఎస్కలేటర్ వంటి వాటిల్లో కూడా శిక్షణ ఇచ్చి, యువతకు స్వయం ఉపాధి కల్పించే విధంగా కృషి చేస్తున్నాము.

ప్రభుత్వ మరియు ప్రైవేటు ఐటిఐల్లో శిక్షణ పొందిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి మన ప్రియతమ ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి కెటీఆర్ గారు పరిశ్రమలతో అనుసంధానం చేయడం యువత తమ భవితను మరింత మెరుగుపరచుకునేందుకు దోహదపడుతుంది. ఈ సంవత్సరం డ్యూయల్ సిస్టమ్ ట్రైనింగ్ ద్వారా 43 ఐటిఐల్లో ఒక సంవత్సర శిక్షణకు ఎంవోయు కుదుర్చుకున్న సంస్థలలో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. అన్ని ప్రభుత్వ ఐటిఐల్లో ఇ-లెర్నింగ్ క్లాసురూములను ఏర్పాటుచేశాం. యువతకు

స్వయం ఉపాధి కల్పన నిమిత్తం ఈ సంవత్సరం కొత్తగా ఒక పథకాన్ని రూపొందించి ప్రభుత్వ ఐటిఐల్లో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నాము. జనవరి 1,2018 నుండి ఆన్‌లైన్ ఉపాధి సేవలు అందుబాటులోకి తీసుకువచ్చాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జాబ్ మేళాలు నిర్వహించి, ఇప్పటివరకు 24,700 మంది యువతకు ఉపాధి కల్పించాము.

అలాగే ఫ్యాక్టరీల శాఖ క్రింద ఉన్న 21,358 కర్మాగారాలలో పనిచేస్తున్న దాదాపు 9 లక్షల మంది కార్మికులకు భద్రత, సంక్షేమం, ఆరోగ్యం కొరకు అన్ని చర్యలు తీసుకుంటున్నాము. ఈ విభాగం కూడా ఈజ్ ఆఫ్ బిజినెస్ డూయింగ్‌లో భాగంగా అంతా ఆన్‌లైన్ పద్ధతుల్లో అత్యంత వేగంగా మరియు సరళీకృతంగా రిజిస్ట్రేషన్లుగాని, రెన్యువల్స్‌గాని చేపట్టడం జరుగుతున్నది. ఇంత కరోనా సంక్షోభంలో కూడా 7 వేల ప్లాన్‌లకు అప్రూవల్ ఇచ్చాము. కొత్తగా 4,107 కర్మాగారాలకు రిజిస్ట్రేషన్ మరియు లైసెన్సులు మంజూరు చేశాము. కొత్తగా ఏర్పడిన కర్మాగారాల్లో 1,36,116 మందికి ఉపాధి లభించిందంటే, అదంతా మన యువనేత తారకరాముని కృషి ఫలితమే అధ్యక్షా. అంతే కాకుండా సి.ఎం. కెసీఆర్‌గారి ఆలోచన, పరిశ్రమల మంత్రి కెటీఆర్‌గారి ఆచరణ వల్ల కొత్తగా 15 వేలకు పైగా పరిశ్రమలు రావడం, దాదాపు 15 లక్షల మంది కార్మికులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభించాయి. తెలంగాణ రాష్ట్రం రాకమునుపు, రాష్ట్రం వచ్చిన తరువాత తేడా ఏమిటంటే అది ఇండస్ట్రియల్ పీస్ - పారిశ్రామిక శాంతి.

ఫ్యాక్టరి లైసెన్సుల మంజూరు, రెన్యువల్స్ వల్ల ఈ శాఖ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. బాయిలర్స్ విభాగంలో రాష్ట్రంలో 3,444 బాయిలర్స్ పరికరాల నాణ్యతను, ఫిట్‌నెస్‌ను ఒక్క ఇంచ్‌ను కూడా వదలకుండా తనిఖీ చేసి, అక్కడ పనిచేస్తున్న వారి భద్రత కొరకు అన్ని చర్యలు తీసుకుంటున్నాము. ఈ విభాగంలో కూడా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా 2016 నుండి అంతా ఆన్‌లైన్ పద్ధతిలోనే సరళీకృతంగా పనులు చేపట్టాము. ఈ సంవత్సరం 126 రిజిస్ట్రేషన్లు మరియు 1700 రెన్యువల్స్, తనిఖీలు జరిగాయి. ఈ శాఖ కూడా ప్రభుత్వానికి ఆదాయ వనరుగా ఉంటోంది.

ఇన్సూరెన్సు మరియు మెడికల్ సర్వీసెస్ విభాగానికి వచ్చినట్లయితే నాలుగు ఇఎస్ఐ ఆసుపత్రులు మరియు 70 డిస్పెన్సరీలు, 1 ఆయుర్వేదం, 1 హోమియో, 2 డయాగ్నస్టిక్ కేంద్రాలు మరియు 57 ప్యానల్ క్లినిక్‌లు నడుస్తున్నాయి. రాష్ట్రంలోని 18 లక్షల 35 వేల 360 మంది కార్మికులు బీమా సౌకర్యం పొందారు. వారి కుటుంబ సభ్యులతో కలిపి మొత్తం 73 లక్షల 41 వేల 440 మందికి వైద్య సంరక్షణ కల్పిస్తున్నాము. ధన్వంతరి పథకం ఆన్‌లెన్ ద్వారా 100 శాతం పేషెంట్లని కవర్ చేస్తున్నాము. అలాగే బయో మెట్రిక్ అటెండెన్సు అమలుచేస్తున్నాము. నాచారం, రామచంద్రాపురం మరియు వరంగల్ ఆసుపత్రులలో 24/7 క్యాజువాలిటీ ఏర్పాటుచేశాము. ఈ మూడు చోట్ల నోడల్ కేంద్రాలను ఏర్పాటుచేయడమే కాకుండా, ఏడు రోజుల పాటు ఓ.పి. సేవలు అందుబాటులో ఉండేలా చేశాము. అంతేకాకుండా వయోవృద్ధుల కోసం ప్రత్యేకంగా ఓ.పి. సేవలను మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు అందిస్తున్నాము. క్యాన్సర్, కిడ్ని మరియు డయాబెటిక్ లాంటి రోగాలకు సంబంధించిన పేషెంట్లందరికీ మందులు ఇవ్వడానికినాచారం, వరంగల్‌లో డ్రగ్ డిస్పెన్సరీ యూనిట్లను ఏర్పాటుచేశాము. ప్రతి ఒక్కమందుల ఇండెంట్లను ధన్వంతరి ద్వారా ఆన్‌లైన్‌లో ప్రాసెస్ చేస్తున్నాము. దీని వలన సిస్టంలో జవాబుదారితనం మరియు వంద శాతం పారదర్శకత ఏర్పడుతుంది. ఈ శాఖ నిర్వాహణ మొత్తం ఈఎస్ఐ కార్పొరేషన్ ద్వారా రీయింబర్స్‌మెంట్ చేయబడుతుంది. రాష్ట్రంలోని 73 లక్షల మందికి వైద్య సదుపాయం కల్పించడానికి ఈ పద్ధని ప్రతిపాదించాము.

కరోనా వల్ల అని సంస్థలు, వ్యవస్థలు మూతపడ్డా, ఎంతో ఓర్పుతో, చావుకి ఎదురునిలిచి ఎదుటివారి క్షేమం కోరిన డాక్టర్లు, పోలీసులు, పారా మెడికల్ మరియు మున్సిపల్ సిబ్బందిగాని, కార్మికులు, ఈఎస్ఐ సిబ్బంది గాని, పాత్రికేయ మిత్రులుగాని అందరికీ నేను సభా ముఖంగా నా

ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. దానితో పాటు ఇక్కడ మరొక విషయం కూడా చెప్పాలి. జాతీయ పార్టీలు అని చెప్పుకునే పెద్ద పార్టీలు ఉన్నాయి. ఎప్పుడో మనం చిన్నప్పుడు చూసిన పథకాల గురించి ఇప్పటికీ చెప్పుకుంటూ కాలం గడుపుతున్నారు. ఇప్పటిదాకా మనం చూసినట్లయితే వాళ్లు చేసిందేం లేదు. మన రాష్ట్రాన్ని 70 ఏళ్లు పరిపాలించారు. ఎక్కడైనా నీళ్లిచ్చారా, సరైన వైద్యం కల్పించారా, ఒక కరెంటిచ్చారా, ఒక ఆసరా పింఛన్ ఇచ్చారా? వాళ్లు ఏం చేశారు అధ్యక్షా? మన సి.ఎం. మన కేసీఆర్.....

(సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గారి నుండి అంతరాయం)

పొలిటికల్ కాదయ్యా, ఇది సబ్జెక్ట్‌లో ఉంది. అధ్యక్షా, మన సి.ఎం. గత ఏడు సంవత్సరాలలో భారతదేశంలోనే ఒక చరిత్ర సృష్టించారు. ప్రతి ఒక్కరికి వైద్యం అందిస్తున్నారు. బస్తీ దవాఖానాలు తెరిచారు. తాగునీరు గాని, సాగునీరుగాని, కరెంటుగాని, ఆసరా పింఛన్లుగాని ప్రతి ఒక్కటి తీసుకొచ్చిన ఘనత మన సి.ఎం. కేసీఆర్ గారిది అధ్యక్షా.

సభాముఖంగా నా రిక్వెస్టు. భారతదేశ ప్రజలందరికి కూడా తమరి ద్వారా ఒక మెస్సేజ్ పంపాలి. కేంద్ర ప్రభుత్వ విధానం అంటూ అన్ని సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారు. కార్మికులను రోడ్డున పడేస్తున్నారు. పబ్లిక్ సెక్టార్ కంపెనీలన్నిటిని ప్రైవేటుపరం చేస్తే కార్మికులు రోడ్డున పడతారా, లేదా అధ్యక్షా? అందరి చూపు నేడు మన రాష్ట్రం పైనే ఉంది. మనం ఎదుగుతుంటే ఓర్వలేకపోతున్నారు. వాళ్లందరికీ ఇదే నా సవాల్ అధ్యక్షా. మన ప్రియతమ ముఖ్యమంత్రిగారిని ఒక్కసారి ప్రైమ్ మినిస్టర్ చెయ్యాలి. ప్రతి గ్రామానికి, ప్రతి ఊరికి, ప్రతి రాష్ట్రానికి కరెంటుగాని, నీళ్లుగాని అన్నీ దొరుకుతాయి. మన సి.ఎం.గారిని ఒక్కసారి ప్రధాన మంత్రిని చేస్తే భారతదేశం చరిత్రనే మారిపోతుంది.

మిస్టర్ స్పీకర్:- మల్లారెడ్డి గారు కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ సి.హెచ్. మల్లారెడ్డి:- ముగించేముందు ఒక్కమాట అధ్యక్షా. ఈ శాఖలో కోట్ల మంది కార్మికులు పనిచేస్తున్నారు. వాళ్లందరి క్షేమం కోరే శాఖ ఇది. ఈ శాఖ పద్దు కూడా చాలా చిన్నది. కాబట్టి గౌరవ సభ్యులందరూ కూడా సహకరించి, పద్దును ఆమోదించాలని కోరుతున్నాను.

4.10 సా. **MR. SPEAKER:-** Now, I request the Minister for Panchayat Raj & Rural Development and RWS to give Reply to the Demand relating to Panchayat Raj and also Demand relating to Rural Development.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు (పాలకుర్తి):- అధ్యక్షా, కేసీఆర్‌గారి నాయకత్వంలో నేను పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉండడాన్ని నా అదృష్టంగా భావిస్తున్నాను. ఒక ఉద్యమ నేత గ్రామ గ్రామాలు తిరిగి, ప్రజల సమస్యలను తెలుసుకుని ఈ రాష్ట్రాన్ని ఏ రూపంలో ముందుకు తీసుకుపోవాలని ఆలోచించి కాకతీయ రాజులు నిర్మించిన చెరువులను బాగు చేయడం, మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నీళ్లు ఇవ్వడం, కాళేశ్వరం, దేవాదుల వివిధ ప్రాజెక్టులు చేపట్టి, గ్రామాలను సస్యశ్యామలం చేసి, ప్రతి ఇంటికీ పేదలకు ఏదో ఒక పథకం అందాలని గత ఐదేళ్లు ప్రయత్నం చేశారు. ఈ రెండేళ్ల కాలంలో కూడా గ్రామాల అభివృద్ధి కోసం తానే నిర్మాత అయి, ఇంజనీరు అయి ఆయా గ్రామాలను సస్యశ్యామలం చేసిన సంగతిని మనందరం ఒకసారి గుర్తు చేసుకోవాలి. కృష్ణా, గోదావరి నదీ జలాలు మనకు అందుతాయో, లేదో అని అనుకునేవాళ్లం. కృష్ణా, గోదావరి నదీ జలాలు ప్రతి చెలకలకు, ప్రతి పొలాలకు, ప్రతి ఇంటికి కాళ్లు కడిగే రూపంలో నీళ్లను తీసుకొచ్చి నెత్తి మీద వేసి స్నానాలు చేసే విధంగా ఇంటింటికీ నీళ్లు ఇచ్చిన మహాత్ముడు కేసీఆర్ గారు అని తెలియజేస్తున్నాను.

అంతకు ముందు నేను, తమరు (సభాపతిని ఉద్దేశించి)40 సంవత్సరాల నుండి రాజకీయాల్లో ఉన్నాము. తమరు, నేను జిల్లా పార్టీ అధ్యక్షులుగా, డిసిసిబి బ్యాంకు అధ్యక్షునిగా పని చేశాము. ఆనాడు ఒక గ్రామాన్ని చూసి మనం గొప్పగా చెప్పుకునేవాళ్లం. మా వరంగల్ జిల్లాలో గంగదేవ్‌పల్లి గ్రామానికి గతంలో ఎన్.టి.రామారావుగారు, రాజశేఖర రెడ్డిగారు రావడం, చంద్రబాబుగారు రావడం,

గంగదేవ్‌పల్లి గురించి వేరే రాష్ట్ర ముఖ్యమంత్రులు, వేరే దేశాల ప్రతినిధులు వచ్చి సందర్శించేవారు. ప్రతిసారీ పేపర్లలో కూడా ఈ విషయాన్ని చూసేవాళ్లం. ఆ గ్రామాన్ని చూసే మనం గొప్పగా అనుకునేవాళ్లం. ఈరోజు గంగదేవ్‌పల్లిని మించి అన్ని రాష్ట్రాలు మన రాష్ట్రంలోని అన్ని గ్రామాలను సందర్శించే విధంగా అభివృద్ధిని సాధించడం అనేది మన గొప్పతనం.

పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామీణ విధానాన్ని ఏ విధంగా మార్చారన్నది మనకు తెలుసు. పంచాయతీరాజ్‌లో కొత్త చట్టాన్ని తీసుకువచ్చి పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం జరిగింది. ఆ కొత్త చట్టం ద్వారా గ్రామీణ ముఖ చిత్రాన్నే మార్చింది ఈ ప్రభుత్వం. గతంలో 8,690 గ్రామ పంచాయతీలు ఉంటే, ప్రస్తుతం 12,769 గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశాము. గతంలో తండాల పరిస్థితి ఏ విధంగా ఉండేదనేది మనందరికీ తెలుసు. తండాలకు రోడ్లు, మంచినీటి సౌకర్యం లేకుండా ఉండేది. మా గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేయమని, మాకు పరిపాలించే హక్కు కల్పించమని గిరిజనులు 70 సంవత్సరాల నుండి పోరాటాలు చేస్తున్నారు. కేసీఆర్‌గారు 4,061 గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేశారు. కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పడిన తరువాత ఎస్టీ సర్పంచుల ఎన్నికలు జరిగి వాటిలో 3,146 మంది ఎస్టీలు సర్పంచులుగా గెలవడం అనేది గొప్ప విశేషం. చాలా మంది ఎస్సీ, ఎస్టీ, విద్యావంతులైన యువతీ యువకులు గ్రామాల్లోని మార్పులు తీసుకురావడం జరిగింది. అధికారులకు ఏళ్ల తరబడి ప్రమోషన్లు లేక చాలా ఇబ్బందులు పడ్డారు. డిపీఓలకు, డిఎల్‌పిలకు, గ్రామ పంచాయతీ అధికారులకు అందరికీ ప్రమోషన్లు ఇవ్వడం జరిగింది.

గతంలో 3,096 గ్రామ కార్యదర్శులు ఉండేవారు. ఒక్క కార్యదర్శి ఐదు గ్రామాలు, ఆరు గ్రామాలను చూసేవారు. అందువల్ల కార్యదర్శి ఏ గ్రామంలో ఉన్నారో తెలియని పరిస్థితి ఉండేది. ప్రతి చిన్న గ్రామానికీ, అంటే 150 ఓట్లు ఉన్న గ్రామ పంచాయతీకి కూడా కార్యదర్శిని నియమించిన మహానుభావుడు కేసీఆర్ గారు. 9,355 మంది కొత్త గ్రామ కార్యదర్శులను నియమించడం జరిగింది. స్వీపర్లుగా పని చేస్తున్న వారు ఉదయం పూట గంట సమయం పని చేస్తే వారికి నెలకు వెయ్యి రూపాయలు ఇచ్చేవారు. ఏళ్ల తరబడి పని చేసి చాలా మంది ముసలివాళ్లు అయ్యారు. కొంత మంది చనిపోయారు కూడా. ముఖ్యమంత్రిగారికి ఎంత దూర దృష్టి ఉన్నదో మనం ఒక్కసారి ఆలోచించుకోవాలి. నేను ఎందుకు ఈ విషయం చెప్తున్నానంటే, మా నాన్న 33 సంవత్సరాల పాటు మండల హెడ్‌క్వార్టర్లో సర్పంచ్‌గా పని చేశారు. గ్రామ పంచాయతీ పుట్టిన దగ్గర నుండి నేను ఎమ్మెల్యే అయిన వరకు మా నాన్నే నిరంతరాయంగా సర్పంచ్‌గా ఉండేవారు.

దాదాపు 20 మంది వెయ్యి రూపాయలు జీతం తీసుకునే వారే ఉండేవారు. వాళ్లు మా ఇంటి ముందు వచ్చి కూర్చుంటే, మా నాన్న చూడలేక వాళ్లకు అప్పుడప్పుడు కొంత మొత్తాన్ని సహాయం చేసేవారు. నేను కూడా వాళ్లకు సహాయం చేసేవాడిని. వాళ్లకు ఎంత సహాయం చేసినా ఉదయం పూట గంట సమయం పని చేసి మధ్యాహ్నం సమయంలో కూలికి వెళ్లే పరిస్థితి ఉండేది. వాళ్లు ఇప్పుడు లేరు. చనిపోయారు. ఈరోజు ఒక మంచి ఉద్దేశంతో వాళ్లకు రూ.8,500 జీతం ఇస్తున్న మహానుభావుడు కేసీఆర్‌గారు. వాళ్లకు రూ.2 లక్షల ఉచిత బీమా సౌకర్యం కల్పించారు. ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని స్టాండింగ్ కమిటీలు మహిళలతో, యువకులతో, సీనియర్ సిటిజన్స్‌తో కమిటి వేసి గ్రామ అభివృద్ధిలో వారిని కూడా భాగస్వాములను చేశాము. కొత్త చట్టం తీసుకుని వచ్చి, అందులో చాలా నిబంధనలను రూపొందించాము. కొన్ని నిబంధనలను కఠినంగా, కొన్ని నిబంధనలను గ్రామాల అభివృద్ధికి పెట్టడం జరిగింది. నిధులు, నిధులు కూడా పెట్టాము. పల్లె ప్రగతి కార్యక్రమం జరిగిన సమయంలో సర్పంచులు, ఎమ్పీపిలు, జిల్లా పరిషత్తు ఛైర్మన్‌లు, మా అధికారులు చాలా బాగా పని చేశారు. అధికారులను, సర్పంచులను ఇబ్బంది పెట్టారని మీరు అనవచ్చు. కానీ, వారిని ఇబ్బంది పెట్టక తప్పదు. మన కర్తవ్యమది. స్వచ్ఛందంగా కమిటీలు వేయడం వలన వాళ్లు కూడా పని చేస్తున్నారు.

గ్రామాల్లో చేపట్టిన పల్లెప్రగతి కార్యక్రమం అందరూ కలిసి చాలా అద్భుతంగా పని చేయడం వలన ఫలితాలు కూడా చాలా బాగా వచ్చాయి. నేడు కార్యదర్శులు, సర్పంచులు కొంత ఇబ్బందులు పడినా వారికి క్రెడిట్ వచ్చింది. సర్పంచులు ఇబ్బంది పడ్డారని మా తమ్ముడు రాజగోపాల రెడ్డి గారు అన్నారు. వాళ్లు ఇబ్బంది పడవచ్చు. కానీ, ఎవరి పీరియడ్‌లో అభివృద్ధి జరిగిందనే విషయాన్ని వాళ్లు చెప్పుకుంటారు. మా నాన్న సర్పంచ్‌గా చాలా బాగా పని చేశారని వాళ్ల పిల్లల పిలలు చెప్పుకుంటారు. మా గ్రామంలో ఒక స్మశానవాటిక మా నాన్న కట్టించారు. మా నాన్న కట్టించారని ఇప్పటికీ నేను చెప్పుకుంటున్నాను. ఏ సర్పంచ్ అయినా ఏదైనా మంచి పని చేస్తే, వాళ్ల కొడుకులు, బిడ్డలు, మనువలు, మనుమరాళ్లు కూడా చెప్పుకుంటారు. మా తాతయ్య హయాంలో, మా నాన్న హయాంలో ఈ వైకుంఠ ధామం కట్టించారని, ఎంతో మంచి పని చేశారని చెప్పుకుంటారు. మా అమ్మమ్మ, తాతయ్య, నాయనమ్మ హయాంలో ట్రాక్టరు కొనుక్కున్నామని గొప్పగా చెప్పుకునే అవకాశం ఇప్పుడున్న సర్పంచులకు వచ్చింది. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రతి నెల రూ.3008 కోట్లు మనకు ఇస్తున్నది. దానికి తగ్గట్టుగా గుజరాత్ వేరే కాంగ్రెస్ పరిపాలించే రాష్ట్రాల్లో ఇస్తున్నారా? ఆ రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం లేదు. గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందాలని కేంద్ర ప్రభుత్వం ఎంత మొత్తం ఇస్తున్నదో అంతకు సమానంగా ఒక్క తెలంగాణ రాష్ట్రమే ఇస్తున్నదని గర్వంగా చెప్తున్నాను.

4.20 సా. | కేంద్రం నిధులను తగ్గించడమనేది బాధాకరమైన విషయం. నేను పొద్దున నుంచి హరీష్‌రావు గారితో కూర్చుని మాట్లాడాను. నన్ను ఏమి చేయమంటారు కేంద్రం ఎంత ఇస్తే మేము అంత ఇస్తాము అన్నారు. మనం అభివృద్ధి చేసిన దానికి ఇంకా బహుమతిగా ఎక్కువ నిధులు కేంద్రం ఇవ్వాలి. రఘునందన్‌రావుగారు సభలో ఉన్నారు. ఎందుకు నిధులు తగ్గించారో అర్థం కావడం లేదు. బిజేపీ పార్టీని నేను విమర్శించాలని చెప్పడం లేదు. పెద్దఎత్తున అన్నీ గ్రామాలు బాగుపడ్డాయి. ఏ పార్టీ అని చూడడం లేదు, బీజేపీ పార్టీకి సంబంధించిన సర్పంచులు, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సర్పంచులు, ఇండిపెండెంట్ పార్టీకి సంబంధించిన సర్పంచులు ఉన్నప్పటికి అన్నీ పార్టీ సర్పంచులకు సమానంగా నిధులు ఇస్తున్నాము. గ్రామాలను పెద్దఎత్తున అభివృద్ధి చేస్తే కేంద్రం గ్రామపంచాయతీలకు వచ్చే బడ్జెట్‌ను పూర్తిగా తగ్గించడం జరిగింది. ఇంత అభివృద్ధి చేసినా నిధులు ఇవ్వకపోవడం చాలా బాధాకరం. నేను పూర్తి వివరాలలోకి వెళ్లను, వెళితే ఇంకా ఘోరంగా ఉంటుంది. గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థను బాగు చేశాము, గతంలో గ్రామాలకు వెళితే రోడ్డు వెంబడి డ్రైనేజీ, మురికి కుప్పలు, పాత బావులు, పాత ఇండ్లు, చెత్తాచెదారంతో చాలా ఘోరమైన పరిస్థితి ఉండేది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గ్రామ కమిటీలు వేసుకుని గ్రామాలను పరిశుభ్రంగా అందంగా తయారు చేశాము.

కొంత మంది ఉపాధి హామీ పథకాన్ని వాడుతున్నారు అంటున్నారు. ఈ పథకాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వాలు ఇంత గొప్పగా వాడుకోలేదు. ఏదో నామమాత్రంగా వాడుకునే వారు. దేశంలోనే ఉపాధి హామీ పథకాన్నీ నెం.1గా వాడుకున్నది మన తెలంగాణ రాష్ట్రమని గర్వపడాలి. అవి ఎవరి నిధులని కాదు, ఆ నిధంగా వాడుకొనడం మన హక్కు. గత ప్రభుత్వాలలో మనం వాడుకోలేకపోయాము. తెలంగాణ ప్రభుత్వంలో వాడుకున్నాము. ప్రధానమంత్రి గారే స్వయంగా విచిత్రపోయి ఎంక్వైరీల మీద ఎంక్వైరీలు వేశారు. మేము బాధపడలేదు. కేంద్రం నుంచి టీమ్ వస్తుందంటే రాష్ట్ర సెక్రటరీగారు, కమీషనర్ గారు భయపడేవారు. మనం ఏమి తప్పు చేయలేదు ఒకసారి ఎంక్వైరీ చేశారు మళ్లీ ఎందుకు వస్తున్నారను కునేవాళ్లము. మళ్లీ రెండవ సారి వచ్చి గ్రామాలన్నీ తిరిగేవారు. ఇతర బిజేపీ పాలిత రాష్ట్రాల వాళ్లు దుర్వినియోగం చేసినట్లు మాకు తెలిసింది. ఆ దుర్వినియోగం ఇక్కడ కూడా చేశారేమో అని టీమ్‌ల రూపంలో వచ్చారు. మా సెక్రటరీకి, కమీషనర్‌కు, కలెక్టర్లకు, డిపిఓలకు కూడా తెలియకుండా ఎంక్వైరీకి వెళ్లినా ఎక్కడా దొరకలేదు. మళ్లీ మొదట వచ్చిన టీమ్ ఇక్కడి వాళ్లతో కలిసిపోయారేమో అని మరో సీనియర్ ఐఏఎస్ సెక్రటరీ

క్యాడర్ ఆఫీసర్ల టీమ్‌ను పంపించినప్పటికీ ఎక్కడా దొరకలేదు. ఆ తర్వాత ప్రధానమంత్రిగారే ముఖ్యమంత్రిగారికి ఫోను చేసి అభినందించారు. కానీ, గ్రామపంచాయతీలకు అదనంగా నిధులు ఇవ్వకుండా ఉన్న బడ్జెట్‌ను తగ్గించారు. నేను వాస్తవాలను చెబుతున్నాను. ఇది రికార్డుల్లో ఉంటుంది. గ్రామాలకు వెళ్లి చూస్తే ట్రాక్టర్లు, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, చెత్తను ఎక్కడో పారేయకుండా ఎరువుగా తయారు చేసి ఎరువుల మీద వచ్చిన డబ్బులు గ్రామపంచాయతీ ఖర్చులకు వాడుకునేట్లు ఎంత బాగా చేశామో ఒకసారి ఆలోచించాలి.

రఘునందన్ రావుగారి జిల్లాలోని గ్రామాలు కూడా బాగు అవుతున్నాయి. కేసీఆర్‌గారి, హరీష్ గారి నాయకత్వంలో సిద్ధిపేట జిల్లాను నెం.1 గా చేశారు. మీ జిల్లాలలోని గ్రామాలకు వెళ్లి తిరిగితే తెలుస్తుంది. నేను వేరే ఉద్దేశంతో అనడం లేదు రఘునందన్‌గారు. మీరు చాలా ఇంటిలిజెంట్. గతంలో గ్రామాలలో స్మశానవాటిక లేనప్పుడు పేదల పరిస్థితి ఏ విధంగా ఉండెనో చూశాము. ఎవరైనా చనిపోతే దహనం చేసే పరిస్థితి లేకుండెను. చెరువు దగ్గరకు వెళ్లాలన్నా నీళ్లు ఉండేవి కాదు. మహిళలు స్నానం చేయాలన్నా చాలా కష్టంగా ఉండేది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రతి ఊరిలో కులాలకు, మతాలకు, రాజకీయులకు అతీతంగా స్మశానవాటికల ప్రణాళిక చేసి కట్టిన మహానుభావుడు కేసీఆర్‌గారని గుర్తుపెట్టుకోవాలి. నేడు గ్రామగ్రామానికి స్మశానవాటికలు తయారయ్యాయి. సంద్ర వెంకటవీరయ్య గారిని ఈ విషయంలో అభినందిస్తున్నాను. సత్తుపల్లిలో దాతల సహాయంతో స్మశానవాటికలను చాలా బాగా అభివృద్ధి చేశారు. రాజగోపాల్ రెడ్డిగారు, రఘునందన్ రావు గారు మీరు కూడా దాతల సహాయంతో మీ గ్రామాలలోని స్మశానవాటికలను అభివృద్ధి చేసుకోమని కోరుతున్నాను. ఎవరైతే అభివృద్ధి చేస్తారో వారి పేరే పెడతాము. సంద్ర వెంకటవీరయ్యగారు ఆ దాతల పేర్లు కూడా పెట్టారు. 8668 వైకుంఠధామాలను పూర్తిచేశాము. ఇంకా పూర్తి చేయవలసినవి ఉన్నాయి. ఏప్రిల్ 30 తారీఖు వరకు పూర్తి చేస్తాము. ఇందుకు పన్నెండు లక్షల డైబ్బై వేల రూపాయలు ఖర్చు చేశాము. శాసనసభ్యులందరి పాత్ర కూడా ఈ విషయంలో ఉండాలి.

డంపింగ్ యార్డులను ఎంత బాగా చేసుకున్నామో ఆలోచించాలి. 12735 డంపింగ్ యార్డులను చేపట్టాము. దాదాపు 12,300 డంపింగ్ యార్డులు పూర్తి అయ్యాయి. మిగిలినవి ఏప్రిల్ వరకు టార్గెట్ పెట్టుకున్నాము. వీటికి మొదలు లక్ష రూపాయలు కేటాయించినప్పటికి, ముఖ్యమంత్రిగారు స్వయంగా పిలిచి లక్ష రూపాయలు సరిపోవు రెండు లక్షల యాభై వేల రూపాయలు పెంచడం మూలంగా ఇంకా బాగా అభివృద్ధి చేసుకోగలుగుతున్నాము. వైకుంఠధామాలకు కూడా నిధులు పెంచాము. మొదట రేకులతో ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రిగారు రేకులతో వద్దు ఊరి బయట వైకుంఠదామాలు ఉంటాయి ఇబ్బందవుతుందని అన్నింటికి స్లాబ్ వేయమనిచెప్పారు. 50 శాతం వైకుంఠదామాలకు స్లాబ్ వేయడం పూర్తి అయింది. మిగిలిన 50 శాతానికి స్లాబ్ వేసే ఏర్పాటు చేయవలసినదిగా సభ్యులందరిని కోరుతున్నాను. తడి,పొడి చెత్తను వేరు చేసి ఎరువులుగా తయారు చేయడం వల్ల గ్రామ పంచాయతీకి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది. ట్రాక్టర్లను సరైన రీతిలో వాడుకుంటున్నారు.

గతంలో గ్రామ పంచాయతీలకు చెత్త తీయడానికి, చెట్లకు నీళ్లు పోయడానికి ట్రాక్టర్లు ఉండేవా? ట్రాక్టర్ల వల్ల ఎంత లాభం ఉన్నదనే విషయాన్ని ఒకసారి ఆలోచించాలి. ప్రతి పనికి ట్రాక్టర్‌ను గ్రామాలలో ఉపయోగిస్తున్నారు. గతంలో సుమారు 84 ట్రాక్టర్లు ఉంటే, నేడు సుమారు 12000 ఉన్నాయి. ప్రతి గ్రామానికి ట్రాక్టర్లు, నర్సరీలు ఇవ్వడం జరిగింది. గతంలో నర్సరీలకు వెళ్లాలంటే జిల్లాకు ఒకటి ఉండేది. లేకపోతే ఆంధ్ర ప్రాంతంలోని రాజమండ్రికి వెళ్లి మొక్కలను తెచ్చుకునేవారు. నేడు ప్రతి ఊరిలో నర్సరీ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం ప్రతి చెట్టు నర్సరీలలో దొరుకుతుంది. సర్పంచులు, కార్యదర్శులు, పంచాయతీరాజ్‌శాఖ అధికారులు, వార్డు మెంబర్లు, ఉప సర్పంచులు, గ్రామ కమిటీలు బాగా కష్టపడినందుకే మన

రాష్ట్రానికి అవార్డులు రావడం జరిగింది. ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా 10శాతం హరితహారానికి బడ్జెట్ కేటాయించడం జరిగింది. పల్లెప్రకృతి వనాలను ఏ రూపంలో చేశారో అందరికి తెలుసు. పల్లెప్రకృతి వనాల నిర్వహణ కూడా బాగా ఉన్నది. గ్రామాలలో అందరూ కలిసి ఐక్యమత్యంగా కలిసి చేశారు. ప్రకృతి వనాల కోసం ఎంతైనా ఖర్చు పెట్టండని మేము చెప్పడం జరిగింది. అందులో ఓపెన్ జిమ్స్, వాకింగ్ ట్రాక్‌లను, ఆట వస్తువులన్నీ ఏర్పాటు చేశాము.

4.30 సా. నేను కూడా వెళ్లి మహబూబాబాద్ జిల్లా నెల్లికూడూరు మండలం జామ తండాలో నిద్రించాను. అంతకుముందు జామ తండా ఒక్కటే గ్రామ పంచాయితీగా ఉండేది. ఇవ్వాళ ఆ తండా మూడు గ్రామ పంచాయతీలు అయింది. నేనే పరేషానయ్యాను. నా చిన్నప్పుడు ఆ తండా పక్కనే మా భూములు ఉండేవి. అదంతా అటవీ ప్రాంతం. ఒక చుక్క నీరు లేకపోయేది. ఘోరమైన పరిస్థితి ఉండేది. మా శంకర్‌నాయక్ గారు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆ తండాకు నేను రెగ్యులర్‌గా పోయేది. ఆనాడు కేసీఆర్ గారు ఉద్యమ సమయంలో రాత్రిపూట ఆ తండాలలో పడుకునేది. అప్పటికి, ఇప్పటికీ తేడా ఏందనేది నేను అక్కడికి వెళ్లి చూశాను. మీరు కూడా పేపర్లో చూసే ఉంటారు. ఈరోజు కాళేశ్వరం నీళ్లు ఆ తండాలలో సమృద్ధిగా వస్తున్నాయి. ఈనాడు అక్కడ పసుపు, మిర్చి పంటలను అధికంగా పండిస్తున్నారు. ఆ తండాలను చూసినప్పుడు నాకు చాలా సంతోషంగా అనిపించింది. దాదాపు అక్కడ ఉన్న వారు నాకు తెలిసినవారే. ముఖ్యమంత్రి గారి దయవల్ల తండాలను గ్రామ పంచాయతీలుగా చేసుకున్నాం. పరిసరాలన్నీ పరిశుభ్రంగా మారాయి. ఈరోజు ఇంటింటికి త్రాగునీరు వస్తున్నదని అక్కడి ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

అంతకుముందు నీళ్లు తక్కువగా రావడం వల్ల కుండలు, బిందెలతో ఆడవాళ్లు కొట్టుకునే పరిస్థితి ఉండేది. ఈరోజు మా ఇంటింటికి నీళ్లు తీసుకువచ్చిన మహానుభావుడు కేసీఆర్ గారు అని అంటున్నారు. మీరందరూ కూడా ఆలోచించాలి. ఆనాడు నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నీటి సమస్య ఉందని పొద్దుగాలే ఆ కుండలు, బిందెలు పెట్టుకుని ధర్నాలు చేస్తూ కూర్చునేది. ఆ కుండలు, బిందెలు లోపలికి తీసుకురమ్మంటే, పట్టుకుని రాకపోయేది. మొదట లేవడంతోనే లొల్లి. అది వాస్తవం కాదా? ఈనాడు మిషన్ భగీరథ కార్యక్రమంలో ఎక్కడో చిన్న లోపం ఉంటే, దానిని రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజు రాజగోపాల్‌రెడ్డి గారు పాపం ఏమి విమర్శించలేదు. అందుకు వారిని అభినందించాలి. నేను ఒక్కటే రిక్వెస్ట్ చేస్తున్నాను. మిషన్ భగీరథ అనేది చాలా పెద్ద పథకం. దయచేసి మనందరం వాస్తవాలు చెప్పుకోవాలి.

ఈనాడు మండల పరిషత్తులను, జిల్లా పరిషత్తులను బలోపేతం చేసే ఏర్పాటు చేస్తున్నాం. ముఖ్యమంత్రి గారు కూడా దానికోసం ప్రత్యేకంగా నిధులు ఏర్పాటు చేస్తున్నారు. అంతకుముందు జిల్లా పరిషత్తులకు 5 శాతం, మండల పరిషత్తులకు 10 శాతం, గ్రామ పంచాయతీలకు 80 శాతం నిధులు ఇచ్చేది. ఈనాడు గౌరవ ముఖ్యమంత్రి గారు జిల్లా పరిషత్తులకు రూ.258 కోట్లు, మండల పరిషత్తులకు రూ.242 కోట్లు మొత్తం కలిపి రూ.500 కోట్లు కేటాయించడం జరిగింది. అందుకు ముఖ్యమంత్రి గారికి మనందరి తరపున కృతజ్ఞతలు, ధన్యవాదాలు ఏర్పాటు చేయాలి. కేంద్ర ప్రభుత్వం మన తెలంగాణలోని మండల పరిషత్తులకు, జిల్లా పరిషత్తులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదు. నేను ఏదో విమర్శించాలని కాదు. గతంలో ఇచ్చేది. ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదు? మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు వారి దృష్టికి రావడం లేదా? రాష్ట్ర ప్రభుత్వమే నిధులు ఇవ్వాలా? ఈసారి బడ్జెట్ కూడా ఎక్కువగా ఉన్నది. నా పనితీరుని కూడా మెచ్చుకున్నారు. నేను అన్ని కార్యక్రమాలను బాగా నిర్వహించానని కేంద్రప్రభుత్వం కూడా ప్రశంసిస్తూ, అవార్డుల మీద అవార్డులు ఇచ్చింది. మా ప్రశాంత్‌రెడ్డి గారి నిజామాబాద్ జిల్లాకు అవార్డు వచ్చింది. ముఖ్యంగా ఉత్తమ జిల్లాగా తమరి జిల్లాకు ఆల్ ఇండియా స్థాయిలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ అవార్డు వచ్చింది. మన రాష్ట్రానికే గర్వకారణం. అందుకు తమరికి, ప్రశాంత్ రెడ్డి గారికి

ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. మీరు కష్టపడ్డారు. పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మండలానికి ఉత్తమ మండలంగా అవార్డు రావడం జరిగింది. నిజామాబాద్ జిల్లాలోని నందిపేట మండలానికి అవార్డు వచ్చింది. పెద్దపల్లి జిల్లా శ్రీరామ్‌పూర్ మండలంలోని కిష్టంపేట గ్రామానికి ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డు రావడం జరిగింది. వారందరిని అభినందించాలి. మా హరీష్ అన్న సిద్దపేట జిల్లా నారాయణపేట, పెద్దలింగారెడ్డిపల్లి మండలాలకు అవార్డులు రావడం జరిగింది. అందుకు మనందరం గట్టిగా చప్పట్లు కొట్టాలి.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

రాజగోపాల్‌రెడ్డి గారూ! చప్పట్లు కొట్టండి. రఘునందర్‌రావు గారూ! మీ జిల్లాకే అవార్డు వచ్చింది. అది మాత్రం చేతకాదు. మా శ్రీధర్‌బాబు గారు ఎటు వెళ్లారో, వారి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలానికి అవార్డు వచ్చింది. మొన్ననే ఉత్తమ గ్రామాలుగా నేతాజీ దేశ్‌ముఖ్ అవార్డులు రావడం జరిగింది. పెద్దపల్లి జిల్లా ఆదివారంపేట గ్రామానికి, భూపాలపల్లి జిల్లా గంగారం గ్రామానికి, అలాగే కరీంనగర్ జిల్లా తిమ్మాపురం, సుల్తానాపురం గ్రామాలకు అవార్డులు రావడం జరిగింది. నేను ఒకటే అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు ఉపాధి హామీ పథకం గురించి మనందరం ఒకసారి ఆలోచించాలి. చాలా బాగా పనిచేశామని నేను ఇందాకే చెప్పాను. మా శాఖ అధికారులు కూడా బాగా పని చేశారు.

గతంలో ఉపాధి హామీ పథకం క్రింద 11 కోట్ల పని దినాలుంటే వాటిని మా ప్రభుత్వం ఈనాడు 15 కోట్ల పని దినాలకు పెంచడం జరిగింది. ఉపాధి హామీ పథకం అమలులో మనం దేశంలోనే నెంబర్‌వన్ అని కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇవ్వడం జరిగింది. ఇది వాస్తవం. మనం పని చేసి చూపించాం. మా నిధులు (కేంద్రం) అని కొందరు అంటున్నారు. అయితే కానివ్వండి, ఇతర రాష్ట్రాల వారు కూడా ఆ నిధులను సరిగా వాడుకోవద్దని మేము ఏమైనా అంటున్నామా? వేరే రాష్ట్రాల వారు ఎందుకు ఉపయోగించుకోవడం లేదు? మనం చాకచక్యంగా ఒక ప్రణాళిక తయారు చేసుకుని, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలే చేశాం. అది మన హక్కు. అవి కేంద్రం నిధులు అని కొందరు మాట్లాడుతున్నారు. రాష్ట్రానికి వచ్చిన వాటాను మనం ఎక్కువగా వాడుకున్నాం, వేరే రాష్ట్రాలు వాడుకోలేదు. మొన్న కరోన సమయంలో 3 లక్షల 33 వేల కొత్త జాబు కార్డులు ఇచ్చాం. హైదరాబాద్, వరంగల్ పట్టణాలలో ఉన్న వారందరూ కూడా కరోన సమయంలో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి కొత్త జాబు కార్డులు తీసుకుని, ఇప్పుడు గ్రామాల నుండి రమ్మని పిలిచినా రావడం లేదు. అలా మంచిగా తయారయ్యారు. రైతు వేదికలకు డబ్బులు ఖర్చు పెట్టాం. రైతు కల్లాలకు ఖర్చు పెట్టాం. ఒక ప్రణాళికతో వెళ్లాం. ఇది వరకు రైతులు కల్లాలను రోడ్ల మీద పోసేది. మనం దారి వెంట పోతూ ఉంటే అడ్డం పడేది. ఆ రోడ్డు మీద పోసిన కల్లాలతో ప్రమాదాలు జరిగేవి. ఇవ్వాళ ప్రతి రైతు కల్లెం కట్టుకునేటట్లు ఏర్పాటు చేశాం. వారి నాయకత్వంలోనే కల్లాలు జరిగాయి.

మిస్టర్ స్పీకర్:- సమయం దాటిపోతుంది. త్వరగా ముగించండి.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు:- రైతు కల్లాలను కూడా ఏర్పాటు చేసుకున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. నేను చెప్పవలసినని చాలా ఉన్నాయి. సమయం లేదు కాబట్టి తగ్గించి మాట్లాడుతాను. ఆసరా పథకం చాలా పెద్ద పథకం. దయచేసి మనందరం కూడా ఆలోచించాలి. మొన్న హరీష్ అన్న కర్ణాటకు వెళ్లారట. అక్కడ పెన్షన్ ఎంత ఇస్తుందని అడిగితే రూ.500 ఇస్తున్నారని చెప్పారట. గుజరాత్‌లో రూ.700, ఉత్తరప్రదేశ్‌లో రూ.500 పెన్షన్ ఇస్తుంటే, మన తెలంగాణ రాష్ట్రంలో రూ.2,016 పెన్షన్ ఇవ్వడం జరుగుతున్నది.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

పార్టీలకు అతీతంగా పేదలకు ఇచ్చాం. గౌరవ ముఖ్యమంత్రి గారు హృదయం ఉన్న మారాజు కాబట్టి ఇవ్వాళ వికలాంగులకు, భర్త వదిలేసిన భార్యలకు, పెళ్లి చేసుకోకుండా ఉండి పోయిన వారికి, గీత కార్మికులకు, చేనేత కార్మికులకు,

బీడి కార్మికులకు, బోదకాలు ఉన్న వారందరికీ ఆసరా పథకం క్రింద పెన్షన్ ఇవ్వడం జరుగుతోంది. వారు ఒక్క పథకానికైనా ప్రభుత్వాన్ని పొగిడారా? నేను ప్రతిపక్షాలకు రిక్వెస్ట్ చేస్తున్నాను. కొన్నింటిని విమర్శించండి. తప్పులేదు. ఇంతకుముందు సభ్యులు రాజగోపాల్‌రెడ్డి గారు మిషన్ భగీరథ కార్యక్రమాన్ని పొగిడారు. ఎంఐఎం సభ్యులు కూడా పొగిడారు. మన తెలంగాణ రాష్ట్రంలో జరిగే కార్యక్రమాల గురించి ఒకసారి ఆలోచించాలి. నేను దాదాపు 40 సంవత్సరాల నుంచి రాజకీయాలలో ఉన్నాను. ఇక్కడ ఉన్న వారిలో కూడా చాలా మంది ఉండొచ్చు.

రాయపర్తిలో ఒక ముసలమ్మకు నేనంటే బాగా అభిమానం. ఆమె, మా ఎమ్మెల్యే గారు ఈ రోడ్డు వెంటే వెళతారని రోజు రోడ్డు పక్కన కూర్చునేది. నేను రాయపర్తికి వెళ్లినప్పుడల్లా కారు హార్న్ సౌండ్ విని మా ఎమ్మెల్యే గారు వస్తున్నారని గుర్తించేది. ఒక రోజు నేను కారు దిగి ఆ ముసలమ్మ దగ్గరికి వెళ్లి ఏమ్మా! బాగున్నావా, అని పలకరిస్తే, బాగున్నానని ఆమె అంటే, నా జేబులో నుంచి వందో, రెండు వందల రూపాయలో ఇస్తే, సంతోషంగా తీసుకుని వెళ్లేది. కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత నేను మంత్రి అయ్యాను. కాబట్టి ఆ ముసలమ్మ నా ఇంటి దగ్గర వచ్చి కూర్చుంటోంది. ఓ రోజు ఏందమ్మా! ఇక్కడ కూర్చున్నావు అని నేను అడిగితే, ఊరికే మిమ్మల్ని చూద్దామని కూర్చున్నాను అని చెప్పింది. నా జేబులో నుంచి డబ్బులు తీసి ఇవ్వబోతుంటే వద్దు, మా పెద్ద కొడుకు కేసీఆర్ రూ.2000ల పెన్షన్ ఇస్తున్నాడు, అవసరం లేదని చెప్పింది. ఎలా ఉన్నావమ్మా, అని అడిగితే, మా కోడలు చాయి తాగుతావ అత్తా అని పలకరిస్తోంది. మందులు వేసుకున్నావా అని పలకరిస్తోంది. ఈరోజు నా కోడలు నన్ను గౌరవిస్తోంది. కేసీఆర్ గారి దయవల్ల ఆ పెన్షన్ రావడం వల్ల నాకు గౌరవం పెరిగిందని ఆ ముసలమ్మ గర్వంగా ఫీలవుతోంది.

4.40 సా. ఇంకొక ఉదాహరణ చెబుతాను. మాదగ్గర చిన్నమడుగుల అనే గ్రామం ఉంది. ఆ గ్రామ సర్పంచు కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి. ఓటు వేయడానికి తల్లిని బండి మీద తీసుకొచ్చి వదలేసి వెళ్లాడు. ఆమె లోపలికి పోయిన తర్వాత, నాకు కనిపించడం లేదు, నేను కారుకు ఓటెయ్యాలని ఆమె అంటే, అదేమిటి మీ కొడుకు కాంగ్రెస్ పార్టీ కదా అన్నారట. ఏయ్, నా పెద్ద కొడుకు కెసిఆర్, నేను కారుకే ఓటెయ్యాలన్నదట ఆ పెద్దామె. అంటే ఎంత అభిమానం ఉందో చూడండి. పెన్షన్ల వల్ల పేదలు ఎంత లబ్ధి పొందుతున్నారో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని కోరుతున్నాను.

మహిళా గ్రూపులను బలోపేతం చేయాలని వడ్డీలేని రుణాల మంజూరీకి గౌరవ ముఖ్యమంత్రి గారు రూ.3 వేల కోట్లు కేటాయించారు. హరీష్‌రావు గారికి చెప్పారు, రామకృష్ణారావు గారికి చెప్పారు, మా సెక్రటరీకి చెప్పారు. వడ్డీ మాఫీ రాలేదని ఏ మహిళా గ్రూపు వాళ్లు కూడా ఫిర్యాదు చేయకూడదు, వెంటనే అందించే ఏర్పాటు చేయండని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. అంతకు ముందు అక్కడక్కడ కొంత ఆలస్యం జరిగింది. నేను ఎమ్మెల్యేలందరికీ చెబుతున్నాను, దయచేసి మహిళా గ్రూపులను బలోపేతం చేయండి. రుణం ఇప్పించి వదిలేయడం కాదు. పంట అక్కడే పండుతుంది కాబట్టి అన్ని గ్రామాలలో ఆహార శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయండి. ఈ గ్రూపుల తర్వాత పంటలను కొనుగోలు చేసే ఏర్పాటు చేయండి. జనగామ జిల్లాలో మామిడి, సీతాఫలాలను మహిళా గ్రూపుల ద్వారా కొంటున్నాం. వాళ్ల ద్వారా ఆ పళ్లను పెద్ద పెద్ద కంపెనీలకు సప్లై చేస్తున్నాం, ఐస్‌క్రీము తయారు చేసే కంపెనీలకు సప్లై చేస్తున్నాం. లాభం వస్తోంది. మహిళా గ్రూపులకు రుణాలు ఇస్తున్నాం. ఈ గ్రూపులను బలోపేతం చేయాలని మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

మా ఇంజినీరింగ్ వ్యవస్థ గురించి చెప్పాలి. నర్సంపేట నియోజకవర్గం, నల్లబెల్లి జడ్‌పిటిసి మా సుదర్శన్‌రెడ్డి గారి భార్య. ఆ గ్రామానికి 30 ట్రాక్టర్లు ఉచితంగా ఇచ్చాం. హుస్నాబాదు నియోజకవర్గం, గట్టునర్సింగాపురానికి భాస్కర్‌రావు గారు రూ.3 కోట్లు ఇచ్చారు. అలా చాలా మంది ఇచ్చారు. మా దమ్మన్నపేట గ్రామానికి నర్సింహారెడ్డి గారు

పల్లె ప్రగతి కార్యక్రమంలో రూ.25 కోట్లు ఇచ్చారు. కాపులపర్తి ఇంతకు ముందున్న సిఎండి గోపాల్‌రావు గారి ఊరు. అక్కడున్న ఉద్యోగులు తమ ఒకరోజు జీతం ఆ గ్రామాభివృద్ధికి ఇచ్చారు. మా తమ్ముడే అక్కడ సర్పంచు. సిద్ధిపేట జిల్లా, పెద్దపల్లిలో హరీష్ రావు గారు ఇంటింటికీ గుంతలు పూర్తి చేశారు. యాదాద్రి భువనగిరికి వెళ్లి చూసి రండి. అక్కడ కలెక్టర్‌గారు కృషి చేశారు, ఇక్కడ మా చెల్లెలు కూడా ఉంది. సునీతగారు పిలిస్తే వెళ్లాను. అమెరికా మరియు ఇతర విదేశాలలో స్థిరపడిన పూర్వవిద్యార్థులతో ఒక కమిటీ వేసి, వారి సహకారంతో ఆ స్కూలును డెవలప్ చేశారు, మొత్తం రంగులు వేసి, చాలా ఆదర్శంగా చేశారు. దాతలు ఫోటోలు కూడా పెట్టారు. ప్రతి ఒక్కరూ రెస్పాండ్ అయ్యారు. నాకు సంబంధం లేదు కానీ చెబుతున్నాను. సబితా ఇంద్రారెడ్డి గారి శాఖ క్రిందకు వస్తుంది. అన్ని స్కూల్స్‌లో ఆవిధంగా ఇంప్లిమెంటు చేయాలని నా రిక్వెస్ట్. గజ్వేల్ నియోజకవర్గం, పెద్దపల్లి మండలం, మల్కాపూర్‌కి వెళ్లి అక్కడ జరిగిన శ్రమదానం నేను చూశాను. పార్కు డెవలప్‌మెంటు కానీ అంతా బాగా చేశారు. ధర్మారెడ్డి గారి నియోజకవర్గంలోని గీసుకొండ మండలం, మర్యాపురంలో బాల్‌రెడ్డిగారు బాగా చేశారు. ఆంతకు ముందు గంగదేవపల్లి గురించి చెప్పేవారు. సిద్దిపేట జిల్లా, ఇబ్రహీంపట్నంలో చాలా బాగా చేశారు. అక్కడ ఎన్నో ఆదర్శ గ్రామాలున్నాయి.

మిషన్ భగీరథ విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. రూ.45వేల కోట్లు ఖర్చు చేసి, కృష్ణా గోదావరి నీళ్లను ఇంటింటికీ నల్లా ద్వారా ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి గారు సంకల్పించారు. దాని ఖర్చును రూ.39 వేల కోట్లకు తగ్గించాం. ఒక్క రూపాయి తీసుకోకుండా ఇంటింటికీ మంచినీళ్లు ఇచ్చాం. దాన్ని మీరు గుర్తుపెట్టుకోవాలి. అదే వేరే రాష్ట్రాలలో నల్లాకు పన్ను వేశారు. మన రాష్ట్రంలో గోదావరి, కృష్ణా నదుల నీళ్లను ఫిల్టర్ చేసి ఇస్తున్నాం. మనం ఈ సభలో తాగుతున్న ఈ బాటిల్ నీళ్లకన్నా మంచివి మిషన్ భగీరథ నీళ్లు. ఈ నీళ్లలో మినరల్స్ ఎక్కువ వున్నాయి. ఇక్కడ తప్పని పరిస్థితుల్లో బాటిల్ నీళ్లు తాగుతున్నాం. గ్రామాలలో అందరూ మిషన్ భగీరథ నీళ్లు తాగేలా గౌరవ సభ్యులు చొరవ తీసుకోవాలి. ఆరోగ్యం మంచిగా ఉంటుంది. చాలా మందికి ఈ నీళ్లు తాగిన తర్వాత మోకాళ్ల నొప్పులు, చేతుల నొప్పులు పోతున్నాయి. ఈ స్కీము టేకప్ చేయడం వల్ల నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ బాధ తొలగిపోయిందని పార్లమెంటులో కేంద్ర మంత్రి చెప్పారు. తెలంగాణ జిల్లాల్లో బాగా చేశారని అవార్డులు ఇచ్చారు. నేను గతంలో కూడా చెప్పాను. నాకు వచ్చినన్ని అవార్డులు ఏ డిపార్టుమెంటులో రాలేదు. గ్రామ పంచాయతీల గురించి , పరిశుభ్రత గురించి, మిషన్ భగీరథ గురించి అవార్డులు వచ్చాయి. నేను పోగానే సెంట్రల్ మినిస్టర్ శాలువా కప్పుతారు. ఏదో ఒక అవార్డు ఇస్తున్నారు. జల్ జీవన్ మిషన్‌లోనైతే మొత్తం తెలంగాణ గురించే చెబుతున్నారు. చాలా సంతోషపడుతున్నాం. ఇలా పొగడితే మాకు కొంత ఉత్సాహం వస్తుంది, అందులో తప్పు లేదు. మన పని తీరును చూసి సంతోషపడుతున్నారు, పొగడుతున్నారు. కానీ డబ్బులు ఇవ్వాలని రిక్వెస్టు చేస్తున్నాను. మిషన్ భగీరథ నిర్వహణకు రూ.2 వేల కోట్లు ఇవ్వమని అడిగాం, ఇవ్వడం లేదు. సెంట్రల్ టీము వచ్చింది, వేరే రాష్ట్రాల మంత్రులు వచ్చారు, అందరూ వచ్చి మన మిషన్ భగీరథ స్కీమును చూసి వెళ్లారు. ప్రధానమంత్రి గారు కూడా చాలా మెచ్చుకున్నారు. మన స్కీమును ఆదర్శంగా తీసుకొని, జల్ జీవన్ మిషన్ అని పేరు పెట్టి దేశమంతటా అమలు చేస్తున్నారు. మన స్కీముకి, వాళ్లస్కీముకి తేడా చెప్పాలి. మనం కృష్ణా, గోదావరి నదుల్లో ప్రవహించే వర్షపు నీటిని ఇస్తున్నాం, వాళ్లు ఇస్తున్నది బోర్ వాటర్. బోర్ వేసి ట్యాంకులు కట్టి, ఆ నీటినే ఇంటింటికి ఇస్తున్నారు. మనవి వర్షపు నీళ్లు, మనం వాటిని ఫిల్టర్ చేసి ఇస్తున్నాం. ప్రతి మీటింగులో పొగడుతున్నారు, అవార్డుల మీద అవార్డులు ఇస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం గురించి, నల్గొండ జిల్లా గురించి మొన్న పార్లమెంటులో చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఫ్లోరైడ్ బాధ లేని జిల్లా నల్గొండ జిల్లా అని ప్రకటించారు. చాలా గర్వపడుతున్నాను. పని చేసే వారిని మెచ్చుకుంటే ఉత్సాహం వస్తుంది. కానీ నిధుల విషయంలో ఎంత పక్షపాతం చూపించారో చూడండి. అస్సాం చిన్న రాష్ట్రం, అక్కడ జల్ జీవన్ మిషన్ అసలు మొదలే కాలేదు,

ఆ రాష్ట్రానికి రూ.1600 కోట్లు ఇచ్చారు. బీహార్‌లో 5శాతం పనులు అయ్యాయి, రూ.1800 కోట్లు ఇచ్చారు. కర్ణాటకకు రూ.1100 కోట్లు, మధ్యప్రదేశ్‌కి రూ.1200 కోట్లు, మహారాష్ట్రకి రూ.1800 కోట్లు, రాజస్థాన్‌కి రూ.2500 కోట్లు, ఉత్తరప్రదేశ్‌కి రూ.2800 కోట్లు ఇచ్చారు. పశ్చిమ బెంగాల్‌కి రూ.1600 కోట్లు ఇచ్చారు, అక్కడ పనులే మొదలు కాలేదు. గుజరాతులో పనులన్నీ పూర్తయ్యాయి, దానికి అమౌంట్ ఇచ్చారు, మనకంటె ముందే అక్కడ పనులు పూర్తయ్యాయి. మన రాష్ట్రానికి రూ.412 కోట్లయితే కేటాయించారు కానీ ఇచ్చింది రూ.84 కోట్లు మాత్రమే.

4.50 సా. నేను మిమ్మల్నందరినీ రిక్వెస్ట్ చేస్తున్నదేమంటే "మిషన్ భగీరథ" గురించి నేను ఎమ్మెల్యేలందరికీ లెటర్లు రాశాను. మా అధికారులకు కూడా చెప్పాను. ఎక్కడైనా చిన్న చిన్న ఇబ్బందులుంటే సర్పంచులే రెవ్యూ మీటింగులు పెట్టుకొని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నడపాలని అధికారులకు కూడా చెప్పాను. ఎక్కడైనా నిధుల కొరత ఉంటే రిపోర్టు పంపమని చెప్పడం జరిగింది. "మిషన్ భగీరథ"కు సంబంధించి వంద శాతం పనులు చేసినా చిన్న చిన్న సమస్యలు అక్కడక్కడ ఉంటాయి. అది రెగ్యులర్ స్కీం కావడమే కాకుండా చాలా పెద్ద స్కీం కాబట్టి అక్కడక్కడ ఇబ్బందులు అవుతుంటాయి. వాటిని కూడా సరిచేసే ఏర్పాటు చేద్దాం. ఎమ్మెల్యేలందరూ ఈ ఎండాకాలంలో చొరవ చూపి రెవ్యూ మీటింగులు పెట్టాలి. "మిషన్ భగీరథ" ఫెయిల్ అయిందని ఎక్కడా మాట్లాడే అవకాశం రావద్దు. మీకు ఇప్పటికే లెటర్లు రాశాం కాబట్టి ఎక్కడైనా ఇబ్బంది ఉంటే నాకు లెటర్ రాయండి. మేం వెనువెంటనే ఆ సమస్యను పరిష్కరిస్తాము. కానీ ప్రతిపక్ష సభ్యులు మేం రాసిన లెటర్‌కు రిప్లై రాయకుండా బజార్లలో మాట్లాడటం భావ్యం కాదు. మీరు రెవ్యూ మీటింగు పెట్టి ఫలానా దగ్గర ఫలానా ఇబ్బంది ఉన్నదనేది మా అధికారులతో రెవ్యూ చేసి నాకు మొత్తం రిపోర్టు ఇస్తే నేను సరిచేయించే ఏర్పాట్లు చేస్తాను.

గతంలో ఇదే సభలో రాజగోపాల్‌రెడ్డి గారు "మిషన్ భగీరథ" సమస్య గురించి మాట్లాడితే వెంటనే నేను నల్గొండకు వెళ్లి వారిని కూర్చోబెట్టి మాట్లాడి చిన్న చిన్న పొరపాట్లు ఉంటే సరిచేయించడమే కాకుండా కొన్ని నిధులు కావాలంటే కూడా ముఖ్యమంత్రి గారితో మాట్లాడి ఫండ్స్ ఇచ్చి టెండర్లు కూడా పిలిచారు. రాజగోపాల్‌రెడ్డి సభలో లేవనెత్తిన ఇబ్బందులకు సంబంధించి నన్ను అక్కడికి వెళ్లి సమస్యను పరిష్కరించమని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. అలాగే భట్టి విక్రమార్క గారు కూడా మాట్లాడితే వారి దగ్గరికి కూడా నేను వెళ్లి అధికారులతో చర్చించి సమస్యలన్నింటిని సరిచేయించడం జరిగింది. కాబట్టి ఎక్కడైనా సమస్యలుంటే మా దృష్టికి తీసుకురండి.

"మిషన్ భగీరథ"ను మన దేశంలోనే నెంబర్ వన్‌గా చేశారని అన్ని రాష్ట్రాలు మెచ్చుకుంటున్నాయి. ఏదో కావాలని రాజకీయం చేయడం కోసం మన రాష్ట్రాన్ని మనమే కించపర్చుకునేటట్లు మాట్లాడొద్దని కోరుతున్నాను. "మిషన్ భగీరథ" పథకాన్ని చాలా పటిష్టంగా అమలు చేయడానికి ఆర్థిక ఇబ్బంది ఉన్నా చేస్తున్నాము.

కొంత మంది సభ్యులు పెన్షన్‌ల గురించి అడిగారు. సోదరి రేఖా నాయక్ గారు చాలా బాగా మాట్లాడారు. అదే తీరుగా అంజయ్య యాదవ్ గారు కూడా పెన్షన్‌ల గురించి మాట్లాడారు. సండ్ర వెంకట వీరయ్య గారు కూడా "మిషన్ భగీరథ" పైప్‌లైన్‌లతో బాటు ఇంకా కొన్ని విషయాల గురించి మాట్లాడారు. సైదిరెడ్డి గారు మాట్లాడారు. రఘునందన్ గారు కూడా మాట్లాడుతూ కొత్త మండలాలకు కొత్త జిల్లా పరిషత్తులైనందున వాటికి కొత్త భవనాలు కావాలని అడిగారు. పెన్షన్‌ల గురించి కూడా చాలా మంది ఎమ్మెల్యేలు చెప్పారు. పెన్షన్‌లకు సంబంధించి కోనా పీరియడ్‌లో మనం ముందుకు పోలేకపోయామనేది సభ్యులందరికీ తెలుసు. దానిని ఏ విధంగా చేయాలనేది ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తున్నారు. దాని గురించి అతి త్వరలో నిర్ణయం తీసుకుంటాం.

రాజగోపాల్‌రెడ్డి గారు సర్పంచుల సమస్యల గురించి, గ్రామ పంచాయతీల భవనాల గురించి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కొన్ని నిధులు రావాల్సి ఉన్నాయి, వాటికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కలిపి పంచాయతీ భవనాలను

పూర్తిచేయాలని ముఖ్యమంత్రి గారు కూడా ఆదేశించారు. అదే విధంగా సర్పంచులు, కార్యదర్శులను నేను రిక్వెస్ట్ చేసేదేమంటే వారు బాగా పని చేస్తున్నారు, వారికి చిన్న చిన్న ఇబ్బందులుంటే వాటిని కూడా సాల్వ్ చేశాము. కొంత మందికి డబ్బులు రాలేదని సభ్యులు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు కొంచెం ఆలస్యమవుతున్నాయి. వైకుంఠ ధామాలు మొదలైన వాటికి వెయ్యి కోట్ల రూపాయలు రావాల్సి ఉంటే ఈ మధ్యనే రూ.300 కోట్లు వచ్చాయి. ఈ నిధులు మనకు రెగ్యులర్‌గా వచ్చే నిధులు అయినప్పటికీ బాగా ఆలస్యమవుతున్నాయి. అయినా ముఖ్యమంత్రి గారు చెప్పిందేమంటే సర్పంచులకు గానీ ఇతరులకు గానీ ఇబ్బంది కాకుండా గ్రామపంచాయతీ నిధులు గతంలో డిపిఓ పర్మీషన్ తీసుకొని వాడుకోవడానికి కేవలం లక్ష రూపాయల వరకే అవకాశం ఉండేది. డీపీఓ గానీ కలెక్టర్ గానీ జేపీ వంటి వారెవరి పర్మీషన్ లేకుండా నిధులు వాడుకునేందుకు వీలుగా ఫైల్ సిద్ధం చేసి పెట్టమన్నారు, పైల్‌ను కూడా పెడుతున్నాం. దీని ప్రకారం ఆ గ్రామ పంచాయతీలో కేంద్రం నుంచి వచ్చే డబ్బులు పడేవరకు వాడుకోవచ్చని డీపీఓలకు కూడా ఆదేశాలిస్తాము. మా అధికారులు కూడా ఇక్కడే ఉన్నారు. గ్రామంలో యాభై లక్షలు, నలభై లక్షలు మన ఫండ్స్ ఉన్నాయి. కొన్ని గ్రామాలలో కోటి రూపాయల వరకు ఉన్నప్పటికీ వాటిని వాడుకునే అవకాశం లేదు. కానీ రాబోయే రెండు, మూడు రోజుల్లోనే ఎంతైనా వాడుకోవచ్చనే ఆదేశాలిచ్చే ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఈ చర్చలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

MR.SPEAKER:- I request the Minister for Roads & Buildings & Legislative Affairs to give reply on Demand for Grants State Legislature and also Demand for Roads & Buildings & Ports.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ):- అధ్యక్షా, ఈరోజు ఆర్ అండ్ బి మరియు లెజిస్లేచర్ పద్దులపై జాఫర్ హుస్సేన్ గారు, సండ్ర వెంకట వీరయ్య గారు, అంజయ్య యాదవ్ గారు, సైదిరెడ్డి గారు, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గారు, రఘునందన్‌రావు గారు, శ్రీధర్‌బాబు గారు, మనోహర్‌రెడ్డి గారు, రోహిత్‌రెడ్డి గార్లు మాట్లాడుతూ వారి అభిప్రాయాలను సభ ముందు ఉంచినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రోడ్లు అనేవి ప్రగతికి చిహ్నం. ఏ ప్రాంతంలోనైతే రోడ్డు నెట్‌వర్క్ బాగుంటుందో ఆ ప్రాంతం అభివృద్ధి చెందడమే కాకుండా అక్కడి ప్రజల నాగరికత కూడా పెరుగుతుంది. అందుకే గౌరవ ముఖ్యమంత్రి గారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వెంటనే ఈ రాష్ట్రంలోని రోడ్ల అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో ఓవరాల్‌గా ఆర్ అండ్ బి కింద 31,997 కిలోమీటర్ల రోడ్లు ఉన్నాయి. దీంట్లో స్టేయిట్ రోడ్లకు సంబంధించి 28,087 కిలోమీటర్లు కాగా వీటిలో స్టేట్ హైవేస్ 2వేలా 87 కిలోమీటర్లు, మెయిన్ డిస్ట్రిక్ట్ రోడ్లు 11,631 కిలోమీటర్లు, మండలాల నుంచి గ్రామాలకు వచ్చే రోడ్లు 14,363 కిలోమీటర్లు, అట్లాగే నేషనల్ హైవేస్‌లో 3,910 కిలోమీటర్లు ఉంటే దీంట్లో ఆర్ అండ్ బి పర్యవేక్షణలో ఒక వెయ్యి 637 కిలోమీటర్లు , నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా పర్యవేక్షణలో 2,273 కిలోమీటర్లు ఉన్నాయి.

5.00 సా. అధ్యక్షా, గత ఆరు సంవత్సరాలుగా నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధతో ఒక కాంప్రహెన్సీవ్ ప్లాన్‌ని తీసుకొని రాష్ట్రంలోని రోడ్ల అభివృద్ధి కొరకు ముందుకు పోతున్నారు. స్టేయిట్ రోడ్స్ విభాగంలో 9,634 కిలోమీటర్ల రోడ్ల కొరకు రూ.14,438 కోట్లు మంజూరు చేసుకోగా, వాటిలో ఇప్పటికే 6,786 కిలోమీటర్ల రోడ్ల పని వంద శాతం పూర్తయింది, ఇంకా కొన్ని పనులు జరుగుతున్నాయి. అందుకుగానూ, ఇప్పటికే రూ.10,979 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

అట్లాగే, బ్రిడ్జీల విషయంలో - 552 బ్రిడ్జీలను నిర్మించుకోవడానికై రూ.2,980 కోట్లు మంజూరు చేసుకొని ఇప్పటికే రూ.1457 కోట్లతో 430 బ్రిడ్జీలను వంద శాతం పూర్తి చేసుకున్నాం. మిగతా బ్రిడ్జీల పనులు నడుస్తున్నాయి.

ఈ ఆరు సంవత్సరాల కాలంలో 9,533 కిలోమీటర్ల పాత రోడ్లు రెన్యువల్ చేయడానికై రూ.3146 కోట్లు మంజూరు చేసుకోవడం జరిగింది. అందులో ఈరోజుకి రూ.1,896 కోట్ల ఖర్చుతో 6580 కిలోమీటర్ల పనులు వంద శాతం పూర్తయ్యాయి. అట్లా మొత్తంగా ఈ ఆరు సంవత్సరాల కాలంలో స్ట్రేయిట్ రోడ్స్ విభాగంలో రూ.20,564 కోట్లు మంజూరు చేసుకొని చాలా పనులు పూర్తి చేయడం జరిగింది, ఇంకా కొన్నిపనులు జరుగుతున్నాయి. ఇందులో ఈరోజుకి రూ.14,107 కోట్లు గుత్తేదారులకు చెల్లించడం జరిగింది.

అట్లాగే, సిఆర్ఎఫ్ (సెంట్రల్ రోడ్ ఫండ్) విభాగం అని ఉంటుంది. ఇందులో చేసే పనులకిగాను పూర్తిగా వందశాతం నిధులు కేంద్ర ప్రభుత్వం రీఇంబర్స్‌మెంట్ చేస్తుంది. ఈ విభాగంలో 2,387కిలోమీటర్ల పనులు చేయడానికై రూ.2,436 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఇందులో ఇప్పటికే ఈరోజుకి రూ.1624 కోట్ల ఖర్చుతో 1800 కిలోమీటర్లపనులు వంద శాతం పూర్తి చేసుకోవడం జరిగింది. ఇంకా మిగతా పనులు జరుగుతున్నాయి. అట్లాగే, ఎల్‌డబ్లూఈ (LWE - Left Wing Extremist Scheme) స్కీంలో రోడ్లకోసం రూ.380 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అలాగే, ఆర్ఒబి, ఆర్‌యుబి విభాగంలో ఇప్పటికే రూ.311కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఇక్కడ ఈ ఆర్ఒబి, ఆర్‌యుబి విభాగంలో నిధుల శాతం చూస్తే, కేంద్ర ప్రభుత్వం 40 శాతం నిధులు చెల్లిస్తే, రాష్ట్ర ప్రభుత్వం 60 శాతం నిధులు చెల్లించి ఖర్చు చేయాల్సి ఉంటుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు 32 ఆర్ఒబిలు, ఆర్‌యుబిలు ఉంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాకా ఈ ఆరు సంవత్సరాల కాలంలో 21 ఆర్ఒబి, ఆర్‌యుబిలు పూర్తి చేసుకోవడం జరిగింది, ఇంకా 11 ఆర్ఒబి, ఆర్‌యుబిల పనులు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి.

భవన నిర్మాణ విషయంలో చూస్తే, గౌరవ ముఖ్యమంత్రి గారు వినూత్నమైన భవనాలు నిర్మిస్తున్నారు. ఇప్పటికే, 55లక్షల ఎస్ఎఫ్‌టిల రెసిడెన్షియల్ భవనాలు, 58లక్షల ఎస్ఎఫ్‌టిల నాన్ రెసిడెన్షియల్ భవనాలు రోడ్లు భవనాల శాఖ పరిధిలో ఉన్నాయి. అంటే దాదాపు కోటి పదమూడు లక్షల ఎస్ఎఫ్‌టిలు రోడ్లు రోడ్లు, భవనాల శాఖ పరిధిలో ఉన్నాయి. ఇవి కాకుండా ఈ దేశంలో ఎక్కడా కూడా లేని విధంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలు నిర్మించడం జరుగుతుంది. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు క్యాంప్ కార్యాలయాలు ఉండాలని గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఈ ఆలోచన చేయలేదు. 119 నియోజకవర్గాల్లో ఒక్కొక్క నియోజకవర్గ క్యాంప్ కార్యాలయ నిర్మాణానికి ఒక్కొక్క కోటి చొప్పున రూ.119 కోట్లు మంజూరు చేసుకోవడం జరిగింది. అందులో 97 కార్యాలయాల నిర్మాణం ప్రారంభించంగా, 89 పూర్తయ్యాయి, 8 పురోగతిలో ఉన్నాయి, ఇంకా 7కి సైట్ దొరకలేదు. హైదరాబాద్‌లో స్థలం సమస్య ఎక్కువ ఉంటుందని, హైదరాబాద్ పరిధిలోని శాసనసభ సభ్యులకి ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోనే ఇవ్వడం జరిగింది.

అట్లాగే, Integrated District Collector Complexes అని ప్రతి జిల్లాకు ఒక కలెక్టర్ కాంప్లెక్స్‌ని గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్మిస్తున్నారు. ఈ విషయంలో కూడా దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇటువంటి ఆలోచన చేయలేదు. ఎవరైనా వ్యక్తి, ఏవైనా పనుల మీద ఆ జిల్లా హెడ్ క్వార్టర్‌కు వస్తే, అన్ని కార్యాలయాలు కూడా ఒకటే గొడుగు క్రింద ఉండాలని, ప్రజల ముంగిట పరిపాలన ఉండాలని అలాగే కలెక్టర్లకి అదే కాంప్లెక్స్‌ల్లో నివాస గృహాలు ఉండాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా 25 జిల్లాల్లో 25 కలెక్టర్ కార్యాలయాలతో పాటు 20 నివాస గృహాలు కూడా నిర్మించడానికై రూ.1533 కోట్లు మంజూరు చేసుకోవడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఇప్పటికే 12 కలెక్టర్ కార్యాలయాలు పూర్తయ్యాయి. 8 కలెక్టర్ కార్యాలయాల నిర్మాణం 70 శాతం పూర్తయింది. 5 కలెక్టర్ కార్యాలయాలు 50 శాతం పూర్తయ్యాయి. వీటికి అదనంగా కరీంనగర్, ములుగు, నారాయణపేట 3 కలెక్టర్ కార్యాలయాల నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం జరిగింది.

అట్లాగే, దళిత బిడ్డల క్యారీర్ మేకింగ్ కోసం, నాలెడ్జ్ ఎక్స్ఛేంజ్ చేసుకోవడానికని, మంచి లైబ్రెరీతో, ట్రైనింగ్ రూమ్స్‌తో ఆడిటోరియమ్స్‌తో అనేక రకాల సదుపాయంతో సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ అని హైదరాబాద్‌లోని బోరబండలో ఒక గొప్ప భవనాన్ని నిర్మించుకోవడం జరుగుతోంది. 67,000 ఎస్ఎఫ్‌టిలలో రూ.26.10 కోట్లతో నిర్మించడం జరుగుతోంది. అది దాదాపు పూర్తి దశకు వచ్చింది, దానిని తొందరలోనే ప్రారంభోత్సవం చేసుకుంటాం. దళిత బిడ్డలు వారి క్యారీర్‌లో గొప్పగా సెటిలయ్యేందుకు ఒక వేదిక ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి గారు భావిస్తున్నారు.

అధ్యక్షా, ఈ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరివో త్యాగాలున్నాయి. ఎంతోమంది అమరవీరులయ్యారు. గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో, ఇంత ఉజ్వలంగా, దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా మన రాష్ట్రం పరిడవిల్లుతుందని అనడంలో ఏమాత్రం అనుమానం లేదు. మనం అనుక్షణం ఆ అమరవీరులను జ్ఞాపకం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని గౌరవ ముఖ్యమంత్రి గారు ఎల్లప్పుడు భావిస్తారు. కాబట్టి, తెలంగాణ అమరవీరుల స్మారకార్థం ఒక గొప్ప కట్టడం ఉండాలని వారు భావించి హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ నడిబొడ్డున, సచివాలయ కార్యాలయం ఎదురుగా గొప్ప స్మారకం నిర్మిస్తున్నాం. నూరు, నూటయాభై కోట్లు ఖర్చయినా పరవాలేదని ఆ కట్టడం ప్రపంచం అబ్బురపడే విధంగా ఉండాలని వారు భావిస్తున్నారు. ఎక్కడా ఏ అమరవీరులకు కూడా దొరకనంత గౌరవం తెలంగాణ అమరవీరులకు దొరకాలని చెప్పే భావనలో ఆ స్మారకాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు డిజైన్ చేసించి దానిని కట్టిస్తున్నాం.

వారి ఉద్దేశం ఏమిటంటే, విదేశీ ప్రముఖులెవరైనా డిల్లీకి వస్తే గాంధీజీకి నివాళులు అర్పించడానికి బాపుఘాట్‌కు ఎలా అయితే వెళుతారో, అట్లా ఈ రాష్ట్రానికి ఎవరు వచ్చినా సరే, ఒక పద్ధతి డెవలప్ కావాలనే ఉద్దేశ్యంతో వచ్చిన వారు అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లి నివాళులు అర్పించాలనే ఉద్దేశంతో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో దీనిని తీర్చిదిద్దుతున్నాం. 60, 70 శాతం పనులు పూర్తయ్యాయి. ఇది కూడా చాలా గొప్పగా ఉండబోతున్నది. అంటే, అమెరికాలో గానీ, రష్యాలో గానీ ఈ, ఈ భవనాలు ఉన్నాయని ఎలా అయితే చెప్పుకుంటామో ఆ మాదిరిగానే భారతదేశం, తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌లో తెలంగాణ అమరవీరుల స్మారకం కట్టడం ఒకటుందని చెప్పుకునేట్లుగా ఇది రూపొందుతుందని తెలియజేస్తున్నాను.

అట్లాగే, ప్రెస్ మిత్రుల కోసం ఒక భవనాన్ని నిర్మించడం జరుగుతోంది. అందులో ట్రైనింగ్ సెంటర్స్‌తో ఆడియో విజువల్ రూమ్స్, ఆడిటోరియమ్స్, లైబ్రెరీ. ఇట్లా అన్ని రకాల వసతులతో కూడినటువంటి 30,000 ఎస్ఎఫ్‌టిల్లో రూ.15 కోట్లతో ప్రెస్ అకాడమీ పేరుతో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో నాంపల్లిలో మంచి భవనం రూపుదిద్దుకొంటుంది.

అట్లాగే, కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర సచివాలయ భవన నిర్మాణం ప్రపంచం అబ్బురపడేలా అన్ని వసతులతో, అన్ని సౌకర్యాలతో వంద సంవత్సరాలకు సరిపడా వసతులతో కూడిన భవన నిర్మాణం ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు భావిస్తున్నారు. ఈ భవన నిర్మాణ పనులు కూడా ప్రారంభించడం జరిగిందని తెలియజేస్తున్నాను.

5.10 సా. ఈ సచివాలయ నూతన భవన నిర్మాణాన్ని రూ.616 కోట్లు వెచ్చించి, 7 లక్షల స్క్వేర్ ఫీట్ల విస్తీర్ణంలో గొప్పగా కట్టాలని ముఖ్యమంత్రిగారు భావిస్తున్నారు. ఇది కూడా ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో, ముఖ్యమంత్రిగారి డైరెక్షన్‌లో భారతదేశంలో చెప్పుకోదగ్గ కట్టడంగా ఈ సచివాలయ భవనం రూపుదిద్దుకోబోతున్నది. ఐదువందల నుండి ఎనిమిది వందల వరకు కార్ పార్కింగ్ స్పేస్‌తో తయారవుతుంది. ఇప్పటికే దాదాపు గ్రౌండ్ లెవెల్ వరకు పనులు జరిగాయి. ఈ సెక్రటేరియట్ భవనాన్ని సంవత్సరం లోపల పూర్తిచేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశించడం జరిగింది. ఇప్పటికే రెండు నెలలు పూర్తయింది. ఇంకొక పది నెలల్లో పూర్తి చేయడానికి మా ఆర్ అండ్ బి

డిపార్టుమెంటు ఆర్కిటెక్ట్‌ల సహాయంతో అన్ని ప్రణాళికలు రూపొందించుకుని ముందుకుపోతున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈ కట్టడాల కోసం, ఈ భవనాల కొరకు గత ఆరు సంవత్సరాల కాలంలో, సెక్రటేరియట్ బిల్డింగ్ కాకుండానే, మొత్తం 1850 కోట్ల రూపాయలను మంజూరు చేసుకుని ఇప్పటికే దాదాపు రూ.800 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆర్ అండ్ బి డిపార్టుమెంట్‌లో ఇప్పటికే రూ.14,829 కోట్లు ఖర్చుచేయడం జరిగిందని తమరి ద్వారా నేను గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఎల్.డబ్ల్యు.సిఆర్ఎఫ్ కలుపుకుంటే ఈ తెలంగాణ రాష్ట్రంలో ఈ ఆరు సంవత్సరాల కాలంలో 17 వేల కోట్ల రూపాయల క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ మా ఆర్ అండ్ బి డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో ఖర్చుచేయడం జరిగిందని నేను తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

2014కి ముందు తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ ప్రాంతంలో ఏ సంవత్సరంలో కూడా వెయ్యి, పన్నెండు వందల కోట్ల రూపాయల కంటే ఎక్కువ ఈ ఆర్ అండ్ బి డిపార్టుమెంటు ఖర్చు చెయ్యలేదు. కాని ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత దాదాపు రూ.17 వేల కోట్లు ఈ రోజు మనం ఖర్చు పెట్టాము. ఇంకొక రెండు,మూడు వేల కోట్ల రూపాయల పనులు పురోగతిలో ఉన్నాయి. అంటే సంవత్సరానికి మూడువేల కోట్ల రూపాయలు ఖర్చుతో ఈరోజున ఆర్ అండ్ బి డిపార్టుమెంటు ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నాయి. అందుకు ఈ సందర్భంగా నేను మా ఆర్ అండ్ బి డిపార్టుమెంట్‌లో పనిచేస్తున్న ఇంజనీర్స్‌ని, ఇఎన్‌సిలను, మా సెక్రటరీగారిని అభినందిస్తూ, నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

ఇక బడ్జెట్ విషయానికి వస్తే, కేటాయించబడిన మొత్తం బడ్జెట్ రూ.8,594.34 కోట్లు. ఇందులో సెక్రటేరియట్ భవన నిర్మాణ ఖర్చు రూ.650 కోట్లు, ఆర్టీసి లోన్ రీపేమెంట్ కొరకు రూ.571.36 కోట్లు, ఆర్టీసికి సహాయం క్రింద రూ.1500 కోట్లు ఈ పద్దులోనే కేటాయించబడింది. ఇందులో స్టేట్ రోడ్స్ డిపార్టుమెంటు కోసం రూ.2,742 కోట్లు కేటాయించబడింది. ఇందులో ప్లాన్‌లో రూ.1845 కోట్లు, నాన్‌ప్లాన్ క్రింద రూ.832 కోట్లు, సిఆర్ఎఫ్ కొరకు రూ.188 కోట్లు, అలాగే నేషనల్ హైవే ల్యాండ్ అక్విజిషన్ కొరకు రూ.75 కోట్లు, రీజినల్ రింగ్ రోడ్డు కొరకు రూ.750 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ మధ్యనే ఈ రీజినల్ రింగ్ రోడ్డుని కేంద్ర ప్రభుత్వం నేషనల్ హైవే క్రింద డిక్లేర్ చేయడం జరిగింది. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇటువంటి ఆఫర్ కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదు. ఎందుకంటే ఈ రీజినల్ రింగ్ రోడ్డు మనకు అవసరం కాబట్టి, ఈ హైదరాబాద్ నగరానికి మరొక రింగ్‌రోడ్ కావాలని గౌరవ ముఖ్యమంత్రిగారు బలంగా విశ్వసిస్తున్నారు కాబట్టి, దానికి అవసరమయ్యే అనుమతుల కొరకు నేషనల్ హైవేస్ వారు కొద్దిగా మెనకా,ముందు చేస్తుంటే, ముఖ్యమంత్రిగారు ప్రోగ్రెసివ్‌గా, అగ్రెసివ్‌గా ఒక అడుగు ముందుకు వేసి, భూసేకరణకు ఎంత ఖర్చవుతుందో అందులో యాభై శాతం మేము భరిస్తామని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసి మరీ ఈ రీజినల్ రింగ్ రోడ్డుని మనం సాధించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నేను కేంద్ర ప్రభుత్వానికి, అలాగే గౌరవ ముఖ్యమంత్రిగారికి నా శాఖ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. రూ.750 కోట్లను ఈ బడ్జెట్‌లో ఇందు కొరకు కేటాయించబడిందని ఈ సందర్భంగా నేను తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

అలాగే రూరల్ రోడ్స్ విభాగంలో రూ.169.84 కోట్లు, వామపక్ష తీవ్రవాద నిరోధక పథకం క్రింద రూ.300 కోట్లు, రైల్వే భద్రత పనుల క్రింద రూ.550 కోట్లు, పి.పి. ప్రాజెక్టుల కొరకు రూ.52 కోట్లు కేటాయించడం జరిగింది. నేను ఇంతకుముందు చెప్పినట్లు భవనాల నిర్మాణాలు అన్నీ కూడా పురోగతిలో ఉన్నాయి. ఇవన్నీ కూడా పూర్తి కావడానికి రూ.1472 కోట్లు కేటాయించుకోవడం జరిగింది. అలాగే అడ్మినిస్ట్రేషన్‌కి రూ.193 కోట్లు, ఏవియేషన్ కార్పొరేషన్ అండ్ అకాడమీకి రూ.34.5 కోట్లు, తెలంగాణ రాష్ట్రంలో ఆరు కొత్త విమానాశ్రయాల స్ట్రిప్స్ కావాలని ముఖ్యమంత్రిగారు

భావిస్తున్నారు. వాటి కొరకు నేడు ఒక హెడ్‌ని క్రియేట్ చేసుకుని, రూ.50 కోట్లు కేటాయించుకున్నాం. కేంద్ర ప్రభుత్వం నుండి మనకు ఇంకా పర్మిషన్స్ రాలేదు. అనుమతులు రాగానే, పనులు మొదలుపెట్టుకోవడానికి వీలుగా రూ.50 కోట్లు కేటాయించుకున్నాము. ఇలా మొత్తం రూ.8,594.34 కోట్లు ఆర్. అండ్ బి. డిపార్టుమెంటు కొరకు ప్రతిపాదించుకోవడం జరిగింది.

అలాగే శాసనసభ వ్యవహారాల శాఖ గురించి కూడా చెబుతాను. అధ్యక్షా, తమరి ఆధ్వర్యంలో ఇక్కడా, కౌన్సిల్‌లో ఛైర్మన్ గారి ఆధ్వర్యంలో అన్ని పక్షాలవారి సహకారంతో ఈ సెషన్స్ సజావుగా, అర్థవంతంగా నిర్వహించుకున్నామని నేను భావిస్తున్నాను. క్వాలిటేటివ్ క్వశ్చన్ అవర్స్ చక్కగా జరిగాయి. పద్దుల మీద చర్చలు కూడా ఎంతో అర్థవంతంగా జరిగాయి. తమరు జీరో అవర్‌లో అందరికీ అవకాశాలు ఇచ్చారు. అన్ని పార్టీలకు సమాన అవకాశాలు ఇచ్చారు. ప్రతిపక్షాలకు ఇంకా ఎక్కువనే ఇచ్చారు. అయితే, ఈ కరోనా మనని కొంత ఇబ్బంది పెట్టింది. కరోనా టెస్టులు చేయించడం కావచ్చు, వ్యాక్సిన్‌లు ఇప్పించడం కావచ్చు గౌరవ సభ్యులందరికీ సపరేట్‌గా, తమరి ఆధ్వర్యంలో జరిగాయని నేను మనవి చేస్తున్నాను.

అలాగే అసెంబ్లీ మరియు కౌన్సిల్ లైబ్రరీలను మనం ఆధునీకరించుకోవడం జరిగింది. అలాగే కెటిఆర్‌గారి సహకారంతో అసెంబ్లీలో ఒక వీడియో కాన్ఫరెన్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకున్నాము. వారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే సభ్యుల సౌకర్యార్థం అసెంబ్లీ ఆవరణలో కొత్తగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖని కూడా ఆధునీకరించుకుని, మెరుగైన సేవలను పొందుతున్నాము. ఈ రకంగా సభను మనం సజావుగా జరిపించుకున్నామని నేను భావిస్తున్నాను.

అదే విధంగా న్యూ ఎమ్మెల్యే కార్వర్ట్స్‌లో తమరి సమక్షంలో, ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా భవనం పూర్తిచేసుకుని, క్వార్టర్స్ కేటాయించుకోవడం జరిగింది. ఫర్నీచర్ ఇష్యూస్ పెండింగ్‌లో ఉన్నాయని చెబుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళతామని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. అలాగే అక్కడ ఒక కమర్షియల్ కాంప్లెక్స్ కూడా రీ స్టార్ట్ చెయ్యాలని భావించాము. ముఖ్యమంత్రిగారి మదిలో ఉన్న కాన్‌స్టిట్యూషనల్ క్లబ్ అనే ఆలోచనకు అనుగుణంగా ఈ కమర్షియల్ కాంప్లెక్స్‌ని రీ-డిజైన్ చేసి, పనులు ప్రారంభించాలని ఆలోచిస్తున్నాము. ఏదేమైనా ఇక్కడ తమరి ఆధ్వర్యంలో, అక్కడ ఛైర్మన్‌గారి ఆధ్వర్యంలో అసెంబ్లీ, కౌన్సిల్ రెండూ కూడా సజావుగా సమావేశాలు జరుగుతున్నాయని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు జాఫర్ హుస్సేన్‌గారు మాట్లాడుతూ సిటీలో రోడ్ల నిర్వహణ గురించి చెప్పారు. సిటీలో ఉన్న ఆర్ అండ్ బి రోడ్లు అన్నీ కూడా గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలతో జిహెచ్ఎంసికి బదలాయించడం జరిగింది. వాటిని జిహెచ్ఎంసివారు బ్రహ్మాండంగా చేస్తున్నారు.

అదే విధంగా వారు సచివాలయంలో మసీదు, టెంపుల్ మరియు చర్చిలను రంజాన్‌లోపు కట్టాలని అన్నారు. మసీదు అంతకుముందు ఎక్కడుందో అదే స్థలంలో గవర్నమెంటు ఖర్చుతో కట్టిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. త్వరలోనే వాటి నిర్మాణం మొదలవుతుంది. ప్రస్తుతం శుభ ముహూర్తాలు లేవని ఆగాము. మూడు కలిపి ఒకటే సారి మొదలు పెడదామని ఆగాము. మంచి రోజు చూసి, తొందరలోనే వీటి నిర్మాణ పనులు మొదలుపెడతామని తెలియజేసుకుంటున్నాను.

5.20 సా. సచివాలయంలోని గుడి, చర్చి, మసీదు మూడింటికి సంబంధించిన పనులు ఒకే సారి మొదలు పెడదామనుకున్నాము. ప్రస్తుతం రోజులు బాగాలేవని ఆగాము. తొందరలోనే ముహూర్తాలు వస్తున్నాయి. ఈ మూడింటికి త్వరలోనే పునాది రాయి వేసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కొత్త అసెంబ్లీ నిర్మాణం గురించి ప్రస్తావించారు. ఈ కేసు హైకోర్టులో ఉన్నందున ఈ విషయంలో మనం ఎక్కువగా మాట్లాడకూడదు. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు పనులను కొన్ని చోట్ల మొదలు పెట్టాము. కొన్ని చోట్ల కొంత భూమి సమస్యల వలన మొదలు పెట్టలేదు.

నగరంలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు పనులను ఇంకా మొదలు పెట్టలేదు. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి నగరంలో ఎక్కడైన భూమి ఉందని గౌరవ ఎమ్మెల్యేలు చెప్తే, గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి సిటీలో కూడా ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులు కట్టే ప్రయత్నం చేస్తాము.

సభ్యులు శ్రీ సండ్రవెంకట వీరయ్య గారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు విద్యుత్తు చార్జీలు చెల్లించాలని అడిగారు. తప్పకుండా ఈ విషయాన్ని పరిశీలించి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళతాము. సత్తుపల్లి-ఖమ్మం నేషనల్ హైవే రోడ్డు బాగాలేదని అన్నారు. ఆ మాట వాస్తవమే. ఇంతకు ముందు ఆ రోడ్డు రాష్ట్రపరిధిలో ఉండేది. ప్రస్తుతం అది నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా పరిధిలో ఉంది. ఈ మధ్య కాలంలో రూ.91 కోట్లు వారు మంజూరు చేశారు. ఆ నిధులతో కొన్ని పనులు మొదలు అయ్యాయి. త్వరలోనే ఆ రోడ్డు మొత్తం బాగు చేయిస్తామని మనవి చేస్తున్నాను.

సభ్యులు అంజయ్య యాదవ్ గారు మాట్లాడుతూ, షాద్‌నగర్ నియోజకవర్గంలో ఆర్వోబి మరియు ఓల్డ్ హైవేకి సంబంధించిన సమస్యలు ఉన్నాయి. ఆ రెండు పనుల విషయంలో పరిశీలించబడుతుంది. ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకెళతాము.

సభ్యులు కోవంటి రెడ్డి రాజగోపాలరెడ్డి గారి నియోజకవర్గంలో బిల్స్ చెల్లించకపోవడం వలన ఆర్ అండ్ బి పనులు మెల్లగా నడుస్తున్నాయని అన్నారు. కానీ, అది తప్పు. తెలంగాణ ఏర్పడిన తరువాత మునుగోడు నియోజకవర్గంలో రూ.164.77 కోట్ల పనులు మంజూరు చేయడమైనది. దానిలో భాగంగా 7 రోడ్లు, 8 వంతెనలు, రూ.116 కోట్లతో 12 పనులను పూర్తి చేయడం మరియు బిల్లులు చెల్లించడం జరిగింది. ఇప్పుడు రెండు వంతెనల పనులు జరుగుతున్నాయి. మునుగోడు సైడ్ డ్రైన్స్ పనులు జరుగుతున్నాయి. చండూరు డ్రైన్స్ పనులు చేయడానికి కాంట్రాక్టరు రాకపోతే, దానిని రద్దు చేసి మరల కొత్త టెండర్లు పిలువబడతాయి. వారి నియోజకవర్గంలోని ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంటుకు సంబంధించి పెండింగ్ బిల్లులు ఉంటే, తమరి దృష్టికి లేదా నా దృష్టికి తీసుకువస్తే, వెంటనే క్లియర్ చేసే ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

దాదాపు రూ.20 వేల కోట్ల పనులు మేము చేపడితే, 18 వేల కోట్ల రూపాయల నుండి 19 వేల కోట్ల రూపాయల పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయి. అందులో రూ.17 వేల కోట్లు బిల్లులు ఇప్పటికే చెల్లించడం జరిగింది. మాకు ఇప్పుడు అప్‌లోడ్ అయిన కేవలం రూ.850 కోట్ల బిల్లులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. మొత్తం రాష్ట్రంలో ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంటుకి సంబంధించిన అన్ని విభాగాల బిల్లులు కలిపి కేవలం రూ.850 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉంది. అని కూడా తొందరలోనే క్లియర్ చేసే ప్రయత్నం చేస్తాము. మేము ఇప్పటికే రూ.17 వేల కోట్ల బిల్లులు చెల్లించాము. ఈ రూ.850 కోట్లు కేవలం 5 శాతం మాత్రమే ఉంటుంది. 5శాతం బిల్లులు మాత్రమే మేము చెల్లించాల్సి ఉందని గౌరవ సభ్యులకు, రాష్ట్రప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

సభ్యులు సైదిరెడ్డిగారు మాట్లాడుతూ, వారి నియోజకవర్గంలో హుజూర్‌నగర్ నుండి మట్టపల్లికి, నేరేడుచర్ల నుండి దామరచర్లకి నాలుగు రోడ్లు కావాలని అన్నారు. ఇవన్నీ పరిశీలించబడతాయి. మల్లే చెరువు నుండి చింతపల్లి ఆర్‌యుబి పనులు మెల్లగా జరుగుతున్నాయని అన్నారు. ఆ పనులను రైల్వే డిపార్ట్‌మెంటు టేకప్ చేస్తున్నది. రైల్వే డిపార్ట్‌మెంటుతో మేము సంప్రదించి ఆ పనులు తొందరగా జరిగే విధంగా ఏర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను. వారు ప్రస్తావించిన లింక్ రోడ్డు విషయాన్ని తప్పకుండా పరిశీలిస్తాము.

సభ్యులు రోహిత్ రెడ్డి గారు మాట్లాడుతూ, కర్ణాటక సరిహద్దులో మహబూబ్‌నగర్ – చెంచోలి రోడ్డు మంజూరు చేయాలని అన్నారు. ఇప్పటికే ఆ రోడ్డుకి సంబంధించిన ప్రపోజల్స్ అడ్వాన్స్ స్టేజ్‌లో ఉన్నాయి. ఈ రోడ్డు మంజూరు విషయంలో వారం రోజుల లోపే శుభవార్త వస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు డి. శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతూ, పెద్దపల్లి నుండి కాటారం రోడ్డు 10 మీటర్లు వేయాల్సి ఉండగా

దానిని 7½ మీటర్లు మాత్రమే వేస్తున్నారని అన్నారు. తప్పకుండా 10 మీటర్ల రోడ్డు వేస్తాము. మా ప్రపోజల్స్‌లో కూడా 10 మీటర్ల రోడ్డు వేయాలనే ఉంది. నిధుల విషయంలో కొంత ఇబ్బంది ఉన్నప్పటికీ 10 మీటర్ల రోడ్డు వేస్తామని మనవి చేస్తున్నాను. వారు ప్రస్తావించిన మంథని-రామగుండం రోడ్డు అంశాన్ని పరిశీలిస్తాము.

గౌరవ సభ్యులు ఎమ్. రఘునందన్ రావు గారు మాట్లాడుతూ, వారి నియోజకవర్గంలోని దుబ్బాక-ముస్తాబాదు రోడ్డు గురించి ప్రస్తావించారు. పరిశీలిస్తాము. గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళతాము. పాత హైవే వడ్డారం దగ్గర రోడ్డు బాగాలేదు. అక్కడ నాలుగు రోడ్లు కావాలని అడిగారు. దౌలతాబాదు-చేగుంట రోడ్డు ఇప్పటికే వెడల్పు అయ్యిందని నాకు సమాచారం వచ్చింది. అయినా ఒకసారి చూస్తాము. తమరు చెప్పిన మూడు రోడ్ల గురించి పరిశీలించబడుతుంది.

సభ్యులు దాసరి మనోహర్ రెడ్డి గారు మాట్లాడుతూ, పెద్దపల్లి టౌన్ నుండి మండల హెడ్ క్వార్టరుకు ఇంకా కొన్ని సింగిల్ రోడ్లుగానే ఉన్నాయి. డబుల్ రోడ్లుగా చేయలేదని అన్నారు. ఇది ప్రభుత్వ పాలసీలో ఉంది. రోడ్డు నెట్‌వర్కును ప్లాన్ చేసినప్పుడే ప్రతీ గ్రామానికీ ఒక రోడ్డు ఉండాలని, ప్రతి మండల హెడ్ క్వార్టరు నుండి డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టరుకు డబుల్ లేన్ ఉండాలని, అదే విధంగా డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టరు నుండి స్టేట్ క్యాపిటల్‌కు ఫోర్ లేన్ రోడ్డు ఉండాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక పాలసీ పెట్టుకున్నారు. ఈ మినిమమ్ పనులు చేయాలని మాకు ఆదేశాలు ఇచ్చారు. మండల హెడ్ క్వార్టరు నుండి డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టరుకు ఇంకా సింగిల్ లేన్ రోడ్డు ఉంటే, తప్పకుండా వాటిని ఫోర్ లేన్ రోడ్డుగా మార్చబడతాయి.

ఆర్ అండ్ బి మరియు లెజిస్లేచర్ (శాసనసభా వ్యవహారాల) పద్దులపై అన్ని విషయాలు వివరించానని నేను భావిస్తున్నాను. కట్‌మోషన్లు ఇచ్చిన వారు దయచేసి విరమించుకుని ఈ పద్దులను ఆమోదించాల్సిందిగా గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

MR. SPEAKER:- Now, I request the Minister for Law to give reply to the demands for grants relating to Administration of Justice.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి (నిర్మల్):- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు న్యాయ శాఖపై సలహాలు, సూచనలు చేస్తూ, కొన్ని సమస్యలపై మాట్లాడడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పారదర్శకమైన, ఖచ్చితమైన, సత్వర న్యాయం అందించేందుకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖరరావు గారి ఆధ్వర్యంలో న్యాయ శాఖ నిబద్ధతతో పని చేస్తున్నది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం మరియు హైకోర్టు విభజన తరువాత రాష్ట్రంలో కొత్త కోర్టుల ఏర్పాటుతోబాటు, కోర్టు భవనాల్లో మౌలిక వసతుల కల్పన, ఉద్యోగాల పోస్టుల మంజూరుకి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటున్నది. న్యాయ స్థానంలో సాంకేతిక పద్ధతిపై సత్వర న్యాయం అందించేందుకు ప్రభుత్వం తన వంతు సహకారాన్ని అందిస్తున్నది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం 46 న్యాయ స్థానాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జరిగింది. సదరు న్యాయ స్థానాల్లో పని చేయుటకు 1,733 పోస్టులను మంజూరు చేయడం ద్వారా న్యాయ స్థానాలపై పని భారం తగ్గడంతోబాటు సత్వర న్యాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.

సదరు న్యాయస్థానాల భవన నిర్మాణాలకు రూ.51.59 కోట్ల నిధులను మంజూరు చేశాము. ఈ నిధులకు అదనంగా ప్రస్తుత బడ్జెట్‌లో 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.209.53కోట్లు కేటాయించడం జరిగింది. అత్యాచారం, లైంగిక హింస నిరోధానికి సంబంధించి ఫోక్సో చట్టం కింద నమోదు అయిన కేసుల విచారణలో బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 36 ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతోబాటు 504 పోస్టులను మంజూరు చేసింది. ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటుతో ఫోక్సో కేసుల విచారణ వేగవంతం చేయడంతోబాటు, మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడే నిందితులకు తక్షణ శిక్ష అమలు చేసేందుకు వీలవుతుంది.

తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర మరువలేనిది. తెలంగాణ ఉద్యమంలో కేసులు ఎదుర్కొన్న ఉద్యమకారుల నుండి ఫీజులు తీసుకోకుండా న్యాయవాదులు కోర్టులో వాదించిన విషయం మనందరికీ తెలిసిందే. న్యాయవాదుల పోరాట స్ఫూర్తిని గుర్తించిన గౌరవ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు గారు దేశంలో ఎక్కడా లేని విధంగా న్యాయవాదుల సంక్షేమం కోసం నూరు కోట్ల రూపాయలతో తెలంగాణ న్యాయవాదుల సంక్షేమ ట్రస్టును ఏర్పాటు చేశారు. పలుమార్లు ఈ ట్రస్టు భేటీ అయి న్యాయవాదుల సంక్షేమం కోసం ఏం చేస్తే బాగుంటుందని సమగ్రంగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. న్యాయవాదుల సంక్షేమం కోసం వివిధ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు 20,773 మంది న్యాయవాదులు 58,835 మంది కుటుంబ సభ్యులకు న్యాయవాది తరఫున అతను లేదా ఆమె భాగస్వామి మరియు ఇద్దరు పిల్లలకు రూ.2 లక్షల ఆరోగ్య బీమా పథకాన్ని వర్తింపచేయడం జరిగింది.

5.30 సా. వీరిలో ఇప్పటి వరకు 4213 మంది ఈ పాలసీని వినియోగించుకున్నారు. ఈ పథకం ద్వారా ప్రమాదంలో మరణించిన న్యాయవాదులకు ప్రమాద బీమా క్రింద వారి కుటుంబాలకు రూ.10 లక్షలు చెల్లించడం జరుగుతుంది. ఈ పథకం పరిధిలో 21336 న్యాయవాదుల కుటుంబాలు ఉన్నాయి. తెలంగాణ న్యాయవాద సంక్షేమ ట్రస్ట్ ఇప్పటివరకు రూ.30.91 కోట్లు ఇన్సురెన్స్ కోసం వెచ్చించింది. ఆయా జిల్లాలలో బార్ అసోసియేషన్లకు మెరుగైన వసతుల కల్పన, ఫర్నీచర్, లైబ్రరీ ఇతర నిర్వహణ ఖర్చుల కొరకు న్యాయవాదుల సంఖ్యను బట్టి వారికి రూ.50,000 నుంచి రూ.5,00,000 వరకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది. నల్సార్ విశ్వవిద్యాలయం సహకారంతో జూనియర్ న్యాయవాదులకు latest laws, writs, Civil And Criminal Procedure Code మొదలగు అంశాలలో డ్రాఫ్టింగ్ పై శిక్షణా తరగతులను నిర్వహించడం ప్రతి సెషన్ 5రోజుల పాటు కొనసాగుతుంది. ఒక్కొక్క సెషన్‌కు 100 మంది న్యాయవాదులకు శిక్షణ ఇస్తున్నాము. ఒక్క సెషన్ నిర్వహణ ఖర్చు అంచనా రూ.8లక్షలు. ఇప్పటి వరకు 270మంది జూనియర్ న్యాయవాదులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. రెండు సంవత్సరాల నుంచి 5ఏళ్లు స్టాండింగ్‌లో ఉన్న జూనియర్ న్యాయవాదులకు one time financial assistance క్రింద ఆఫీసు లైబ్రరీ కోసం రూ.10,000 ఆర్థిక సహాయం అందించడం జరుగుతున్నది. ఆర్థిక సహాయం అవసరమున్న అర్హులైన న్యాయవాదుల అభ్యర్థనను బట్టి నిధులు మంజూరు చేయడం జరుగుతుంది. ఇప్పటి వరకు 270 మంది జూనియర్ న్యాయవాదులకు ఒక్కొక్కరికి రూ. 10,000 చొప్పున ఆర్థిక సహాయం అందించాము. కరోనా లాంటి విపత్కర పరిస్థితులలో ఉపాధి లేక ఇబ్బందిపడుతున్న న్యాయవాదులను ఆర్థికంగా ఆదుకోవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం రూ.25కోట్లను న్యాయశాఖ ద్వారా తెలంగాణ న్యాయవాదుల సంక్షేమ ట్రస్టుకు మంజూరు చేయడం జరిగింది. గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారి సలహా, సూచనల మేరకు ట్రస్టు ఛైర్మన్ అడ్వకేట్ జనరల్‌గారు ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి , న్యాయశాఖ కార్యదర్శిగారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సహకారంతో 14886 మంది న్యాయవాదులకు ఒక్కొక్కరికి రూ.16,000 చొప్పున 1054మంది న్యాయవాదుల గుమాస్తాలకు ఒక్కొక్కరికి రూ.8,000 చొప్పున ఆర్థిక సహాయం అందజేశాము.

దేశంలోనే అత్యుత్తమ న్యాయ విశ్వవిద్యాలయ జాబితాలో ఉన్న నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది. ఈ విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రానిక్ పుస్తకాల సదుపాయం, పుస్తకాల ముద్రణ, అకాడమిక్ బ్లాక్ విస్తరణ, ఆన్‌లైన్ మల్టీ మీడియా స్టూడియో, ఆరోగ్య కేంద్రం, సిబ్బంది వసతి గృహాలు, ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వంటి వసతుల కల్పనకు రూ. 24.30 కోట్లు ప్రస్తుతం బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. పేదలు, బలహీనవర్గాల వారికి ఉచిత న్యాయ సహాయం అందించడానికి రాష్ట్రన్యాయసేవ సాధికార సంస్థను

ఏర్పాటు చేసుకున్నాము. ఈ సంస్థ అద్భుతంగా పని చేస్తూ తగిన విధంగా న్యాయ సహాయం అందిస్తుంది. 2020 సంవత్సరం ఏప్రిల్ నెల నుంచి డిసెంబర్ నెల వరకు 1733 మందికి ఉచిత న్యాయ సహాయం అందించడం జరిగింది. లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లలో 52007 కేసులను పరిష్కరించి కక్షిదారులకు పరిహారంగా రూ.159.84 కోట్లు అందించడం జరిగింది. ప్రజాసేవలకు సంబంధించి 474 కేసులను పరిష్కరించాము. ప్రభుత్వ శాఖలు సాధారణ ప్రజల సమాచారం కొరకు నవీకరించిన రాష్ట్ర చట్టాలను న్యాయశాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడం జరిగింది. పెద్దపల్లి శాసనసభ్యులు మనోహరరెడ్డిగారు కోర్టు మంజూరు గురించి, మంజూరైన కోర్టుకు స్థలం అవైలబులిటీ లేదని రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వద్ద ఉందని చెప్పడం జరిగింది. ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెచ్చి తక్షణమే చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నం జరుగుతుంది. దేవాలయం గురించి కూడా చెప్పడం జరిగింది. ఆ విషయాన్ని పరిశీలించడం జరిగింది. లీగల్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి కటమోషన్లు లేవు. కట్ మోషన్లు ఎవరూ ఇవ్వలేదు కాబట్టి న్యాయశాఖ పని తీరును దృష్టిలో ఉంచుకుని న్యాయపరిపాలన పద్దును ఆమోదించవలసినదిగా మీ ద్వారా సభ్యులను కోరుతున్నాను.

MR. PANEL SPEAKER:- I request the Minister for Finance on behalf of the Hon'ble Chief Minister to give reply to the Demands for Grants pertaining to Governor and Council of Ministers and the Demands for Grants pertaining to General Administration & Elections and the Demands for Grants pertaining to Major and Medium Irrigation and also the Demands for Grants pertaining to Minor Irrigation and also the Demands for Grants of Fiscal Administration, Planning, Surveys and Statistics.

శ్రీ టి.హరీష్ రావు (సిద్ధిపేట):- అధ్యక్షా, ప్రధానంగా నాలుగు డిమాండ్లలో గౌరవ సభ్యులు ఎక్కువగా సాగునీటి శాఖ గురించి మాట్లాడారు. ఒక్క జనరల్ అడ్మినిస్ట్రేషన్ గురించి ఎమ్ఐఎమ్ సభ్యులు మాట్లాడారు. ముఖ్యంగా పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా జరిగే నియామకాలలో ఉర్దూ భాషలో కూడా పరీక్ష నిర్వహించాలని కోరారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా జరిగే గ్రూప్-4 పరీక్షలో ఉర్దూ భాషలో పరీక్ష రాసే అవకాశం కల్పించింది. భవిష్యత్తులో కూడా తప్పకుండా మిగతా అన్ని పరీక్షలలో కూడా కల్పించడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

తెలంగాణ రాష్ట్రం నీళ్లు, నిధులు, నియామకాలు అనే స్లోగన్ మీద ఏర్పడింది. గౌరవ ముఖ్యమంత్రిగారు సాగునీటి రంగం మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టి అద్భుతమైన ప్రగతిని మన రాష్ట్రం సాధించింది. గత ఆరేళ్లలో సాగునీటి రంగంలో జాతీయస్థాయిలో చేసిన ఖర్చు, మన రాష్ట్రంలో పెట్టిన ఖర్చు దాదాపు రెట్టింపుగా ఉందని ఇటీవల చెప్పడం జరిగింది. ఆరేళ్ల ప్రయాణంలో సాగునీటి కల్పనలో ప్రభుత్వం అద్భుతమైన విజయాలను సాధించింది. ఆ ఫలితాలు నేను పెద్దగా చెప్పనక్కరల్లేదు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు ఆ ఫలాలను పొందుతున్నారు. అందుకు పెరిగిన సాగు విస్తీర్ణమే, పెరిగిన పంటల ఉత్పత్తి, పెరిగిన చేపల ఉత్పత్తి, మండుటెండల్లో మత్తళ్లు దుంకుతున్న చెరువులు, చెక్‌డ్యామ్‌లే సాక్ష్యం.

సూర్యాపేట్, కరీంనగర్, సిద్ధిపేట్, వరంగల్, మహబూబాబాద్ జిల్లాలలో ఈ రోజుకు కూడా చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయంటే ఇంతకంటే సాక్ష్యం ఏమి కావాలి. గతంలో వేసవి కాలం వచ్చిదంటే గుక్కెడు త్రాగునీటి కోసం ఇబ్బంది పడిన తెలంగాణలో, నేడు మండుటెండల్లో ఏప్రిల్ నెలలో కూడా చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయంటే ఇంతకు మించిన సాక్ష్యం ఇంక ఏమి ఉంటుంది. ఈ యాసంగి పంటలో దేశంలోనే చరిత్ర సృష్టించాము. గతంలో తెలంగాణలో త్రాగునీళ్ల కోసం ఇబ్బంది పడి, వ్యవసాయం నీళ్లకు రాదు అనే తెలంగాణ నేడు దేశానికే ఆదర్శంగా ఈ యాసంగిలో 52లక్షల ఎకరాలలో తెలంగాణలో వరిసాగు జరుగుతున్నది. అంటే, సాగునీటి రంగంలో సాధించిన ప్రగతితోనే ఇది సాధ్యమైంది అని చెప్పకనే చెప్పుకోవచ్చు. గత

సంవత్సరం వ్యవసాయ ఉత్పత్తుల విలువ రాష్ట్రంలో దాదాపు లక్ష కోట్ల రూపాయలు దాటింది. ఈ విధంగా అద్భుతమైన విజయాలను సాగునీటి రంగం ద్వారా సాధించుకున్నాము. గతంలో సాగునీటి రంగం ద్వారా ఎన్ని ఎకరాలు సాగు అయ్యేది, నేడు ఎన్ని ఎకరాలు సాగవుతున్నదనే గణాంకాలను చూస్తే రాష్ట్రం ఏర్పడిన నాడు 2014-15 ఆర్థిక సంవత్సరంలో 23.44 లక్షల ఎకరాలు సాగునిస్తీర్ణం ఉంటే, ఈ సంవత్సరం 2020-21వ సంవత్సరంలో దాదాపు 90 లక్షల ఎకరాలకు పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సత్వర నిర్ణయాలు వేగవంతమైన ప్రాజెక్టుల నిర్మాణం వల్ల ఇది సాధ్యమైందని చెప్పవచ్చును. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రంలో ప్రతి శాసనసభ నియోజకవర్గానికి సుమారు లక్ష ఎకరాలకు సాగునీటిని అందించాలనేది గౌరవ ముఖ్యమంత్రిగారి కల మరియు ప్రభుత్వ సంకల్పమని తెలియజేస్తున్నాను.

5.40 సా. ఈ కోటి 25 లక్షల ఎకరాలకు మన రాష్ట్రంలో సాగునీరు అందించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక ప్రతిజ్ఞతో ఈరోజు పనిచేయడం జరుగుతోంది. అదేవిధంగా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసుకోవడం, కొత్త ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయడం పట్ల ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్నది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో మన తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోకుండా రూపకల్పన చేసిన ప్రాజెక్టులకు రీ-ఇంజనీరింగ్ చేసుకుని రాష్ట్ర అవసరాలను, భవిష్యత్తు అవసరాలను కృష్ణా, గోదావరి నదులలో తెలంగాణకు హక్కుగా ఉన్న ప్రతి చుక్కను వాడుకునే విధంగా ఈరోజు ప్రాజెక్టులను రీ-ఇంజనీరింగ్ చేసుకున్న విషయం మనందరికీ తెలిసిందే. ఈరోజు మిషన్ కాకతీయ కార్యక్రమం అద్భుతమైన ఫలితాలను ఇచ్చింది. దాదాపు రూ.9,155 కోట్లతో మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని చేపట్టి, ఇవ్వాళ రాష్ట్రంలో అద్భుతమైన ఫలితాలను మనం పొందాం. మిషన్ కాకతీయ ద్వారా ఈరోజు 15 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడింది.

గతంలో వరదలు వచ్చినప్పుడు రాష్ట్రంలో 400 చెరువులు తెగినాయి, 1000 చెరువులు తెగినాయి, ఇంతమంది నిరాశ్రయులు అయ్యారు, చెరువు కట్టల క్రింద కొట్టుకొని పోయి ఇంత ఆస్తి నష్టం జరిగిందనేది మనం ప్రముఖంగా చూసే వాళ్లం. కాని మొన్న ఇంత పెద్ద ఎత్తున చాలా వర్షాలు కురిసినా మిషన్ కాకతీయ యొక్క ఫలితం ఎక్కడో ఒకటి, రెండు చోట్ల తప్ప ఏ ఒక్క చెరువు తెగిన పరిస్థితి లేదు. చెరువులన్నీ నిండుగా నీళ్లు ఉండి, ఇవ్వాళ యాసంగి పంటలో అద్భుతమైన ఫలితాలను మిషన్ కాకతీయ ద్వారా మనం పొందామనే విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఈరోజు మిషన్ కాకతీయను ఏ స్ఫూర్తితో అయితే తెలంగాణ ప్రభుత్వం చేసిందో అదే స్ఫూర్తితో తెలంగాణలో ఉండే నదులు, వాగుల మీద కూడా పెద్ద ఎత్తున చెక్‌డ్యాములు నిర్మిస్తున్నది. పంట పొలాల నుండి వెళ్లే జాలు నీళ్లు యాసంగి పంటలో నదులు మరియు మన రాష్ట్రంలో ఉండే చిన్న చిన్న వాగులు అన్నీ కూడా ఎప్పుడూ జల కళతో ఉండాలనేదే గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన. అందుకే రాష్ట్రంలో రెండు దశలలో 1,250 చెక్‌డ్యాములను రూ.4,200 కోట్లతో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో తొలి దశకు సంబంధించిన చెక్‌డ్యాముల పనులు చాలా ముమ్మరంగా జరుగుతున్నాయి. దీనికి కూడా ఫైనాన్షియల్ టైఅప్ కూడా చేసుకుని నాబార్డ్ నుంచి వచ్చే నిధులను చెక్‌డ్యాములకే కేటాయించి, వీటిని రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలు ఈ నియోజకవర్గమని, ఆ నియోజకవర్గమని తేడా లేకుండా ఎక్కడెక్కడ అయితే నీటి లభ్యత ఉందో అక్కడ చెక్‌డ్యాములను నిర్మించడం ద్వారా ఆ ప్రాంతంలో భూగర్భ జలాలు పెంపొందడానికి, సాగు విస్తీర్ణం పెంచడానికి అవకాశముంటుందో అక్కడ అత్యంత పారదర్శకమైన పద్ధతుల్లో ఇంజనీర్ల చేత ప్రణాళికలు తయారుచేసి, ఎస్టిమేట్‌లు చేయించి యుద్ధప్రాతిపదికన మిషన్ కాకతీయ తరహాలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున చెక్‌డ్యాముల నిర్మాణం కూడా జరుగుతుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నేను ఎక్కువగా డిటేయిల్‌కి పోవడం లేదు. పోయిన సంవత్సరం బడ్జెట్ సమావేశాల్లోనే చాలా వివరంగా

చెప్పడం జరిగింది. I am not going into much of the details. అదే విధంగా ఆయకట్టు కూడా చూస్తే, తెలంగాణ ప్రభుత్వం రాక ముందు గత 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అధికారంలో ఉండేది. 2004 సంవత్సరం నుండి 2014 సంవత్సరం వరకు మీరు చూసినట్లయితే, కొత్త ఆయకట్టు మరియు స్థిరీకరణ కలిపి 6 లక్షల 64 వేల ఎకరాలు ఈ రాష్ట్రంలో తీసుకురావడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు ఈ ఆరున్నర సంవత్సరాలలో మీరు చూసినట్లయితే, 44 లక్షల 37 వేల ఎకరాల కొత్త ఆయకట్టు మరియు స్థిరీకరణను మనం సాధించడం జరిగిందని మనవి చేస్తున్నాను. అప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రారంభించిన పలు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేశాం. ఇవ్వాళ కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, బీమా ఇలా అనేక పెండింగ్ ప్రాజెక్టులు అటు ఆదిలాబాద్ జిల్లాలోని గొల్లవాగు, పాలెంవాగు, రాలివాగు, గడ్డన్న ప్రాజెక్టు, చౌటుపల్లి హన్మంత్‌రెడ్డి ప్రాజెక్టు, నిజామాబాద్ జిల్లా గుత్పా ఎత్తిపోతల పథకం ఇలా పలు ప్రాజెక్టులను పూర్తి చేయడం జరిగింది.

మా వీరయ్య గారు చెప్పినట్లు, బేతుపల్లి వరద కాలువ (ఎన్టీఆర్ కాలువ)ను కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, దానియొక్క ఫలాలను ఖమ్మం జిల్లా ప్రజలకు అందించాం. అయితే, కొన్ని ప్రాజెక్టులను పూర్తి చేశాం. ఇంకా కొన్ని ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. వాటిని కూడా వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాం. ఇవ్వాళ ఒక విషయం గౌరవ సభ్యులు గమనించాలి. మనది మనకు అర్థం కాదు. ఏదైనా కొద్దిగా కంపేర్ చేసినప్పుడు అసలు దేశంలో ఏమి జరుగుతుందో, గతంలో ఏమి జరిగిందో తెలిస్తేనే వాస్తవాలు మనకు అర్థమవుతాయి. ఇవ్వాళ కాళేశ్వరం ప్రాజెక్టు గురించి గౌరవ సభ్యులు మాట్లాడుతూ చెప్పారు. ఒక అనితర సాధ్యమైన పని. 3 సంవత్సరాలలో ఇంత పెద్ద ఎత్తున కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేయడం జరిగింది. మన ఆసియా ఖండంలో అతి పెద్ద సాగునీటి రంగంలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఇవ్వాళ కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

100 మీటర్ల ఎత్తులో ఉన్న గోదావరి నీటిని 618 మీటర్ల ఎత్తులో ఉన్న కొండపోచమ్మసాగర్‌కు 10 లిఫ్ట్‌లలో తీసుకురావడం, 3 బ్యారేజీలు నిర్మాణం చేయడం, పెద్ద ఎత్తున రిజర్వాయర్లు నిర్మాణం చేసి, ఆ నీళ్లు తీసుకురావడమంటే ఇది అంత ఆషామాషీ వ్యవహారం కాదు అధ్యక్షా. దేశంలో వివిధ ప్రాజెక్టులు, పెద్ద ప్రాజెక్టులు ఎంత సమయం తీసుకున్నాయి? ఎలా జరిగిందో ఒకసారి మీద్వారా సభ దృష్టికి తేవాలనుకుంటున్నాను. అధ్యక్షా, మీరు చూసినట్లయితే నర్మద నదిపైన గుజరాత్ ప్రభుత్వం నిర్మించిన సర్దార్ సరోవర్ ప్రాజెక్టును 1980 సంవత్సరంలో శంఖుస్థాపన చేస్తే, మన ప్రధానమంత్రి మోదీగారు ఈ మధ్య 2017 సంవత్సరంలో దానికి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. అంటే పూర్తి కావడానికి 37 సంవత్సరాలు పట్టింది. ఇదే నర్మదా నది మీద మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇందిరాసాగర్ ప్రాజెక్టుకు 1984 సంవత్సరంలో శంఖుస్థాపన చేస్తే, 2005 సంవత్సరంలో పూర్తయింది. అంటే దాదాపు 21 సంవత్సరాల సమయం పట్టింది. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. పంజాబ్‌లో బాక్రానంగల్ ప్రాజెక్టును 1948 సంవత్సరంలో మొదలుపెడితే 1963 సంవత్సరంలో పూర్తయింది. అంటే 15 సంవత్సరాల సమయం పట్టింది. ఒడిశాలోని హీరాకుడ్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి దాదాపు 10 సంవత్సరాల సమయం పట్టింది. మహారాష్ట్రలోని జైక్వాడ్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి 11 సంవత్సరాల సమయం పట్టింది.

మన రాష్ట్రంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టును నిర్మించడానికి 12 సంవత్సరాలు పట్టింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును నిర్మించడానికి 14 సంవత్సరాలు పట్టింది. ఇవన్నీ కూడా ఒక నది మీద కట్టే ప్రాజెక్టులు. But whereas ఇవ్వాళ గోదావరి నది మీద 3 బ్యారేజీలు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు నిర్మించబడ్డాయి. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో మోటార్లు విదేశాల నుంచి రావాలి. కొన్ని మన దేశంలో తయారవుతాయి, కొన్ని విదేశాల నుంచి వస్తాయి. ఇలాంటి ప్రాజెక్టును 3 సంవత్సరాలలో పూర్తి చేయడమంటే గౌరవ

ముఖ్యమంత్రి గారి పట్టుదల, మా ఇంజనీర్ల కృషిని మనందరం కూడా అభినందించి తీరాలి. అంటే మనకు ఇప్పుడు ఏమి అనిపిస్తుందంటే 3 సంవత్సరాలలో కాళేశ్వరం పూర్తయిందంటే దాని వెనుక ఎంత కృషి ఉందనేది అర్థం చేసుకోవాలి. ఈ దేశంలో ఒక్కొక్క ప్రాజెక్టును పూర్తి చేయడానికి ఎంత సమయం పట్టిందో చూస్తే, దానిని బట్టి ఈ ప్రభుత్వం ఎంత గట్టిగా పని చేస్తుందో ఇవ్వాళ మనం ఆలోచించవలసిన అవసరముంది.

ఈరోజు మన ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసుకోవడం, రిజర్వాయర్లకు నీళ్లు తీసుకురావడం, మిషన్ కాకతీయతో చెరువులన్నీ బాగు చేసుకోవడం వల్ల పెద్ద ఎత్తున భూగర్భ జలాలు పెరిగాయి. బహుశా మా కాంగ్రెస్ సభ్యులు అభినందిస్తారో, లేదో అది వారి విజ్ఞత గాని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు ఏ ప్రాజెక్టు నుంచి కూడా చెరువుల్లోకి నీళ్లు ఇచ్చే వారు కాదు. అది బ్యాన్. మేము ఈ మేజర్ ఇరిగేషన్ నుంచి గాని, మీడియం ఇరిగేషన్ నుంచి గాని చెరువులు, కుంటలకు నీళ్లు ఇవ్వమని చెప్పేవారు. ఉదాహరణకు మన కరీంనగర్ జిల్లాలో వరద కాలువ ఉండేది. పక్కనే వరద కాలువ పోతుంటే ఆ పక్కన చెరువులన్నీ ఎండిపోయి ఉంటుండేది. ఎవరన్నా ఒక రైతు ఆ వరద కాలువలో మోటార్లు పెడితే, వాటిని తీసేసి, ఆ రైతుల మీద కేసులు పెట్టిన పరిస్థితులు ఉండేవి. కాని గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలోని ప్రతి చెరువుని, కుంటను కూడా ప్రాజెక్టుల ద్వారా మొట్టమొదట నింపాలనే ఒక విధానపరమైన నిర్ణయం తీసుకున్నారు.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

దానివల్ల చాలా లాభం జరుగుతోంది. ఒకవైపు భూగర్భ జలాలు పెరగడం కావచ్చు, మత్స్యకారులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు రావడం కావచ్చు. ఇవ్వాళ చెరువుల క్రింద ప్రత్యక్షంగా ఉండే ఆయకట్టు, చెరువులలో నిండుగా నీళ్లు ఉండటం ద్వారా భూగర్భ జలాలు పెరిగి పరోక్షంగా కూడా పెద్ద ఎత్తున ఆయకట్టు అనేది ఈరోజు రాష్ట్రంలో వస్తోంది. అందుకే ఈరోజు చెరువుల క్రింద 15 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడ్డదంటే ఒకటి మిషన్ కాకతీయ క్రింద చెరువుల పునరుద్ధరణ. రెండు భారీ, మధ్య తరహా నీటిపారుదల ప్రాజెక్టుల నుంచి సాగునీరు చెరువులకు అందించే కార్యక్రమం వల్ల ఈ అద్భుతమైన ఫలితం ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రం పొందిందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

5.50 సా. చెరువులు నింపడం వల్ల ఈరోజు రాష్ట్రంలో భూగర్భ జలాలు బాగా పెరిగాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అత్యధికంగా ఆరు మీటర్ల గ్రౌండ్ వాటర్ టేబుల్ పెరిగింది. రెండో స్థానంలో ఉన్న జనగామ జిల్లాలో 5.6 శాతం, మూడో స్థానంలో ఉన్న కరీంనగర్ జిల్లాలో 5 శాతం, నాగర్ కర్నూల్ జిల్లాలో 4.5 శాతం, కామారెడ్డి జిల్లాలో 4.27 శాతం, మహబూబ్‌నగర్ జిల్లాలో 4 శాతం గ్రౌండ్ వాటర్ టేబుల్ పెరిగింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అత్యధికంగా ఆరు మీటర్ల గ్రౌండ్‌వాటర్ టేబుల్ పెరగడమన్నది దేశంలోనే రికార్డు నమోదైంది. ఇంత పెద్ద ఎత్తున ఎందుకు పెరిగింది? అక్కడ మిడ్ మానేరు ప్రాజెక్టును పూర్తి చేయడం వల్ల అది సాధ్యమైంది. మనం పెద్ద ఎత్తున చెక్‌డ్యాములు కట్టడం వల్ల అది సాధ్యమైంది. చెరువులన్నీ సాగునీటి ప్రాజెక్టుల నీటితో నింపడం వల్ల అది సాధ్యమైంది. ఇది ఈ రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయం కాదా? గౌరవ సభ్యులు ఆలోచించాలని కోరుతున్నాను. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నాం. ఒకనాడు చిన్న చిన్న మంచినీటి పథకాలుండేవి. ఆనాడున్న మంచినీటి పథకాలు ఎలా ఉండేవంటే, వాగుల్లో పెద్ద పెద్ద బావులు త్రవ్వి, ఆ బావుల నుంచి నీళ్లను తెచ్చి ఒక మండలానికో, ఒక పది ఊర్లకో, స్థానికంగా ఉండే ప్రజలకు ఇచ్చేవాళ్లు. కానీ ఈరోజు రాష్ట్రంలోని ప్రజలందరికీ స్వచ్ఛమైన కృష్ణా, గోదావరి నీళ్లను ఇంటింటికీ నల్లా ద్వారా ఇచ్చిన ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారిదే. మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణా నది నీళ్లు ప్రతి ఇంటికీ వస్తున్నాయి. గోదావరి బేసిన్‌లో 32.5 టిఎంసిలు, కృష్ణా బేసిన్‌లో 23.5 టిఎంసిలను త్రాగునీటి కోసం ఎక్స్‌క్లూజివ్‌గా రిజర్వ్ చేయడం జరిగింది. అంటే రిజర్వాయర్లలో ఖచ్చితమైన నీటి మట్టాలు

మెయిన్‌టెయిన్ చేయాలి, ఎట్టి పరిస్థితుల్లో రాష్ట్రప్రజలందరికీ తాగునీటి ఇబ్బంది రావద్దు, first priority goes to drinking water, తాగునీటి అవసరాలకు సరిపడా నీళ్లు రిజర్వాయర్లలో నిల్వ చేసిన తర్వాతే సాగునీటికి వాడుకునేందుకు ప్రభుత్వం జీఓ జారీ చేసి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దేశంలో ఏ రాష్ట్రానికి పోయినా, ఏ నగరానికిపోయినా తాగునీటి ఎద్దడి ఉంది. ఆ ప్రాంతాలలోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, ఈరోజు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఒక విధానపరమైన నిర్ణయం వల్ల, ప్రజల అవసరాలను తీర్చడానికి తీసుకున్న నిర్ణయం వల్ల ఈరోజు రాష్ట్రంలోని ప్రజలందరూ స్వచ్ఛమైన గోదావరి, కృష్ణా నదుల నీళ్లు తాగే అవకాశం లభించిందని మనవి చేస్తున్నాను.

ఇంకొక నిర్ణయం కూడా తీసుకున్నాం. ఉపాధి హామీ పథకం క్రింద ప్రతి సంవత్సరమూ కెనాల్స్‌ను ఎక్కడికక్కడ క్లీన్ చేయాలని నిర్ణయించడం జరిగింది. ఎందుకంటే జనరల్‌గా సీజన్ అయిపోయిన తర్వాత కెనాల్స్‌లో కొంత సిల్టేషన్ ఉంటుంది. కొంత తుంగ పెరుగుతుంది, కాబట్టి ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం కాలువలను క్లీన్ చేయాలని నిర్ణయం తీసుకున్నాం. గౌరవ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ మరియు వారి జిల్లా కలెక్టర్ గారు కలిసి పెద్దపల్లి జిల్లాలో చాలా అద్భుతంగా చేశారు. దాన్ని చూసి గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఈరకంగా చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. సీజన్ అయిపోయిన తర్వాత, యాసంగి పంట తర్వాత అన్ని కెనాల్స్‌ను ఎక్కడికక్కడ డీసిల్టేషన్ చేయాలని, పెరిగిన పిచ్చి మొక్కలను తీసేసి నీట్‌గా చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

గౌరవ సభ్యులు కొంత మంది మాట్లాడుతూ, ప్రక్కన ఉన్న రాష్ట్రం పెద్ద ఎత్తున ప్రాజెక్టులు కడుతోంది, మీరేమి చేస్తున్నారని మాట్లాడుతున్నారు. ప్రభుత్వం పూర్తి స్థాయిలో చేయవలసిన అన్ని ప్రయత్నాలు చేస్తోంది. స్వయంగా గౌరవ ముఖ్యమంత్రిగారే అపెక్స్ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు., కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. మన ఇఎన్‌సి గారు, సెక్రటరీ గారు కెఆర్ఎంబిలో ఫిర్యాదు చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేస్ వేసి వెంటనే ఈ ప్రాజెక్టు ఆపేయాలని ఉత్తర్వులు కూడా తీసుకొచ్చాం. అయినా కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆ పనులు కొనసాగిస్తుంటే, గ్రీన్ ట్రిబ్యునల్‌లో కంటెంప్ట్ కేసు వేశాం. గ్రీన్ ట్రిబ్యునల్ మన కంటెంప్ట్ కేసును స్వీకరించి ఒక కమిషన్‌ను పంపింది. ఆ కమిషన్ వెళ్లి అక్కడ పనులు జరుగుతున్నాయా లేదా చూసి రిపోర్టు ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. Now, that Commission is the doing work, which is assigned to it. రాష్ట్రప్రభుత్వం కెఆర్ఎంబికి ఫిర్యాదు చేసింది. అపెక్స్ కమిటీకి ఫిర్యాదు చేసింది, కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసింది, ట్రిబ్యునల్‌లో కేసు వేశాం, చివరికి ప్రభుత్వం సుప్రీంకోర్టుకు కూడా పోయింది. దురదృష్టవశాత్తు కరోనా వల్ల సుప్రీంకోర్టులో కేసు బెంచ్ మీదకు రాలేదు, కేసు హియరింగ్ ఆగిపోయింది. ప్రభుత్వంగా చేయవలసిన అన్ని ప్రయత్నాలు తెలంగాణ ప్రభుత్వం చేస్తోంది. మన రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినకుండా ఉండే విధంగా మనం చాలా సీరియస్‌గా ఒకవైపు ప్రయత్నం చేస్తున్నాం. దురదృష్టకరమైన విషయం ఏమంటే.. లోక్‌సభ సభ్యులైన బండి సంజయ్ గారు స్పీకర్ గారికి లెటర్ ఇచ్చారు. స్పీకర్ గారి అనుమతితో నేను ఈ సభ దృష్టికి, రాష్ట్రప్రజల దృష్టికి ఆ విషయాన్ని తీసుకురావాలని అనుకుంటున్నాను. ఎందుకంటే మనమంతా ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వాళ్లం, రాజకీయాలలో ఉన్నటువంటి వాళ్లం, ప్రజాస్వామ్యంలో పని చేసే వాళ్లం, ప్రజలకు సేవ చేయడం కోసం వస్తాం. పదవులు ఈరోజు ఉండొచ్చు, రేపు పోవచ్చు. పదవులు శాశ్వతం కాదు, రాష్ట్రం శాశ్వతం, రాష్ట్ర ప్రజలు శాశ్వతం, రాష్ట్ర ప్రయోజనాలు శాశ్వతమైనటువంటివి. కానీ ఈరోజు క్షుద్ర రాజకీయాల కోసం, స్వార్థపర రాజకీయాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను కూడా పణంగా పెట్టే రాజకీయాలు ఈ రాష్ట్రంలో జరగడం నిజంగా చాలా దురదృష్టకరం. అది ఏ సభ్యుడైనా సరే.. అల్టిమేట్‌లీ ప్రజా జీవితంలో ఉన్న వాళ్లం, ఏ ప్రజలైతే విశ్వాసంతో ఈరోజు మనల్ని చట్టసభలకి పంపించారో, ఏ ప్రజలైతే ప్రజాస్వామ్యం మీద విశ్వాసంతో మనందరినీ

ప్రభుత్వంలోకి తీసుకొస్తున్నారో ఆ ప్రజలకి సేవ చేయడం మనయొక్క నైతిక బాధ్యత. కానీ ఈరోజు రాజకీయాలతో పదవుల కోసం రాష్ట్ర ప్రయోజనాలను కూడా పణంగా పెట్టే విధంగా, రాష్ట్రహక్కులను దెబ్బతీసే విధంగా గౌరవ సభ్యులు వ్యవహరించడం చాలా బాధాకరం. నేను బాధతో చెబుతున్నాను. ఈ మధ్య గౌరవ సభ్యులు బండి సంజయ్ గారు కేంద్ర మంత్రి ప్రకాశ్ దేవకర్ గారిని కలిసి వారికి ఒక లేఖ ఇచ్చారు. ఇది పత్రికలలో వచ్చింది, ఆ లేఖ కాపీ కూడా ఉంది. వారు కోరుతున్నదేమంటే.. కేంద్ర జల మంత్రిత్వ శాఖ అన్ని అనుమతులు ఇచ్చేదాకా మీరు పర్యావరణ, అటవీ అనుమతులు ఇవ్వవద్దు, అవసరమైతే తెలంగాణ రాష్ట్రం కోసం ఒక ప్రత్యేకమైన చట్టం తీసుకురండి, దేశం కోసం కాదట, అని కోరారు. (ఈ దశలో ట్రెజరీ బెంచ్ సభ్యులు .. షేమ్ షేమ్ అంటూ నినాదాలు చేశారు).

అధ్యక్షా, నేను గతంలో నీటిపారుదల శాఖామంత్రిగా పని చేశాను. సెంట్రల్ వాటర్ కమిషన్‌లో, 16 డైరెక్టరేట్లలో అనుమతులు తీసుకోవాలి. అక్కడ పర్‌ష్యూ చేస్తుంటాం, పారెస్టు డిపార్టమెంటులో పర్‌ష్యూ చేస్తుంటాం, ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ కోసం పర్‌ష్యూ చేస్తుంటాం. అటవీశాఖ అనుమతి ముందు వచ్చింది. సిడబ్ల్యుసి క్లియరెన్స్ ఇచ్చిన తర్వాత ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ కూడా తీసుకుంటాం. కానీ వీళ్లు ఏమని లేఖ ఇచ్చారంటే, సిడబ్ల్యుసి క్లియరెన్స్ వచ్చేదాకా మీరు తెలంగాణ రాష్ట్రానికి పర్యావరణ అనుమతులు ఇవ్వొద్దని, అవసరమైతే తెలంగాణ కోసం ప్రత్యేకమైన చట్టం తీసుకురండని, దేశం కోసం కాదట, అని చెప్పారు. వారు కేంద్ర నీటిపారుదల శాఖామంత్రి షెకావత్ గారికి కూడా 20.10.2020 నాడు ఇంకొక లేఖ ఇవ్వడం జరిగింది. జనరల్‌గా వాళ్లు ఎక్కడ మాట్లాడినా దేశ భక్తి, దేశ భక్తి అని మాట్లాడుతుంటారు. మాకు కూడా దేశ భక్తి ఉంది. దేశ భక్తి అందరికీ ఉంటుంది, దేశంలో ప్రతి పౌరుడికీ దేశ భక్తి ఉంటుంది. దేశభక్తి సరే, మరి స్వరాష్ట్ర భక్తి ఎక్కడికి పోయిందని అడుగుతున్నాను. ఈ రాష్ట్రం మీద భక్తి ఉండవలసిన అవసరం లేదా? ఈ రాష్ట్రప్రజలు ఎన్నుకుంటేనే కదా మీరు పార్లమెంటు దాకా పోయింది! మరి స్వరాష్ట్ర భక్తి ఎక్కడికి పోయిందని అడుగుతున్నాను. ఇంతకంటే ఏమి సాక్ష్యం కావాలి? వీళ్లు రాష్ట్ర ప్రయోజనాల కంటె రాజకీయ ప్రయోజనాల మీదే ఎక్కువ దృష్టి పెడుతున్నారన్న విషయాన్ని దయచేసి మీరందరూ గమనించాలని కోరుతున్నాను. రాజకీయ భుక్తి మీద దృష్టి ఉంది కానీ రాష్ట్ర భక్తి వీళ్లకు లేదు. రైతు భక్తి అంతకన్నా లేదు. దీన్ని రాష్ట్ర ప్రజలందరూ కూడా గమనించాలి. ఎన్నో త్యాగాల మీద తెలంగాణ సాధించుకున్నాం, ఎందరో అమరుల త్యాగాల మీద తెలంగాణ సాధించుకున్నాం. ఈరోజు రాష్ట్రరైతాంగం కళ్లల్లో ఒత్తులు వేసుకొని చూస్తున్నారు. మా రాష్ట్రం ఏర్పడింది, మాకు నీళ్లు వస్తాయి, మా చెరువులకు నీళ్లు వస్తాయి, బంగారంలాంటి పంటలు పండుతాయని కళ్లల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తున్న రైతులకు ఈ రకంగానా మీరు చేసేది? ఇదా మీరు చేసేది? అంటే రైతుల నోట్లో మట్టి కొట్టడానికి మీకు రాజకీయాలు కావాలా? దయచేసి దీన్ని ఆలోచించాలి.

6.00 సా. | నేను ఒకటే కోరుతున్నాను. చేతనైతే సహాయం చేయండి, మీ సహకారం అందించండి లేదంటే కనీసం పని చేస్తున్న ప్రభుత్వాన్ని పని చెయ్యనివ్వాలి తప్ప కాళ్లల్లో కట్టెలు పెట్టే విధంగా ఉండొద్దు. ఎందుకంటే గతంలో కూడా కోర్టులలో కేసులు వేశారు. ప్రభుత్వం ప్రాజెక్టులను పూర్తి చేస్తే ఎక్కడ మా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందోనని రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం కొందరు చేశారు, గ్రీన్ ట్రైబ్యునల్‌లో కొందరు కేసులు వేశారు, హైకోర్టులో కొందరు కేసులు వేశారు. ఏ రాష్ట్రానికి లేని నిబంధన తెలంగాణ రాష్ట్రానికే తేవాలని చెబుతున్నారు. మీరు ఈ నిబంధన పెడితే తెలంగాణలో పర్మిషన్లు రావద్దు, తెలంగాణలో ప్రాజెక్టులు తొందరగా కట్టొద్దు, తెలంగాణ ప్రయోజనాలు నెరవేరొద్దనే లక్ష్యం ప్రతిపక్ష సభ్యులలో కనబడుతున్నది. నిజంగా ప్రజల మీద ప్రేమ ఉంటే రాష్ట్రానికి ఒక జాతీయ ప్రాజెక్టు తీసుకురండి, మేమే సన్మానం చేస్తాం, సభలో అభినందిస్తూ తీర్మానం చేస్తాం, మీ ప్రభుత్వాన్ని, మిమ్మల్ని కూడా

అభినందిస్తూ సభలో తీర్మానం చేయడానికి సిద్ధంగా ఉన్నాం. మీకు చేతనైతే మా రాష్ట్రానికి ఒక జాతీయ ప్రాజెక్టును ఇవ్వండని కేంద్ర జల వనరుల శాఖకు ఒక రెప్రజెంటేషన్ ఇవ్వండి. లేదంటే పర్యావరణ శాఖ మంత్రి గారి దగ్గరికి వెళ్లి మా రాష్ట్ర ప్రాజెక్టులకు తొందరగా క్లియరెన్సులు ఇవ్వమని చెప్పండి. కానీ దీని కోసం ఒక చట్టం తేండి. తెలంగాణ ప్రాజెక్టులు ఆగిపోవాలి, తెలంగాణ ప్రాజెక్టులు ముందుకు పోవద్దనే విధంగా మాట్లాడటం చాలా బాధాకరం.

పక్క రాష్ట్రం వారు పోతిరెడ్డిపాడు పెంచుతున్నారు. దానిని ఆపడానికి మనం ఎన్ని ప్రయత్నాలు చేశామనేది తెలుసు. వాళ్లభూభాగంలోకి మనం వెళ్లి ఆపలేము. మనకున్న ఆప్షన్స్ ఏమిటంటే అపెక్స్ కమిటీ, కేంద్ర ప్రభుత్వం, కెఆర్ఎమ్బి, గ్రీన్ ట్రైబ్యునల్, సుప్రీం కోర్టు అనే విధంగా అన్ని ప్రయత్నాలు ఈ ప్రభుత్వం చేస్తున్నది. ఇటువంటప్పుడు మన రాష్ట్రంలోని మన ప్రజాప్రతినిధులే ప్రాజెక్టులకు అనుమతులు ఆపండి, ప్రాజెక్టులు ఆపండి అని చెప్పడమంటే ఇంతకంటే దౌర్భాగ్యమైన పరిస్థితి ఇంకొకటి ఉంటుందా అనేది గౌరవ సభ్యులు ఆలోచించాలి. ఫైనల్‌గా నేను చేసే అప్పీల్ ఏమిటంటే ఇది వ్యక్తిగతంగా కాదు, నేను గతంలో నీటి పారుదల శాఖ మంత్రిగా పని చేశాను, తెలంగాణ ప్రజా ప్రతినిధిగా తెలంగాణ ప్రజల నీటి బాధలు చూశాను, ఒక ఉద్యమ కారుడిగా ఉద్యమంలో ఎన్నో శవాలు, ఎన్నో పాడెలు మోశాను, అమరుల త్యాగాలను కళ్లతో చూశాను, అమరుల బాధలు చూసినటువంటి వ్యక్తిగా చెబుతున్నదేమంటే మన రాష్ట్రానికి ఇటువంటి క్షుద్ర రాజకీయాలు తగవు. కాబట్టి ఇలాంటివి మానుకొని దయచేసి సహకరించండి, కలిసి రండి, ఒక జాతీయ ప్రాజెక్టును తీసుకురండి అని మీద్వారా వారికి అప్పీల్ చేస్తున్నాను.

ఈ ప్రభుత్వం ఎంత గొప్పగా పని చేస్తున్నదంటే తెలంగాణ వాటర్ కంజర్వేషన్‌ను ఒక మోడల్‌గా తీసుకొని ముస్సోరిలో కొత్తగా సెలక్ట్ అయిన ఐఏఎస్‌లకు ట్రైనింగ్ ఇచ్చే దాంట్లో ఒక పాఠ్యాంశంగా తెలంగాణ మారింది. తెలంగాణ వాటర్ కంజర్వేషన్ అంత గొప్పగా చేస్తున్నాము. మన మిషన్ కాకతీయ, మన చెక్ డ్యాముల ద్వారా మన వాటర్ కంజర్వేటివ్ యాక్టివిటీ ఈ భారతదేశానికి పరిపాలనలో అత్యంత ముఖ్యమైన అధికారులుగా సెలక్ట్ అయిన ఐఏఎస్‌లకు ఇదొక పాఠ్యాంశంగా మారిందంటే ఇంతకంటే గౌరవం, ఇంతకంటే గర్వకారణం మన తెలంగాణకు ఏం కావాలని నేను అడుగుతున్నాను.

నేను విమర్శ కోసం చెప్పడం లేదు కానీ సభ్యులు రాజగోపాల్‌రెడ్డి గారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఏం చేస్తున్నదని అడిగారు, మేం ఏం చేస్తున్నాం, ఏం చేశామనేది చెప్పాము. గతంలో నేను, మా ఈటల రాజేందర్ గారు, మా కొప్పుల ఈశ్వర్ గారు అందరం ఆ పోడియం దగ్గర 45 రోజులు నిలబడ్డాం. అప్పుడు ఈ కాంగ్రెస్ సభ్యులు మాతో కలిసొచ్చారా అని అడుగుతున్నాను. పోతిరెడ్డి పాడును 4 వేల నుంచి 44 వేల క్యూసెక్కులకు రాజశేఖర్‌రెడ్డి గారు వారుస్తుంటే కూడా కాంగ్రెస్ సభ్యులెవరూ మాట్లాడలేదు. మేం ఆరోజు పోరాడితే కూడా మాతో కలిసి రాలేదు. అయినా మేం పోరాడాము. అప్పుడు ఇదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. మా ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆదేశాలకు అనుగుణంగా మా మంత్రి పదవులను గడ్డి పోసల్లాగా ఊహించుకొని రాజీనామాలు చేయడం జరిగింది. రాష్ట్రప్రయోజనాలు దెబ్బతింటే ఇంకా మనం ఈ కేబినెట్‌లో ఎందుకు కొనసాగాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశిస్తే మేం ఆరుగురం మంత్రులం రాజీనామా చేసి పోతిరెడ్డిపాడుకు వ్యతిరేకంగా మేం ఇక్కడ నిలబడి ఈ సభను స్టాల్ చేశాము. కానీ దురదృష్టవశాత్తూ ఆరోజు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్కరు కూడా మాతో కలిసి రాలేదు.

ఈ సందర్భంలో స్వర్గీయులు పి.జనార్ధన్‌రెడ్డి గారిని గుర్తుచేసుకోవాలి, వారు పాపం ఇక్కడే కూర్చునేవారు. వారొక్కరు మాత్రమే మాతో గొంతు కలిపేవారు. ఇంకా చెప్పాలంటే చాలా ఉన్నాయి కానీ నేను లోతుకు పోను. అపోజిషన్‌లో ఉన్నప్పుడు మోటార్లను వాగులో నూకించినం, ఆ తరువాత దగ్గరుండి కట్టించినం, అది ఎవరు చేశారనేది కూడా మాకు తెలుసు. I don't want to go into that.

ఏది ఏమైనా ఇది కష్టపడి తెచ్చుకున్న తెలంగాణ. త్యాగాల పునాదుల మీద తెచ్చుకున్న తెలంగాణ. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత మన మీద ఉన్నందున రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాల మీద కలిసి పనిచేద్దాం. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయంగా మీరు చెప్పండి, మేం చెబుతాం, అల్టిమేట్‌గా ప్రజలు న్యాయనిర్ణేతలు. కానీ రాష్ట్ర ప్రయోజనాలకు వచ్చేసరికి దేశంలోని మిగతా రాష్ట్రాలు కలిసి పనిచేస్తున్నాయి. మిగతా రాష్ట్రాలు రాజకీయాలకంటే రాష్ట్ర ప్రయోజనాల మీద ప్రాధాన్యతనిచ్చి పని చేస్తున్నప్పుడు మనం కూడా మన రాష్ట్ర ప్రయోజనాలను మనం కాపాడుకోవాలి. రాష్ట్రంలో ప్రజలకంటే ముఖ్యమైన వారు ఎవరూ లేరు. ప్రజలే మనకు అంతిమంగా దేవుళ్లు. ప్రజాస్వామ్యంలో ప్రజలే చాలా ముఖ్యమైన వాళ్లు. ఆ ప్రజల ఆకాంక్షల కోసం అవసరమైతే రాజకీయాలు పక్కన పెట్టి అయినా సరే రాష్ట్రం కోసం మనందరం కలిసి పనిచేద్దామని నేను మీద్వారా గౌరవ సభ్యులందరికీ అప్పీల్ చేస్తున్నాను.

ఇంకొక విషయం గురించి కూడా గౌరవ సభ్యులు పదే పదే బయట మాట్లాడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలు పెరిగాయని, దాంట్లో ఏదో అవినీతి జరిగిందని ఒక అబద్ధాన్ని వందసార్లు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఇంకా దురదృష్టకరమైన విషయమేమంటే మనమేదో డీపీఆర్ ఇవ్వలేదని, డీపీఆరే లేదని చెబుతున్నారు. అసలు డీపీఆర్ ఇవ్వకుండా సెంట్రల్ వాటర్ కమీషన్ పర్మీషన్ ఇస్తుందా? డీపీఆర్ ఇవ్వకుంటే ఎన్విరాన్‌మెంటు క్లియరెన్స్ వస్తుందా? అసలు డీపీఆర్ లేకుండా కేంద్ర ప్రభుత్వం 18 డైరెక్టరేట్లు, ఎన్విరాన్‌మెంటు, టీఏసి క్లియరెన్స్‌కూడా వచ్చింది. డీపీఆర్ లేకుండా సిడబ్ల్యూసీ క్లియరెన్స్ ఇస్తుందా? ఇంత దుర్మార్గంగా ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమౌతుందనే రీతిలో ఒక గోబల్స్ ప్రచారానికి కొంత మంది పాల్పడటం నిజంగా చాలా బాధాకరం. ప్రాజెక్టు కాస్ట్ పెరిగింది, ఇక్కడేదో అంచనాలు మారాయని మాట్లాడుతున్నారు. ఇందాక ఒక ప్రాజెక్టు వెనుక ఎంత కృషి ఉంటుందనేది చెప్పే ప్రయత్నం చేశాను. ఇదే రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టుల అంచనాలు ఎన్ని రెట్లు పెరిగాయి, ఎన్ని సంవత్సరాలు కట్టారనేది కూడా ఒకసారి మీద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

నాగార్జునసాగర్‌ను 1954లో రూ.122 కోట్లతో శంఖుస్థాపన చేశారు. ఆ ప్రాజెక్టు పూర్తి అయినప్పుడు దాని విలువ ఒక వెయ్యి ఒక వందా 83 కోట్ల రూపాయలు. అంటే 8.7 అంటే 800 శాతం పెరిగింది? శ్రీరాంసాగర్ ప్రాజెక్టును 1964లో రూ.40 కోట్లతో మొదలుపెడితే అది పూర్తయ్యేనాటికి 4వేలా 300 కోట్ల రూపాయలకు చేరింది. అంటే ఇది పదివేల టైమ్స్, 106 రెట్లు పెరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టు 1980లో రూ.70 కోట్లతో మొట్టమొదటి డీపీఆర్ ప్రభుత్వ అప్రూవల్ పొందితే అది పూర్తయ్యేనాటికి ఒక వెయ్యి 815 కోట్ల రూపాయలకు చేరింది. రూ.70 కోట్లు వర్సెస్ ఒక వెయ్యి 815 కోట్ల రూపాయలు. అంటే దాదాపు 25 అంతలు పెరిగింది.

(గౌరవ కాంగ్రెస్ సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి నుంచి అంతరాయం)

మా రాజగోపాల్‌రెడ్డి గారు కరెక్టు పాయింట్‌కు వచ్చారు. ఏమొచ్చారంటే స్కోప్ ఆఫ్ వర్క్ మారింది గనుక అప్పుడు బాగా పెగినట్లుందని అన్నారు. ఇప్పుడు కూడా ఏమైందంటే తెలంగాణ సోయితో, తెలంగాణ కళ్లతో తెలంగాణ అవసరాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి సాధించిన నాయకుడిగా ఆ ప్రాజెక్టును కేసీఆర్ గారు రీ ఇంజనీరింగ్ (రీ డిజైన్) చేశారు.

6.10 సా. అందుకే అధ్యక్షా, వారు ప్రారంభించిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో రిజర్వాయర్ల సామర్థ్యం 16.43 శాతం అయితే, ఈరోజు 147టిఎంసిల సామర్థ్యం ఉంది. అంటే, 10 టైమ్స్ పెరిగింది. 16.43 టిఎంసిల సామర్థ్యం ఆరోజు ఉంటే, ఈరోజు 147 టిఎంసిల సామర్థ్యానికి పెరిగినప్పుడు ప్రాజెక్ట్ కాస్ట్ పెరుగుతుందా? పెరగదా? అంటే వారు చేస్తే ఒప్పు, మేము చేస్తే తప్పా? ఇంతకంటే సాక్ష్యం ఏమి కావాలి అధ్యక్షా.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (మైకు లేకుండా):- స్కోప్ ఆఫ్ వర్క్ మారింది కాబట్టి, ప్రాజెక్ట్ కాస్ట్ పెరిగింది.

శ్రీ టి.హరీష్‌రావు:- అధ్యక్షా, సభ్యులు శ్రీ కె.రాజగోపాల్ రెడ్డి గారు ఇంకో మంచి మాట చెప్పారు. స్కోప్ ఆఫ్ వర్క్ మారింది కాబట్టి, ప్రాజెక్ట్ కాస్ట్ పెరిగింది అని అంటున్నారు. నేను ఇంకొక పాయింట్ అడగాలని అనుకుంటున్నాను. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్ట్‌కు అప్పుడు ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం 16 మే, 2007 జి.ఓ. నెం.124 ద్వారా రూ.17,875 కోట్లతో మొదటి జి.ఓ. ఇచ్చింది. అలాగే 19 నెలల తరువాత రూ.38,500 కోట్లకు దానిని పెంచుతూ 17, డిసెంబర్, 2008న జి.ఓ. నెం.238ను విడుదల చేశారు. 2010లో అదే వర్క్ రూ.40,300 కోట్లకు పెరిగిందని కేంద్ర ప్రభుత్వానికి డి.పి.ఆర్. పంపించడం జరిగింది. అంటే, ఏ స్కోప్ పెరిగిందని రూ.17,875 కోట్లది, రూ.40,300 కోట్లకు పెరిగిందో గౌరవ సభ్యులు తెలియజేయాలని కోరుతున్నాను. మూడు సంవత్సరాల్లో మూడు రెట్లు పెరిగింది. కానీ, పదిశాతం పైసల పని కూడా కాలేదు. కావాలంటే దానికి సంబంధించిన పేపర్లన్నీ కూడా వారికి పంపిస్తాను. అంటే, బాధ కలిగేది ఏమంటే ఇంత మంచిగా పని చేసిన ప్రభుత్వంపై ఏదో బురద చల్లాలి, ప్రజల్లో అనుమానం కలిగించాలి తద్వారా ఇంత రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం చేయడం నిజంగా చాలా, చాలా బాధాకరం. కానీ, అల్టిమేట్‌గా ప్రజల దీవెనలు మాకు ఉన్నాయి.

ఈరోజు ప్రజల కళ్లల్లో మేము ఆనందం చూస్తున్నాం. నేను నిన్న కాక మొన్న గజ్వేల్, దుబ్బాక, ముస్తాబాద్ మండలానికి నీళ్లు కావాలని కూడవెల్లి వాగుకి నీళ్లు వదిలితే ప్రొద్దున్నే ఆ మత్తళ్లు దూకుతున్న చెక్‌డ్యాంల ఫోటోలు ఆ గ్రామాల నుండి వస్తుంటే చాలా సంతోషం వేసింది. దాదాపు 12,000 ఎకరాల్లో పంట ఎండిపోతుందని రైతులంతా మొరపెట్టుకుంటే వెంటనే గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకొని నీళ్లు వదలండి, ఆ పొట్టకు వచ్చిన పంటను కాపాడండి అంటే నీళ్లు వదిలి పంటను కాపాడుతుంటే రైతుల కళ్లల్లో ఆనంద భాష్పాలు రాలుతున్నాయి. ఇది వాస్తవం. కానీ, ఏది ఏమైనా గౌరవ సభ్యులు దురదృష్టవశాత్తు ఎంతసేపు రాజకీయాలకు ప్రాధాన్యతనిస్తున్నారు.

اسپیکر صاحب! ہمارے جعفر حسین صاحب نے دو تین مسائل پر سوال کیا ہے، آپ نے کہا کہ آپ بچپن میں گنڈی پیٹ جایا کرتے تھے اور کھانا بھی کھایا کرتے تھے، گنڈی پیٹ بہت اچھا تھا، پھر وہی دور آنا چاہئے، کے ٹی آر صاحب نے گنڈی پیٹ کی ترقی کے لئے 100 کروڑ روپئے منظور کیئے، بھائی پوری دلچسپی کے ساتھ گنڈی پیٹ کو فروغ دے رہے ہیں۔ اس کے ڈیولپمنٹ کے ایک دن بعد میں اور آپ گنڈی پیٹ جائیں گے اور کھانا بھی کھائیں گے اور آپ تیرا کی بھی کر سکتے ہیں، 100 کروڑ روپئے کے صرف سے ترقی دی جارہی ہے۔

اور آپ نے کہا کہ گنڈی پیٹ اور حمایت ساگر میں بھی پانی آنا چاہئے، کونڈاپو چما ساگر کا جو ذخیرہ آب ہے، وہاں سے گوداوری کا پانی راول کنال بھی ایک ہے وہاں سے پائپ لائین سے گوداوری کا پانی حمایت ساگر اور گنڈی پیٹ منتقل کرنے کی تجویز حکومت کے زیر غور ہے، اس کو بھی ہم جلد سے جلد مکمل کریں گے، ایک زمانہ پہلے حمایت ساگر اور گنڈی پیٹ ہی پینے کے پانی کا ذریعہ تھا، لیکن آج دریائے کرشنا کا بھی ذریعہ مل گیا، چند دن پہلے آپ نے بجٹ میں دیکھا ہوگا، 725 کروڑ روپئے سونکیشالہ پراجیکٹ کے لئے بھی مختص کیا گیا ہے، یہ 1,450 کروڑ روپیوں کا پراجیکٹ ہے، سونکیشالہ پرجیکٹ کو کرلیا جائے تو ناگرجنا ساگر سے بھی پانی لینے کا موقع مل سکتا ہے۔

دوسری طرف کالیشورم پراجیکٹ آ چکا ہے، کنڈا پوچما ساگر حیدرآباد سے بالکل قریب ہے اور یہ 15 ٹی ایم سی کا ذخیرہ آب ہے، یہاں سے ایک مخصوص ذخیرہ آب کی تعمیر کرنے کے بعد یہاں سے بھی پانی لانا کا موقع ہے، آپ سنگور پراجیکٹ کو کالیشورم سے ملا رہے ہیں، ایک طرف سنگور دوسری طرف کالیشورم، تیسری طرف کرشنا، ناگرجنا ساگر اب تینوں ندیوں کا پانی جتنا چاہئے اتنا حیدرآباد کے لئے لایا جاسکتا ہے، مستقبل میں حیدرآباد کو پانی کی کوئی تکلیف نہیں رہے گی، ندیوں کے قریب ملک کا واحد شہر اگر ہے تو وہ صرف اور صرف حیدرآباد ہے۔

حسین ساگر کے تعلق سے آپ نے سوال کیا کہ پانی کو صاف کرنے کا کام ابھی تک نہیں ہوا، دو دن پہلے کے ٹی آر صاحب نے وقت کی قلت کی وجہ سے اس کا جواب نہیں دیا ہوگا، کل 26-25 حسین ساگر میں آلودہ پانی آ رہا ہے، اس کو وہاں پر ہی روک کے ٹریٹمنٹ کرنے کے بعد حسین ساگر میں پانی بھیجنے کے لئے بجٹ میں رقم بھی مختص کی گئی ہے، جلد سے جلد اس کام کو بھی شروع کیا جائے گا۔

అదేవిధంగా మిత్రులు కె.రాజగోపాల్ రెడ్డి గారు కొన్ని విషయాలు మాట్లాడడం జరిగింది. తెలంగాణ వచ్చిన తరువాత నల్లగొండలో పనులు జరగడం లేదని, ఆలస్యం అవుతుందని అంటున్నారు. నిజంగానైతే అప్పుడు అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్ఎల్బిసి టన్నెల్‌ను ఆరోజు అనవసరంగా వారు వన్‌వే సొరంగం పెట్టి దానిని ఇరకుపెట్టి వెనుకకు రాకుండా, ముందుకు పోలేకుండా చేయడం వల్ల ఇబ్బంది వచ్చిందే తప్ప, నిజంగా ఆరోజే నిర్ణయం తీసుకొని ఓపెన్ టన్నెల్ గానీ, మధ్య మధ్యలో కొన్ని అవుట్‌లెట్స్ గానీ పెట్టుకున్నట్లయితే కొంత తొందరగా త్రవ్వుకునే వాళ్లం. కానీ, అక్కడ కొంత సాంకేతికమైన సమస్య ఉంది. ఎంత తొందరగా పూర్తి చేద్దామన్నా, పరిగెత్తించలేని పరిస్థితి. అయినా కూడా వారు ఒకసారి గమనిస్తే తెలంగాణ రాకముందు అప్పటి ప్రభుత్వం ఎస్ఎల్బిసి టన్నెల్ మీద రూ.1,245 కోట్లు ఖర్చు పెడితే తెలంగాణ వచ్చిన తరువాత దాదాపు రూ.1,000 కోట్లు ఎస్ఎల్బిసి టన్నెల్ మీద తెలంగాణ ప్రభుత్వం ఖర్చు పెట్టింది. వారు మాట్లాడింది ఎలా ఉందంటే, మొత్తానికే ఆ పనిని ప్రభుత్వం పక్కకు పెట్టింది, దానిని ఏదో నిర్లక్ష్యం చేస్తుంది అన్నట్లు ఉంది. అందులో రెండుసార్లు మిషన్ ఫెయిల్ అయింది. ఆ టన్నెల్ బోరింగ్ మిషన్ ఫెయిల్ అయితే, దానిని మళ్లీ అమెరికా నుండి తెప్పించాలి. ఒకసారి మిషన్ ఫెయిల్ అయితే ఏడాది దాకా రాదు. ఇంకో సమస్య ఏమిటంటే, మొదట్లో కిలోమీటరు, రెండు కిలోమీటర్ల వరకు టర్నవుట్ ఎక్కువగా ఉంటుంది. లోపలికి పోయినా కొద్ది, లోపలికి పోయి ఆ తీసిన మట్టిని మళ్లీ బయటకు తీసుకురావాలంటే, ఎంతెంత లోపలికి వెళుతుంటే, అంతంత అవుట్‌పుట్ తగ్గుతుంది. రెండుసార్లు మిషన్ ఫెయిల్ కావడం వల్ల కొంత ఆలస్యం అయింది.

ఈమధ్యనే కొత్త మిషన్‌ని తెప్పించి, ఇన్‌స్టాలేషన్ పూర్తి చేసి పనులు చేయడం కూడా మొదలుపెట్టాం. ప్రభుత్వం దానిమీద కూడా పూర్తిస్థాయిలో దృష్టిపెడుతుంది. మొత్తానికే పట్టించుకోలేదు అనే పాసింగ్ రిమార్క్స్ చేయవద్దు. ఏం చేయలేదని చెప్పడం సబబు అయినటువంటిది కాదు. వేగంగా చేయమని చెప్పండి. తప్పకుండా చేస్తాం. ప్రభుత్వం దానికి కట్టుబడి ఉంది. ఇప్పటికే దానిమీద రూ.1,000 కోట్లు ఖర్చు చేసిన విషయం వారికి తెలియజేస్తున్నాను.

ఉదయ సముద్రం అంశాన్ని కూడా రెవ్యూ చేశాం. దాంట్లో దాదాపు అన్ని పనులు కూడా పూర్తవుతున్నాయి. దీనిమీద కూడా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత రూ.193 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో పది సంవత్సరాల్లో వారు రూ.197 కోట్లు ఖర్చు చేశారు. ఏడు సంవత్సరాల్లో మేము రూ.193 కోట్లు ఖర్చు చేయడం

జరిగింది. అధ్యక్షా, దీనిలో దాదాపు అన్ని పనులు పూర్తయ్యాయి. పంప్‌హౌజ్ పూర్తయింది, మోటర్లు ఫిట్ అయ్యాయి. టన్నెల్‌లో చిన్నపాటి సమస్య వచ్చి కొద్దిపాటి ఆలస్యం అయింది. కానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే ఇంజనీర్లకు ఆదేశాలిచ్చారు. దానిని వేగంగా పూర్తి చేయడం కోసం ప్రభుత్వం వీలైనంత తొందరగా పూర్తి చేయడం మీద దృష్టి సారిస్తామని మనవి చేస్తున్నాను.

అట్లనే కిస్లాంపల్లి రిజర్వాయర్ గురించి మాట్లాడుతూ, ఆ రిజర్వాయర్లో ఏదో పోలీసులను పెట్టి ఇబ్బందితో పని చేస్తున్నారని అంటున్నారు. కానీ, దాని విషయంలో కూడా నేను ఒకటే కోరుతున్నాను. అక్కడ భూసేకరణ చెల్లింపులు పూర్తయ్యాయి. ఆర్ అండ్ ఆర్ విషయంలో differences of opinion ఉండటం వల్ల కలెక్టర్ గారు మరియు రెవెన్యూ అధికారులు అక్కడి ప్రజలతో మాట్లాడుతున్నారు. రైతులు కొంత ఎక్కువ అడుగుతున్నారు. దానివల్ల కొంత ఆలస్యం జరుగుతున్నది. కొంతమంది సభ్యుల నియోజకవర్గాల్లో ఇటువంటి సమస్య వచ్చినప్పుడు కాన్సెంట్ అవార్డ్‌తో కొంతమంది రైతులు తీసుకున్నారు. కాన్సెంట్ రానివాళ్లు అండర్ ప్రొటెస్ట్ ఇచ్చిన డబ్బులు తీసుకొని ఆర్ అండ్ ఆర్‌కు వెళ్లేటువంటి అవకాశం ఉంటుంది. మా దగ్గర ఉన్నటువంటి రైతుల్ని మేము అలా కన్విన్స్ చేశాం. బాబు నచ్చితే ఇవి తీసుకో, నచ్చకపోతే కూడా ఈ డబ్బులు తీసుకొని ఆర్ అండ్ ఆర్ అథారిటీకి వెళ్లినట్లయితే అక్కడ నువ్వు చెప్పేదాంట్లో న్యాయం ఉంటే, ఖచ్చితంగా అక్కడ అవార్డ్ వస్తుంది. ప్రభుత్వం నుండి మిత్తితో సహా డబ్బులు వస్తాయని చెబుతున్నాం. అంతే తప్ప ప్రభుత్వానికి మరో ఉద్దేశం లేదు. వారన్నట్లు ఒకటి, రెండు గ్రామాలకు కొంత ఇబ్బంది కలగవచ్చు. కానీ, వాళ్లను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ్యం మాత్రం ప్రభుత్వానిది కాదు. కానీ, in the larger interest of the State, కొన్ని వందల గ్రామాలకు మేలు చేయాలి. కొన్ని వందల గ్రామాల రైతాంగానికి సాగునీరు అందించాలి. కొన్ని లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం త్వరితగతిన ప్రాజెక్ట్ పూర్తి చేయడం కోసం చేసే ప్రయత్నంలో భాగాంగానే చూడాలి తప్ప, అందులో మరో ఉద్దేశ్యం కాదు. నిజంగానే ఒకటి, రెండు గ్రామాలకు ఇబ్బంది ఏమైనా ఉంటే మేము కూడా కలెక్టర్ గారికి చెబుతాం, ఇంజనీర్లకు కూడా ఆదేశాలిస్తాం. త్వరితగతిన దానిని పూర్తి చేద్దాం. ఖచ్చితంగా వారిని కూడా కాపాడుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. వారు చెప్పినట్లుగా లోకల్ ఎమ్మెల్యేగా వారికి ఉండే ప్రెజర్‌ను నేను అర్థం చేసుకోగలుగుతాను. మేము అధికారులకు కూడా తగిన ఆదేశాలిచ్చి వీలైనంత త్వరగా పూర్తి చేద్దాం.

కానీ, నా రెక్వెస్ట్ కూడా ఏమిటంటే, in the interest of the State, మనం కూడా రైతుల్ని కన్విన్స్ చేసి దానిని త్వరితగతిన పూర్తయ్యే దిశగా ప్రయత్నం చేయాలి. రెచ్చగొట్టడం చాలా సులువు. కానీ, ఒక్క తాటిపైకి తీసుకురావడం చాలా కష్టం. ఎందుకంటే నేను అనుభవంతో చెబుతున్నాను.

6.20 సా. ప్రభుత్వ ఉద్దేశం ప్రజలను ఇబ్బంది పెట్టాలని కాదు. కాని రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కొన్ని వందల గ్రామాల రైతులకు మేలు చేయాలి, కొన్ని వందల గ్రామాల రైతాంగానికి సాగునీరు అందించాలి, కొన్ని లక్షల ఎకరాలకు సాగు నీరు అందించాలి అనే ఉద్దేశంతో ప్రభుత్వం త్వరితగతిన ప్రాజెక్టులను పూర్తి చేసే ప్రయత్నంలో భాగంగానే చూడాలి తప్ప, అందులో ఇంకొకటి కాదు. సరే ఆ ఒకటి రెండు గ్రామాల ప్రజలకు ఏవైనా ఇబ్బందులుంటే మేము కూడా కలెక్టర్ గారికి చెబుతాం, ఇంజనీర్లకు కూడా ఆదేశాలిస్తాం, త్వరితగతిన దాన్ని పూర్తి చేస్తాం. తప్పకుండా వాళ్లని కూడా కాపాడుకుంటాం. అది ప్రభుత్వం యొక్క బాధ్యత. లోకల్ ఎమ్మెల్యేగా మీకుండే ఒత్తిడిని కూడా నేను అర్థం చేసుకోగలుగుతాను. తప్పకుండా మేము అధికారులకు ఆదేశాలిచ్చి, వీలైనంత త్వరగా దాన్ని పూర్తిచేస్తాం.

ఈ సందర్భంగా నేను వారిని కోరేది ఏమిటంటే in the interest of the State, మనం కూడా రైతుల్ని కన్విన్స్ చేసి, దాన్ని పూర్తి చేసే దిశగా వారు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. రెచ్చగొట్టడం చాలా తేలిక. కాని దాన్ని నిలబెట్టడమే చాలా కష్టం. ఎందుకంటే నేను అనుభవంతో

చెప్పాను. గతంలో చాలామంది రెచ్చగొట్టారు. తరువాత వారు రియలైజ్ అయి, మళ్లీ సరి చేయబోతే కూడా కాలేదు. అందుకని నేను ఏమంటున్నానంటే being elected Public representatives it is our responsibility. ఏ విధంగా నైనా చేసి, మన రాష్ట్రప్రయోజనాలు కాపాడుకోవాలి. మీరే ఆలోచించండి. మీ దగ్గర రెండు ఊర్లో, మూడు ఊర్లో ప్రజలకు ఇబ్బంది అవుతుంది. కాని, రేపు ఆ ప్రాజెక్టు పూర్తయి, నీళ్లు వస్తే, రెండు వందల ఊర్ల ప్రజలు సంతోషపడతారు కదా. మనం రెండు వందల ఊళ్ల ప్రజల ప్రయోజనాలు చూడాలి కదా? మీదొక ఫ్లోరైడ్ ఏరియా. మిషన్ భగీరథ పుణ్యమా అని ప్రజలు నేడు స్వచ్ఛమైన నీళ్లు తాగుతున్నారు. మీ మునుగోడుప్రాంతంలో మట్టిలో కూడా ఫ్లోరైడ్ ఉంది. రేపు ఈ నీళ్లు కూడా వస్తే ఏమవుతుంది? భూగర్భ జలాలు బాగా తోడి, తోడి వ్యవసాయం చేయడం ద్వారా మట్టి కూడా ఫ్లోరైడ్‌మయం అయిపోయింది. అందులో పండే ఆహార పదార్థంలో కూడా ఎంతో కొంత ఫ్లోరైడ్ కంటెంట్ ఉంటుంది. రేపు మీకు కృష్ణా నది నీళ్లు వస్తే ఏమవుతుందంటే, ఓవర్ ఎ పీరియడ్, సర్ఫేస్ వాటర్, నది యొక్క నీళ్లు ఆ భూభాగం మీద రెండు, మూడు పంటలు పండే వరకు ఆ ఫ్లోరైడ్ కంటెంట్ తగ్గిపోయి, ప్రజలు ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుంది. పంటల దిగుబడి కూడా పెరుగుతుంది.

భూగర్భ జలాలతో పండే పంటకు, నదీ జలాలతో పండే పంటకు 15 శాతం అదనపు పంట వస్తుంది. అందువల్ల నేను రాజగోపాల్‌రెడ్డిగారిని నేను కోరేది ఏమిటంటే మీరు కూడా కలిసి రండి. మేము కూడా మా కలెక్టర్లకు, ఇంజనీర్లకు ఆదేశాలిస్తాం. త్వరగా ప్రాజెక్టు పూర్తి చేయడానికి అందరం కలిసి కట్టుగా, రాజకీయాలకు అతీతంగా కృషి చేద్దామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

మా గౌరవ ఎమ్మెల్యే దివాకర్‌రావు గారు మాట్లాడుతూ, కుష్టి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. మా బాబూరావు ఎమ్మెల్యేగారు దాని గురించే అడిగారు. అది కడెం ప్రాజెక్టుకి సప్లిమెంటేషన్ రిజర్వాయర్‌గా ఉంటుంది, ఇప్పటికే దానికి టెండర్లు కూడా పిలిచారు. వీలైనంత త్వరగా కడెం ప్రాజెక్టుని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము. గౌరవనీయులైన వీరయ్యగారు కొన్ని విషయాలు చెప్పారు. నాగార్జున సాగర్ ఎడమ కాల్వలో సెకండ్, థర్డ్ జోన్‌లో కొంత మోడర్నైజేషన్ మిగిలిపోయింది. దాన్ని పూర్తి చేయించాలని చెప్పారు. తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుపోయి, దాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేసుకుంటున్నాను.

అదే విధంగా వారు బేతపల్లి చెరువు మోడర్నైజేషన్ గురించి కూడా చెప్పారు. దానిని సీతారామ ప్రాజెక్టులో అంతర్భాగంగా పెట్టుకున్నాము. రేపు భవిష్యత్తులో సీతారామ ప్రాజెక్టు నుండి ఓ.టి. పెట్టి, ఆ బేతపల్లి రిజర్వాయర్‌కి కూడా నీళ్లు ఇస్తాం. రేపు దాని క్రింద రెండు పంటలు కూడా పండుతాయి. బేతపల్లి రిజర్వాయర్ సీతారామ ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉంటుందని సభ్యులు వీరయ్య గారికి తెలియజేస్తున్నాను. అదే విధంగా మిషన్ కాకతీయలో కొన్ని మోడికుంట వాగు, లంకాసాగర్ ఇట్లాంటి కొన్ని ప్రాజెక్టుల పెండింగ్ పనులున్నాయి. అదే విధంగా మిషన్ కాకతీయలో కూడా కొన్ని పనులు మిగిలి ఉన్నాయి. వాటిని పూర్తి చేయాలని కోరారు. వాటి గురించి కూడా మేము ఇంజనీర్లకు తగిన ఆదేశాలిస్తాం. గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుపోయి, వాటిని కూడా పూర్తి చేస్తాం.

అదే విధంగా వారి నియోజకవర్గంలో కొన్ని చెక్‌డ్యాంలు మిగిలిపోయాయి, అవి ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయి, వాటిని త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు. తప్పకుండా నేను అధికారుల దృష్టికి, గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుపోయి, వారి నియోజక వర్గంలో మిగిలిపోయిన చెక్‌డ్యాంలు మంజూరు చేయిస్తామని ఈ సందర్భంగా వారికి తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

అదే విధంగా గౌరవనీయులు రఘునందన్‌రావు గారు పాతిరెడ్డిపాడు ఫీడర్ ఛానల్‌కి సంబంధించి ఆర్.ఇ. ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పారు. తప్పకుండా నేను అధికారులకు తగిన ఆదేశాలిచ్చి, ముఖ్యమంత్రి గారి దృష్టికి

తీసుకుపోయి, ఈ ఆర్.ఇ.ని కూడా వెంటనే క్లియర్ చేయించి, పనులు ప్రారంభం చేయిస్తావని తెలియజేస్తున్నాను.

అదే విధంగా నల్గొండ విషయంలో రాజగోపాల్‌రెడ్డిగారు ఇంకొక విషయం చెప్పారు. ప్రభుత్వం ఏదో తక్కువగా చూస్తున్నదని అన్నారు. మొన్న నేను చదివిన బడ్జెట్ బుక్‌లో మొత్తం నల్గొండ పథకాల గురించే చదివాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ మధ్య నాగార్జున సాగర్‌కి వెళ్లినప్పుడు 17 లిఫ్ట్ ఇరిగేషన్లు నల్గొండ జిల్లాకే ప్రత్యేకంగా శాంక్షన్ చేశారు. దాదాపు రూ.2426 కోట్ల రూపాయలతో ఎక్కడెక్కడైతే నల్గొండలో ఎత్తైన ప్రాంతాలు ఉన్నాయో వాటినన్నిటిని కూడా గుర్తించి 1 లక్షా 50 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వడానికి 17 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు ప్రత్యేకంగా నల్గొండకు మంజూరు చేశారు. స్వయంగా వారే వెళ్లి, నాగార్జున సాగర్‌లో వలు లిఫ్ట్ ఇరిగేషన్లకు శంఖుస్థాపనలు చేసిన విషయం కూడా గౌరవ సభ్యులు గమనించాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

గౌరవనీయులు శ్రీధర్‌బాబు గారు రెండు,మూడు విషయాలు సభ దృష్టికి తీసుకువచ్చారు. వారు చెప్పిన చిన్న కాళేశ్వరం గురించి నేను ఇంజనీర్లతో రెవ్యూ చేశాను. దానికి కొంత నిధుల సమీకరణ కావాలి, కొంత పెండెన్సీ ఉందని చెప్పారు. మేము దాని గురించి ఇప్పటిదాకా మా ఇఎన్‌సి మరియు మా సెక్రటరీగారితో డిస్కస్ చేయడం జరిగింది. తప్పకుండా దాని మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టి, త్వరితగతిన దాన్ని పూర్తి చేసి, దాని ఫలితాలు మంథని నియోజకవర్గ ప్రజలకు వీలైనంత త్వరగా అందిస్తామని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

అదే విధంగా రామగుండంకి మనం మంజూరు చేసినటువంటి బ్రాహ్మణపల్లి లిఫ్ట్‌ను కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. అధికారులకు, ఇంజనీర్లకు ఆదేశాలిచ్చి, వీలైనంత త్వరగా ఈ లిఫ్ట్‌ను పూర్తి చేసే ప్రయత్నం చేస్తాం. డి.83, డి.86 గురించి గౌరవ పెద్దపల్లి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిగారు అడిగారు. దానికొక లింక్ కెనాల్ కూడా ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించారు. డైరెక్టుగా కాళేశ్వరం నీళ్ల నుండి చిన్న లింక్ కెనాల్ దానికి ఇచ్చినట్లయితే ఇంకా పై నుంచి ఇబ్బందులు లేకుండా, నేరుగా డి83, డి86కు, ముఖ్యంగా పెద్దపల్లి, మంథని నియోజకవర్గాలకు నీరు అందే విధంగా ఒక చిన్న లింక్ కెనాల్‌ని ప్రభుత్వం మంజూరు చేసింది. అది కొంచెం త్వరగా పూర్తి చేసి, రాబోయే రోజుల్లో శాశ్వతంగా టెయిల్ ఎండ్‌ఆఫ్ డి.83, డి.86 కి ఇబ్బంది లేకుండాచూస్తామని తెలియజేస్తున్నాను. అల్టిమేట్‌గా ప్రభుత్వం యొక్క ఆలోచన ఒక్కటే. ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు తగ్గకుండా నీళ్లు ఇవ్వాలి, వీలైన చోట ఇంకా ఎక్కువగా కూడా ఇవ్వాలి. ఈ రాష్ట్రంలో కోటి ఇరవై ఐదు లక్షల ఎకరాలకు సాగునీటి ప్రాజెక్టు క్రింద నీళ్లు దిశగా ప్రభుత్వం ముందుకు పోతుందని తమరి ద్వారా తెలియజేస్తూ, గౌరవ సభ్యులు కొన్ని కట్ మోషన్స్ ఇచ్చారు. దయచేసి గౌరవ సభ్యులు ఈ కట్ మోషన్స్ అన్నీ కూడా విత్‌డ్రా చేసుకుని, ఈ పద్దుని ఆమోదించాలని కోరుతున్నాను. మొత్తం మూడు పద్దులున్నాయి. ఆ మూడింటిని కూడా ఆమోదించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

6.30 సా. **శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు హర్షవర్ధన్ రెడ్డి గారు చెప్పిన అంశం కల్వకుర్తి, సోమశిల, కర్నూలు జిల్లాలోని కర్వెన ప్రాంతానికి కలుపుతుంది. ఇది తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్‌కి వెళుతుంది. ఇది సోమశిల వద్ద ఉన్న పెద్ద వంతెన. ఇది 167 కిలోమీటర్ల నేషనల్ హైవే. ఇది మొత్తం 165 కిలోమీటర్లు మరియు వంతెన ప్రాజెక్టు కాస్ట్ రూ.300 కోట్లు, రోడ్డు 17 వందల కోట్లు రూ.2 వేల కోట్ల ప్రాజెక్టు కాస్ట్. దీని వలన వారి నియోజకవర్గంలోని మహబూబ్‌నగర్ ప్రాంతం నుండి కర్నూలు ఆంధ్రప్రదేశ్‌కి వెళ్లాలంటే 60 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ గారు, నిరంజన్‌రెడ్డి గారు , గౌరవ శాసనసభ్యులు హర్షవర్ధన్ రెడ్డి గారు కూడా గత సంవత్సర కాలంగా ముఖ్యమంత్రిగారిని అందరినీ కలిసి నిరంతరాయంగా పర్స్యూ చేసి చిట్ట చివరికి ఈరోజు నోటిఫై అయ్యింది. తొందరలోనే పనులు మొదలు పెట్టడానికి చర్యలు తీసుకుంటాము.

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి :- అధ్యక్షా, ఇది పంచాయతీరాజ్ మంత్రిగారికి సంబంధించిన ప్రశ్న. మిషన్ భగీరథ పథకం చాలా మంచి పథకం. రాష్ట్రవ్యాప్తంగా ఇంత పెద్ద ఎత్తున ఈ పథకాన్ని నిర్వహించడం అనేది చాలా గొప్ప విషయమని నిన్న నేను నా ప్రసంగంలో కూడా ఈ విషయం చెప్పాను. ప్రతి ఇంటికీ మంచి నీటి సౌకర్యం అందించడమనేది కొంత కష్టతరమైనప్పటికీ, అధికారులు, ప్రభుత్వం కలిసి ఈ పథకాన్ని విజయవంతం చేశారు. కాకపోతే, మా మునుగోడు నియోజకవర్గం విషయానికి వస్తే, ప్రపంచం మొత్తం మీద అత్యధిక ఫ్లోరైడ్ కలిగిన ప్రాంతం మునుగోడు నియోజకవర్గం. నేను ఒక విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. మిషన్ భగీరథ ప్రాజెక్టును తక్కువ ఖర్చుతోనే పూర్తి చేశాము. వంద శాతం పనులు పూర్తి అయిపోయాయని అంటున్నారు. ఎక్జిస్టింగ్ పైప్‌లైన్లను, ఎగ్జిస్టింగ్ ఓహెచ్ఆర్ ట్యాంకులను ఉపయోగించుకుని కంబైన్డ్‌గా అక్కడ ఇక్కడ సర్దుబాటు చేసుకుంటూ తక్కువ బడ్జెట్‌లో ప్రాజెక్టు పనులు పూర్తి చేశారు. మా నియోజకవర్గంలో ఆరు మండలాలు, రెండు మున్సిపాలిటీలు ఉంటే, రెండు మండలాల్లో ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా డెడికేటెడ్ పైపులైను వస్తుంది. కానీ, మిగతా ఆరు మండలాల్లో బడ్జెట్ లేక పైపులైను లేక, ప్రత్యేక ఓవర్‌హెడ్ ట్యాంకు లేక మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ వచ్చిన నీళ్లు సరిపోవు. ఇంట్లో నివసించే కుటుంబ జనాభాకు వాళ్లు ఇచ్చే నీటి సరఫరా సరిపోదు. కాబట్టి, తప్పకుండా వాళ్లకు బోరు నీరు కావాల్సిందే. మిషన్ భగీరథ నీళ్లు రెండు రోజులు రాకపోయినా ఓహెచ్ఆర్ ట్యాంకులకు బోర్లు ద్వారా నీళ్లు అందరికీ అందే అవకాశం ఉంది.

మిస్టర్ స్పీకర్:- రాజగోపాల్ రెడ్డి గారూ, నియోజకవర్గాల్లోని ఏమైనా సమస్యలు మిగిలిపోయి ఉంటే, వ్రాత పూర్వకంగా వారి దృష్టికి తీసుకురమ్మని గౌరవ మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. అటువంటి సమస్యలు ఏమైనా ఉంటే, వారి దృష్టికి తీసుకువెళ్లండి. వారు మిమ్మల్ని, అధికారులను పిలిపించి సమస్యలను పరిష్కరిస్తారు. ఇది క్లారిఫికేషన్ సమయం కాబట్టి, మీరు ఎక్కువ సమయం తీసుకుంటే కష్టమవుతుంది.

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, ఇది నా నియోజకవర్గంలోని సమస్య మాత్రమే కాదు. ప్రతి ఇంటికి డెడికేటెడ్ వాటర్ సప్లయ్ ఎగ్జిస్టింగ్ పైపులైన్ ద్వారా సరఫరా చేస్తున్న రెండు పైపులైన్లను మిక్స్ చేస్తున్నారు. ప్రజలు మిషన్ భగీరథ నీళ్లు తాగడం లేదు. మరల వాళ్లు ఫిల్టర్ వాటర్ కొనుక్కుని తెచ్చుకుంటున్నారు. దీనిని మీరు పరిశీలించండి. ఇది నా నియోజకవర్గంలోనే కాకుండా బయట ప్రాంతాల్లో కూడా జరుగుతుంది. వంద శాతం డెడికేటెడ్ పైపులైను ప్రతి ఇంటికీ రాలేదు. ముఖ్యంగా నేను మంత్రి గారికి చెప్పేదేమంటే, మునుగోడు నియోజకవర్గం ఫ్లోరైడ్ ప్రాంతం కాబట్టి, నా నియోజకవర్గంలో మాత్రం డెడికేటెడ్ పైపులైను, ప్రత్యేక వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సర్పంచులు కష్టపడుతున్నారని నేను చెప్పాను. అందుకు సర్పంచులను మంత్రిగారు కూడా అభినందించారు. సర్పంచులను అభినందించి వారితో మనందరం పని చేయించుకుంటున్నాము. కానీ, పెండింగ్ బిల్లుల వలన వాళ్లు అప్పుల పాలై మెంటల్ టెన్షన్‌లో వాళ్లు ఉన్నారు. కాబట్టి, వెంటనే బిల్లులు చెల్లించి వాళ్లను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. డిపిఓకు పర్మిషన్ ఇస్తాము. వాడుకోమంటారు. చాలా డబ్బు ఇరుక్కుపోయింది కాబట్టి, పెండింగ్ బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉంది.

అదేవిధంగా, గ్రామ పంచాయతీల భవనాల గురించి నేను మంత్రిగారిని అడిగాను. కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసుకున్నాము. సంతోషం. గ్రామ పంచాయతీల భవనాలు కట్టించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కాబట్టి, ఈ విషయమై మంత్రిగారు వివరణ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

హరీష్ రావు గారు ప్రాజెక్టుల విషయంలో చాలా బ్రహ్మాండంగా మాట్లాడారు. అధ్యక్షా, ఐదు ఊర్ల వాళ్లు త్యాగం చేస్తే, ఐదు వందల మందికి నీళ్లు వస్తాయి. గ్రామస్తులు త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నారు. భూములు ఇచ్చారు.

అందుకు సరిపడా నష్ట పరిహారం చెల్లించడం కూడా జరిగింది. ఆర్ అండ్ ఆర్ కి ఇంకా లొకేషన్ నిర్ణయించలేదు. ఎక్కడికి వెళ్లాలో తెలియదు. ఊరు చుట్టూ ఉన్న భూములను తోడేస్తున్నారు. నాకు బాధ అనిపించే విషయం ఏమంటే, రెండు సంవత్సరాల్లో ఒక్కరోజు కూడా పని ఆపలేదు. కానీ, త్యాగం చేసిన వ్యక్తిని పోలీసులను పెట్టి, బెదిరించి బయటకు గెంటేసిన తరువాత ప్రాజెక్టు కడుతున్నామంటే, వాళ్లు బ్రతికినన్ని రోజులు వాళ్ల మనసు ఎంత బాధపడుతుంది. గౌరవంగా వాళ్లు త్యాగం చేసిన భూములను తీసుకుంటున్నారు. ఈ విషయాన్ని నేను మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను. ఇది ఐదు ఊళ్ల ప్రజల సమస్య కాబట్టి, దీనిని పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

నేను ఉదయ సముద్రం ప్రాజెక్టు గురించి మాట్లాడాను. ఇంతకు ముందే 2014 సంవత్సరం వరకు 95 శాతం పనులు పూర్తి అయ్యాయి. కానీ, ఏడేళ్లలో ఐదు శాతం పనులు పూర్తి చేయలేదు. ఈ ఐదు శాతం పనులు పూర్తి చేస్తే లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఇదే విషయాన్ని గత బడ్జెట్ సమావేశాల్లో కూడా ప్రస్తావించాను. కానీ, ఈరోజు వరకు ఇంకా ఆ పనులు పూర్తి కాలేదు. కాబట్టి, ఈ విషయంలో మంత్రిగారు చర్యలు చేపట్టి, తక్షణమే పనులు పూర్తి చేయించాలని కోరుతున్నాను.

శ్రీ నన్నపనేని నరేందర్ (వరంగల్ ఈస్ట్):- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో కార్మిక శాఖలో ఉన్నటువంటి అన్-ఆర్గనైజ్డ్ మరియు ఆర్గనైజ్డ్ అని రెండు విభాగాలుగా చేసి తెలంగాణ భవన నిర్మాణ కార్మికులు మరియు సంక్షేమ మండలి, తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి ఒక భాగంగా చేసి కార్మికులందరి సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎన్నో బృహత్తర కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నది.

వరంగల్ పట్టణంలో 3లక్షల మంది కార్మికులు ఉంటారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి అన్-ఆర్గనైజ్డ్ సెక్టారులో భవన నిర్మాణ కార్మికులు, దానికి సంబంధిత కార్మికులు మొదట రూ.50లు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకుని, రూ.60లు రుసుము చెల్లించి, మొత్తం రూ.110లతో ఐదు సంవత్సరాల వరకు పరిమితి ఉంటుంది. కానీ, ఆర్గనైజ్డ్ సెక్టార్‌లో సంవత్సరానికి రెండు రూపాయలు కార్మికుడు కడితే, ఐదు రూపాయలు యజమాని కట్టి, మొత్తం ఏడు రూపాయలు అవుతుంది. రూ.110లు కట్టిన భవన కార్మికుల కుటుంబ సభ్యుల వివాహానికి రూ.30 వేలు, ప్రసూతికి రూ.30 వేలు, ప్రమాద బీమా రూ.6 లక్షలు, శాశ్వత అంగవైకల్యానికి రూ.5లక్షలు, పాక్షిక అంగవైకల్యానికి రూ.4లక్షలు, సహజ మరణానికి రూ.60 వేలు, అంత్యక్రియలకు రూ.30 వేలు ఇస్తున్నారు. కానీ, ఆర్గనైజ్డ్ సెక్టార్‌లో ఏడు రూపాయలు అనేది సంవత్సరానికి మాత్రమే వర్తిస్తుంది. కానీ, ప్రమాదం జరిగితే రూ.30 వేలు, శాశ్వత అంగవైకల్యానికి రూ.20వేలు, పాక్షికంగా అంగవైకల్యానికి రూ.10 వేలు, సహజ మరణానికి రూ.10 వేలు, అంత్యక్రియలకు రూ.5 వేలు చెల్లిస్తున్నారు. నా విన్నపం ఏమంటే, భవన నిర్మాణ కార్మికులు దానికి సంబంధించిన కార్మికులు ఉదాహరణకు వరంగల్ పట్టణంలో 20 వేల మంది భవన నిర్మాణ కార్మికులు ఉంటారు. కానీ, 2 లక్షల 80 వేల మంది ఆర్గనైజ్డ్ సెక్టార్‌లో ఉంటారు. ఆర్గనైజ్డ్ మరియు అన్-ఆర్గనైజ్డ్ వాళ్లు ఇరువురూ సమాంతరంగా పని చేస్తారు. మానవతా దృక్పథంగా ఆలోచించి ఆర్గనైజ్డ్ సెక్టారులోని వారికి సమానంగా డబ్బులు వచ్చే విధంగా చూడాలి. ఇది గ్యాప్ అమౌంట్ మాత్రమే ఉంటుంది. ప్రమాదవశాత్తు వచ్చిన నష్టానికి తగిన సహాయ, సహకారాలు అందించాలని కార్మిక శాఖ మంత్రిగారికి, అదేవిధంగా సంబంధిత శాఖ అయిన మున్సిపల్, పరిశ్రమలు, సాంకేతిక శాఖా మాత్యులు కేటీఆర్ గారిని కూడా ప్రత్యేకంగా విన్నవించుకుంటున్నాను.

6.40 సా. **శ్రీ ఎమ్. రఘునందన్ రావు:-** గౌరవ పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు ఇచ్చిన నిధులను ఉదాహరణగా చెప్పడం జరిగింది. వారు చెప్పిన రాష్ట్రాల పేర్లలో బీహార్‌కు రూ.1800 కోట్లు, మధ్యప్రదేశ్‌కు రూ.1200 కోట్లు, రాజస్థాన్‌కు రూ.2500 కోట్లు ఉపాధి హామీ మరియు ఇతర పథకాల క్రింద .....

(కొంత మంది అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, రెండు గంటల సేపు మాట్లాడిన గౌరవ ఇద్దరు సభ్యులు కూడా చాలా సందర్భాలలో కేంద్ర ప్రభుత్వం పాగుడుతుంది పథకాలకు నిధులు ఇస్తున్నదని చెప్పారు. కంప్యారిజన్‌లో కన్‌క్లూజన్‌లో గౌరవ పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌గారు చెప్పిన అంకెలను నేను మీ ముందు ఉంచుతున్నాను. మంత్రిగారు నన్ను సరి చేశారు అందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. మిషన్ భగీరథ కోసం బీహార్‌కు రూ.1800 కోట్లు, మధ్యప్రదేశ్‌కు రూ.1200 కోట్లు, రాజస్థాన్‌కు రూ.2,500 కోట్లు, ఉత్తరప్రదేశ్‌కు రూ.500 కోట్లు, గుజరాత్‌కు రూ.600 కోట్లు, తెలంగాణకు రూ.412 కోట్లు ఇచ్చారని చెప్పారు. ఆయా రాష్ట్రాల పరిణామాలను భట్టి సైజును బట్టి రాజస్థాన్‌లో మిషన్ భగీరథ చేయాలంటే చాలా ఇబ్బంది ఉంటుంది. This is very unfair. మిషన్ భగీరథ కోసం తీసుకొచ్చి కేంద్రం మీద బదనాం చేసిపోతారు. గజ్వేల్‌లో మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ప్రధానమంత్రిగారు వచ్చిన రోజు ఈ సభలో ఉన్న అనేకమంది పెద్దలు ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రిగారికి చేసిన విజ్ఞప్తి ఏమంటే మీ ప్రేమ, ఆదరాభిమానాలు మాకు చాలు, మా రాష్ట్రంలో మిగులు బడ్జెట్ బాగా ఉంది ఈ కార్యక్రమాన్ని చేసి ప్రజలకు నీళ్లు అందిస్తామని చెప్పారు తప్ప బడ్జెట్ అడగలేదు. గజ్వేల్‌లో మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ప్రారంభించిన రోజు ప్రధానమంత్రిగారిని ముఖ్యమంత్రిగారు అడిగిన మాటలను తమరి ద్వారా మంత్రిగారి ముందు ఉంచుతున్నాను.

దేశ భక్తి, రాష్ట్ర భక్తి, ఎం.పి.గారు రాసిన ఉత్తరం, మా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గారు రాసిన ఉత్తరం గురించి రాష్ట్ర ఆర్థిక మంత్రిగారు ఉటంకిస్తూ డి.పి.ఆర్.లను అడిగారా అన్నారు. పేకావత్ గారు రాసిన లేఖలో డి.పి.ఆర్‌లను అడిగారని చెప్పారు. కేంద్ర జలవనరుల శాఖా మంత్రి రాష్ట్ర ప్రభుత్వానికి మలన్నసాగర్ విషయంలోని మూడవ టిఎమ్‌సి విషయంలో డి.పి.ఆర్. అడిగిన మాట వాస్తవం. అది అన్ని దినపత్రికలలో కూడా వచ్చింది. సంబంధిత మంత్రిగారికి అధికారికంగా లేఖ వచ్చింది. Apex Council లోపల జరిగిన కంప్లైట్స్ సందర్భంగా కేంద్ర మంత్రిగారు మూడవ టిఎమ్‌సికి సంబంధించిన డి.పి.ఆర్‌లు ఇచ్చిన తర్వాతనే మీరు అక్కడ పనులు ప్రారంభించండి. అంతవరకు పనులు ప్రారంభించవద్దని సంబంధిత మంత్రిగారు దానికి సంబంధించి స్టే ఇచ్చారు. రాష్ట్రభక్తులు, దేశ భక్తులు గురించి మంత్రిగారు అన్నారు. ఎవరికి ఏ భక్తి ఉందో అందరికి తెలుసు. మేమందరం కూడా తెలంగాణ ఉద్యమం చేసి వచ్చిన వాళ్లమే. తెలంగాణ రాష్ట్రం కోసం మేము కూడా కొట్లాడాము, భారతీయ జనతాపార్టీ మద్దతు ఇవ్వకపోతే ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో పెట్టిన బిల్లు పార్లమెంట్‌లో పాస్ అయ్యేది కాదని మంత్రివర్యులు .....

(మైక్ కట్‌చేయడమైనది)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- అధ్యక్షా, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రిగారికి సంబంధించిన క్లారిఫికేషన్‌ను అడుగుతున్నాను. మహబూబాబాద్ నుండి కోదాడ వయా ఖమ్మం కొరివి మండల కేంద్రం నుండి వెళ్లే నేషనల్ హైవే 365ఎ ఉంది. ఈ నేషనల్ హైవేకు 11,00కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. అది కోదాడ నుంచి ఖమ్మం వరకు ఫోర్ లైన్ రోడ్డు వేస్తున్నట్లుగా సమాచారం ఉన్నది. ఇందులో భాగమైన నేషనల్ హైవే ఖమ్మం నుండి మహబూబాబాద్ వయా కొరివికి ఎందుకు చేయలేదు దానికి కారణం ఏమిటో నాకు తెలియదు. ఈ విషయంలో దయచేసి మంత్రిగారు సమాచారం తెలియజేయాలి.

2020 ఏప్రిల్ నెలలో డోర్నకల్ నియోజకవర్గం పాలకుర్తి నియోజకవర్గంలో భాగంగా తొర్రూర్ మండలం తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ వరకు ఉన్న ఎస్ఆర్ఎస్పి స్టేజ్-2 కాలువలకు రెండు సంవత్సరాల క్రితం గౌరవ ముఖ్యమంత్రిగారు దయతో రూ.653 కోట్లు మంజూరు చేశారు. వెంటనే టెండర్లు పిలిచి పనులు చేయిస్తే బాగుంటుంది. ఆ ప్రాంతం అంతా మెట్ట ప్రాంతం, కరువు

ప్రాంతం గౌరవ ముఖ్యమంత్రిగారి దయ వలన కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి మా ప్రాంతానికి నీళ్లు తీసుకుని రావడం జరిగింది. మా ప్రాంత రైతులందరూ చాలా సంతోషంగా ఉన్నారు. ఆ ఒక్కపని కూడా పూర్తి చేయాలని ఆర్థికశాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

రాష్ట్రంలో ఉన్న 3,200 మంది కళాకారులకు పెన్షన్లు ఇస్తున్నారు. కానీ, ఎందుకో ఓవర్‌సైట్‌లో అది తప్పినట్టుగా నేను భావిస్తున్నాను. వారికి ఇప్పటివరకు రూ.15,00లు చెల్లించడం జరుగుతున్నది. గౌరవ ఆర్థికశాఖ మంత్రిగారి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి రాకపోవచ్చు. గతంలో రూ.200 ఉన్నప్పుడు మన ప్రభుత్వంలో రూ.500 ఇవ్వడం జరిగింది. కానీ, మిగతావారందరికి సుమారు రూ.2,000 నుంచి రూ.3,000లు ఇవ్వడం జరుగుతున్నది. దయచేసి వాళ్లకు రూ.3,000లు పెన్షన్ ఇస్తే బాగుంటుందని మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీమతి గొంగిడి సునీత (ఆలేరు):- అధ్యక్షా, వరంగల్ నేషనల్ హైవే 163లో నూతనంగా బైపాసు రోడ్డు నిర్మాణం అయినది. నా నియోజకవర్గానికి సంబంధించి రెండు అండర్ పాసులు అవసరం ఉన్నాయని గతంలో ముఖ్యమంత్రిగారి ద్వారా కేంద్ర ప్రభుత్వానికిస్వయంగా నేను కూడా ముఖ్యమంత్రిగారి సలహా మేరకు నితిన్‌గడ్కరీగారిని కలిసి వారికి వినతిపత్రాలను ఇవ్వడం జరిగింది. అందులో ఆలేరు నుంచి జీడికల్ వెళ్లే రోడ్డు దాదాపు రెండు జిల్లాలకు కనెక్టివిటి ఉన్న అండర్‌పాసు, అదే విధంగా నా స్వగ్రామమైన వంగపల్లి గ్రామం నుంచి మూటకొండూరు మీద దాదాపు 18 మండలాలకు కనెక్టివిటీ ఉన్న రోడ్డుకు అండర్‌పాస్ కావాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అందులో కేవలం ఆలేరు నుంచి జీడికల్ వెళ్లే రోడ్డుకు మంజూరు ఇచ్చారు కానీ, వంగపల్లి మూటకొండూరుకు సంబంధించి మంజూరు ఇవ్వలేదు దయచేసి ఆర్‌అండ్‌బిశాఖ మంత్రిగారు ఈ విషయంపై చర్యలు తీసుకుని వెంటనే అక్కడ అండర్‌పాసులు ఏర్పాటు చేయించాలని కోరుతున్నాను. ఎందుకంటే ఇప్పటికే అక్కడ అనేక ప్రమాదాలు జరిగాయి. అది యాక్సిడెంట్ జోన్‌గా మారుతుంది కాబట్టి వెంటనే ఈ విషయం మీద క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఆళ్ల వెంకటేశ్వర రెడ్డి (దేవరకద్ర):- అధ్యక్షా, సిసికుంట నుంచి కురుమూర్తికి వెళ్లే రోడ్డుకు సంబంధించి జి.ఓవచ్చి రెండు సంవత్సరాలైంది. ఈ బడ్జెట్ సమావేశాల తర్వాత టెండర్లు పిలుస్తామన్నారు కాబట్టి వెంటనే టెండర్లు పిలవాల్సిందిగా ఆర్ అండ్ బి శాఖామంత్రిగారిని కోరుతున్నాను.

కొత్త గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసుకున్నాము కాబట్టి అన్ని గ్రామపంచాయతీలలో గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం తప్పనిసరిగా ఈ బడ్జెట్ తర్వాత టేకప్ చేయాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారు చూస్తున్నారు. రెడ్యానాయక్‌గారు ప్రస్తావించిన ఫోర్‌లైన్ రోడ్ విషయంలో ఎన్‌హెచ్‌ఏతో పర్యాస చేసి ఆ సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తాము. గౌరవ సభ్యురాలు గొంగిడి సునీత గారు రెండు అండర్ పాసులకు సంబంధించి కోరారు. మేము ఆల్‌రెడీ ఎన్‌హెచ్‌ఏ వాళ్లకు లెటర్ రాశాము. ఈ విషయాన్ని కూడా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను. ఆళ్లవెంకటేశ్వర రెడ్డిగారు అడిగిన టెండర్ విషయం పరిశీలనలో ఉన్నది. త్వరలోనే పూర్తి అయ్యే ఏర్పాటు చేస్తాము.

6.50 సా. **శ్రీ టి. హరీష్ రావు:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజగోపాల్‌రెడ్డిగారు ఉదయసముద్రం విషయంలో వారు ఏందంటే, ఒక అబద్దాన్ని ఊరికే చెబితే, నిజమవుతుందన్నట్లుగా చెబుతారు. ఉదయ సముద్రం పనులు దాదాపు 95 శాతం వరకు పూర్తయింది, 5 శాతం పూర్తి చేస్తే అయిపోతుందంటున్నారు. 95 శాతం పూర్తయితే.....

(గౌరవ సభ్యులు రాజగోపాల్ రెడ్డి గారి నుండి అంతరాయం)

ఇట్లా మీరు గోబెల్స్ చెప్పాద్దు బాయ్‌సాబ్. గోబెల్స్ ఎట్లా చెబుతారు? ఇప్పుడు ఆ పని మెల్లగా అవుతుందని చెప్పు, తొందరగా చేయమని విజ్ఞప్తి చేయండి. 95 శాతం పూర్తయిందని మీరు చెబితే ఎట్లా? అంటే ప్రజల దృష్టిలో రాంగ్ మెస్సేజ్ పోతుంది. అధ్యక్షా, నేను ఇందాకనే చెప్పాను. గత ప్రభుత్వ హయాంలో రూ.197 కోట్లు ఖర్చు పెడితే, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత అదే ఉదయసముద్రం మీద రూ.193 కోట్లు ఖర్చు పెట్టామని చెప్పాం. వారు చెప్పినట్లు 95 శాతం పనులు పూర్తయితే మరి ఈ రూ.193 కోట్లు ఎందుకు అవసరం పడతాయి? అంటే 95 శాతం కాదు కదా సగం కూడా కాలేదు అని అర్థమైనట్లే కదా. ఇప్పుడు మేము కరెక్షన్ చేయకపోతే ఏదో నిజంగానే టీఆర్ఎస్ ప్రభుత్వం 5 శాతం పని చేయడం లేదని జనం దృష్టిలో అనుకుంటారు కదా అధ్యక్షా. అయినా వారు చెప్పినట్లు, ఉదయసముద్రంలో మొత్తం టన్నెల్ అయిపోయింది, పంపులు అయిపోయాయి, సర్జ్‌పూల్, పంప్‌హౌజ్, మోటార్లు కూడా ఫిట్ అయినాయి. సబ్‌స్టేషన్ కూడా పూర్తయింది. ఇవన్నీ కూడా తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాతనే చేసింది. నేనే నీటిపారుదల శాఖ మంత్రిగా ఆరోజు అక్కడికి పోయిన నాడు సర్జ్‌పూల్ కనీసం త్రవ్వను కూడా లేదు. ఇప్పుడు సర్జ్‌పూల్ త్రవ్వి మోటార్లు తెచ్చి ఫిట్ చేయడం కూడా అయింది. టన్నెల్ త్రవ్వడం కూడా అయింది. కొద్దిపాటి లైనింగ్ మాత్రమే దాంట్లో పెండింగ్ ఉంది. ఆ లైనింగ్ పూర్తి చేసి త్వరలోనే నివ్మల్నే తీసుకొని వెళ్లి ఉదయసముద్రంలో నీళ్లు పోయిస్తాం.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

గౌరవనీయులు దివాకర్‌రావు గారు ఇందాక అడిగారు. నేను మరచిపోయాను. ఆ గూడెం లిఫ్ట్ ఇరిగేషన్‌లో GRP పైపులు తొందరగా ఫేయిలవుతున్నాయి, బాగా ఇబ్బందవుతుందని అన్నారు. ఎక్కడెక్కడ అయితే GRP పైపు ఫేయిలవుతుందో, అక్కడ MS పైపుతో మార్చాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. దానిని రెక్టిఫై చేస్తాము. అలాగే గూడెం గ్రామానికే నీళ్లు రావడం లేదు, లిఫ్ట్ పెట్టాలన్నారు. దాని విషయంలో ఇప్పటికే ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. తూర్పు ఆదిలాబాద్ జిల్లాలోని 5 నియోజకవర్గాలకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో Detailed Project Report (DPR) ప్రతిపాదన తయారవుతున్నది. తప్పకుండా ఆ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు పెట్టి, మిగిలిపోయిన ప్రాంతాలకు సాగునీరు అందించడం జరుగుతుంది.

అదే విధంగా పైలెట్ రోహిత్‌రెడ్డి గారు యువ శాసన సభ్యుడు. కోటిపల్లి వాగు గురించి కూడా అడిగారు. వాగు అయితే కండీషన్‌లో ఉంది. ఇంకా ఏదైనా అవసరముంటే ప్రతిపాదించండి. తప్పకుండా ప్రభుత్వం పరిశీలిస్తుంది. అలాగే కోటిపల్లివాగు కెనాల్స్ ఆధునీకరణ గురించి అడిగారు. రూ.103 కోట్లతో ప్రతిపాదనలు వచ్చాయి. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. శివసాగర్ ప్రాజెక్టు గురించి కూడా రోహిత్‌రెడ్డి గారు అడిగారు. దానికి సంబంధించి ఒక 12 ఎకరాల భూసేకరణ పెండింగ్ ఉండి ఆగింది. త్వరితగతిన ఆ 12 ఎకరాల భూసేకరణ పూర్తి చేసి శివసాగర్ ప్రాజెక్టును కూడా ముందుకు తీసుకొని పోతామని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు రాజగోపాల్‌రెడ్డి గారు కాళేశ్వరం ప్రాజెక్టు అంటే వారికి ఏదో ఇష్టం లేనట్లుగా, కోపంగా మాట్లాడుతుంటారు. మా నల్గొండకు ఏమొచ్చిందని మాట్లాడుతున్నారు. అయ్యా! రాజగోపాల్‌రెడ్డి గారూ, కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యమా అని 3 లక్షల 64 వేల ఎకరాలకు ఎస్ఆర్ఎస్పి స్టేజ్-2లో భాగంగా నల్గొండ జిల్లాలోని తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాలకు పుష్కలంగా నీరు వస్తున్నది.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

దాన్ని ఒక మాట మీరు అభినందించాలి. అనాడు ఎస్ఆర్ఎస్పి స్టేజ్-2లో తుమ్మలు మొలిచాయి. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాతనే మిడ్‌మానేరు నుంచి అద్భుతంగా Lower Manair Dam (LMD) నుంచి నీరు వచ్చి ఇవ్వాళ తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాలలో మండుటెండలలో ఇవ్వాళ కూడా చెరువులు మత్తల్లు

దూకుతున్నాయి. ఎస్ఆర్ఎస్పి స్టేజ్-2 క్రింద రెండు పంటలకు తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాలకు నీళ్లు ఇచ్చాం. ఇవ్వాళ ఒక్క చెరువు, రెండు చెరువులు కాదు 956 చెరువులు ఎస్ఆర్ఎస్పి స్టేజ్-2లో కాళేశ్వరం నీళ్లతో నింపడం జరిగింది. ఎస్ఆర్ఎస్పి స్టేజ్-2లో మేజర్ బెనిఫిషరీ పూర్వపు నల్గొండ జిల్లా ప్రస్తుతం సూర్యాపేట జిల్లా. ఆ ఫలితం మన జిల్లాకు దక్కిందనే విషయాన్ని గౌరవ సభ్యులు మమ్మల్ని అభినందిస్తే సంతోషం అనిపిస్తుంది. వారు ఇందాక ఇంకో మాట కూడా అన్నారు. డిండీకి సోర్స్ ఫైనల్ కాలేదు అనే మాట మాట్లాడారు, which is not correct. వొట్టెం రిజర్వాయరు నుంచి 0.5 టిఎంసి ఇవ్వాలని డిండీకి సోర్సును కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు ఫైనల్ చేశారు. దానికి అనుగుణంగా మా ఇంజనీర్లు పని చేయడం కూడా జరుగుతుందనే విషయం కూడా గౌరవ సభ్యులు గమనించాలి. Rehabilitation and Resettlement (R&R)కి సంబంధించి కూడా తప్పకుండా శివన్నగూడెం, కిష్టారాంపల్లి R&R పనులకు మేము ప్రభుత్వం తరఫున ఆదేశాలు ఇస్తాం. మీరు కూడా సహకరించండి. ఏదైతే R&R ప్యాకెజ్ ఇతర ప్రాజెక్టులలో అన్ని చోట్ల ఇస్తున్నామో, అదే పద్ధతిలో ఇక్కడ కూడా రైతాంగానికి అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దానిని వీలైనంత త్వరితగతిన పూర్తి చేస్తామని మరొక్కసారి మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు రఘునందర్రావు గారు కూడా మాట్లాడుతూ, సభను మిస్లీడ్ చేసే ప్రయత్నం చేశారు. అధ్యక్షా, భారతదేశంలో ఏ రాష్ట్రానికి లేనటువంటి చట్టాన్ని తెలంగాణ రాష్ట్రం కోసం ప్రత్యేకంగా తీసుకురండీ అని కేంద్ర పర్యావరణ మంత్రి ప్రకాష్ జవదేకర్ గారికి లేఖ రాశారు. దేశంలో లేని చట్టం తెలంగాణకు తెచ్చి CWC క్లియరెన్స్ లేనిది మీరు ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ ఇవ్వొద్దు, ఫారెస్ట్ క్లియరెన్స్ ఇవ్వొద్దు అంటే ఈ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బ తీయడమా, కాదా? ఈ రాష్ట్రంలోని ప్రాజెక్టులను ఆపాలనే ఉద్దేశమా, కాదా? ఈ రాష్ట్రానికి ద్రోహం తలపెట్టడమా, కాదా? ఈ రాష్ట్రానికి ద్రోహం తలపెట్టే వాళ్లని ఏమంటారు?

(" ద్రోహులు, ద్రోహులు " అని అధికార పార్టీ సభ్యులు నినదించారు)

ఇంకా దానిని డిఫెండ్ చేసే ప్రయత్నమా? వారికి చేతనైతే ఈ రాష్ట్రానికి ఒక జాతీయ ప్రాజెక్టును తీసుకురావాలి. ఒక శాలువ కప్పుతాం. దండ వేస్తాం. సన్మానం చేస్తాం. వారు రాష్ట్రప్రాజెక్టులు ఆపుతారా? రాష్ట్రప్రాజెక్టులకు అనుమతులు ఆపండి అని దానికోసం ఒక ప్రత్యేకమైన చట్టం తీసుకురమ్మని మాట్లాడటం అంత దుర్మార్గమైనటువంటి పని ఇంకొకటి ఉండదు. ఇది చాలా చాలా దురదృష్టకరం అధ్యక్షా.

(అంతరాయం)

శ్రీ ఎర్రబెల్లి దయాకర్రావు:- అధ్యక్షా, జాఫర్ హుసేన్ గారు కొత్త పెన్షన్లు, చనిపోయిన వారి పెన్షన్లకు సంబంధించి మాట్లాడారు. అది కోనసమయంలో కొంత బ్యాక్ అయింది. కొత్త పెన్షన్ల గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు పరిశీలిస్తున్నారు. చనిపోయిన వారి కుటుంబాలకు ఏ రూపంలో పెన్షన్ ఇవ్వాలని పరిశీలిస్తున్నాం. త్వరలో నిర్ణయం కూడా తీసుకుంటాం. మిత్రులు రాజగోపాల్రెడ్డి గారు ఇంతకుముందు మాట్లాడారు. మిషన్ భగీరథ క్రింద 329 గ్రామాలు ఉన్నాయి. మనం 283 కొత్త OHSలు కట్టాం. పాతవి 2014 వాడుకుంటున్నాం. వాస్తవమే. 909 కిలోమీటర్లకు కొత్త పైపులు వేశాం. 275 పాత పైపులు ద్వారా ఇంటింటికి వంద లీటర్ల నీటిని ఇస్తున్నాం. పాత పైప్లైన్ ద్వారా, పాత OHS ద్వారా ఇస్తున్నవి బంద్ చేసి కొత్తవి కట్టాలి, కొత్త పైపులైన్లు వేయాలని మీరు పదే పదే చెప్పడం జరుగుతోంది. కాని అవి బాగున్నాయి. మంచిగా లేని దగ్గర పాత పైపులను తీసేశాం. మీ ప్రభుత్వ హయాంలో 9 సంవత్సరాల క్రితమే వేసిన పైపులే అవి. 9 సంవత్సరాల క్రితమే సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్ క్రింద వేసిన పైపుల ద్వారానే నీటిని వాడుకుంటున్నాం. 9 సంవత్సరాల క్రితం వేసిన పైపులను తీసేయమంటే ఎలా? వాటిని ఇందులో ఇన్వాల్వ్ చేసి వాడుకుంటున్నాం.

(అంతరాయం)

మీరు ఒక విషయం వినండీ. మీరు అధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి, రెవ్యూ చేసి, నాకు రిపోర్టు ఇవ్వండి.

ఎక్కడైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని మీకు లెటర్ కూడా రాశాం. పరిష్కరిస్తాం. మిత్రులు రఘునందర్‌రావు గారు చెప్పారు. నేను వారిని ఏమనలో నాకు అర్థం కావడం లేదు. వారు తెలిసే మాట్లాడుతున్నారా? వారు మంచి ఇంటలిజెంట్ అడ్వకేట్. నీతి ఆయోగ్ సంస్థ.....

(సభ్యులు రఘునందన్‌రావు గారి నుండి అంతరాయం)

ముందు నువ్వు వినవయ్యా! నీకు లెక్కలు తెలియకపోతే తెలుసుకో. నేను ఉత్తగనే గాలికి మాట్లాడుతాను అంటే కష్టం. నేను ఒకటే ఛాలెంజ్ చేస్తున్నాను. తెలంగాణలో అమలవుతున్న మిషన్ భగీరథ స్కీమ్‌ను నా చేతులమీదుగా ప్రారంభించానని చెప్పి, నీతి ఆయోగ్ అనే కేంద్ర సంస్థను, ఈ రాష్ట్రానికి వచ్చి, ఇక్కడ ఆ స్కీమ్ అమలవుతున్న తీరుతెన్నులను పరిశీలించమని పంపడం జరిగింది. ఆ నీతి ఆయోగ్ సంస్థ వారు తెలంగాణ అంతటా ఈ స్కీము అమలును పరిశీలించి, రూ.19 వేల కోట్లు ఈ పథకానికి కేటాయించాలని వారు కేంద్రానికి సిఫారసు చేశారు. అయినా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఇవ్వాళ ఈ సార్ పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇస్తున్నారు. నాకు చాలా బాధ అనిపిస్తోంది. వారు ఉత్తగనే మన తెలంగాణ రాష్ట్రానికి వచ్చే డబ్బులు రాకుండా చెడగొట్టేందుకే ఉన్నారు. ఇంతకుముందు హరీష్‌రావు గారు చెబుతుంటే, ఎటువంటి ఎంపీలను గెలుచుకున్నామని నాకు చాలా బాధగా అనిపించింది. తెలంగాణ విభజన చట్టంలో మూడు అంశాలు పెట్టారు. ఆ సమయంలో అక్కడ హరీష్‌రావు గారు ఉన్నారు, వినోద్ గారు ఉన్నారు, మాజీ పార్లమెంటు సభ్యునిగా నేను కూడా అక్కడే ఉన్నాను. ఆ సమయంలో కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్శిటీ, బయ్యారం అనే 3 అంశాలను పట్టుబట్టి విభజన చట్టంలో పెట్టించడం జరిగింది. ఇవి విభజన చట్టంలోనే పొందుపరచడం జరిగింది.

7.00 రా. రాష్ట్ర విభజన చట్టంలో చెప్పినవే తీసుకురండి. కొత్తవేమీ అవసరం లేదు, రాష్ట్రానికి మీరు కొత్త ప్రాజెక్టులు తెస్తారనే ఆశ మాకు లేదు. దయచేసి ఉన్నవి చెడగొట్టకండి. లేనిపోని అబద్ధాలు, మాయ మాటలు చెప్పి దుబ్బాకలో గెలవడంతో ఇక రాష్ట్రమంతా ఊగిపోతోందని అనుకోవడం తప్పు. మొన్న పట్టభద్రుల నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికలలో మిమ్మల్ని తుక్కుతుక్కుగా ఓడగొట్టారు కదా, ఇంకా కూడా మీకు తెలిసి రాకపోతే మేము ఏమి చేయాలి. అబద్ధపు మాటలెప్పుడూ చెల్లవు. అబద్ధపు మాటలను మళ్లీ మళ్లీ నమ్మరు. రెండోసారి చెబితే అదే మిమ్మల్ని తిరిగి కొడుతుంది. వరంగల్‌లో మీ మెజారిటీని నాలుగో స్థానానికి తీసుకెళ్లారు, ఇంకా మీకు తెలియడం లేదు. మన రాష్ట్రంకన్నా అస్సాం చిన్న రాష్ట్రం. పెద్ద రాష్ట్రాలకు ఇచ్చామని గొప్పగా చెబుతున్నారు కదా, మరి అస్సాం మన రాష్ట్రం కన్నా చిన్నదా పెద్దదా? అస్సాం రాష్ట్రానికి రూ.1600 కోట్లు ఇచ్చారు. మనకి మాత్రం ఇవ్వడం లేదు. మీరే ప్రపోజల్ చేశారు కదా. చేసిన వాటికి ఇవ్వరు. మిషన్ భగీరథ నిర్వహణకు రూ.2వేల కోట్లు ఇవ్వమని అడిగితే ఇవ్వడం లేదు. మేము ప్రయత్నిస్తామని చెప్పరు. మీరు నలుగురు ఎంపీలున్నారు, ఒక కేంద్ర మంత్రి ఉన్నారు . నిజాంబాదులో ఆశ పెట్టారు, కరీంనగర్‌లో ఆశ పెట్టారు. మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చండి. రాష్ట్రవిభజన చట్టంలో ఉన్న హామీలను నిలబెట్టుకోండి. చేతనైతే చేయండి, లేకపోతే వదలేయండి.

శ్రీ సిహెచ్. మల్లారెడ్డి:- అధ్యక్షా, రెండు వెల్ఫేర్ బోర్డులున్నాయి. లేబర్ వెల్ఫేర్ బోర్డు వేరు, కనస్ట్రక్షన్ బోర్డు వేరు. సంబంధిత బోర్డు ప్రకారమే కార్మికులకు వెల్ఫేర్ స్కీములు వర్తిస్తాయి. గౌరవ సభ్యులు రఘునందన్‌రావు గారు న్యాయమైన ప్రశ్నే అడిగారు. వారు సూచించినట్లుగా రెండు బోర్డులకు సమానంగా వర్తించేలా పరిశీలిస్తాం.

MR. SPEAKER:- Discussion and Reply on Demands for Grants for 2021-2022 is over.

DEMAND NO. XX - LABOUR AND EMPLOYMENT

Mr. Speaker:- The Question is:

To reduce the allotment of Rs. 436,04,93,000/- for Labour and Employment Rs. 100/-.

చదువుకున్న యువతకు నిరుద్యోగ భృతి చెల్లింపు విషయాన్ని విస్మరించినందుకు.

To reduce the allotment of Rs. 436,04,93,000/- for Labour and Employment Rs. 100/-.

సెల్ఫ్ ఎంప్లాయిమెంట్‌కు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయనందుకు.

To reduce the allotment of Rs. 436,04,93,000/- for Labour and Employment Rs. 100/-.

భవన నిర్మాణ రంగంలోని మహిళా కార్మికులకు నిబంధనల మేరకు వేతన చెల్లింపులు జరగనప్పటికీ తగిన చర్యలను తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 436,04,93,000/- for Labour and Employment Rs. 100/-.

గల్ఫ్ దేశంలో మగ్గుతున్న తెలంగాణ ప్రాంతం వారి కార్మికుల కుటుంబాల పరిరక్షణకు సరైన చర్యలను తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 436,04,93,000/- for Labour and Employment Rs. 100/-.

రాష్ట్రంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తగిన చర్యలను తీసుకోనందుకు.

DEMAND NO. XXXI - PANCHAYAT RAJ

To reduce the allotment of Rs. 12,332,07,60,000/- for Panchayat Raj Rs. 100/-.

గ్రామ పంచాయితీలకు సకాలంలో నిధుల విడుదలకు చర్యలను తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 12,332,07,60,000/- for Panchayat Raj Rs. 100/-.

పంచాయతీ కార్యదర్శుల పనివేళల విషయంలోను, వారి ఉద్యోగ భద్రత విషయంలో సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 12,332,07,60,000/- for Panchayat Raj Rs. 100/-.

రాష్ట్రంలోని పలు పంచాయతీల పరిధిలో మౌళిక సదుపాయాల కల్పన విషయంలో నిర్లిప్తతగా వ్యవహరిస్తున్నందుకు.

To reduce the allotment of Rs. 12,332,07,60,000/- for Panchayat Raj Rs. 100/-.

అనేక గ్రామ పంచాయితీలలో సురక్షిత త్రాగునీటి సరఫరాకు మరియు పారిశుద్ధ్య నిర్వహణకు సరైన చర్యలను తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 12,332,07,60,000/- for Panchayat Raj Rs. 100/-.

మైనింగ్, స్టాంప్ డ్యూటీ నిధుల వాటాలను గ్రామ పంచాయతీలకు సకాలంలో అందే విధంగా తగిన చర్యలను తీసుకోనందుకు.

DEMAND NO. XXXII - RURAL DEVELOPMENT

To reduce the allotment of Rs. 12,658,94,46,000/- for Rural Development Rs. 100/-.

రాష్ట్రంలోని పలు గ్రామాలలో రహదారుల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ, సరైన చర్యలను తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 12,658,94,46,000/- for Rural Development Rs. 100/-.

రాష్ట్రంలోని పలు గ్రామాలలో సురక్షిత త్రాగునీటి సరఫరాను పూర్తిస్థాయిలో కల్పించనందుకు.

To reduce the allotment of Rs. 12,658,94,46,000/- for Rural Development Rs. 100/-.

రాష్ట్రంలోని పలు గ్రామాలలో వీధి లైట్ల నిర్వహణ విషయంలో అలసత్వం చూపుతున్నందుకు.

To reduce the allotment of Rs. 12,658,94,46,000/- for Rural Development Rs. 100/-.

రాష్ట్రంలోని పలు గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్నందుకు.

To reduce the allotment of Rs. 12,658,94,46,000/- for Rural Development Rs. 100/-.

అనేక గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ యువతకు ఉపాధిని కల్పించే కార్యక్రమాలను అమలు చేయనందుకు.

DEMAND NO. XI - ROADS, BUILDINGS AND PORTS

To reduce the allotment of Rs. 8,594,34,71,000/- for Roads, Buildings and Ports Rs. 100/-.

తెలంగాణ ప్రాంతంలో డ్రైపోర్ట్ ఏర్పాటు హామీ అమలు విషయంలో వైఫల్యం చెందినందుకు.

To reduce the allotment of Rs. 8,594,34,71,000/- for Roads, Buildings and Ports Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక జిల్లాలలో జిల్లా కేంద్రానికి మరియు రాష్ట్ర రాజధానికి మధ్య ఉన్న గ్రామీణ ప్రాంత రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ, సరైన చర్యలను తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 8,594,34,71,000/- for Roads, Buildings and Ports Rs. 100/-.

పునరాకృతి మరియు కొత్త భవనాల నిర్మాణాల నెపంతో రాష్ట్ర రాజధానిలో అనేక ప్రభుత్వ భవనాలను కూల్చివేస్తూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నందుకు.

To reduce the allotment of Rs. 8,594,34,71,000/- for Roads, Buildings and Ports Rs. 100/-.

గిరిజన ప్రాంతాల్లోని అనేక గ్రామాలలో సరైన రహదారి సౌకర్యం లేనప్పటికీ తగిన చర్యలను ఇప్పటికవరకు తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 8,594,34,71,000/- for Roads, Buildings and Ports Rs. 100/-.

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మిషన్ భగీరథ పైపుల ఏర్పాటు కోసం త్రవ్వబడ్డ రోడ్ల పునః నిర్మాణానికి ప్రత్యేక చర్యలను తీసుకోనందుకు.

DEMAND NO. XXXIII - MAJOR AND MEDIUM IRRIGATION

To reduce the allotment of Rs. 15,683,98,45,000/- for Major and Medium Irrigation Rs. 100/-.

Failure of the Government in stopping the construction of Rayalaseema Lift Irrigation near Sangameshwara, Kurnool District, by A.P. Government.

To reduce the allotment of Rs. 15,683,98,45,000/- for Major and Medium Irrigation Rs. 100/-.

Regarding non allocation of required funds for the completion of pending Irrigation projects like, Kalwakurthy, Dindi, R.D.S., Udaya-samudram, S.L.B.C. and others.

To reduce the allotment of Rs. 15,683,98,45,000/- for Major and Medium Irrigation Rs. 100/-.

Regarding non payment of the ex-gratia and R & R package to the farmers and the general people who lost their lands and houses under Mallana Sagar Project.

To reduce the allotment of Rs. 15,683,98,45,000/- for Major and Medium Irrigation Rs. 100/-.

State Government is not in a position to take any action with regard to Polavaram Project, where in there is a danger of submerging the Bhadrachalam Temple if its completed by A.P. Government.

To reduce the allotment of Rs. 15,683,98,45,000/- for Major and Medium Irrigation Rs. 100/-.

Thousands of Crores are being spent to complete the Kaleswaram Project, but it is causing great problem in paying the electricity bill and other maintenance.

DEMAND NO. XXXIV - MINOR IRRIGATION

To reduce the allotment of Rs. 1,220,49,80,000/- for Minor Irrigation Rs. 100/-.

రాష్ట్రంలోని ప్రభుత్వం చేపట్టిన Mission Kakatiya పూర్తి అయినట్లు తప్పుగా ప్రకటించింది. కానీ సగం పనులు కూడా పూర్తి కాలేదు.

To reduce the allotment of Rs. 1,220,49,80,000/- for Minor Irrigation Rs. 100/-.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో కబ్జాలకు గురవుతున్న శిఖం భూములను ప్రభుత్వం అరికట్టలేకపోవడం.

To reduce the allotment of Rs. 1,220,49,80,000/- for Minor Irrigation Rs. 100/-.

రాష్ట్రంలో వివిధ చెరువులను పరిరక్షించి, వాటి అభివృద్ధికి ప్రభుత్వం సరైన చర్యలను తీసుకోకపోవడం.

To reduce the allotment of Rs. 1,220,49,80,000/- for Minor Irrigation Rs. 100/-.

రాష్ట్రంలో మిషన్ భగీరథ ప్రాజెక్టుకు సంబంధించిన కాలువలను రాజకీయ నాయకులు, వారికి అవసరమున్న ప్రాంతాలకు మళ్ళించడం అక్రమం.

To reduce the allotment of Rs. 1,220,49,80,000/- for Minor Irrigation Rs. 100/-.

రాష్ట్రంలో చెరువుల అభివృద్ధిలో భాగంగా చెరువుల పూడికతీతలో అక్రమాలు, వాటిని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం.

DEMAND NO. XXXV - ENERGY

To reduce the allotment of Rs. 8,211,42,47,000/- for Energy Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో అప్రకటిత విద్యుత్ కోతను అమలు చేస్తున్నందుకు.

To reduce the allotment of Rs. 8,211,42,47,000/- for Energy Rs. 100/-.

విద్యుత్ శాఖలోని ఆర్టిజన్లకు ఎ.పి.ఎస్.ఇ.బి. సర్వీసు నిబంధనల్ని వర్తింపచేయనందుకు.

To reduce the allotment of Rs. 8,211,42,47,000/- for Energy Rs. 100/-.

పీసు రేటు విధానంలో పనిచేస్తున్న 6500 కార్మికులకు కనీస వేతనాలను, ఇ.ఎస్.ఐ., పి.ఎఫ్. సౌకర్యం కల్పించే విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 8,211,42,47,000/- for Energy Rs. 100/-.

స్పిన్నింగ్ మిల్లులకు విద్యుత్ సబ్సిడీ కోసం ఇచ్చే బడ్జెట్ కేటాయింపులను తగ్గించనందుకు.

DEMAND NO. IV - GENERAL ADMINISTRATION AND ELECTIONS

To reduce the allotment of Rs. 225,62,92,000/- for General Administration and Elections Rs. 100/-.

ప్రభుత్వం విడుదల చేస్తున్న వివిధ జి.ఓ.లకు సంబంధించిన సత్వర సమాచార లభ్యతకు తగిన చర్యలను తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 225,62,92,000/- for General Administration and Elections Rs. 100/-.

వివిధ సందర్భాల్లో ప్రోటోకాల్ నిబంధనల వర్తింపు విషయంలో ప్రజా ప్రతినిధుల మధ్య వివక్ష చూపుతున్నందుకు.

To reduce the allotment of Rs. 225,62,92,000/- for General Administration and Elections Rs. 100/-.

మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు చేసే సమీక్షలు, క్షేత్ర స్థాయి పర్యటనకు సంబంధించిన సమాచారాన్ని అందచేసే విషయంలో ప్రజా ప్రతినిధుల మధ్య వివక్షతను చూపుతున్నందుకు.

To reduce the allotment of Rs. 225,62,92,000/- for General Administration and Elections Rs. 100/-.

GAD లో పొరుగు సేవల ప్రాతిపదికన పనిచేస్తున్న సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించనందుకు.

To reduce the allotment of Rs. 225,62,92,000/- for General Administration and Elections Rs. 100/-.

GADలో పనిచేస్తున్న out sourcing ఉద్యోగుల ఆరోగ్య భద్రతకై సరైన చర్యలను ప్రతిపాదించనందుకు.

(PAUSE)

The Motion was negatived and the cut motions were lost.

MR. SPEAKER:- I shall now put the Demands for Grants for Voting. The question is:

"That the Government be granted a sum not exceeding Rs.26,82,84,000/- under Demand No.II (2) – Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs.225,62,92,000/- under Demand No.IV (4) – General Administration and Elections."

"That the Government be granted a sum not exceeding Rs.15,683,98,45,000/- under Demand No.XXXIII (33) – Major and Medium Irrigation."

"That the Government be granted a sum not exceeding Rs.1,220,49,80,000/- under Demand No. XXXIV (34) – Minor Irrigation."

"That the Government be granted a sum not exceeding Rs.436,04,93,000/- under Demand No. XX (20) – Labour and Employment."

"That the Government be granted a sum not exceeding Rs.12,332,07,60,000/- under Demand No. XXXI (31) – Panchayat Raj."

"That the Government be granted a sum not exceeding Rs.12,658,94,46,000/- under Demand No. XXXII (32) – Rural Development."

"That the Government be granted a sum not exceeding Rs.145,43,01,000/- under Demand No.I (1) – State Legislature."

"That the Government be granted a sum not exceeding Rs.8,594,34,71,000/- under Demand No. XI (11) – Roads, Buildings and Ports."

"That the Government be granted a sum not exceeding Rs.8,211,42,47,000/- under Demand No.XXXV (35) – Energy."

"That the Government be granted a sum not exceeding Rs.1,060,49,91,000/- under Demand No.III (3) – Administration of Justice."

"That the Government be granted a sum not exceeding Rs.24,633,83,85,000/- under Demand No. IX (9) – Fiscal Administration, Planning, Surveys and Statistics."

(PAUSE)

The Motion was carried and the Demands were granted.

MR.SPEAKER:- Now, I request the Minister for Finance to move the Motion for grant of Supplementary Estimates of Expenditure for 2020-2021:

SRI T. HARISH RAO:- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.24745,50,36,000/- for further expenditure in the year 2020-2021 as per the Heads of Demands shown in the Notice dated 24th March, 2021."

MR. SPEAKER:- I shall now put the Supplementary Estimates of Expenditure for 2020-2021 as moved by the Minister for Finance for voting. The question is:

"That the Government be granted a sum not exceeding Rs.24745,50,36,000/- for further expenditure in the year 2020-2021 as per the Heads of Demands shown in the Notice dated 24th March, 2021."

(PAUSE)

The Motion was carried and the Supplementary Estimates of Expenditure for 2020-2021 were granted.

MR. SPEAKER:- Now, the House is adjourned to meet again on Friday, the 26th March, 2021, at 10 A.M.

(The House then adjourned at 7.08 P.M. to meet again at 10.00 A.M. on Friday, the 26th March, 2021.)

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."